స్వామిని, అవైతుం=తెలిసికొనుటకు, కః=ఎవఁడు, అలం=సమర్థుఁడు? యః=ఎవఁడు, అసుర-ఆత్తాం=రాక్షసుఁడైన ఆహిరణ్యాక్షుని చేత-కొనిపోఁబడిన దై, వారాశి-గభీర-అంభసి=సముద్రముయొక్క-గంభీరమైన-నీట, కారాభవనే = కారాగృహమందు, అభిన్యస్తామివ = ఉంచఁబడిన దానినివలె, తాం = ఆ, భూమీం=భూమిని, ముస్తామివ=తుంగముస్తగడ్డనువలె, ఉదహార్షీత్ = పైకెత్తెనో? సః=ఆ, స్వామీ=ఆదివరాహస్వామి, శుభకామీకిల=మనకు శుభము కోరువాఁడు కదా?

తా. ఆ గూఢవరాహస్వామి ఈ జగత్తున కాధారభూతుఁ డని తెలిసికొను వాఁ డెవఁడు? హిరణ్యాక్షుఁ డీభూమి నెత్తుకొని మహాగంభీరమైన సముద్రము లో కారాగృహములోవలె దాఁచఁగా; ఈస్వామియే కదా ఆదివరాహమూర్తియై పోయి తనకు ప్రియతరాహారమైన తుంగముస్తగడ్డనువలె ఈభూమి నెత్తుకొనివచ్చి మనకు క్షేమము కలుగఁజేసినయతఁడాయెను.

తే. స్వామి శుభకామి యగుభూమి సంగ్రహించి
యసుర వారాశికారాగృహాన నునుపఁ
దుంగముస్తను నెత్తినభంగి నెత్తె
నరవరాహావతారాన నవలె నపుర !

టి. అసుర=ఆహిరణ్యాక్షరాక్షసుఁడు, వారాశి కారాగృహానన్ = సముద్రమనెడు గిడ్డంగిలోన, ఉనుపన్=ఉంచఁగా, ఎత్తన్=ఎత్తుటకై.

గ॥ సభక్తి ప్రకర్షం యజ్ఞవరాహమభిధ్యాయన్ తమామంత్ర్య॥
వ. అతిభక్తిసహితంబుగ నాయజ్ఞవరాహు నభిధ్యానించుచు నతనిన యామంత్రించి.

వృ॥ దాంష్ట్రిష్ఠం కుహనావరాహ భగవన్! దంష్ట్రాత్మకం తేదృఢం
స్తంభం సంప్రతిచింతయామి జలధిస్నేహౌఘ సంపూరితా
యస్మిన్ విందతి దీపభాజనవిధా మామోదినీ మేదినీ
చిత్రస్త్రత్రచ రత్నసాను రయతే నిష్కంపకీపాకృతిమ్॥611

అ. కుహనా-వరాహ=మాయచే-వరాహరూపముగల, హేభగవన్=ఓస్వామీ! యస్మిన్=ఏదీపస్తంభమందు, జలధి-స్నేహ-ఓఘ-సంపూరితా=సముద్రమనెడు-నూనెయొక్క-వెల్లువచేత-నింపఁబడినదై, ఆమోదినీ=సంతోషపడునదైన, మేదినీ=భూమి, దీపభాజన-విధాం = దీపపాత్రముయొక్క-రీతిని, విందతి = పొందుచున్నదో? తత్ర=ఆపాత్రమందు, చిత్రః=వింతయైన, రత్నసానుశ్చ=మేరుపర్వతమును, నిష్కంప-దీప-ఆకృతిం = కదలనట్టి-దీపముయొక్క-రూపమును, అయతే=పొందుచున్నదో, తం=అట్టి, తే=మీయొక్క, ద్రాఘిష్ఠం=అతిదీర్ఘమైన, దృఢం స్తంభం=గట్టి దీపస్తంభమును, సంప్రతి = ఇప్పుడు, చింతయామి=ధ్యానించుచున్నాను.

తా. ఓ మాయావరాహస్వామీ! ఈసముద్రమంతయు చమురుగాను, ఈ భూమియంతయు ప్రమిదెగాను, ఆ మేరువనెడి రత్నసానుపర్వతము దీపముగాను వెలుఁగుచుండెడి మీదీర్ఘదంష్ట్ర అనుదీపస్తంభమునే నేనిప్పుడును ధ్యానించుకొనుచున్నవాఁడను.

ఉ. ఆదివరాహ! నీదుకుహనాకృతి నాదృతి నెంతు, వింత యా
నీదృఢదంష్ట్రస్తంభమునఁ నీరధిస్నేహము నించి మించు నీ
మేదిని దీపపుంబ్రమిదఁ మేరువె నిశ్చలదీప మాయె దా
మోదర! సాదరాత్మ! కమలోదరసోదరరోచిలోచనా!

టి. దామోదర=పలుపుదారము కడుపునఁగలవాఁడా! సాదరాత్మ=ఆదరముతోఁ గూడినహృదయము కలవాఁడా! కమల-ఉదర-సోదర-రోచి-లోచనా=తామర-నడిభాగమునకు-సహోదరములైన-సమానములైన-కాంతులతోఁ గూడిన-కన్నులు కలవాఁడా!

కావేరీవర్ణనము.

గీ॥ ఇత్యన్యత్రాభిక్రామన్ మందానిలస్పర్శసుఖ మభిపీయ
సానందమ్॥ 612

వ. అని యన్యత్ర యతిక్రమించుచు మందమారుతసుఖస్పర్శ మభినయించి యభినందించినమనస్సుతో.

వృ॥ కల్హారోత్పలతల్లజోల్లలనకృ త్కల్లోలనిర్లోలన
క్రీడాపాటవగాఢరూఢహిమతా సౌరభ్యవిభ్రాజితః।
కావేరీసలిలావగాహరసికః కస్యైష నేడ్యో మరుత్
క్లాంతానాం పునరధ్వనీన వపుషాం యన్నిర్ధునీతే శ్రమమ్॥

అ. కల్హార-ఉత్పల-తల్లజ-ఉల్లలనకృత్ - కల్లోల - నిర్లోలనక్రీడా-పాటవ-గాఢరూఢ-హిమతా - సౌరభ్య - విభ్రాజితః = శ్రేష్ఠములైన-తెల్లనల్లకలువలను-ఎగురఁగొట్టునదియైన - గొప్పయలలను - ఎగురఁగొట్టుట యనెడు ఆటయందు-సామర్థ్యము చేత-మిక్కిలి యెక్కిన-చల్లఁదనము చేతను-పరిమళము చేతను-ప్రకాశించునదియై, కావేరీసలిల-అవగాహరసికః = కావేరీనదీ జలములో-మునుఁగుటయందు అనురాగముగలదియైన, ఏషః = ఈ, మరుత్ = గాలి, యత్ = ఎందువలన, పునః = మఱల, క్లాంతానాం = బడలికపడినట్టి, అధ్వనీనవపుషాం = బాటసారుల శరీరములకు, శ్రమం = కష్టమును, నిర్ధునీతే = బాగుగా పోఁగొట్టుచున్నదో? తత్ = అందువలన, కస్య = ఎవనికి, న ఈడ్యః = పొగడఁదగినది కాదు.

తా. కావేరీజలములో మునుఁగుచు లేచుచు, ఇందలి కలువలను కమలములను లేఁగఁజేయుచుండు పెద్దయలలను లేఁపించుటే యాటగాఁ గలిగి, అందలి చల్లఁదనముతోను వాసనతోనుగూడి, బాటసారులు బడలికపడు కష్టములు పోఁగొట్టుచుండునట్టి యిందలి గాలి యందఱకును పొగడఁదగినదియే.

తే. కమలకల్హారకలహంసకవిమలకమల
కలితకల్లోలనిర్లోలకదలనసరస
పూతశీతలసురభిలవాతపోత
కము కవేరకన్యారసికము శ్రమంబుఁ
జనఁగఁ జేయును గద? పాంథజనుల కెపుడు.

గ॥ కావేరీఘుఠీం నిరీక్ష్య సశిరఃకంపమ్॥ 614

వ. కావేరీఝరి నిరీక్షించి శిరఃకంపంబు కావించి.

వృ॥ హంత! రంగపురసంగత మత్రా
హం తరంగచలపంకజసంఘమ్
సహ్యజాఽఽయతఝరం బహుమన్యే
స హ్యజాఽయత తమశ్శమనార్థమ్॥ 615

అ. అత్ర = ఇక్కడ, రంగపుర-సంగతం = శ్రీరంగముతో-కూడినదియు, తరంగ-చల - పంకజసంఘం = అలలయందు-చలించెడి - తామరలసమూహము కలదియునైన, సహ్యజాఽ-ఆయత - ఝరం = సహ్యకన్యకయైన కావేరియొక్క - వెడల్పైన-ప్రవాహమును, బహుమన్యే = బహుమానపఱచుచున్నాను. సః=ఆప్రవాహము, తమః-శమనార్థం = అజ్ఞానమును - నశింపఁజేయుటకై అజాయత హి=పుట్టినదికదా? హంత=ఆశ్చర్యము!

తా. ఈకావేరీప్రవాహము ఆశ్రీరంగముతోఁ జేరి, తామరలు గలిగి, అజ్ఞానాంధకారమును పోఁగొట్టుచున్నది కాఁబట్టి, దీని బహుగా సన్మానించుచున్నవాఁడను.

తే. రంగపురసంగ సుతరంగరంగదబ్జ
సంఘ సహ్యజ సకల మసహ్యతమను
శమము కావింప నావిర్భవము నొనర్చెఁ
గాన నే దీని సన్మానమే నొనర్తు.

గ॥ ఏపాకిల దోషాకుల మనుజకులసకలకలుషశోషణబద్ధకంకణా, నిజతటనిబిడతమ వకులధవలకులతిలకామలకా విరలసరల కుంద చందన మందార సహకార కేసర సరస బదర కదంబ కదంబక గంభీరజంబీర జంబూసంపూర్ణ పర్ణ కుసుమ పలాశ సమృద్ధకపిత్థలోధ్ర నీరంధ్ర శిలింధ్రపాటలపటలజటిలక్రముక ప్రముఖ వికంకటవిటపి మంజరీపుంజసంజరీజృంభ దురుతరశ్రీ

మశమకర మకరందరస స్యగ్రసనతాత్పర్య పర్యటదభ్ర
విభ్రమాలంబ రోలంబనికురంబకరంబితతయా కళిందనందనీ
ప్రతిచ్ఛందతా మనువిందంతీ, నిశాకలిత విశాలసురతదశాను
భవశ్రమశాలిక్షితీశ నిశాంతకృశాంగీజనమజ్జనవేలా దోలా
యిత పృథులహార ప్రత్యుప్తముక్తాఫల రుచినిచయపరిచయ
రచితయా శుచితయా పీతాంబరపదాంబురుహసంభవ సరి
దంబుడంబరం విడంబయంతీ, సంతత మంతర్గతచిరంతనపురు
షతల్పభవ దనంతఫణామణిశ్రేణీశోణీభూతతయా సారస్వతీ
మనుకుర్వంతీ, పార్శ్వద్వయ్యామపి నైయమికకర్తానుష్ఠాన
శ్రద్ధాబద్ధాసన శుద్ధావనీసురారబ్ధానవద్య బ్రహ్మయజ్ఞసమ
యసమధిగత మంత్రబ్రాహ్మణామ్రేడనపూర్వకమజస్రం సహ
స్రపత్రమధ్యమధ్యాసీనానాం శ్రీరంగరాజనాభిసరోజవిరాజ
మాన నిఖిలనిగమపఠనముఖర చతుర్ముఖవైఖరీం వ్యాచక్ష
మాణానాం మదకలమరాలయూనాం వరటాపరిరంభచుం
బనముఖానంగసంగర ప్రక్షోభవిస్మృతై రభి రామతామర
సపరాగై రభినవచందనరసమసృణశరీరేవ సలీలమాకంఠని
మగ్నమూర్తీనాం సుగాత్రీణాం వదనై రదసీయే పయసి వై
హాయసాధ్వసా సమాగతశ్చంద్రమాః స్సన్నిహితశ్రీరంగధా
మా స్వసమాననామా విధు ర్విచితానేకావతార ఇతీర్ష్య
యా స్వయమపి బహూని రూపాణి విదధానో విరాజత ఇతి
భ్రాంతా వనురాగమాంద్యసంపాదికాయా మితరేతరదృఢా
శ్లేషవిశేషోన్మిషత్తోషాభిః కోకదంపతీపరంపరాభి ర్నిరాకృ
తాయామపి కుంఠోత్కంఠేన యువలోకేన నిర్నిమేష మవలో
కమానేన అలంకృతా సారస్వత్యాభిముఖ్యేన కవేరాత్మజేతి

ప్రసిద్ధిం సార్థయంతీ, శాంతనవాస్పదతయా గాంగేయతరం
గిణీతిసంజ్ఞా మన్వర్థయంతీ, నమజ్జనదురితహరాపి నమజ్జన
దురితహరా, నిరాకృతపథికశ్రాంతి స్స్రవంతీ చక్షుషోరమం
దంకలయత్యానందమ్॥ 616

అ. దోషా...కంకణా = అశుభదోషములచేత-కలఁతపడుచున్న - మనుష్యసమూహముయొక్క - సమస్తపాపములను - నశింపఁజేయుటయందు - కట్టఁబడిన - హస్తసూత్రము కలదియు; నిజతట...కరంభితతయా = తన గట్టులందు - మిక్కిలిదట్టములైన - పొగడ - తెల్లనితక్కోలము - నూవు - ఉసిరిక-దట్టమైనదేవదారు - మొల్ల - గంధము-బాడిదె - మామిడి - పొన్న-రసవంతమైనరేఁగు - కడిమిసమూహము - గొప్పనిమ్మ - నిండినఆకులతో పూవులతోఁగూడిన-మోదుగు - నిండినవెలఁగ - బొద్దుగు - దట్టమైనతెగడ - కలిగొట్టులసమూహము - జడలుపాకినపోఁక - మొనలైన - చెట్లయొక్క - పూలగుత్తుల సమూహముచేత - పైకిఁబాఱుచు - గొప్పకష్టములను-శమింపఁజేయునట్టి- తేనెను-పానముచేయుటయందు - ఇష్టముతో - ఎగురుచున్న-విస్తారప్రేమను- అస్పష్టమైన- తుమ్మెదల సమూహమువలన వ్యాపించుటచేత, కళిందనందినీ-ప్రతిచ్ఛందతాం=యమునానదితోడి, సామ్యమును, అనువిందంతీ=పొందుచున్నదియు; నిశా...రచితయా= రాత్రిలో- కూడుకొన్న- విశేషసురతక్రీడాసంభవములఁగలి-శ్రమలతో ఒప్పుచుండెడి- రాజుల-అంతఃపురస్త్రీసమూహముతోడి- స్నానవేళలయందు-వ్రేలుచున్న - గొప్పముత్యాలహారములలో చేరియున్న- ముత్యములు- కాంతిసమూహముయొక్క - కూడికచేత - చేయఁబడినట్టి, శుచితయా=తెల్లఁదనముచేత, పీతాం...డంబరం=విష్ణువుయొక్క-పాదపద్మమందు- జన్మముగల- గంగానదియొక్క- జలాతిశయమును, విడంబయంతీ=విలాసపఱుచుచున్నదియు; సంతతం = సర్వదా, అంతర్గత...భూతతయా= లోపలనున్న- ఆపురుషుఁడైన శ్రీరంగనాయకులకు- శయ్యఅగుచున్న - ఆదిశేషునియొక్క- పడిగలయందలి- రత్నములపంక్తులవలన- ఎఱ్ఱబడుటచేత, సరస్వతీం = సరస్వతీనదిని, అనుకుర్వంతీ=అనుసరించుచున్నదియు; పార్శ్వ

ద్వయ్యామపి= ఉభయపార్శ్వములందును, నైయమిక...పూర్వకం = నియతకర్మలను-అనుష్ఠించుటయందలి- శ్రద్ధచేత- దృఢపఱుపఁబడిన- పీఠములయందు- పరిశుద్ధులైన- బ్రాహ్మణులచేత- ప్రారంభింపఁబడినవియై- నిర్దోషములైన- బ్రహ్మయజ్ఞములయొక్క- కాలములందు- పొందఁబడిన- మంత్రములతో-బ్రాహ్మణులపిలుపు- మొదలుగా, అజస్రం=ఎల్లప్పుడు, సహస్రపత్రమధ్యం=తామరసడుమ, అధ్యాసీనానాం = అధివసించియున్నవై, శ్రీరంగ...వైఖరీం = శ్రీరంగనాయకీయొక్క- పొక్కిటితామరయందు- ప్రకాశించుచు- సకల వేదపాఠములయందు- మోఁగుచున్న - బ్రహ్మయొక్క- రీతిని, వ్యాచక్షమాణానాం = పలుకుచున్నవైన, మదకల- మరాలయూనాం = మత్తుగల-యౌవనహంసలయొక్క, నరటా...విస్పృత్వరైః= ఆడుహంసలయొక్క- ఆలింగనముచేయుట- ముద్దుపెట్టుట—మొదలుగాఁగల - మన్మథయుద్ధములయొక్క - విజృంభణమందు - జాఱిపడిన, అభిరామ - తామరసపరాగైః = సొగసైన- తామరపుప్పొడులచేత, అభినవ-చందనరస-మసృణ - శరీరైః = క్రొత్తదైన - చందనరసముచేత- పూఁతకొనఁబడిన- దేహముకలదివలె, సలీలం=విలాసముతో, ఆకంఠ- నిమగ్న- మూర్తీనాం = కంఠముదాఁక - మునిఁగిన- శరీరముగల, సుగాత్రీణాం = సుందరస్త్రీలయొక్క, వదనైః=ముఖములతో, అదసీయే = సమీపమైన, పయసి= నీటిలో, నైహాయస- అధ్వనా = ఆకాశసంబంధమైన- మార్గముతో, సమాగతః = వచ్చినట్టి, చంద్రమాః = చంద్రుఁడు, సన్నిహిత-శ్రీరంగధామా=సమీపించినట్టి-శ్రీరంగస్థానముగలవాఁడును, స్వసమాననామా= తనకుసమమైనపేరు కలవాఁడునైన, విధుః=(విష్ణువు) అనెడి చంద్రుఁడు, విరచితానేకావతార ఇతి=చేయఁబడిన అనేకావతారములు కలవాఁడని, ఈర్ష్యయా = ఓర్వమిచేత, స్వయంఅపి = తానుకూడ, బహూని = అనేకములైన, రూపాణి = రూపములను, విదధానః = చేయువాఁడై, విరాజతేఇతి= ప్రకాశించుచున్నాఁడని, అనురాగమాంద్య - సంపాదికాయాం= ప్రేమకొంచతను - కలుగఁజేయునట్టి, భ్రాంతౌ = భ్రమ, ఇతరేతర...తోషాభిః = ఒకటితోనొకటియొక్క-గాఢాలింగనాతిశయముచేత-రేఁగుచున్నసంతోషము

కలవియైన, కోకదంపతీపరంపరాభిః=ఆఁడుమగజక్కవలయొక్క సమూహము లచేత, నిరాకృతాయాంసత్యాం = నిరాకరింపఁబడినది యగుచుండఁగా, అకుంఠ- ఉత్కంఠేన = కొఱవడని - పేరాశగలదియై, నిర్నిమేషం = నిమిషమైనలేకుండ, అవలోకమానేన = చూడఁబడుచున్న, యువలోకేన = యౌవనజనముచేత, అలంకృతా = అలంకరింపఁబడినదియై, సారస్వత అభిముఖ్యేన= సరస్వతీసంబంధమైన విద్యాజాలమునకుఁగాని— సముద్రసంబంధమునకుఁగాని - అభిముఖముగానుండుట కలుగుటచేత, కవేరాత్మజేతి = కవికిఁగాని— కవేరరాజునకుఁగాని- కూఁతురు అని, ప్రసిద్ధిం=ప్రఖ్యాతిని, సార్థయంతీ=సఫలపఱుచుచున్నదియు; శాంతనవ- ఆస్పదతయా = శంతనురాజపుత్రుఁడైన భీష్మునికిని— శాంతిసంపన్నులైన యోగులయొక్క స్తోత్రములకును-ఆధారమగుట చేత, గాంగేయ - తరంగిణీతి = గంగాపుత్రుఁడైనభీష్మునకు తల్లి— గంగాసంబంధియైన బంగారమునకు పుట్టిల్లైననది అని,సంజ్ఞాం= పేరిని,అన్వర్థయంతీ = సార్థపఱచుచున్నదియు; సమజ్జన - దురితహారాఽపి=స్నానసహాయులైనవారికి-పాపనాశనియైనను - సమజ్జనదురితహారా = (స్నానముచేత దురితహార కాదు అని విరుద్ధముకాకుండ) నమస్కరించు జనులకు దురితహారయగునదియు ; నిరాకృతపథికశ్రాంతిః = తొలఁగఁద్రోయఁబడిన బాటసారుల శ్రమములు గలదియునైన, ఏషా=ఈ, స్రవంతీ=కావేరీనది,చక్షుషోః=కన్నులకు, అమందం= విశేషమైన, ఆనందం=సంతోషమును, కలయతి=కూర్చుచున్నది.

తా. ఈకావేరీనది దోషులను నిర్దోషులనుగాఁ జేయుటకై కంకణముకట్టుకొని, ఒక్కొక్కప్పుడు తన గట్టులలోని యనేకవిధముల చెట్లుల పూలలోని తేనియల నానియాని యానందించుతుమ్మెదలు క్రమ్ముచుండుటచే దానిదాని నీలవర్ణముచే తాను నీలవర్ణయై నీలవర్ణ కాంతికలిగి యుండుయమునానదితోను, అంతఃపురస్త్రీలు స్నానము సేయునపుడు వారి మెడలలో వ్రేలాడు ముత్యాల దండల ధవళకాంతులచే తాను ధవళకాంతికలదియై ధవళకాంతి గలిగి యుండు గంగానదితోను, తననడుమ శ్రీరంగశాయి శయనించు శయ్యయైన యాదిశేషుని సహస్రఫణములలోని మణిగణముల యరుణకాంతులచే తాను

అరుణకాంతికలదియై యరుణకాంతి కలిగియుండు సరస్వతీనదితోను, సమా నయై; తన యుభయపార్శ్వములందును నియతకర్మ లనుష్ఠించు బ్రాహ్మణులు తాము చేయు బ్రహ్మయజ్ఞాదులందలి మంత్రపఠనములు చేకొని తామును పలుకుచు తామరలలో నివసించుచు ఆశ్రీరంగరాజుల నాభితామరలలో నివసించి వేదపాఠముననుండు నాబ్రహ్మను బోలియుండు హంసలచే నూపఁబడెడుతామరపుష్పాదులను గంధపొడిగా తాను పూసికొనినట్లును, అందు స్నానముచేయు స్త్రీలమొగము లెన్నియో అన్నియువలె ఆజలమున ఆకాశమున సంచరించు చంద్రుఁడనేకచంద్రులు కనఁబడునట్లును, అవి తమ సంయోగవిరుద్ధులు చంద్రులు కావని చక్రవాకదంపతులచేఁ దెలిసికొనినట్లును, కనఁబడుచు, తన్ను శాంతనవ గాంగేయ అని తోఁచునట్లును జేసికొనుచును; కవేరాత్మజ అనుపేరు ప్రసిద్ధితోను సకలపథికజనశ్రమల నివారించుచు, స్నానముచేయువారి సకల దోషములనుఁ బోఁగొట్టునది యని పేరుపొందియు, పోఁగొట్టునది యని విరోధముగా తోఁచినదైనను; తన్ను నమస్కరించినయెడల నంటిన నన్నిదోషములచే నివర్తింపఁజేయునది యై సకలజనులకీనులకు నానందమునే కలుగఁ జేయుచున్నయది.

౩. గాంగేయుఁడు = భీష్ముఁడు—ఇతఁడు - బ్రహ్మపుత్రుఁ డగుమనువునకు పుత్రుఁడైనప్రజాపతివలన ధూమ్రమానస ప్రభార్యలకు పుట్టినయష్టవసువులో ప్రభాసవలనఁ బుట్టినవాఁడు ప్రభాసుఁడు. తర్వాత ఈయష్టవసువులును ఆబ్రహ్మ మానసపుత్రుఁడైన వసిష్ఠమహర్షి యొక్క హోమధేనువు నపహరించుకొనిపోయి ఆవశిష్ఠశాపముచేత ఈభూలోకమున మనుష్యస్త్రీయై శంతనునకు భార్యయై యున్న గంగాదేవికి పుత్రులైరి. వారిలో ప్రభాసుఁడు తక్కిన యేడ్గురినాల్గు నాల్గంశములనుగొని భీష్ముఁ డనుపేరితో మహాశూరుఁడును మహాధర్మవేత్తయును ధనుర్విద్యాకుశలుఁడునై ప్రబలి తనతండ్రియైన శంతనునకు సత్యవతిని వివాహము చేయించుకొనుటకై తాను బ్రహ్మచర్యవ్రతము నాచరించుచు తన తండ్రి సంతోషించి నీకిచ్ఛవచ్చినపుడేగాని మఱొక్కపుడు నీకు మరణము కల్గదు అని యిచ్చినవరము తీసికొని, భారతయుద్ధములో కౌరవులకు సేనాధి

పతి యై పదిదినాలయుద్ధములో అర్జునునిచేత పడఁగొట్టఁబడియుఁ గూడ ఉత్తరాయణము వచ్చునంతవఱకు శరతల్పమునసె శయనించి యున్నయతఁడు.

మంజరులు. ఇది కదా? కలువదుర్విధకులకలిత
కలుషశోషణబద్ధకంకణ యగుట, 1
నిజతటనిబిడోరునింబజంబీర
వకుళావిరళతాళవరనారికేళ 2
సహకారకేసరసక్రమక్రముక
పిచుమందమందారపిచ్ఛిలప్రముఖ 3
తరుపుంజమంజరీచరదురుశ్రాంతి
శాంతికృన్మధురసాస్వాదసంరంభ 4
రోలంబనికురుంబనీలాంబరములఁ
గాళిందిపోలెం బ్రకాశించు, మఱియు 5
సురతపరిశ్రమభరితశరీర
రాజరాజాననారచితావగాహ 6
సమయపరస్పరసంలుఠత్కఠిన
కుచతటస్ఫుటితసంకులహారగళిత 7
ముక్తాఫలపరాగములఁ గలయుచును
గంగాతరంగిణీగతి మించు, మఱియుఁ 8
తనమధ్యమునఁ జిరంతనపూరుషునకుఁ
బర్యంకతల మైనఫణిఫణామణుల 9
శోణరూపము నయి శోభాయమాన
మై సరస్వతిభాతి భాసిల్లు, మఱియుఁ 10
దీరద్వయిని శ్రుతిస్థితకర్మకరణ
బద్ధాదరణశుద్ధబహుధరాసురుల 11

యధ్వరసమయస మధిగతమంత్ర
మనువచించుచు నబ్జ మధివసించుచును 12
రంగనాథునినాభి రాజీవమునను
రాజిలుచును బ్రహ్మ ప్రాఁజదువులను 13
బఠియించుటను దెల్పు పగిదిని బొల్చు
మదమరాళములు తా మెదమరాళులను 14
సంభ్రమమునఁ జేర్చు సంరంభమునను
సంక్షిప్తతామర సపరాగముఁను 15
అభినవచందన మలఁదుచందమునఁ
బస లూన మేన నిం పెసలారు మఱియు 16
నందంద మునిఁగెడు నరవిందముఖుల
ముఖముల సర్వతో ముఖములఁ గాంచి 17
విధుఁడు తా వినువీథి విడిచి యేతెంచి
రంగధాముఁడు దన రంగ స్వనామఁ 18
డవతారము లనేక మందె నం చీర్ష్యఁ
దానును బహురూప ధరుఁ డయ్యె ననుచు 19
భ్రమియింపఁ గోకదం పతులు వారింప
యువనివహంబులు నుత్కంఠఁ గాంచ 20
సారస్వతాభిము ఖ్యారంభకలన
కని "కవేరాత్మజ" యని సార్థ యగును 21
మఱియు శాంతనవస మ్మదయుక్త యగును
గాంచ గాంగేయాప గాసార్థసంజ్ఞ, 22
మఱియు మజ్జనదోష మఱిమఱి ల్చేయ
మఱి సమజ్జనదోష మఱివఱి శ్రేయు, 23

మఱిమఱి పథికశ్రమము దీర్చి పేర్చి
మఱిమఱి కనువందు రేవఱలేక గూర్చు. 24

టి. విధుఁడు=చంద్రుఁడు - విష్ణువు, సారస్వత=సరస్వత్ (సాగర) సంబంధి-సరస్వతీసంబంధియునైన, కవేరాత్మజ = కవేర ఆత్మజ—కవేః ఆత్మజ, గాంగేయుఆపగ=స్వర్ణనది—భీష్మజననీనది, శాంతనవసమ్మద=శాంతిసంపన్నుల స్తోత్రమందలి సంతోషముతో—శంతనుపుత్రునందలి సంతోషముతో.

వృ॥ ప్రహసతి భవశోషకరీ
భవేన పరితోషితా సువర్ణనదీ
దుర్వర్ణరుచిః ఫేనై
స్సహ్యసుతా జాహ్నవీ మసహ్యసుతామ్॥ 617

అ. భవ-శోషకరీ = సంసారదురితమును - నశింపఁజేయునదియు, సువర్ణనదీ = సత్కులముకలదియు (బంగారము కలదియు) నైన నదియునై, సహ్యసుతా=సహ్యగిరికన్యక యగు నీకావేరి, యా=ఏది, భవేన = సంసారము చేత (శివుని చేతను), పరితోషితా = సంతోషపఱుపఁబడినదియో, దుర్వర్ణరుచిః=దుష్కులమందు ఆసక్తి కలదియు—వెండికాంతివంటి కాంతి కలదియునో; తాం=అట్టి, అసహ్యసుతాం = సహింపఁగూడనివానియొక్క (అకారవాచ్యుఁడైన విష్ణువుయొక్క సహించుకొనఁగూడిన) పుత్రికయైన, జాహ్నవీం=గంగానదిని, ఫేనైః=నుఱుఁగులతో, ప్రహసతి=నవ్వుచున్నది.

తా. ఈకావేరి తాను సంసారమందలి దోషమును బోఁగొట్టునదియై, సత్కులములో బంగారముకూడఁ గలిగియుండి, సంసారమును జేరఁబెట్టునదియై, దుష్కులములో వెండి యనెడినుఱుగుమాత్రమే కలిగియుండిన గంగానదిని పరిహాసము చేయుచున్నది.

క. భవశోషకి యగు తా నది
భవతోషకి యని, సువర్ణవాహిని యగు తా

భువి నది దుర్వర్ణక యని
సవురగు సవ్యాజ యనవ్యాజ నగు నుఱుఁగునన్.

టి. తాను=కావేరి, అది=ఆగంగ, దుర్వర్ణక=వెండివలె తెల్లనినీరు కలది-దుష్కులముకలది, సవ్యాజ=సవ్యపర్వతపుత్రి, అసవ్యాజక్=అకారవాచ్యుఁ డైన విష్ణునిమనోజ్ఞపుత్రిని గంగను.

పువ స్సశ్లాఘమ్.—మఱల శ్లాఘించుచు.—

వృ॥ స్వర్ణవంతం విదుః కాంతం
రామాం హేమాపగా మిమామ్
దాంపత్య మనయోరేత
దనురూపం విశోభతే॥ 618

అ. ఇమం=ఈ, కాంతం=పెనిమిటిని, స్వర్ణవంతం = సువర్ణవంతుఁడైన—తం-సు - అర్ణవం = ఆమంచిసముద్రమునుగాను; ఇమాం=ఈ, రామాం=స్త్రీని, హేమ ఆపగాం = బంగారునదియైన కావేరినిగాను, విదుః=తెలిసికొందురు. అనయోః=వీరియొక్క, ఏతత్=ఈ, దాంపత్యం=దంపతులతనము, అనురూపం=తగినదియై, శోభతే=ప్రకాశించుచున్నది.

తా. బంగారుమయము లైన యీ కావేరీసముద్రనుల దాంపత్యము పరస్పరము తగినదియే.

క॥ పతియుఁ స్వర్ణవుఁ డవుటయు
సతియుఁ స్వర్ణాపగ యగు కే సవురు స్మరింపఁ
క్షితి నతులితగతి నీదం
పతులదె దాంపత్య మంద్రు కే పరమార్థవిదుల్.

టి. స్వర్ణవుఁడు=మంచిసముద్రుఁడు—స్వర్ణవహుఁడు, సవురు=అందము.

కృశానుః-సాక్షేపమ్.—కృశానుఁ డాక్షేపించి.—

వృ॥ పరిశోభితామ్రమపార్శ్వ
మధ్యమతోరంగ రాజతన్నురితా

కథమివ దధాతి కీర్తిం
కావేరీ కనకనిమ్నగేత్యేషా॥ 619

అ. పరిశోభి-తామ్ర - పార్శ్వ = అంతట ప్రకాశించునట్టి - తామ్రపల్లి చెట్లు-పార్శ్వభాగములందుఁ గలదియు, (పరిశోభిత-ఆమ్రపార్శ్వ=అధికముగ ప్రకాశించునట్టి-మామిడిచెట్లు ప్రక్కలఁగలదియు), మధ్యమతః=మధ్యభాగమందు, రంగరాజతస్ఫురితా=వంగలోహముచేతను వెండిముద్దలచేతను—(శ్రీరంగరాజులచేతను) ప్రకాశించునదియునైన, కావేరీ=ఈకావేరి, కనకనిమ్నగా-ఇతి=బంగారుటేఱు అని, కీర్తిం=ప్రఖ్యాతిని, కథమివ = ఏలాగువలె, దధాతి=ధరించుచున్నయది.

తా. ఈకావేరి చుట్టుప్రక్కల తామ్రపల్లిచెట్లును మామిడిచెట్లును గలిగి, నడుమ వంగలోహరజతములను రంగనాథుని వహించియు, బంగారుటే అను కీర్తి నెట్లు వహించుచున్నదో?

ఆ. శోభితామ్రములకు సుస్థిరస్థలతటుల్
రంగరాజతకు విరాజితాంత
రములు నమరి కర్బురపుటే ఱటం చెటుల్
సొంకీర్తిఁ గనుఁ గవేరకన్య.

టి. రంగరాజతకువిరాజితాంతరములుల్ = రంగరాజత్వమునకు—రంగమునకును రాజతమునకును కుత్సితముగ విరాజితములైన అంతరస్థలములును, కర్బురపుటేఱటంచు=బంగారుటే అని.

విశ్వావసుః. —విశ్వావసువు.—

గ॥ ఆపాదదూషణమిదం నిరూప్యమాణాయా అస్యాగుణఏవస్యా
త్పశ్య తావ దేతస్యా రామణీయకమ్॥ 620

వ. అప్పటికి దూషణముగఁ బొల్పడిన యీదూషణము ఈ నిరూపింపఁబడు కావేరీనదికి గుణమే యగును. కనుము దీని రామణీయకమును.

వృ॥ పీతాంబరాలంకృతమధ్యభాగా
కల్హారమాలా కమనీయవేణీ
సహ్యాద్రికన్యా జనకస్య గేహాత్
పత్యుస్సమీపం వ్రజతి ప్రసన్నా॥ 621

అ. సహ్యాద్రికన్యా = సహ్యగిరికుమారి యైన కావేరి, పీతాంబర-అలంకృత-మధ్యభాగా = బంగారువస్త్రముచేత—విష్ణువుచేత - అలంకృతమైన-నడిమిచోటును—నడుముభాగమును కలదియు; కల్హారమాలా - కమనీయ - వేణీ = చెందామరసరముచేత - మనోజ్ఞమైన - జడయును— వెల్లువయును గలదియు; ప్రసన్నా = చిఱునవ్వును-నిర్మాల్యమును గలదియునై, జనకస్య గేహాత్ = సహ్యగిరి యను తండ్రియింటినుండి, పత్యుః+సమీపం = పెనిమిటియొక్క—సముద్రముయొక్క-సమీపమును, వ్రజతి = చేరుచున్నది.

తా. ఈకావేరి పీతాంబరమునువలె ఆపీతాంబరుని ధరించి, చెందామరసరమునువలె పెన్నఱపనుఁ వహించి, చిఱునవ్వునువలె నిర్మలతనుఁ దైకొని తన తల్లిగారియింటినుండి వచ్చి తన పెనిమిటి యైన సముద్రునిదగ్గఱకు చేరుచున్నయది.

తే. మఱి పరీతపీతాంబరకమధ్యభాగ
విమలకమలకల్హారకకవేణిభాగ
సహ్యకన్యప్రసన్న యై సరగ నరుగు
గురునికడనుండి జీవితేశ్వరునికడకు.

పున ర్నిరూప్య.—మఱల నిరూపించి.—

వృ॥ ఉద్గచ్ఛ దుచ్ఛ్రితమగుచ్ఛ లసచ్ఛిరస్కాః
తీరద్వయేఽపి తరవః ప్రతిభాం త్వముష్యాః
ఏనాం తరీతు మిహ యత్నజుషః స్వశీర్ష
బద్ధావదాతవసనాః పథికా ఇవామీ॥ 622

అ. అముష్యాః=ఈనదియొక్క, తీరద్వయేపి=రెండుగట్లయందును, ఉద్గచ్ఛత్-ఉచ్ఛలద-గుచ్ఛ-లసత్ - శిరస్కాః=పైకి లేచుచున్న-మిక్కిలి పొడవైన-గుత్తులచేత-ప్రకాశించునట్టి-పైభాగములు కలవియైన, అమీ=ఈ, తరవః=చెట్లు, ఏనాం=ఈకావేరిని, తరీతుం=దాటుటకు, ఇహ=ఇక్కడ, యత్నజుషః=ప్రయత్నముచేయువారై, స్వశీర్ష-బద్ధ- అవదాత-వసనాః=తమ తలలయందు-కట్టఁబడినట్టి-తెల్లనైన-వస్త్రముకలవారైన, పథికాఇవ=బాటసారులవలె, ప్రతిభాంతి=ప్రకాశించుచున్నయవి.

తా. కావేరీతీరముల వృక్షములు స్వశాఖాగ్రములలో పూచిన తెల్లని పూల గుత్తులచేత తలలలో తెల్లనివస్త్రములు తలబట్టలుగ చుట్టుకొన్న బాటసారుల వలె నున్నయవి.

క. ఇరుదరులం దలకొమ్మల
విరిసిన విరిగుత్తులొత్తి కవి న్నందె మహా
తరువులు తెరువరు లిన్నది
తరియింప నవస్త్రమస్తకోత్కటు లైరి యనన్.

గ॥ కించిదంతర ముపసృత్య అధస్తా దవలోక్య సహర్షమ్॥ 628

వ. కొంతయంతరము సమీపించి క్రిందిటిప్రక్కకుఁ సమీక్షిం
చి సంతోషముతో.

శ్రీరంగనగరీవర్ణనము.

ఇ. (శ్రీరంగక్షేత్రము—ఇది భూలోకవిరజ యనఁబడు కావేరి కొల్లడములనడుమ శ్రీరాములు అనుగ్రహించి ప్రత్యుపకారార్థ మిచ్చిన విభీషణుని యారాధనవిగ్రహ మైనశేషశయ్యతోడి శ్రీరంగనాథులు సేవసాయించెదు. చంద్రపుష్కరిణీతీరమున సప్తప్రాకారపరివేష్టితమై భూలోకవైకుంఠమని స్వయంవ్యక్తమైన అరంగమందిరము గలిగియుండు దివ్యక్షేత్రము.)

వృ॥ సారంగడింభనయనానవకేలియోగ్య

నారంగముఖ్యనగపుష్కలనిష్కుటేయమ్
శ్రీరంగదివ్యనగరీ ప్రథతే నయాబ్ధి
పారంగతై ర్బుధజనైః పరిభూష్యమాణా॥ 624

అ. సారంగడింభనయనా-నవకేళి-యోగ్య-నారంగముఖ్య-నగ-పుష్కల-నిష్కుటా= లేడిపిల్లలకన్నులవంటి కన్నులుకల స్త్రీలయొక్క-క్రొత్తఆటలకు-తగిన-నారింజ-మొదలైన-వృక్షములచేత-సంపూర్ణములైన- ఇంటితోఁటలు కలది యైన, ఇయం= ఈ, శ్రీరంగదివ్యనగరీ=శ్రీరంగ మను దివ్యక్షేత్రము, నయ-అబ్ధి- పారంగతైః=న్యాయశాస్త్రమనెడు - సముద్రమునందు - తుదముట్టిన వారైన, బుధజనైః= పండితుల సమూహములచేత, పరిభూష్యమాణా=అలంకరింపఁబడునది యై, ప్రథతే=ప్రకాశించుచున్నది.

తా. ఈశ్రీరంగమనెడి దివ్యక్షేత్రము అందకత్తెలాడుకొనుట కనుకూలము లైన పెఱటితోఁటలతోను, తర్కశాస్త్రమును సముద్రమునువలె గట్టెక్కిన వారైన పండితజనులతోను ప్రకాశించుచున్నది.

క. సారంగాక్షీకేళీ
నారంగాదికనవీననగనిష్కుట మా
శ్రీరంగనగర మాగమ
పారంగతపండితజనపరిభూషిత మౌన్.

గ॥ నిపుణం విభావ్య శిరఃకంపమ్॥ 625

వ. నిపుణంబుగ నంకించి శిరంబు వంకించి.

వృ॥ హంసా నిష్కుటదీర్ఘికావసతయః ప్రక్రాంతతర్కా అహో!
లీనోద్యానచరః పతంజలిగిరా పుంస్కోకిలః ఖేలతి
ద్వైతాద్వైతకథా యథా విదధతి క్రీడామయూరా ఇహ
స్వైరం తాంత్రికకారికాః పరిపఠం త్యేతా ముహుశ్శారికాః॥

అ. ఇహ=ఈశ్రీరంగమందు, నిష్కుట-దీర్ఘికా-వసతయః= పెరటితోఁటలోని-నడబావులె- వాసస్థానములుగాఁగల, హంసాః = హంసలు, ప్రక్రాంత-

తర్కాః=ఆక్రమింపఁబడిన -తర్కశాస్త్రములవి; అహో=ఆశ్చర్యము! లీలా ఉద్యాన-చరః=విలాసముతో - క్రీడావనమందు- చరించునట్టి, పుంస్కోకిలః= మగకోకిల, పతంజలిగిరా = భాష్యవచనములో, ఖేలతి = క్రీడించుచున్నది;* క్రీడా- మయూరాః = కేళికైన- నెమళులు, ద్వైతఅద్వైత- కథాః=ద్వైతాద్వైతకథలను, యథా = ఎట్లు, విదధతి=చేయుచున్నవో; తథా=అట్లు, ఏతాః=ఈ, శారికాః=గోర్వంకలు, తాంత్రికకారికాః=భట్టవార్తికములను, స్వైరం=స్వేచ్ఛగా, ముహుః=పలుమాఱును, పరిపఠంతి = చదువుచున్నవి ; అహో=ఆశ్చర్యము !

తా. ఈశ్రీరంగములో ప్రతిపెరటితోఁటలోను హంసలు తర్కశాస్త్రములును, కోకిలలు పాతంజలిభాష్యములును, నెమళులు కర్మకాండజ్ఞానకాండములును, గోర్వంకలు భట్టవార్తికములును తనంతట నే పలుమాఱును పఠించుచున్నయవి. ఆశ్చర్యము !

సీ. పెరటిసిగ్గియలందుఁ బెను పొందుహంసముల్
తర్కమార్గంబులు తగ వచించు
నుపవనంబులయందు నుపవసించుపికంబు
లలభాష్యభాషితంబులు వచించుఁ
గేళీవిహారము లెక్కలనిమయూరముల్
ద్వైతమద్వైతముఁ దగ వచించు
నూరెల సారికల్ సుఖరుతంబులఁ దమం
తన తంత్రకారికల్ విని వచించుఁ

తే. గీరము లగారముల మఱి యారములను
నీరములతీరముల మఱి భూరుహముల
రంగ రంగ యనుచును శ్రీరంగ మెల్లఁ
బలుకు పలుకులఁ జెలరేఁగి పరిఢవిల్లు.

కించ.—మఱియు.—

వృ॥ ప్రాతఃప్రాతః పయసి విమలే పావనే సహ్యపుత్ర్యాః
స్నాయంస్నాయం సకలవిషయత్యాగినో యోగినోఽమీ
వారంవారం భుజగశయనం లోచనాభ్యాం పిబంతః
క్షేమంక్షేమం క్షణవ దఖిలం కాల మత్ర క్షిపంతి॥ 627

అ. అత్ర=ఇక్కడ, సకలవిషయత్యాగినః = సర్వవిషయములు త్యజించిన వారైన, అమీ=ఈ, యోగినః=యోగసంపన్నులు, ప్రాతఃప్రాతః = వేకువ వేకువను, సహ్యపుత్ర్యాః = కావేరియొక్క, పావనే=పవిత్రమై, విమలే=నిర్మలమైన, పయసి=నీటియందు, స్నాయంస్నాయం=స్నానముచేసిచేసి, లోచనాభ్యాం=కన్నులతో, భుజగశయనం=శ్రీరంగనాయకులను, వారంవారం = పలుమాఱు, పిబంతః=(స్పృశంతః) అనుకొనుచు, క్షేమంక్షేమం=నిత్యక్షేమముగా, అఖిలం=సర్వమైన, కాలం=కాలమును, క్షణవత్ = క్షణకాలమువలె, క్షిపంతి=కడపుచున్నారు.

తా. ఈశ్రీరంగమందు విషయాంతరములు విసర్జించి యోగసంపన్నులైన జ్ఞానవంతులు ప్రతిప్రాతఃకాలమందును కావేరీస్నానము చేసి శేషశయ్యలోఁడి శ్రీరంగనాయకులను సేవించుచు ఎంతకాలమైనను క్షణకాలమువలె కడుపుచుండెదరు.

తే. వేకువను వేకువను గా కావేరివారిఁ
దోఁగిదోఁగి యొ భోగులు యోగు లెపుడు
సారెసారెకు రంగనిఁ జక్షువులను
నానియాని యు క్షణముగ నంతకాల
మొకలఁ బుత్తురు క్షేమముల్ పడసి పడసి.

(కావేరీనది—ఇది దక్షిణమున కవేరరాజువలనఁ గలిగి సహ్యపర్వతమునుండి ప్రవహించుచు నుండు పుణ్యనది. ఇది అగస్త్యమహర్షి స్వర్గమునకు పోయి

తనకమండలమున దేవగంగ నెత్తికొనివచ్చి ఆసహ్యాపర్వతమం దుండి స్నానముచేయఁబోయిన సమయమందు విఘ్నేశ్వరుఁడు కాకియైవచ్చి ఆకమండలజలమునుదొర్లింపఁగా, అది నదీరూపమునఁ బ్రవహించి సహ్యకన్యక, కావేరియనఁబరఁగెను. అందు కగస్త్యుఁడు కోపించి విఘ్నేశ్వరునితలమీఁద మొట్టెను. అది మొదలుకొని యెవరుగాని విఘ్నేశ్వరునిదర్శనమున తల రెండుప్రక్కల మొట్టుకొనువారికి క్షేమము కలుగునని ఆయగస్త్యుని యనుగ్రహించుటకు ఇది కారణభూత మైనది.

కృశానుః.—కృశానువు.—

గ॥ వయస్య విరుద్ధమేవ భాషసే॥ 628

వ. చెలికాఁడ! నీవుకూడ నిదే పలుకాడుచున్నాఁడవు.

వృ॥ సారంగదృష్టిం కథ ముత్సృజద్భ్యః
సా రంగదృష్టిః స్వదతే మునిభ్యః
కవేరజాసంగతి ముత్సిసృక్షోః
కవేరజాసంగరుచిః కథం స్యాత్॥ 629

అ. సారంగదృష్టిం=లేడిచూపులవంటిచూపులుగల స్త్రీని, ఉత్సృజద్భ్యః=విడుచుచున్న, మునిభ్యః=మునులకు, సారంగదృష్టిః=సారంగదృష్టి-(శ్రీరంగనాథదర్శనము), కథం=ఎట్లు, స్వదతే=రుచించును? అజాసంగతిం=ప్రకృతిసంబంధమును, ఉత్సిసృక్షోః=విడువఁగోరిన, కవేః అజాసంగరుచిః-కవేరజాసంగరుచిః=బ్రహ్మవేత్తకు, ఆఁడుమేఁకసంబంధమందు-(కావేరీసంబంధమందు) కోరిక, కథం స్యాత్=ఎట్లు కలుగును?

తా. సారంగదృష్టి గలిగియు స్త్రీలను విసర్జించిన మునులకు మఱల అది (రంగదర్శనము) కలుగనియట్లు కవేరజాసంగతి విడిచినవానికి మఱల అది (కావేరిసంగతి) యెట్లు కలుగును? కలుగనే కలుగదు అనుట.

తే. సారె సారంగదృష్టి వేసారి కాంత్రె
మునులును మవసారంగ దృక్ప్రీనివ "కఃక

వేరజాసంగ" యని వీడఁ గోరియును గ
వేరజాసంగమును వారు గోరి కాంత్రె.

టి. మనసారంగదృష్టినిన=మన-సారంగదృష్టినిన—మనసా-రంగదృష్టినిన, కః కవేః అజాసంగః=బ్రహ్మజ్ఞానకు ప్రకృతిసంగ మేల? కవేరజాసంగమునె = కావేరీసంగమునె, కాంత్రె=కాంతురా? (ఏమియాశ్చర్య మనుట.)

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే! భవతా భణితానాం పదానాంవ్యాసేనైవ విరోధస్స
మాధేయః॥ ఇతి అగ్రతోదృష్ట్వా అంజలింబద్ధ్వా। 630

వ. సఖా! నీవాక్యముల విరోధమునకు నిరోధము నావ్యాసు
నిచే సమాధానము చేయఁదగినదియే యగును. అని యెదు
రం గని యంజలియుం గొని.

శ్రీరంగనాయక వర్ణనము.

(శ్రీరంగనాయకులు—వీరు-పరలోకములకంటె పయిగ పరమపదమనెడి తన నిత్యనివాసమైన శ్రీవైకుంఠమందున శ్రీమన్నారాయణమూర్తి తననాభీకమలోద్భవుఁడైన బ్రహ్మదేవునిచే ప్రార్థింపఁబడి సత్యలోకమందు బ్రహ్మకు తిరువారాధనమై యుండి; ఆతరువాత మహాభక్తిపరతంత్రుఁడైన యిక్ష్వాకు మహారాజుచే ప్రార్థింపఁబడి అయోధ్యయందు యిక్ష్వాకురాజుకు తిరువారాధనమై యుండి; అటుతర్వాత శ్రీరామపాదారవిందప్రతిపత్తి సత్త్వవిభూషణుఁడైన విభీషణునిచే ప్రార్థింపఁబడి యతనికి తిరువారాధనముగాఁ గొని తేఁబడి లంకకుఁ బోవుచు ఈచంద్రపుష్కరిణీతీరమున తిరుపగూడలో నుంచి ఆచమించుకొనివచ్చి మరల ఆతిరుపగూడ నెత్తుకొని పోవ నెంత యెత్తియును కొంతైనను కదలకున్న, నెంతో దుఃఖపడి యొడలుమఱచి అంతట నారాయణునివలన "నేనిందె యుందు" నీ విక్కడికి ప్రతిసాయంకాలమున వచ్చి తిరువారాధనము చేసికొనుచుండుమని యాజ్ఞాపించఁబడియుండి, ఆతర్వాత అందలి నిచుళాపురి=ఉఱైయూర్ రాజై పరమభక్తి పరమధర్మాసక్తిపరుఁడైన ధర్మ

వర్మరాజాచే ప్రార్థింపఁబడి అతనికిని తిరువారాధనమై యుండి, ఇప్పుడును ఈ కావేరియనెడి విరజతోడి యీభూలోకవైకుంతమనెడి శ్రీరంగమున పరభక్తి పరజ్ఞానాది సర్వ సద్గుణనిష్ఠాగరిష్ఠులై పరమవైలక్షణ్యవిశిష్టు లయిన శ్రీవైష్ణవులకును తిరువారాధనమై సుదర్శనాది సర్వాయుధ కౌస్తుభాది సర్వాభరణ పీతాంబరాది సర్వపటచ్ఛటలతోడను, వేదశృంగములతోడ ప్రణవ విమానముతోడను జయవిజయాది ద్వారపాలకులతోడను, శ్రీభూనీళాదేవులతోడి శ్రీదేవియైన శ్రీరంగనాయకితోడను, తననాభికమలమందలి చతుర్ముఖబ్రహ్మతోడను, తన శయనమైన ఆదిశేషునితోడను, మఱి గరుడవిష్వక్సేనాది పరిషద్గణముతోడను, మఱియు పూదత్త పేయ పొయిగైయాది పన్నిద్దరాళ్వార్లతోడను, వారి మంగళాశాసనములతోడను, అఖిల శిష్యోత్తారకులై మతాధిపతులైన ఆచార్యపురుషులతోడను, మఱి పరిపరివిధ పరిచారకులతోడను, మఱియు నానాదేశాగత నవీన ప్రాచీన సేవకులతోడను సేవసాయించుచున్న యీ శ్రీమహావిష్ణుమూర్తియె.)

వ్య॥ శ్రీరంగే శోభతే యస్య
శ్రీరంగే శోభతేచ యః
నమోఽహం కలయే తస్మై
నమోహం కలయే తతః॥ 631

అ. యస్య=ఎవనియొక్క, అంగే=వక్షోఽవయవమందు, శ్రీః=లక్ష్మి, శోభతే=ప్రకాశించుచున్నదో; యః=ఎవఁడు, శ్రీరంగేచ=శ్రీరంగక్షేత్రమందును, శోభతే=ప్రకాశించుచున్నవాఁడో; యతః=ఎందువలన, అహం=నేను, మోహం=అజ్ఞానమును, నకలయే=చేరనో; తతః=అందువలన, తస్మై=ఆ శ్రీరంగనాథునికి, అహం=నేను, నమః=నమస్కారమును, కలయే=చేయుచున్నాను.

తా. ఈ శ్రీరంగక్షేత్రమందలి యాలక్ష్మీవక్షఃస్థలుఁడైన శ్రీరంగనాథుఁడు నా యజ్ఞానమును పరిహరించునుగాక ! అని నేను ఆరంగనాయకులకు నమస్కారమును జేయుచున్నాను.

క. శ్రీరంగతలాంగణమున
   శ్రీరంగారంగమునము సీరంగ మనో
   హారింగా రమితనము
   స్కారిం గావింతు మోహకలన తొలంగన్.

కించ.—మతియు.—

వృ॥ ప్రణిపతిక ర్తి కుర్మః
   ఫణిపతిభోగేశయం రథాంగశయమ్
   కారణ మేకం జగతాం
   వారణపతిభీతివారణం ధామ॥ 632

అ. ఫణిపతిభోగశయం= శేషుని శరీరమందు శయనించునదియు, రథాంగశయం=చక్రము హస్తమందుఁ గలదియు, జగతాం = లోకములకు, ఏకం = ముఖ్యమైన, కారణం= హేతువును, వారణపతిభీతివారణం = గజేంద్రునిభయము పోఁగొట్టినదియునైన, ధామ= తేజమును,ప్రణిపతి క ర్తి కుర్మః=నమస్కారకార్యము కలదానిగాఁ జేయుచున్నాము.

తా. శేషశాయి యై చక్రహస్తుఁ డై సకలలోకములకును గారణభూతుఁడై గజేంద్రునకు భయనివారకుఁడు నైన శ్రీమహావిష్ణువుయొక్క తేజోరూపమును మానమస్కారపాత్రముగాఁ జేసికొనుచున్నాము.

క. ప్రణమింతుము ప్రణుతగుణు
   ఫణిపఫణాశయు రథాంగపరిచయశయు ర
   క్షణచణచరణు జగత్కా
   రణు వారణభీతిహరణు రమణీయఘృణున్.

కృశానుః.—కృశానువు.

గ॥ కిమస్మిన్నపి మహాభుజంగశాయిని క్రియంతే త్వయా ప్రణామాః॥ 633

వ. ఏమి? ఈమహాభుజగశాయి విషయమునను భ్రమములు చేయుచున్నావు నీవు?

తథాహి.—అటులె కదా?—

వృ॥ శ్యామోత్తుంగపయోధరోజ్జ్వలరుచి స్తన్వన్ భుజంగాన్వయం
శ్రీరంగస్థలనిత్యవాసరసిక శ్శృంగారిణా మగ్రణీః
ప్రాకారప్రకరాంతరస్థితిమతీ యా రాజపద్మిన్యహో!
నిశ్శంకః పరపూరుష శ్చిర మసౌ నిద్రాతి తత్సన్నిధౌ॥ 684

అ. యా=ఏది, ప్రాకారప్రకర+అంతర+స్థితిమతీ=సప్తప్రాకారముల సమూహముయొక్క+నడుమ ఉనికిగలదియైన, రాజపద్మినీ=రాజుయొక్క పద్మినీస్త్రీ-చంద్రపుష్కరిణి, (ఉన్నదో,) తత్సన్నిధౌ=దానిదగ్గఱ, శ్యామా+ఉత్తుంగ+పయోధర+ఉజ్జ్వల+రుచిః=పదాఱేండ్లస్త్రీలయొక్క-శ్యామ=నల్లనై-పొడవైన-స్తనములయందు మేఘములయందువలె-తోఁగుచున్న, ఆశ-కాంతికలవాఁడును, శృంగారిణాం+అగ్రణీః=శృంగారపురుషులలో-శ్రేష్ఠుఁడును, భుజంగ+అన్వయం=విటులతో-ఆదిశేషునితో+సహవాసమును-సంబంధమును, తన్వన్=చేయువాఁడును, శ్రీరంగస్థల-నిత్యవాస-రసికః=శ్రీకరమైననాట్యస్థలమందు-శ్రీరంగక్షేత్రమందు-ఎల్లప్పుడును వాసముచేయుటయందు-రసవంతుఁడునునైన, అసౌ=ఈ, పరపూరుషః=అన్యపురుషుఁడు-పరమపురుషుఁడు, నిశ్శంకః=నిర్భయుఁడై, చిరం=చాలాకాలము, నిద్రాతి=నిదురచేయుచున్నవాఁడు. అహో=ఆశ్చర్యము!

తా. సప్తప్రాకారములమధ్య రాజస్త్రీసమీపమునను పదాఱేండ్లవారి స్తనములందపేక్షగలిగి, శృంగారముగ విటులతోఁగూడి నాట్యశాలయందు తేలితిరుగుజారపురుషుఁడువలె; చంద్రపుష్కరిణీ సమీపమునను నీలమేఘమందువలె వర్ణముకలిగి, శృంగారముగ ఆదిశేషునిశయ్యనుగాఁ జేసికొని, ఆశ్రీరంగక్షేత్రమందె వసించుపరమపురుషుఁడు అందెల్లప్పుడును యోగనిద్రయందునున్నవాఁడు. ఇది మహాశ్చర్యము!

చూడఁబడుచుండఁగా; కురంగలక్ష్మీ తాంగం=కుత్సితమైనరంగమందు - లేడితో కనఁబడిన మధ్యాంగముగలవాఁడును, కుముదాప్యాయనకారిణం = కుత్సితమైన పంటో మనుతో - తెల్లకలువలకును తృప్తిచేయువాఁడునైన, తంవిధుం = ఆ చంద్రుని, నకలయామి=చూడను.

తా. శుభలక్షణములు గలయీ శ్రీరంగమందు ఆమోదముతో మనకందఱకును తృప్తినిగలిగించునట్టి యీ శ్రీరంగనాథుఁడే చంద్రుండుగా కనఁబడుచుండఁగా, ఆయాకాశరంగమందు లేడి నాడిందుకొనుచుఁ గుముదామోదము నే చేసికొనుచుండునట్టిచంద్రు నేలచూచుకోవలెను ?

తే. విధుఁడు శుభరంగలక్ష్మితశ్ప్రథుఁ డితండు
నమితమును నుముదాప్యాయనము నొనర్చు
విధుఁ డతండో కురంగలక్ష్మితుఁడు చూడ
నమితమును గుముదాప్యాయనము నొనర్చు.

గ॥ పున ర్విచింత్య సవిస్మయమ్॥ 638

వ. మఱల విశేషించి చింతించి విస్మయంబునుం గాంచి.

శ్లో॥ రంగేశ సేవకో యుక్తం
వార్తాంరీతిం భజే దితి
చిత్ర మేతదసంగీతి
వ్యపదేశం యదశ్నుతే॥ 639

అ. రంగేశసేవకస్య=రంగనాథునకు-తగరమునకు - ఆశ్రితుఁడు-పనిచేయువాఁడు, వార్తాంరీతింభజేత్ = నృత్యసమగ్రమైనరీతిని పొందును, ఇతి=అనుట, యుక్తం=సరే; ఆర్తాంరీతింభజేద్వా=చొక్కమైన ఇ త్తళినిపొందునా? (పొందఁడు;)అసంగీ=దుస్సంగతిలేనవాఁడు, ఇతి=అని,వ్యపదేశం=ప్రసిద్ధిని, యత్ = ఎందువలన, అశ్నుతే=పొందుచున్నాఁడో? తత్ ఏతత్=అయిది, చిత్రం = ఆశ్చర్యము !

తా. తగరపుఁబని చేయువాఁడు ఇత్తడిపనికి చేరనియట్లు ఈశ్రీరంగనాయకునిసేవకుఁ డైనయతఁడు విషయాంతరసంగతుఁడు కాఁడు కదా?

ఆ. రంగసేవకుఁ డల రంగఁ డా నొకరీతి
సేవకుఁ డన సరియె? సేవకుఁ డెటు
లతఁ డసంగి యనఁగ నవ్విషయములకుఁ
జిత్ర మిదియు నెందు ధాత్రియందు.

శ్లో॥ అన్య దద్భుత ముద్భూత
మత్ర శ్రీరంగధామని
యచ్చంద్రాభిఖ్యయా ప్యేషా
శోభతే పుష్కరిణ్యహో! 640

అ. అత్ర=ఈ, శ్రీరంగధామని=శ్రీరంగక్షేత్రమందు, యత్=ఎందువలన, ఏషా=ఈ, పుష్కరిణీ=తామరతటాకము, చంద్రాభిఖ్యయాఅపి=చంద్రకాంతితో-చంద్రపుష్కరిణి అను పేరితో, శోభతే=ప్రకాశించుచున్నదో; తత్=అందువలన, అన్యత్=మఱియొక, అద్భుతం=ఆశ్చర్యము, ఉద్భూతం=పుట్టినది. అహో=ఆహా!

తా. ఈశ్రీరంగమున తటాకము తామరతటాక మయ్యును; చంద్రకాంతిచేత ప్రకాశించుచు, చంద్రపుష్కరిణి యనుపేరితోను నున్నయది. ఇదియు నొకవిరుద్ధ మయినయాశ్చర్యమె.

క. మఱియొకయద్భుత మొదవెను
నరయఁగ శ్రీరంగధామమందున యొప్పుగ
సురుచిర మై భాసిలుఁ బు
ష్కరిణియుఁ దా నై యజస్రచంద్రాభిఖ్యన్.

గ॥ సమంతా దవలోక్య సశ్లాఘమ్॥ 641

వ. కలయఁ గనుఁగొని శ్లాఘాసహితంబుగ.

వృ॥ రంగక్షేత్ర మిదం రమేశితు రభివ్యక్తిస్థలే ష్వాదిమమ్
తీర్థం సైవ మరుద్వృధా భగవతీ యాం తోష్టవీతి శ్రుతిః
సర్వాత్మా నగరస్యచాస్య జగతాం నిర్వాహకో నాయకో
వాసశ్చేదిహ లభ్యతే జగతికో వైకుంఠ ముత్కంఠతే॥ 642

అ. ఇదం=ఈ, రంగక్షేత్రం=శ్రీరంగము, రమేశితుః=భగవంతుఁడైన లక్ష్మీపతియొక్క, అభివ్యక్తిస్థలేషు=ఆవిర్భావస్థలములందు, ఆదిమం = ప్రథమమైనది; యాం=ఏవిరజాతీర్థమును, శ్రుతిః=వేదము, తోష్టవీతి = విశేషముగా స్తోత్రముచేయుచున్నదో? భగవతీ = భగవత్సంబంధముగల, మరుద్వృధా=కావేరి, సైవ=ఆవిరజాతీర్థమే; అస్య=ఈ, నగరస్య=రంగమునకు, నాయకశ్చ=నాయకుఁడును, జగతాం=సకలలోకములకును, నిర్వాహకః = రక్షకుఁడై, సర్వాత్మా=సర్వాంతరాత్మయైన విష్ణువు; ఇహ=ఈక్షేత్రమందు, వాసః=వాసముచేయుట, లభ్యతే చేత్=లభింపఁబడినయెడల; జగతి = లోకమందు, కః=ఎవఁడు, వైకుంఠం=వైకుంఠమును, ఉత్కంఠతే=కోరుచున్నాఁడు ?

తా. ఈశ్రీరంగము ఆభగవంతుని యవతారస్థలములలో ప్రధానస్థలమై, వేదవినుతమైన ఆవిరజయే ఈకావేరియై, ఈరంగనాథుఁడే ఆసర్వాంతర్యామియైన పరమపదనాథుఁడై యుండఁగా; ఇట్టి యీరంగక్షేత్రముననే ఎవరుగాని వాసముచేయువారు మఱల ఆపరమపదము నేల కోరుదురు?

శా. శ్రీరంగం బిది నూటయొన్నిదిమహాక్షేత్రంబులం దాద్య, మే
పారంగ న్విరజాఖ్యతీర్థ మిది సహ్యాగేంద్రసంజాత. సొం
పారంగ న్జగదీశ్వరుండెయిటకాశా! యీశ్వరుం,డిందువిం
పారంగ న్నివసించియెవ్వఁడదనీశాం జేయుని వైకుంఠమున్.

కృశానుః.—కృశానుఁడు.—

సార్ధాంగీకారమ్॥ అర్ధాంగీకారముతో.—

వృ॥ సోఽయం యద్యపి హృద్యఏవ విషయ స్సాయంతనేందీవర
శ్యామాంగేన సనాయకః కృతతమో భంగేన రంగేందునా

భ్రాంతాఃకింతుచరంతిహంతపిశునాశ్శాంతాత్మనాంతాపదాః
శ్రీమంతో యదుదంచనాద్బత న ఖల్వత్రా స మత్రాసతే॥

అ. సాయంతన-ఇందీవర-శ్యామ-అంగేన = సాయంకాలమందలి - నల్లకలువలవలె - నల్లనైన - అవయవములు - మధ్యభాగము గలవాఁడును, కృత - తమః-భంగేన = చేయఁబడిన- అజ్ఞానముయొక్క - అంధకారముయొక్క - నాశముకలవాఁడునైన, రంగ-ఇందునా = శ్రీరంగమునకు-మహాశ్రేష్ఠాధిపతియైన, యారంగనాథుఁడనెడు చంద్రునిచేత, సనాయకః = నాయకసహితమైన- సోఽయం = ఆయీ, విషయః = దేశము, హృద్యఏవ = మనోజ్ఞమైనదే; యద్యపి = ఐనను; కింతు = ఏమోకాని, యత్ = ఎందువలన, భ్రాంతాః = పరధనభ్రమగలవారై, శాంత-ఆత్మనాం = శాంతిసంపన్నమైన-మనస్సు గలవారికి, తాపదాః = సంతాపము నిచ్చువారైన, పిశునాః = లుబ్ధచోరులు, చరంతి = సంచరించుచున్నారో, హంత = అయ్యో! తత్-ఉదంచనాత్ = అట్టివారియొక్క-అభివృద్ధివలన, అత్ర = ఇక్కడ, శ్రీమంతః = సంపన్నులు, అత్రాసం = నిర్భయముగా, నఆసతే ఖలు = ఉండరుకదా? బత = అయ్యో!

తా. నల్లకల్వవలె నడిమిభాగము నల్లనై అంధకారమును బోఁగొట్టుచంద్రుఁడువలె నల్లకలువవలె వొడలంతియు నల్లనై అజ్ఞానమును బోఁగొట్టు నా శ్రీరంగనాథుఁడు నాయకుఁడుగా, ఈదేశము రమణీయమై యుండియు, నిందు పరధనాపేక్షచే పరమశాంతులకును పరితాపమును గలిగించుచు దొంగలు తిరుగుచుండుటచేత నే ధనసంపన్నులిక్కడ నిర్భయముగా నుండుటలేదు.

ఉ. ఔర ! సనీలిమోత్పలనిభాంగుఁడభంగతమోవిభంగుఁడు
త్తారకరంగరాడ్విధుఁడుదారుఁడునాథుఁడెయీపురంబునఁజ
జోరులు శాంతచిత్తులకుఁ జోదితబాధల సంచరింత్రు వి
స్తారధనాఢ్యులిందుభయశీతింద్రులుగా కెటులుంద్రు నెమ్మదిన్

కిం బహునా.—విశేష మేల ?—

వృ॥ నిత్యం కాంచనసింధుమధ్యరుచిరో నిష్కంపసంపన్నిధి

ర్నిస్తుల్యామపి కాంచనశ్రియ మురోమధ్యే దధానస్స్వయమ్
బిభ్యత్కిం పిశునేభ్య ఏష బహులప్రాకారసంవేష్టితే
శేతే ధామని రంగనాయక ఇతి స్వాఖ్యా మిహాఖ్యాపయన్॥

అ. నిత్యం=ఎప్పుడును, కాంచనసింధు-మధ్య-రుచిరః = బంగారురాశియొక్క-కావేరినదియొక్క-నడుమ-మనోహరుఁడై, నిష్కంప - సంపత్-నిధిః = నిశ్చలమైన-సంపత్తికి-నిక్షేపమైనవాఁడై, నిస్తుల్యాం=సాటిలేని, కాంచనశ్రియం అపి=బంగారములకాంతిని-అసామాన్యమైన లక్ష్మినికూడ, ఉరోమధ్యే=ఱొమ్మునడుమ, దధానః=ధరించునతఁడైన, ఏషః=ఈభగవంతుఁడు, స్వయం=తాను, పిశునేభ్యః=దొంగలవలన, బిభ్యత్కిం=భయపడుచునా? బహులప్రాకార సంవేష్టితే=అనేక ప్రాకారములతో చుట్టఁబడిన, ధామని=గృహమందు, రంగనాయక ఇతి=తగరములకు నాయకుఁడు-(శ్రీరంగనాయకుఁడు) ఇతి=అని, స్వఆఖ్యాం=తనపేరిని, ఇహ=ఇక్కడ, ఖ్యాపయన్ = ప్రఖ్యాతిపఱచుకొనుచు, శేతే=శయనించుచున్నాఁడు.

తా. ఈ ప్రవహించు బంగారుటేఱునడుమ సర్వసంపదలు కలిగియు, లక్ష్మితోఁగూడ బంగారుసరులతోఁగూడ లక్ష్మీసంపన్నుఁడై యుండు నీభగవంతుఁడుకూడ ఆ దొంగలకు భయపడుచు, తా నెన్నో ప్రాకారములనడుమనుండి, బంగారమునకు నాయకుఁడనక (రంగమునకు=) తగరమునకు మాత్రమె నాయకుఁడనెడి పేరిని ప్రఖ్యాతము చేసికొనుచు, యోగనిద్రలోలాగు తూఁగుచున్నవాఁడు?

చ. కనక నదీనివేశము ప్రకాశము, శాశ్వత మీశ్వరత్వ, మ
ట్లానరఁగ శ్రీవిహారము నిజోరము, వునఁ జోరభీతికై
ఘన మగు సప్తసాలము నగారము మధ్య వసించె రంగరా
ట్టనఁదన పేరు ధారుణిఁ దనంతట నంతట నాటఁ జాటుచున్

టీ. రంగరాట్టు=తగరమునకు-శ్రీరంగమునకు అధిపతి, సప్తసాలము = ఏడు ప్రాకారములు కలది.

విశ్వావసుః.— విశ్వావసువు :—

గ॥ సఖే! నజాతు శ్రీమతాం హానిః ప్రత్యుత తద్ద్వేష్టౄణాం
పిశునానామేవ భవంత్యనర్థాః॥ 645

వ. సఖా! యొకప్పుడును శ్రీమంతులకు హాని కలుగదు గాని,
చోరులకే యనర్థములు కలుగును.

వృ॥ పరవిత్తజిహీర్షయా ప్రవృత్తః
పిశునస్తు స్వయమేవ నాశమేతి
సులభశ్శలభస్య కిం నదాహః
పృథుదీపగ్రసనాయ జృంభితస్య॥ 646

అ. పరవిత్తజిహీర్షయా=ఇతరుల సొత్తులను అపహరింపఁ గోరికచేత, ప్రవృత్తః=ప్రవర్తించునట్టి, పిశునస్తు=దొంగయో, స్వయమేవ=తానే, నాశం=నాశమును, ఏతి=పొందుచున్నాఁడు; పృథుదీపగ్రసనాయ = గొప్పదీపమును మ్రింగుటకై, జృంభితస్య=విజృంభించినట్టి, శలభస్య=మిడుతపురుగునకు, దాహః=దహింపు, సులభః=సులభము, నకిం=కాదా?

తా. దీపమెంతటిదైనను, దానిని మ్రింగనెగిరిన మిడుతపురుగు దానిలోనే పడి మాడిపోవునట్లే, పరులసొత్తు దొంగిలింపఁ దరిగడిదొంగ తానే నశించునట్లగునుగదా?

క. పరధనము గొనఁగ మనమును
బరువడిఁ బరియవిడు చౌర్యశీపరుఁ డే పరియుఁ
బొరయదె సులభంబుగ మృతి
యరయని శలభంబునకును కీనలదివె గవియన్.

గ॥ అల మన్యప్రసంగేన, తమేవ పరమేశం శ్రీరంగధామాన మనుసందధామి॥ 647

వ. వెఱప్రసంగము చాలు; పరమేశ్వరుఁడైనయా శ్రీరంగేశ్వరునే యనుసంధించుచున్నాను.

సవిస్మయమ్.—వింతపడి.—

వృ॥సపర్యాం విరుద్ధాదపి ప్రాప్తు మీష్టే
సమర్థో జగత్యాం యతో రామచంద్రాత్
అరంగాధిరాజోదితప్రౌఢభక్తే
రపి ప్రాప పూజాం స రంగాధిరాజః॥ 648

అ. జగత్యాం=భూలోకమందు, సమర్థః = సామర్థ్యము గలవాఁడు, విరుద్ధాదపి=విరుద్ధవర్తనము కలవానివలన కూడ, సపర్యాం=పూజను, ప్రాప్తుం = పొందుటకు, ఈష్టే=కోరుచున్నాఁడు; యతః=ఏ లంటే? సః=ఆ, రంగాధిరాజః=రంగరాజు, అరంగాధిరాజ ఉదితప్రౌఢభక్తేః=రంగాధిరాజు కానివానియందు-మిక్కిలి గాధిరాజునందు కలిగిన దృఢమైన భక్తి కలవాఁడగు, రామచంద్రాత్ అపి = శ్రీరామచంద్రునివలనఁ గూడ, పూజాం=పూజను, ప్రాప=పొందెనో; తతః=అందువలన.

తా. ఈరంగాధిరాజు రంగాధిరాజునందుఁ గూడ భక్తి గలిగిన ఆరామచంద్రునివలన పూజింపఁబడుట "లోకములో పూజనీయుఁడు అనకు విరుద్ధప్రవర్తనను కలవానివలనఁగూడఁ బూజింపఁబడును'' అనుమాటకు తగినదిగానే యున్నది.

గ॥ అథవా నాత్రవిరోధ ఇతి సమర్థయే॥ 649

వ. లేదా యీాడను విరోధమే లేదని సమర్థించుచున్నాఁడను.

తే. అతిసమర్థుఁ డేతనిచేత నయిన నర్చ
రమణఁ గొనఁ గాంచు, రంగాధిరాజు గాంచ
కరమురంగాధిరాజోదితానురాగ
రామచంద్రార్చితుఁడు నభిరాముఁ డగుట.

టి. ఇట, సహజార్థమందు-కాంచక, అరమరగ్, గాధి తుఁడు... అని విభాగము; అన్యార్థమందు- కాంచగ్, కరము, అరంగాధి... అనువిభాగమున-కాంచగ్ అని దాని ద్రుతమునకు లోపము కించిల్లక్షణదోషమే యైనను; పాదాం

తమందు ద్రుతలోపము బహుళమని యైనను, శ్లేషయమకాదులందు అది అంత దోషముకాదని యైనను లాక్షణికసమాధానము.

రంగాధిరాజు=శ్రీరామచంద్రార్చితశ్రీరంగాధిపతి—శ్రీరామచంద్రులు తమ సూర్యవంశమువారిలో తమ పితృవర్గమునకు గృహతిరువారాధనమునకై భగవానుఁడు కృపచేసియిచ్చి తమకును తిరువారాధనమై యున్న తనదివ్యమంగళవిగ్రహస్వరూపులైన శ్రీరంగనాథులను లంకాయుద్ధములో తమకెంతో సహాయముచేసి పట్టాభిషిక్తుఁడునై తమ్ము ననుసరించి శరణాగతుఁడై తమపట్టాభిషేకమునకు వచ్చి సర్వవిధముల సంతుష్టుఁడై మఱలపోవు నా విభీషణునకు తిరువారాధనగా ప్రత్యుపకారము తలంచి యిచ్చిన తిరుపకూడతోటి వీరిని ఈకావేరిగట్టున చంద్రమతీతటాకముదగ్గర ఆచమించుటకై యుంచి మఱలి యెత్తుటకు లేక తత్తరపడి వ్యసనాయత్తచిత్తుఁడై యొడలు మఱచియుండఁగా అపుడు స్వామి అతనిస్వప్నములో నేనిక్కడనే యుండవలెనని కోరుచున్నాను. నీ వప్పుడప్పు డొకదినమైన తప్పక వచ్చి తిరువారాధన చేసికొనుచుండుమని యాజ్ఞాపింపఁగా, నేఁటివఱకును చిరంజీవియై యుండు నావిభీషణునిచే సామాన్యులకు గోచరము గాక ఆరాధింపఁబడుచుండు నా మహావిష్ణువు.

258 వృత్తము పయిగచూడు?

గాధిరాజు=విశ్వామిత్రుఁడు—పురూరవునివంశస్థుఁడు కుశికుఁడు. అతనికుమారుఁడుగాధి, అతనికొమారుఁడు విశ్వామిత్రుఁడు. తానురాజర్షి యయ్యును కోపగాఁడగుటచేత ఎన్నిమార్లో తపోభంగమై తుదకు వశిష్ఠునితో స్పర్ధచేసి తపస్సతిశయించి బ్రహ్మర్షి యయ్యెను. ఇతఁడె తనకు తపోయజ్ఞభంగము లేకుండుటకై దశరథరాజును వేఁడుకొని అతనికొమారులు శ్రీరామలక్ష్మణులను బిలిచికొనిపోయి వారికి ధనుర్విద్యాదులను నేర్పి వారివలన సుబాహు మారీచాది దుష్టరాక్షసబాధ లేక నిర్విఘ్నముగా తనతపఃపరిపూర్తియు యజ్ఞపూర్తియు కావించుకొన్నవాఁడు.

శ్లో॥కువస్తు హంతా నద్వస్తు
సంగ్రహీ రాఘవః క్షమమ్

హంతా కురంగరాజస్య
రంగరాజ మపూజయత్॥ 650

అ. రాఘవః=శ్రీరాముఁడు, కువస్తుహంతా=కుత్సితవస్తువులను పరిహరించువాఁడు, సద్వస్తుసంగ్రహీ=శ్రేష్ఠవస్తువులను సంగ్రహించువాఁడును, క్షమం=యుక్తమే; కురంగరాజస్య=మాయలేడిరాజైన మారీచునికి, హంతా=సంహారకుఁడై, రంగరాజం=శ్రీరంగరాజును, అపూజయత్=పూజించెను.

తా. శ్రీరాముఁడు అసత్పదార్థములను విడిచి, సత్పదార్థములనే సంగ్రహించువాఁడగుటచేత మాయాకురంగమై వచ్చినమారీచుని సంహరించి శ్రీరంగనాథుని పూజించుచుండెను.

క. కుపదార్థత్యాగియతా
సుపదార్థగ్రాహి యగును సీజువె? రాఘవుఁడా
చపలకురంగపతినిహతి
నిపుణత రంగపతి వినతి సేయుట వెఱ్ఱినే నెంతయెన్.

కురంగరాజు=మారీచుఁడు—వీఁడు విశ్వామిత్రునియాగమందు వాయవ్యాస్త్రముచే శ్రీరాములవలన సముద్రములో పడవేయఁబడి తప్పించుకొనిపోయి ఆవెనుక ఆరావణునికి మంత్రియై యుండుటన తానెన్నివిధములనో ఆ శ్రీరాముల బలపరాక్రమములు తెలిసి యెంతచెప్పినను వినక వాఁడు కోపగింపఁగా, వీఁడు బంగారుజింకయై వచ్చి, సీతాదేవి ఈజింకరూపు నేర్పు వన్నెలకు వింతపడి దీనిఁదెచ్చియిమ్మని శ్రీరాములను వేఁడుకోఁగా; వారు పోయి దానిఁబట్టితెచ్చుటకు ఎంతోకష్టపడి కడకు దానిని జంపి, ఆచర్మమునైన తెచ్చి సీతకిచ్చెదమని బాణమువేసి హతము చేయఁబడినవాఁడు.

గ॥ పున స్సభక్తిప్రకర్షం భగవంత ముద్దిశ్య॥ 651
వ. పదపడి భక్తి యతిశయించి భగవంతు నుద్దేశించి.
వృ॥ శ్రితసురనుతిఘోషే శత్రుసంఘస్థితరోషే
నిహతవినతదోషే నిత్యదాస్యాభిలాషే

లలితవపుషి శేషే. లబ్ధసంపూర్ణతోషే
పరమపురుష ! శేషే పర్వచంద్రావిశేషే॥ 652

అ. శ్రితసురమతిఘోషే=ఆశ్రితులైన దేవతల స్తోత్రముల ధ్వనులు కలవాఁడును, శత్రుషు=శత్రువులందు, స్ఫీతరోషే=అతిశయించినరోషము కలవాఁడును, నిహతవినతదోషే=తొలఁగఁగొట్టఁబడిన ఆశ్రితులదోషములుకలవాఁడును, నిత్యదాస్యాభిలాషే=ఎప్పుడును దాసత్వమందె అభిలాషకలవాఁడును, లలితవపుషి=మనోజ్ఞమైనదేహము కలవాఁడును, లబ్ధసంపూర్ణతోషే=లభింపఁబడిన అధికమైనసంతోషము కలవాఁడును, పర్వచంద్రావిశేషే = పూర్ణిమాచంద్రుని కంటె విశేషముకానివాఁడునైన, శేషే=ఆదిశేషునియందు, పరమపురుష=ఓ పురుషోత్తమా! శేషే=నిద్రించుచున్నావు.

తా. ఓ పురుషోత్తమా! తాము దేవతల స్తోత్రములతోను, శత్రువులమీఁది రోషముతోను, సకలాశ్రితులదోషములు పరిహరించుచు, ఎప్పుడును దాస్యవృత్తినే యుండి, నిండినసంతోషము కల్గి, పూర్ణచంద్రునివలె అతిధవళమై మనోహరమైన శరీరముగల ఆయాదిశేషునిశయ్యయందు శయనించుచున్నారు.

ఉత్సాహ. శేషు వినతవిబుధవినుతఘోషు విమతసమితిసం
రోషు నిహతవినతవితతదోషు లబ్ధలలితసం
తోషు నిత్యదాస్యసమభిలాషుఁ బర్వచంద్రప
ద్వేషు వెస నశయ్యశయ్యఁ జేసి పండితౌ !

గ॥ భగవన్ ! రంగచంద్ర ! భవదీయసమ్ముఖే భాషితుమపి వయం
బిభీమః॥ 653

వ. భగవానుఁడా ! రంగచంద్రుఁడా! భవదీయసమ్ముఖమ్మున భాషింపఁగనైన నేము భయపడుచున్నాము.

తథాహి:—అది నరే.—

వృ॥ వక్త్రే వ్యాకరణస్య వామ మితర ద్యస్య ప్రవక్త్రీణామ్
భాష్యం వ్యాకరణస్య సాధు విదధే శయ్యా యదీయా పునః

యద్వాహో ద్విజశేఖర శ్శ్రుతిమయో యస్య స్నుషా భారతీ
గోష్ఠ్యాం త్రస్యతి తస్య తే కవిజనో రంగేశ కర్తుం నుతిమ్॥

అ. యస్య=ఎవనియొక్క, వామం=ఎడమకన్ను, వ్యాకరణస్య=వ్యాకరణమునకు, వక్తృ=వక్తయో, యస్య=ఎవనియొక్క, ఇతరత్ ఈక్షణం = వేఱుకుడికన్ను, ప్రవక్తృ=వ్యాకరణప్రవక్తయో; పునః=మఱి, యదీయా=ఎవనిది, శయ్యా=పడక, వ్యాకరణస్య=వ్యాకరణమునకు, సాధు = చక్కఁగా, భాష్యం=వ్యాఖ్యానమును, విదధే=చేసెనో; యద్వాహః=ఎవనియొక్కవాహనమైన, ద్విజశేఖరః=బ్రాహ్మణశ్రేష్ఠుఁడు-పక్షిరాజు, శ్రుతిమయః = వేదములే స్వరూపముగాఁగలవాఁడో; యస్య=ఎవనియొక్క, స్నుషా=కోడలు, భారతీ=సరస్వతియో; హేరంగేశ=ఓశ్రీరంగనాథా! తస్య=అట్టి, తే=నీయొక్క, గోష్ఠ్యాం=గోష్ఠిలో, కవిజనః=కవిసమూహము, నుతిం=నీస్తోత్రమును, కర్తుం = చేయుటకు, త్రస్యతి=భయపడుచున్నది.

తా. ఓశ్రీరంగనాథా! తమయెడమకన్నయినచంద్రుఁడు చాంద్రవ్యాకరణమును, కుడికన్నయినసూర్యుఁడు సౌరవ్యాకరణమునుఁ జేసినది గాక; తమపడకగానున్న ఆదిశేషునంశమున ఆపతంజలి వ్యాకరణమునకు భాష్యమును జేసెను; మఱితమవాహనమైన గరుత్మంతుఁడో సకలవేదస్వరూపుఁడై యున్నవాఁడు; ఇదేగాక, తమకోడలైన సరస్వతియో సర్వభాషాస్వరూపిణి యై యున్నది; ఇట్లుండు తమగోష్ఠియందు ఏకవి తమను పొగడ శక్తుఁ డగును ?

సీ. ఏవానివామనేత్రమీక్షణం బగుచంద్రుఁ
డావ్యాకరణమునకగును వక్త
యేవానిదక్షిణనేత్రమీక్షణం బగుసూర్యుఁ
డావ్యాకరణమునకే ప్రవక్త
యేవానిపర్యంకమే యగుశేషుఁ డా
వ్యాకరణమునకె భాష్యకర్త
యేవానివాహనమే యా వైనతేయుఁడు

వేదమయుఁడౌ యాచు వెలయు మఱియు

తే. నెవరికోడలు భారతి యవ్వను నట్టి
నిన్నుఁ గనుఁగొని మునుకొని సన్నుతింపఁ
గల కవిశ్రేష్ఠుఁ డేగోష్ఠిఁ గలఁ డెసంగ
రంగనాయక! పాయ కెఱుంగఁ జెపుము.

ఇ. విష్ణువామేక్షణము—చంద్రుఁడు—విష్ణువునకు వామనేత్రము. ఇతఁడు కల్పాంతరములందలి అవతారాంతరములలో సముద్రపుత్రుఁడును, అత్రిఅనసూయలపుత్రుఁడు నై, నక్షత్ర బ్రాహ్మణౌషధీ తపోయజ్ఞముల కధిపతియు, అశ్విన్యాదులకు పతియు నై, బృహస్పతిదార యైన తారవలన బుధుని గనుకొని, మనకు రాత్రులయం దంధకారహరణమునకై ఆకాశమందు కనఁబడుచునె యుండునతఁడు. ఇతఁడె చాంద్రవ్యాకరణకర్త.

సూర్యుఁడు.—విష్ణువునకు దక్షిణనేత్రము; ఇతఁడును కల్పాంతరమున అదితికశ్యపబ్రహ్మలపుత్రుఁడును, ఛాయాసంజ్ఞాదేవులభర్తయు నై, వైవస్వతమనువును యముని శనినిఁ గనుకొని, మఱి యమున తపతి అనుకూఁతులనుఁ గనుకొని, ద్వాదశాదిత్యులలో నొకఁడై ప్రాతర్మధ్యాహ్నసాయంకాలములలో బ్రహ్మరుద్రవిష్ణుస్వరూపుఁడు నై, మనకు పగటి అంధకారహరణార్థమై ఆకాశమందు కనఁబడుచునె యుండునతఁడు. ఇతఁడు సౌరవ్యాకరణకర్త.

ఆదిశేషుఁడు.— విష్ణువునకు శయ్యయై యుండునతఁడు. ఇతఁడు కద్రూకశ్యపులపుత్రుఁడై బదరికాశ్రమాది దివ్యక్షేత్రములలో తపస్సు చేసిచేసి తనసత్యనిష్ఠాధైర్యాదులకు మెచ్చి బ్రహ్మయిచ్చిన భూభారవహనమంతటి శక్తియు, రుద్రుఁడిచ్చిన విష్ణుశయ్యాస్వరూపాధ్యాసక్తియును గలిగి, గరుత్మన్మైత్రితో సహస్రఫణామూర్తి యై పారిషద్గణప్రధానుఁడు నై యుండి, కల్పాంతరములలో లక్ష్మణ బలరామ రామానుజా ద్యవతారములలోను నున్నతఁడు.

ఇ. పతంజలి — ఆయాదిశేషాంశసంభూతుఁడై సంస్కృతమున వ్యాకరణమునకు భాష్యకారకుఁడును, యోగశాస్త్రమునకు ప్రవర్తకుఁడు నైనయతఁడు.

ఇ. గరుత్మంతుఁడు = విష్ణువాహనము—ఇతఁడు పౌరుషేయమైన వేదమే స్వరూపముగాఁ గలవాఁడు. ఇతఁడు వినతాకశ్యపులపుత్రుఁడై, కద్రువదగ్గఱ నున్న వినతదాసీత్వమును పోఁగొట్ట దేవేంద్రునుండి యమృతము దెచ్చి కోరిన కాద్రవేయులకిచ్చి ఆహారముకోరి తల్లియుత్తరువున పుళిందుని భక్షణముచేసి, తనబలము ప్రబలించుటకై విభావసుసుప్రతీకులు దాయభాగమునకై యొక్కొక్కరు శపించుకొని రూపము మాఱియున్న గజకచ్ఛపములనుఁ భక్షణముచేసి ఒకవృక్షశాఖయందు నిలువఁగా, ఆబరువునకాశాఖ విఱుగఁగా, అందలివాలఖిల్యులను మెల్లఁగ దించి రక్షించినయతఁడు.

సరస్వతి.—బ్రహ్మభార్య. ఈమె విద్యల కధిష్ఠానదేవతయై తననాల్గుహస్తములలోను అక్షమాలా శుక కమల పుస్తకములను ధరించినదియై, సంగీతసాహిత్యములు రెండును స్తనములుగాఁగలిగి, ఆవిద్యలు కోరి అభ్యసించువారికి బిడ్డలకువలె ఆ స్తన్యపానమిచ్చుచు, తన్ను శరదృతువున పూజించువారికిని విద్యాసంపన్నతకలుగఁజేయుచుండునామె. ఈమెయే బ్రహ్మనుగన్న విష్ణునికోడలు.

గ॥ పున రంజలిం బద్ధ్వా సప్రార్థనమ్ ॥ 655

వ. మఱల నంజలిబంధంబును బ్రార్థనానుబంధంబునుం గావించి.

వృ॥ వరగుణగణసీమా వారిదశ్యామధామా
సతత మమరరామా సంగసంగీతనామా
పరిహృతభవదామా భాసితాకల్పహేమా
మమ కలయతు భూమా మంగలం రంగధామా॥ 656

అ. వరగుణగణసీమా=శ్రేష్ఠములైన గుణసమూహములకు సీమాభూమియు, వారిదశ్యామధామా=మేఘమువలె నీలకాంతులు కలవాఁడును, సతతం=ఎప్పుడును, అమరరామాసంగసంగీతనామా=దేవస్త్రీలతోడికూడికతో పాడంబడుచుండెడు నామధేయములు కలవాఁడును, పరిహృతభవదామా=పరిహరింపఁబడినసంసారపాశములుకలవాఁడును, భాసిత-ఆకల్ప-హేమా=ప్రకాశించెడు-ఆభరణములలోని-బంగారముగలవాఁడును, భూమా=సర్వాతిశాయియైన,

రంగధామా=శ్రీరంగధాముఁడు, మమ=నాకు, మంగలం=శుభమును, కలయతు=కలుగఁజేయునుగాక !

తా. సకలకల్యాణగుణములు కలిగి, సంసారబంధములు తొలఁగించుచు, నీలమేఘవర్ణుఁడై సువర్ణభూషణుఁడై దేవతలు దేవతాస్త్రీలతోఁ గూడి పొగడఁబడెడు శ్రీరంగనాథుఁడు మాకు మంగళప్రదాత యగునుగాత !

విజయమంగళము.

భూముఁ డచిరసుగుణనికరసీముఁ డసితలసితజలద
ధాముఁ డమితశుభదవినుతనాముఁ డపహృతాఖిలాఘు
దాముఁ డమలభూషణాళిహేముఁ డతులభంగి రంగ
ధాముఁ డచల రంగపుంగదా నొసంగు మంగళంబు.

గ॥ అన్యతో వీక్ష్య సప్రశ్రయమ్॥ 657

వ. మఱొక్కప్రక్క వీక్షించి విశ్వాసంబునుం గావించి.

శ్రీరంగనాయకీవర్ణనము.

శ్రీరంగనాయకి—ఈమె శ్రీమన్నారాయణుని యపారకృపాస్వరూపిణి యౌటచేతనే సదా అవిష్ణువక్షఃస్థలవాసినియే యైయుండుటే కాక, అమృతమథనమపుడు క్షీరసాగరకన్యకయు నై లోకమాతయౌటచేత సర్వదా వాత్సల్యమున సర్వచేతనసంరక్షణమునకై తనభర్తయైనయావిష్ణువునకు పురుషకారిణిగా నిత్యానపాయినియు నై యున్నయామహాలక్ష్మియే ఆనారాయణావరరూపులై యున్నయీ శ్రీరంగనాయకుల కిల్లు దేవి యై శ్రీరంగనాయకి యను తిరునామముతో ప్రశస్తయైయుండునట్టియామె.

శ్లో॥ స్వామినీం నౌమి నీలాబ్జ
మదమోచనలోచనామ్
అంగనాం రంగధామ్నోఽస్య
దీప్తిం మూర్తిమతీ మివ॥ 658

అ. నీలాబ్జ-మదమోచన-లోచనాం=నల్లకల్వలయొక్క-గర్వమును - విడిపించు-కన్నులుకలదియై, మూర్తిమతీం=శరీరధారిణియైన, దీప్తిమివ=కాంతినివలె, స్వామినీం=జగదీశ్వరియైన, అస్య=ఈ, రంగధామ్నః = శ్రీరంగనాథునియొక్క, అంగనాం= స్త్రీయైనమహాలక్ష్మిని, నౌమి=నమస్కరించుచున్నాను.

తా. నల్లకలువలవలె అందమైనకన్నులుకలిగి జగదీశ్వరియైన శ్రీరంగనాయకిని మూర్తిమంతమైన యీరంగనాయకునికాంతినివలె నమస్కరించుచున్నాను.

తే. స్వామినీ! నీకు వేవేల పరిణామ మిడెద
మేచకోత్పలదలపదకోమలచక్ర ప
ణార్ధనయనయుగీ! రంగనాయకీ ! స
మిద్ధరంగనాయకమూర్తి సుస్థదీప్తి !

దేవీ ముద్దిశ్య.—అద్దేవి నుద్దేశించి.—

వృ॥ మోహోన్మూలనమూలికా భవజుషాం మోక్షాధ్వనిశ్రేణికా
చేతశ్శుద్ధివిధానసిద్ధగులికా చింతాతమశ్చంద్రికా
విద్యావిభ్రమశాలికాఽసి కమలే విష్ణో రురోమాలికా
మాత స్త్వం మమపారిజాతలతికా మోదాంబుధే ర్వీచికా॥

అ. హేమాతః=ఓతల్లీ! హేకమలే=ఓమహాలక్ష్మీ! త్వం = నీవు, భవజుషాం=సంసారమును-పాపమును అంటినవారికి, మోహ-ఉన్మూలన - మూలికా = అజ్ఞానమును-మైమఱపును - పెల్లగించుటకై -ఓషధివిశేషమును, మోక్షాధ్వ - నిశ్రేణికా= ముక్తిమార్గమునకు - నిచ్చెనయును, చేతశ్శుద్ధి-విధాన - సిద్ధగులికా =మనశ్శుద్ధిని-చేయుటకై సిద్ధగుటికయు, చింతాతమః-చంద్రికా=వ్యసనములనెడి యంధకారమునకు-వెన్నెలయు, విద్యా విభ్రమశాలికా=విద్యలకు - విలాసశాలయు, విష్ణోః=విష్ణువునకు, ఉరోమాలికా=వక్షఃస్థలమందలి బంగారు సరమువంటిదియు, మోదాంబుధేః వీచికా=సంతోషసముద్రమునకు -అలయు, మమ=నాకు, పారిజాతలతికా=కల్పవృక్షలతయు, అసి=అయితివి.

తా. ఓతల్లీ! ఓమహాలక్ష్మీ! నీవు సాంసారికులకు అజ్ఞానము తొలగించుచు,

మోక్షమార్గము గలిగించుచు, మనఃపారిశుద్ధ్యము పఱిలించుచు, వ్యసనాంధకారము మఱలించుచు, వివిధవిద్యలకును విలాసశాల లై, విష్ణువునకు వక్షోమాల లై, బ్రహ్మానందము నందఁజేయుచు, కల్పవృక్షలతికవలె మాకు సకలాపేక్షలనుఁ సఫలపఱుచుచున్నావు కదా ?

సీ. బలుమోహములవ్యాహతములను నున్మూలన
ము జేయుమూలిక మొలక యనఁగ
విపులమోదముఁ జూపు విమలమోక్షముఁ జూపు
సరణికి నిశ్రేణికరణి యనఁగ
బద్ధచేతనులకు నిద్ధచేతశ్శుద్ధి
నలవఱిచెడిసిద్ధగుళిక యనఁగ
మంతు కెక్కినవింతచింత లన్నిఁకటి
ప్రకరంబునకును జంద్రిక యనంగ
తే. సకలవిద్యల విభ్రమశాలిక యన
విశ్రుతాశ్రితులకు హర్షవీచిక యన
నలరి హరి యురోమాలిక యమునసీవు
సతత మైతి మాకింపారిజాతలతిక.

కృశానుః — కృశానుఁడు —

శ్లో॥ కాంత్యేవ హంత ! వృత్త్యాపి
కమలా మతిచంచలామ్
అశిష్టే ష్వేవ రజ్యంతీ
మభిష్టౌతి కథం బుధః॥ 660

అ. కాంత్యాఇవ=కాంతిచేతవలె, వృత్త్యాపి=నడవడిచేతఁగూడ, అతిచంచలాం=మెఱుమును మించినదియు-మిక్కిలిచంచలగుణము కలదియునై, హంత=అయ్యో! అశిష్టేష్వేవ=శిష్టులుకానివారియందే, రజ్యంతీం=రంజిలుచున్న,

కమలాం=లక్ష్మిని, బుధః=జ్ఞానియైనవాఁడు, కథం=ఎట్లు, అభిష్టౌతి = స్తుతించుచున్నాఁడు?

తా. కాంతితో మాత్రమేకాక, శీలముతోఁగూడ మెఱుపువలె చాంచల్య గుణముతో, సామాన్యులనుగూడ రంజిలఁజేయుచుండునట్టి యీలక్ష్మి నెవఁడు బుద్ధిమంతుఁడైనవాఁడు స్తోత్రముచేయుచుండును?

తే. కాంతిచేఁ గాక వృత్తిచేఁ గమలఁ గనఁగఁ
జంచలఁ జాపలాక్షిఁ గనెంచ మించి
శిష్టులనుగాక శిష్టులఁ జిత్తములరఁ
జేయుదానిని బుధుఁ డెట్లు చేయు స్తుతుల.

తథాహి.—ఆదిన రే?—

వృ॥ ప్రాక్పర్యంక మధిష్ఠితో మణిమయం పాలాశశయ్యామపి
ప్రాయః ప్రార్థయతే కదన్నమివ యః క్షీరోదనం దృష్టవాన్
ప్రాశ్నాత్యేష కదుష్ణికా మమృతవ త్ప్రాగాత్తపీతాంబరః
కంథాం యాచతి భృత్యవ త్క్షితిపతి ర్లక్ష్మీకటాక్షాత్యయే॥

అ. యః=ఏ, క్షితిపతిః=భూపతి, ప్రాక్=మునుపు, మణిమయం = రత్నమయమైన, పర్యంకం=పడకను, అధిష్ఠితః=ఎక్కియుండినవాఁడో, సఏషః = అయితఁడు, లక్ష్మీకటాక్షాత్యయే = లక్ష్మీకటాక్షముయొక్క విడుపునందు, ప్రాయః=బహుగా, పాలాశశయ్యామపి=ఆకుపడకనుగూడ, ప్రార్థయతే=కోరుచున్నాఁడు, యః=ఎవఁడు, ప్రాక్=మునుపు, క్షీర-ఓదనం=పాలయన్నమును, కదన్నమివ=శ్రేష్ఠాన్నమునువలె, దృష్టవాన్=చూచినవాఁడో; సః=అతఁడు, కదుష్ణికాం=చక్కనిగంజిని, అమృతవత్=అమృతమునువలె, ప్రాశ్నాతి=త్రాగుచున్నాఁడు, యః=ఎవఁడు, ప్రాక్=మునుపు, ఆత్తపీతాంబరః=ధరింపఁబడిన బంగారువస్త్రము కలవాఁడో; సః=అతఁడు, భృత్యవత్ = పనివాఁడువలె, కంథాం=కంతను, యాచతి=అడుగుకొనుచున్నాఁడు.

తా. లక్ష్మీకటాక్షమున్నపుడు ఎట్టిప్రభువునకుఁగానీ, రత్నాలపడకయు

న్నను; అలక్ష్మీకటాక్షము లేనపుడు ఆకులపడకయే యుండును. అట్లే మునుపు పాలన్న ముండినను; వెనుక గంజియన్నమే అమృతమువలె నుండును. అట్లే మునుపు పట్టుపీతాంబర ముండినను; వెనుక కంతయే యుండును.

తే. మొదల మణిశయ్య, దళశయ్యఁ దుదఁ బరుండు
మొదలఁ బాలోగిరము, గంజి తుద వరించు
మొదలఁ గనకాంబరము, గంత తుద ధరించు
లక్ష్మి గనుఁగొన్న వెనుగొన్నఁ దక్షణమున.

గ॥ అన్యచ్చావధేయమ్॥ 662

వ. మఱియు నొకటి వినుము.

వృ॥ దాతుర్ద్వారియఏవ వారణ మగాత్తద్ద్వార్యహో వారణం
పశ్యత్యద్య చిరా దశేత భువి యో భూస్తస్య శేతే భుజే
నాహారానపి లేభిరే యదబలా హారా నమూస్తత్ప్రియా
విందంతే కమలాదృగూర్మిభి రహో నిమ్నా భవత్యున్నతః॥

అ. యః=ఎవఁడు, దాతుః=దాతయొక్క, ద్వారి = కడపలో, వారణం=నివారణమును, అగాత్ =పొందెనో; తద్ద్వారి=ఆదరిద్రునివాఁకిట, ఏషః=ఈ దాత, వారణం=నివారణముగా-ఏనుఁగును, పశ్యతి=చూచుచున్నాఁడు. యః= ఎవఁడు, చిరాత్ =చాలాకాలముగా, భువి= నేలలో, అశేత=పండుకొనెనో; తస్య =వానియొక్క, భుజే=భుజమందు; భూః=భూమి, అద్య=ఇపుడు, శేతే=పండు కొనుచున్నది, యదబలాః=ఎవరి స్త్రీలు, ఆహారానపి = ఆహారములనుగూడ, నలేభిరే=లభింపరో, అమూః = ఈ, తత్ప్రియాః = వారిప్రియురాండ్రును, హారాన్ =హారములను, విందంతే=లభించుచున్నారు. కమలాదృగూర్మిభిః= లక్ష్మీకటాక్షతరంగములచేత, నిమ్నః=తక్కువైనవాఁడుకూడ, ఉన్నతః=ఎక్కు వైనవాఁడు, భవతి=అగుచున్నాఁడు, అహో=ఆశ్చర్యము!

తా. ధనవంతుల వాఁకిట దరిద్రులు రానీయఁబడకున్నను, లక్ష్మీకటాక్షము కలిగినపుడు ఆదరిద్రులు తమవాఁకిట ఏనుఁగులు నుండునంతటి ధనవంతు లగు

దురు. అట్లే, నేలనే పండుకొనువారును తమభుజబలముచేత నేలనంతయుఁ పాలించుచుందురు. అట్లే ఆహారమే అందని స్త్రీలుకూడ ముత్యాలహారాలు కలవారౌదురు. ఇట్లే ఎంతనీచుఁడైనను; ఎంతో యున్నతుఁ డగును.

ఉ. వారణమే దరిద్రునకు వారణ మాతని ద్వారమందయే
ధారుణిఁ బండు నెవ్వఁ డలధారుణి యాతని బాహువందయా
హారము లేని దేవి సహహార మురంబున వేయుఁ గుల్కియా
హా! రమణీక్షణోర్మికల నప్పుడె నిమ్నుఁడునున్నతుండగున్.

గ॥ పునరిదంచ బోద్ధవ్యమ్, ఇతి శ్రియ ముద్దిశ్య॥ 664

వ. మఱియు నిదియొకటి విను మని యుద్దేశించి.

వృ॥ హంతు ర్బంధుజనా న్ధనార్థమనఘా న్గంతుః పరస్త్రీశతమ్
రంతు ర్జంతువిహింసకై స్సహజనై స్సంతుష్యతో వంచనైః
వక్తు స్తీక్ష్ణ మయుక్తమేవ వచనం పక్తు ర్మితం చౌదనమ్
నిత్యం నృత్యసి మందిరేషు కమలే! క్వత్యం తవైతన్మతమ్॥

అ. ధనార్థం=ధనముకొరకై, అనఘాన్=నిర్దోషులైన, బంధుజనాన్=చుట్టములను, హంతుః=పడఁగొట్టువానియొక్కయు; పరస్త్రీశతం=నూఱుపరస్త్రీలను, గంతుః=పొందువానియొక్కయు; జంతువిహింసకైః=జీవహింస చేయునట్టి, జనైస్సహ=జనులతోఁగూడ, రంతుః=క్రీడించువానియొక్కయు; వంచనైః=మోసములచేత, సంతుష్యతః=సంతోషపడువానియొక్కయు; అయుక్తం=యుక్తములుకాని, వచనం=మాటను, తీక్ష్ణమేవ=తోడనే, వక్తుః=చెప్పెడువానియొక్కయు; మితం=కొద్దియైన, ఓదనం=అన్నమును, పక్తుశ్చ=వండువానియొక్కయు; మందిరేషు=ఇండ్లలో, హేకమలే=ఓలక్ష్మీ! నిత్యం=ఎప్పుడును, నృత్యసి=ఆడుకొనుచున్నావు. తవ=నీయొక్క, ఏతత్=ఈ, మతం=అభిప్రాయము, క్వత్యం=ఎక్కడిది?

తా. ఓలక్ష్మీదేవీ! నీవు లోకములో ధనముకొరకై యెంతో యోగ్యులైన చుట్టములనుగూడఁ జెడఁగొట్టుటయు, ఎందఱుపరస్త్రీలనైనఁ జెడఁగొట్టుటయు,

జీవహింసకులతోఁ గూడుకొనుటయు, మోసగాండ్రతోఁ జేరుకొనుటయు, ఎప్పుడు చెడుమాటలాడుటయు, ఇతరులకుఁగాక తనపొట్టకే వండుకొనుటయు ఇట్టియుక్తకార్యములే చేయువారలయిండ్లలోఁ గూడ అడుకొనుచుండెదవు. నీకిట్టినడనడిక యెక్కడినుండి వచ్చినదో? తెలియదు.

ఆ. బంధుహింసకులయు న్ జంతుఘాతకులయుఁ
బరవధూపరుల నబద్ధపరుల
వంచకులయుఁ దమకె న్ పాచకులయు నిండ్ల
నృత్య మీ కభీష్టకృత్య మోక ?

అన్యచ్చ.—మఱియు.—

వృ॥ యేషా మన్యకళత్ర దర్శనకళా వ్యుత్పత్తిశూన్యే దృశౌ
మూఢం హృచ్చపరార్తిచింతనవిధౌ మిథ్యానభిజ్ఞం ముఖమ్
అప్రజ్ఞాతపశూన్ బుభుక్షితశిశూ నభ్రోదకై స్తామ్యత
స్తేషాం లక్ష్మి ! గృహాన్ దృశా భవసరిన్నావేహ నావేక్షసే॥

అ. యేషాం=ఎవరియొక్క, దృశౌ=కన్నులు, అన్యకళత్ర-దర్శనకళా-వ్యుత్పత్తిశూన్యే= పరదారలను-చూచుటనెడికార్యమునందు-తెలివిహీనములైనవో; హృచ్చ=హృదయముకూడ; పరార్తి-చింతనవిధౌ=ఇతరులకష్టములను ఆలోచించుకార్యమందు, మూఢం=తెలివిలేనిదియో; ముఖం=మొగము, మిథ్యా-అనభిజ్ఞం=అబద్ధమును-తెలియనిదియో; అప్రజ్ఞాతపశూన్ =తెలియఁబడని గోవులను, బుభుక్షితశిశూన్ = ఆఁకలిగొన్నబిడ్డలనున్, అభ్రోదకైః=మబ్బు నీళ్ళతో, తామ్యతః = అణఁచుచున్న, తేషాంగృహాన్ = వారియిండ్లను, హేలక్ష్మి!=ఓలక్ష్మీదేవీ! ఇహ=ఇక్కడ, భవసరిత్-నావా=సంసారమనెడియేటికి-ఓడవంటిదైన, దృశా=నీచూపుతో, న+అవేక్షసే=చూడవు ?

తా. ఓలక్ష్మీదేవీ! నీ వాపరదారలను జూడనైనఁ గోరనిచూపులును, పరుల కష్టములను తెలిసికోలేనిమనసును, అబద్ధమాడనినోరును, పశువులకైన శిశువుల కునైనపెట్టలేని లేమిడియును గలవారి యొక్క వాననీళ్ళకును చెడిపోయెడి యిండ్లను కండ్లనైనఁ జూడవేమి?

ఆ. పరకళత్రచింత పరదుఃఖచింతయుఁ
గల్ల సుంత లేక కలిమి లేక
పనుల నిసులతోన పినవాన గలయుండ్లఁ
జూడవేల ? పోలఁ జూడు లక్ష్మి!

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే! మానసఖేదజననీ తవేయం వాణీ యతః; ఏతాదృశే
షు దృశ్యమానాః సాధుజనానుపయుక్తాః సంపదాభాసాః,
ప్రత్యుత మృత్యుతరణకారణభువనజననీకృపాకటాక్షవైధుర్య
నిబంధనా ఏవ ఉక్తంహి గుణానాం నేరుదధిమహిత్వ వైముఖ్య
నిబంధనత్వ ముచితజ్ఞేన నముచిద్విషా॥ 667

వ. సఖా! నీపలుకిది నామనఃఖేదము పలుకె యగుచున్నది. ఈ కుసంపద లాకుశీలురయందుఁ గనఁబడునవియైనను, సజ్జనుల కనుపయుక్తములై యవు; కావున నవి విచారింప సంసారము తరింపఁ గారణంబులగు నాలక్ష్మీకటాక్షంబులు కలుగమియే ఫలముగా కలిగించునవి యవు. ఇది యుచితజ్ఞుఁడైన నముచిఘ్నునిచే నానుశీలాది సుగుణజాతంబులు దోషీభూతంబులగుటకు లక్ష్మీకటాక్షవైముఖ్యమె ముఖ్యకారణంబుగఁ బ్రఖ్యాపింపఁబడియె.

ఇ. నముచిఘ్నుఁడు = ఇంద్రుఁడు—ఇతఁడు ఐరావతముపై వచ్చుచుండ దుర్వాసుఁడో కానొకఁడు తెచ్చియిచ్చిన పుష్పమాలిక తనకిచ్చినంతనం దాను దనగజేంద్రముగండస్థలముమీఁద పెట్టివేయఁగా, అది దానిఁ దనతొండములోఁదీసి విచ్చిపుచ్చె; చండకోపనుండైన మౌని దానిఁగని లక్ష్మీప్రసన్నుండైన యిదియిట్లు చేసినందున నీపాలించులోకంబులందు లక్ష్మి నివసింపకుండుఁగాకని శపించె. అపుడు లక్ష్మి ఆవిర్భవింపక, యజ్ఞాదులు సంభవింపకయే, బ్రహ్మాదిదేవ

తలు హవిర్భాగములు దొరకమికిం జింతించి సంస్తుతించిన, సంతసించినదగూలు క్ష్మీ మఱల సకలలోకహితముకొఱకుఁ బ్రాదుర్భవించి యాదేవేంద్రునిచేతను బ్రశంసింపఁబడినయామె.—ఇది విష్ణుపురాణోక్తము.

శ్లో॥సద్యో వైగుణ్య మాయాంతి
శీలాద్యా స్సకలా గుణాః
పరాఙ్ముఖీ జగద్ధాత్రి
యస్య త్వం విష్ణువల్లభే॥ 668

అ. హే విష్ణువల్లభే ! ఓమహావిష్ణువునకు బ్రియమైనదానా ? హేజగద్ధాత్రి ! ఓలోకమాతా ! త్వం=నీవు, యస్య=ఎవనికి, పరాఙ్ముఖీ= అభిముఖురాలుకాకపోతివో; తస్య=వానియొక్క, శీలాద్యాః=సౌశీల్యము మొదలైన, సకలాః=సమస్తమైన, గుణాః=గుణములు,సద్యః=అప్పుడే, వైగుణ్యం=విరుద్ధగుణత్వమును, ఆయాంతి=పొందుచున్నవి.

తా. ఓలోకమాతా ! ఓమహాలక్ష్మీ ! నీవెవనివిషయములో మొగము త్రిప్పికొందువో; వానిసకలసద్గుణములును అప్పుడె విఫలములై పోవును గదా?

క. శీలము లోనగు సుగుణము
లోలిం గొఱ గాదు గాదె ? శ్రీయోలక్ష్మీ ! రమా
లోలాక్షీ ! లోకావన
లోలుప ! వానికి నెవని వీక్షలోకింప విలన్.

తతశ్చ.—తర్వాతను.—

శ్లో॥సంపత్తిః కింపచానానాం
సంప్రాప్తా కాపథేన యా
నరకానుభవోదర్కా
న సా లక్ష్మ్యాః కృపాఫలమ్॥ 669

అ. యాసంపత్తిః=ఏసంపద, కింపచానానాం=అల్పులకు, కాపథేన=అక్రమమార్గముచేత, సంప్రాప్తా=పొందఁబడినదో; నరకానుభవ-ఉదర్కా = నర

కానుభవమే యుత్తరఫలముగాఁగల, సా=ఆసంపద, లక్ష్మ్యాః=లక్ష్మీదేవియొక్క-కృపాఫలం=కృపకు ఫలము, న=కాదు.

తా. అల్పులు ఆ కుమార్గమున సంపాదించుసంపద నరకానుభవమునకే కలుగుఫలము గాని, లక్ష్మీకటాక్షఫలము కానేరదు.

క. చలచిత్తులసంపత్తులు
చెలఁగుఁ గద? కాపథంబుచే నయిన న్ని
చ్చలు నరకోద్యోగంబులె
సలలితలక్ష్మీప్రసాదసఫలత లేమిన్.

తథాహి.—అది సరే.

వృ॥ ధన్యం మన్యతయా తృణీకృతబుధా ధర్మేషు దుర్మేధసః
సేర్ష్యా స్తామసపుణ్యలేశవిలసత్సంపల్లవాః పల్లవాః
పంచాసూ నపహాయ పంచషదినై రాకల్ప మల్పా ఇమే
భోక్ష్యం తే బత! యాతనాబహువిధాః కార్తాంతగర్తాంతరే॥

అ. తామస-పుణ్యలేశ-విలసత్-సంపత్ లవాః=తమోగుణసంబంధి యైన-అణుమాత్రపుణ్యముచేత-ప్రకాశించెడు-అణుమాత్రసంపద గలవారై, ధన్యంమన్యతయా=తమ్ము తాము ధన్యులఁగా నెన్నుకొనుటచే, తృణీకృతబుధాః=తృణముగాఁ జేయఁబడిన పెద్దలు గలవారును, దుర్మేధసః=దుర్బుద్ధి కలవారును, ధర్మేషు=ధర్మకార్యములలో, సేర్ష్యాః=ఈర్ష్య కలవారునైన, ఇమే=ఈ, అల్పాః=నీచులగు, పల్లవాః=విటులు, పంచషదినైః = అయిదాఱుదినములలో, పంచాసూన్=పంచప్రాణములను, అపహాయ=విడిచి, కార్తాంత-గర్తాంతరే=యమసంబంధియైన-పల్లమునందును, బహువిధాః=అనేకవిధములైన, యాతనాః=తీవ్రవేదనలను, ఆకల్పం=కల్పాంతమువఱకు, భోక్ష్యంతే=అనుభవింపఁగలరు. బత! =అయ్యో!

తా. తమోగుణము గలిగియు, అణుమాత్రముపుణ్యముచేత కొంతసంపత్తు కలిగియు; తమును కృతార్థులనుగా నెంచుకొని, పెద్దలను లక్ష్యముచేయక దు

ర్బుద్ధిలో నీచులై ధర్మదూషకులై ప్రాణాలువిడచి చాలాకాలము అనేకవి
ధములైన నరకబాధ లనుభవింపఁగలరు అయ్యో!

తే. తాము ధన్యుల మని యెన్ని కధర్మవిదులఁ
దృణముగా నెంత్రు, ధర్మంబులెసు గృతేష్ట్య
లలమి సంపల్లవులు పల్లవులు చరింత్రు
ప్రాణములు వ్రీలి యాతన కల్పలుపితాలఁ
గుమలికార్త్యాంతగర్త్యాంతకరమునఁ గాంత్రు.

గ॥ యచ్చ భణితం భవతా తత్ర భవతః శ్లిష్టాః లక్ష్మీ ర్నవిందత
ఇతి తదజ్ఞానోపజ్ఞ మవజ్ఞాతు మేవ హ్యామ్ యత స్సాధుజనే
భ్యో ముక్త్యైశ్వర్యపర్యంతనిరంతర భగవద్భక్తిసంపదం సంప్ర
దదతే మారాపాస్తతమోవికారా వారాశిదుహితురుదారాః
కటాక్షాః స్సాధుసుధాధారాః॥ 671

వ. విశిష్టు లగుశిష్టులను నయితము లక్ష్మి సమీక్షింప దని "యే
షా మస్యకళత్ర" మనువృత్తముచేఁ నది నీచెప్పినదియో?
యది నీయజ్ఞానోపజ్ఞ మని తెలియుచున్నది; లక్ష్మీకటాక్షము
లు సాధుతరసుధాధారలవలె సాధుజనులకుఁ దమోవికార
ములు దొలఁగించి నిరంతరనిర్వాణసౌఖ్యపర్యంత మైనభగ
వద్భక్తి యనుసంపత్సమృద్ధినిం గలిగించుచుండునవి.

టి. భణితం = చెప్పినమాట, అజ్ఞాన-ఉపజ్ఞం = తెలివిలేమికి-ముఖ్యకార
ణమునుగా.

వృ॥ సంభోగారంభజృంభన్మదకితవపరీరంభసంపీడ్యమాన
ప్రౌఢస్త్రీరత్నహారప్రశిథిలగుణవద్భంగురా స్సంపదోఘాః
సాధూనాం మాస్మభూవన్ సురపురనిరసీకారదక్షంహిలోకే
భోక్ష్యం తే మోక్షమంతే స్థిరనిరవధికానందధారాత్మకంచ॥

అ. సంభోగ-ఆరంభ-జృంభత్ - మద-కితవ-పరీరంభ-సంపీడ్యమాన-ప్రౌఢ స్త్రీ-రత్నహార-ప్రశిథిల-గుణవత్ -భంగురాః = సంభోగమునకు-ఆరంభములో - విజృంభించెడు-మత్తుతోఁగూడిన -ధూర్తులయొక్క-కౌఁగిలిచేత-నలుపఁబడెడు-ప్రౌఢస్త్రీలయొక్క-రత్నాలసరములలోనుండి-జాఱిపడెడు-త్రాడువలె- (గుణమువలె)-తునిఁగిపోయెడునవియైన, సంపత్ ఓఘాః=సంపదలసమూహములు, సాధూనాం=సత్పురుషులకు, మాస్మభూవన్ =కలుగవు, తే=వారు,లోకే=లోకమందు, సురపుర-నిరసీకార-దీక్షం=స్వర్గలోకమును-నిరసించుటయందు- సమర్థమైనదియు,స్థిర -నిరవధిక-ఆనందధారా-ఆత్మకం=స్థిరమై-అత్యంతమైన-ఆనందధారయే స్వరూపముగాఁగలదియునైన, మోక్షం=మోక్షమును,అంతే=అంతిమకాలమందు, భోక్ష్యంతేహి=అనుభవింపఁగలవారు కదా ?

తా. పతులగాఢాలింగనములచే తునిఁగిపోయిన ప్రౌఢాంగనలహారాలవలె అస్థిరములైన సంపదలు లక్ష్మీకటాక్షములేని పురుషులకు చేరకున్నను ; ఆపురుషులు స్వర్గాద్యానందములకంటె మించి నిత్యానందస్వరూపమైన మోక్షమును తమయంత్యకాలమున అందఁగలవారే కదా ?

మాలిని. రతిముఖపరిరంభారంభజృంభన్మదోద్య
త్కితవదృఢతరోరఃపీఠపాటద్వధూటీ
ఘుతకుచతటహారోన్ముక్తముక్తాగుణశ్రీ
లతిసురపురు లందర్ పేర్యపేక్షుల్ ముముక్షుల్॥

దండాన్వయము:—సురతారంభమందలి కౌఁగిళులయారంభములతో విజృంభించెడి మత్తుచేత రేఁగుచుండు ధూర్తులదృఢతరములైన వక్షోవాటికలచే పగులు పొందుచున్న స్త్రీలయొక్క యొగురఁగొట్టఁబడెడి బొమ్ములలోని హారాలలోనుండి వీడిపోయిన ముత్యాలదారాలవలె అస్థిరములైన సంపదలను స్వర్గములను గూడ మీఱినవారై యాహారియందలిభక్తియుఁ గలవారై మోక్షమం దాసక్తి కలవారు అందనే అందరు.

కించ.—మఱియు—

వృ॥ లక్ష్మీకటాక్షపూరః
సజయతి యదుపచయ తారతమ్యేన
నరసురపశుప్రజానాం
పతయ స్స్యుర్హంత ! జంతవః కేఽపి॥ 673

అ. యత్ - ఉపచయ- తారతమ్యేన = ఏలక్ష్మీకటాక్షముయొక్క - అభివృద్ధి యొక్క - ఎక్కుతక్కువచేత, కేఽపి=కొన్ని, జంతవః=జంతువులు, నర-సుర-పశు-ప్రజానాం = నరులకును-సురలకును- పశువులకును- ప్రజలకును, పతయః= పతులు, స్యుః=అయిరో; సః=ఆ, లక్ష్మీకటాక్షపూరః=లక్ష్మీకటాక్షముయొక్క సంపూర్ణత, జయతి=సర్వోత్కృష్టముగా నున్నయది, హంత=ఆహా!

తా. లక్ష్మీకటాక్షవిశేషముచేత నేకదా ? కొన్నిప్రాణులు నరపతి యను రాజుగాను, సురపతియగు ఇంద్రుఁడుగాను, పశుపతియగు రుద్రుఁడుగాను, ప్రజాపతియగు బ్రహ్మగాను నైయున్నయది; ఆశ్చర్యము !

ఆ. లలిని నిలను వెలయు లక్ష్మీకటాక్షముల్
త దభివృద్ధి తారతమ్యకలన
నరులపశులప్రజల సురలనాథులై రహాను
వింత! వింతజంతుసంతతియును.

కృశానుః.—కృశానువు.—

గ॥ " కమలాకటాక్షాతిశయా విభవ్యోపచయహేతుః " ఇతి
నోపపద్యతే యతి స్తదల్పీయ స్త్వమేవ సంపదుత్కర్ష సంపా
దకమ్॥ 674

వ. లక్ష్మీకటాక్షాతిశయ మైశ్వర్యాతిశయమునకు హేతు వనుట
రీతి కాదు; అది సంపదతిశయమునకు సంపాదక మయిన,
నల్పీయమే యగును.

తథాహి.—అది సరే?

వృ॥ గజశిబికాతురగాః స్యు
ర్నరస్య తన్వ్యా దృశా హరే స్తన్వ్యాః
తద్భూమ్ని భవతి వాహో
నీరద ఉక్షా చ హంత! పక్షీ చ॥ 675

అ. హరేః=విష్ణువుయొక్క, తన్వ్యాః=స్త్రీయైన లక్ష్మియొక్క, తన్వ్యా=అల్పమైన, దృశా=చూపుచేత, నరస్య=మనుష్యునికి, గజశిబికాతురగాః=ఏనుఁగు పల్లకి గుఱ్ఱములు, స్యుః=వాహనములైనవి; తద్భూమ్ని=ఆచూపులయతిశయమందు, నీరదః=మేఘము-పండ్లులేనిదైన, ఉక్షా చ=ఎద్దును, పక్షీ చ=పక్షియును, వాహః=వాహనము, భవతి=అగుచున్నది. హంత = ఆశ్చర్యము!

తా. లక్ష్మీకటాక్షము స్వల్పమైనపుడు ఎవరికైనాను, ఏనుఁగు డోలి గుఱ్ఱము వాహనములైనను, ఆలక్ష్మీకటాక్షము అత్యధికమైనపుడు వారు మేఘము వాహనమైన యింద్రుఁడుగాను, వృషభము వాహనమైనయీశ్వరుఁడుగాను, హంస పక్షి వాహనమైనబ్రహ్మగాను అగుదురు; ఆశ్చర్యము

తే. నరగ లక్ష్మీకటాక్ష లేశమున జనులు
గారు దేగు వారువముగాఁ గాంత్రు దాని
యతిశయంబునఁ గాంత్రు వాహనము గాఁగ
మబ్బు గిబ్బయుఁ బక్కియు మాట లేల?

టి. గారు=ఏనుఁగు. వారువము=గుఱ్ఱము, గిబ్బ=ఎద్దు, పక్కి=అంచపక్షి.

ఇ. మేఘవాహనుఁడు=ఇంద్రుఁడు. ఇతఁడు అదితికశ్యపుల పుత్రుఁడు, శచీదేవి పెనిమిటి, జయంతునితండ్రి, స్వర్గలోకమున అమరావతీరాజధానియందు దేవతలకు రాజై అష్టదిక్పాలకులలో తూర్పుదిక్పాలకుఁడును, ఐరావతము ఉచ్చైశ్శ్రవము వజ్రము నందనము, వరుసగా ఏనుఁగు గుఱ్ఱము ఆయుధము ఉద్యానవనమునుగాఁ గలవాఁడు నైనవాఁడు.

వృషభవాహనుఁడు=ఈశ్వరుఁడు. 292 వృత్తములో శంభువు—చూడు.

హంసవాహనుఁడు=బ్రహ్మ. ఇతఁడు—శ్రీమన్నారాయణుని నాభికమలమందు జన్మించి త్రిమూర్తులలో నొక్కఁడై జగత్సృష్టిస్థితిసంహారములలో సృష్టికర్తయు, సరస్వతీదేవికి పెనిమిటియు, తనమానసపుత్త్రులైన మరీచ్యత్త్ర్యంగిరసాది నవబ్రహ్మలకును సనకసనందన నారదాది పరమజ్ఞానసంపన్నులకును తండ్రియునై మఱియు తనఛాయనుండి కర్దమప్రజాపతిని తనభ్రూమధ్యమునుండి అర్ధనారీశ్వరుఁడైనరుద్రునిఁ బుట్టించి సత్యలోకాధిపతి యైనట్టిచతుర్ముఖబ్రహ్మ.

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ విహస్య, ఈదృశీ ముత్కర్షపిశునా మరవిందాలయాయా నిందా మభినందామి ॥ 676

వ. విహసించి, యిట్టివిశేషసూచకమైన నీరజనిలయ నిందావాచకమును నయిలి మభినందించుచున్నాను.

వృ॥కిం దర్పదాయకధనోపచయప్రమత్తైః
కందర్పసాయకహతైః క్షితిపైరిహేతి
సంతఃపురందరనుతాం త్వరవిందనాభే
రంతఃపురం తదవనా వనుచింతయంతి॥ 677

అ. సంతః=సత్పురుషులు, దర్పదాయక-ధన-ఉపచయ-ప్రమత్తైః=గర్వము నిచ్చునట్టి-ద్రవ్యముయొక్క-అభివృద్ధిచేత-మదించినవారును, కందర్పసాయక-హతైః=మన్మథబాణములచే-కొట్టఁబడినవారునైన, క్షితిపైః=రాజులచేత, ఇహతు=ఈలోకములోనో, కిం=ఏమిప్రయోజనము? ఇతి=అని, తదవనౌ=వారిభూమియందు, పురందరనుతం=దేవేంద్రునిచే వినుతింపఁబడిన, అరవిందనాభేః అంతఃపురం=పద్మనాభుని-అంతఃపుర స్త్రీయైన మహాలక్ష్మిని, అనుచింతయంతి=ధ్యానముచేయుచున్నవారు.

తా. ధనదర్పితులై మన్మథబాణహతులైన యీలోకపు రాజులవలన మనకేమి ఫలము కలదు ? ముల్లోకములకు నధిపతియైన దేవేంద్రునిచే

తనే పొగడఁబడుచుండెడి యీమహాలక్ష్మినే సకలసత్పురుషులును పొగడుచున్నారు.

తే. దర్పజనకధనకత కంరదర్పవశత
కలిగి చెలరేఁగుతేఁడులఁ గొగనక, ఘనులు
దనర నరవిందనాభునంతఃపురమున
సంతతమును జింతింతురు సంతరింప.

గ॥ పున రనుధ్యాయ సాంజలిబంధమ్ దేవీ ముద్దిశ్య॥ 678

వ. మఱల ననుధ్యానించి యంజలియు బంధించి యద్దేవిన యుద్దేశించి.

వృ॥మాత స్తే మధుసూదనప్రణయిని ప్రాత స్సరోజచ్ఛటా
ముష్టీముష్టివిచక్షణే శుభగుణే దృష్టీ నమస్కుర్మహే
అష్టాభిః కిల దృష్టిభిశ్చ తిసృభి ర్జుష్టా స్సహస్రేణవా
దేవా ద్వాదశభిశ్చ యద్విషయతా మేవార్థయంతే క్షణమ్॥

అ. హేమధుసూదనప్రణయిని=ఓవిష్ణువల్లభా! హేమాతః=ఓతల్లీ!అష్టాభిః=ఎనిమిదియు, తిసృభిః=మూఁడును, సహస్రేణవా=వేయును, ద్వాదశభిశ్చ=పండ్రెండునైన, దృష్టిభిశ్చ=కన్నులతోను, జుష్టాః=కూడుకొన్న, దేవాః=దేవతలు, యద్విషయతాంఏవ=ఎవరికన్నులకు తాము విషయముగానే, క్షణం=క్షణకాలమైన, అర్థయంతే=ప్రార్థించుచున్నారో; తే=అట్టినీయొక్క, ప్రాతస్సరోజ-చ్ఛటా-ముష్టీముష్టి-విచక్షణే = ఉదయకాలమందలి తామరలయొక్క-సమూహముతో-ముష్టిపోట్లయుద్ధమందు-సమర్థములై, శుభగుణే=మంగళకరములగు గుణములు కలవైన, దృష్టీ=కన్నులను, నమస్కుర్మహే=నమస్కరించుచున్నాము.

తా. ఓతల్లీ ! ఓవిష్ణువల్లభా ! ఆయెనిమిదికన్నులచతుర్ముఖుఁడును, ఆమూఁడుకన్నుల విరూపాక్షుఁడును, ఆవేయికన్నుల యింద్రుఁడును, ఆపండ్రెండుకన్నుల షణ్ముఖుఁడును ఏయమకన్నులకు తమను విషయముగా ప్రార్థించు

కొనుచున్నారో; అట్టిసీశుభకరములైన తామరకన్నులను నమస్కరించుకొనుచున్నారము.

సీ. తల్లీ ! సుర స్త్రీమణితల్లీ ! జనార్దన
ప్రణయినీ నీశుభప్రదసుదృష్టి
ప్రాతస్సరోజాతజాతద్యుతీతతీ
కలహాకృతాక్రాంతిసంకలితతుష్టి
మూఁడెనిమిదిపదితోడ రెండును వేయి
దృష్టుల దృష్టించుదేవతలును
విషయులుగా నభిలషిత మయ్యెను నొయ్య
దుగదృష్టి యయ్యెను నొగిని నెయ్య
తే. దదియ మానమస్కృతికిని గదియవచ్చి
చేయునాకృతికిని బరిష్కృతికి స్తుతిక
విషయ మగుఁగాక యగుజోక వెలయ లేక
యనుచు నెదఁ గోరికొనెద మే మనుదినంబు.

టి. ఒయ్యన్ = మెల్లఁగా, దుగదృష్టి=జంటచూపు, గా, అగుజోక=సంతోషము అగును.

గ॥ ఇత్యన్యతో వీక్ష్య సామోదస్॥ 680
వ. అని మఱొకప్రక్క నిరీక్షించి సామోదస్వాంతంబుగ.

అందు గరుత్మద్వర్ణనమ్.

ఇ. గరుత్మంతుఁడు—ఈయన-వేదస్వరూపము తో విష్ణుపరివర్గణద్వితీయుఁడై ఆమహావిష్ణువునకే వాహన, ధ్వజములునై యున్నయాయన. ఆయనయే యీశ్రీరంగక్షేత్రమున ధ్వజస్తంభసమీపమందు విభీషణుం డయోధ్యనుండి తెచ్చియుంచిన తిరుపగూడతోడి శ్రీరంగనాయకులను వైకుంఠమునకై కొనిపోవుటకై వచ్చినది తెలిసి యాశ్రీరంగనాయకుల యనుమతిచే మఱల నిటు

నటు కదలమెసలకుండునట్లు ఇక్కడి ద్వారపాలకులచేత కరచరణములందు శృంఖలాబద్ధులై యిప్పుడును కనఁబడుచున్నయాయన. (చూడు 81 పుట.)

వృ॥ఉగ్రరిపు నిగ్రహద విగ్రహ దివౌక
స్చక్రవృత శక్రమదవిక్రమ నిహంతా
మోదరస మాదరసమేత ఇహ పూర్ణం
ప్రతీక్షపతి పక్షిపతి రక్షియుగలం మే॥ 681

అ. ఉగ్రరిపు-నిగ్రహద-విగ్రహ-దివౌకశ్చక్ర-వృతశక్ర-మదవిక్రమ-నిహంతా=భయంకరులైన శత్రువులకు-తిరస్కారమునిచ్చునట్టి-యుద్ధముగల-దేవతల సమూహముతోఁ-జుట్టఁబడిన దేవేంద్రునియొక్క-గర్వమును పరాక్రమమునున్-పడఁగొట్టువాఁడును, ఆదరసమేతః=ప్రేమాతిశయముతోఁ గూడినవాఁడునైన పక్షిపతిః=పక్షిరాజైన గరుత్మంతుఁడు, ఇహ=ఇక్కడ, మే=నాయొక్క, అక్షియుగలం=కంటిజంటనుగూర్చి, పూర్ణం=సంపూర్ణమైన, మోదరసం=సంతోషరసమును, ప్రక్షిపతి=ఊఁపుచున్నాఁడు. (ఇందువదనావృత్తము.)

తా. శత్రువులను నిగ్రహించుటకై దేవతలతోడఁ గూడియుండు దేవేంద్రునిఁగూడ అతిక్రమించి అమృతమును దెచ్చిన యాగరుత్మంతుఁ డత్యంతసంతోషముతో మనకన్నులకును సంతోషదాయకుం డగుచున్నవాఁడు.

క. దరదరభటపటల పురం
దరదరకరకరరుహాంశు ధరధరనాథో
ద్ధరణరణోడ్డమసుమరు
ద్గరుద్గరుత్మంతుఁడు గనఁ గనుపండు గిడెన్.

అ. దరత్-అర-భటపటల-పురందరదర-కరకరరుహాంశు= అతిశయించుచున్న-వేగముగల-వీరభటులసమూహముతోడి-దేవేంద్రునికి భయమును-చేయునట్టిగోళ్లుగలవాఁడును, ధరః=భూమియందు, ధరనాథ-ఉద్ధరణ-రణ-ఉడ్డమరు-మరుత్-గరుత్-గరుత్మంతుఁడు=పర్వతరాజుల-ఉద్ధరించుటకై-యుద్ధ

మందు-డమరువాద్యమును మించిన-గాలితోడి - రెక్కలుగల-గరుడుఁడు, కనన్ = చూడఁగా, కనుపండుగు=కంటివేడుకను, ఇడెన్ =ఇచ్చెను.

కృశానుః—కృశానువు.—

గ॥ కిం వర్ణయసి సువర్ణ మము మతిక్రాంత మర్యాదమ్॥ 682

వ. మర్యాదనే మించుచున్న యీసుపర్ణు వర్ణించుచున్నాఁడ వేమి?

తథాహి.—అట్లెకదా?

వృ॥అధిగతనిగమాంగోఽపి
ద్విజరాజోఽప్యచ్యుతం దధానోఽపి
నిజగార కథంకారం
నిశ్శంకం భిల్లపల్లికాం గరుడః॥ 683

అ. అధిగత-నిగమ-అంగోపి = పొందఁబడిన-వేదములే స్వరూపముగాఁగల-అవయవములు కలవాఁడయ్యును; ద్విజరాజోపి=బ్రాహ్మణులలోను-పక్షులలోను శ్రేష్ఠుఁడయ్యును; అచ్యుతం=విష్ణువును-మామిడిని, దధానోపి=ధరించువాఁడయ్యును; గరుడః=గరుత్మంతుఁడు, భిల్లపల్లికాం=బోయపల్లెను, కథంకారం=ఎట్లు, నిశ్శంకం=జంకులేక, నిజగార=భక్షించెను?

తా. ఈగరుత్మంతుఁడు "సుపర్ణోసిగరుత్మాన్ త్రివృత్తే శిరోగాయత్రమ్" అని తనసకలావయవములును వేదములుగాను, తాను బ్రాహ్మణశ్రేష్ఠుఁడుగాను, మఱి భగవానుని సదా వహించువాఁడుగాను నుండియు; జంకులేక తా నా బోయపల్లె నెట్లు భక్షించువాఁ డయ్యెను?

ఆ. అచ్యుతాశ్రితుండు నధిగతశ్రుతికుండు
విశ్రుతుం డితండు ద్విజవరుండు
పూర్ణతరతనూనువర్ణసుపర్ణుఁ డా
బోయపల్లె మీనిపోన మాయె.

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ పక్షిరాజస్య భిల్లపల్లీనిగరణే సాధుజనానుగ్రహః సాధుజననిగ్రహసామర్థ్యం సదసద్వివేచనచాతుర్యంచ విజృంభితం తత్కథం భూషణమేవ దూషయతి భవాన్॥ 684

వ. పక్షిపుంగవుఁడా బోయపల్లియ మ్రింగెడువిషయమున సాధుజనుల ననుగ్రహించుటయందును, అసాధుజనుల నిగ్రహించుటయందును సామర్థ్యము, ఇది సత్తది యసత్తను వివేచనమునందుఁ జాతుర్యమును విజృంభింపఁబడినయది; అది యెట్లు దూషణమే యగును? నీవు దాని భూషించుచునే యున్నావు.

శృణు.—వినుము.—

వృ॥ గరుడో గిరన్ కమపి కిల్బిషావిలమ్
ఖలభిల్లజాత ముషితం తదంతరే
నిరజీగల న్నిజగలా దిలాసురమ్
భవతః ప్రపన్నమివ పన్నగేశయః॥ 685

అ. గరుడః=గరుత్మంతుఁడు, కిల్బిషావిలం=పాపములచేత చుట్టఁబడినట్టి, కమపి=ఒకానొక అవాచ్యమైన, ఖలభిల్లజాతం=దుష్టులగు బోయలసమూహమును, గిరన్=మ్రింగుచు, తదంతరే=వారినడుమ, ఉషితం=కలియఁబడియున్న, ఇలాసురం=బ్రాహ్మణుని, నిజగళాత్=తనగొంతునుండి, పన్నగేశయః=శేషశాయియైన విష్ణువు, ప్రపన్నం=ప్రపత్తినిష్ఠుని, భవతః=సంసారమునుండివలె, నిరజీగలత్=వెడలించెను.

తా. ఈగరుత్మంతుఁడు మహాపాపులైనపులిందులనెడి బోయలనందఱను మ్రింగి, వారిలో కలిసికొనియున్న యొకబ్రాహ్మణుని తనకంఠములోనుండి, శ్రీమహావిష్ణువు తనకు శరణాగతుఁడైనవానిని సంసారములోనుండివలె, వెడలఁజేసెను.

తే. గరుడుఁ డఘముల విఘటించి కీ పరిఢవిల్లు
భిల్లనికరము మ్రింగి, లోకిడిల్లపడ, కి
శాత్మజుని నుద్ధరించె గళాంతరమున
నుండి హరి శ్రితు సంసృతినుండిపోలె.

గ॥ హంత ! శకుంతపురందరస్యాస్య స్వచ్ఛందవిహారావసరే ప్యపి
అభంగురమేవ స్వామికైంకర్యమ్॥ 686

వ. ఆహా ! యీవిహగేంద్రునకు స్వేచ్ఛావిహారసమయములం
దును స్వామికైంకర్య మభంగురకార్యమే.

యతః.—ఏలనిన.—

వృ॥ స్వజ్యేష్ఠప్రేర్యహార్యాశ్రితరథఘృణిమన్మండలస్థాచ్యుతాప్యం
సన్మార్గం పక్షవాతోద్గతధరణిరజశ్ఛన్న మేతజ్జవేన
కల్లోలై రుల్లలద్భిః ప్రచలజలనిధేః క్షాలయన్ ఘూర్ణదర్ణః
ప్రేంఖడ్డిండీరఖండచ్ఛలకుసుమకులై ర్మండయత్యండజేంద్రః॥

అ. అండజేంద్రః=పక్షిరాజైన గరుత్మంతుఁడు, పక్షవాత-ఉద్గత-ధరణీ-రజః-ఛన్నం=రెక్కలగాలిచేత-లేచిన-నేలదుమ్ముచేత కప్పఁబడినదియు, స్వజ్యేష్ఠ-ప్రేర్య-హారి - ఆశ్రితరథ-ఘృణిమత్ - మండలస్థ-అచ్యుత-ఆప్యం=తనఅన్నయైన అనూరునిచేత-ప్రేరింపఁదగిన-గుఱ్ఱములచే-చేర్పఁబడిన రథముగల-సూర్యునియొక్క-మండలమం దుండునట్టి, నారాయణునిచే-చేరఁదగినదియు నైన, సన్మార్గం=మంచిమార్గమును - ఆకాశమును, ఏతజ్జవేన=ఈ గాలివేగముచేత, ప్రచలజలనిధేః=కలఁకఁబాఱుచున్న సముద్రముయొక్క, ఉల్లలద్భిః=లేఁగుచున్న, కల్లోలైః=గొప్పయలలచేత, క్షాలయన్ = ప్రక్షాళించుచు, ఘూర్ణత్-అర్ణః-ప్రేంఖత్-డిండీరఖండచ్ఛల-కుసుమకులైః=తిరుగులాడుచున్న-నీటిలోనుండి-లేఁగుచున్న - నురుగుగడ్డలనెడి నెపముగల-పూలగుములచేత, మండయతి=అలంకరించుచున్నవాఁడు.

తా. ఈగరుత్మంతుఁడు తనఱెక్కలగాలికి తేఁగి నేలదుమ్ము కమ్ముకొని యున్నదని ఆకస్నాగమనెడి యాకాశమును ఆగాలివేగమునఁ గలఁకఁబాఱు సముద్రపుఁగల్లోలములతో ప్రక్షాళించి, పైకి తేఁగు నురుగుగడ్డలచేత పూలగుత్తులచేతవలె అలంకరించినవాఁ డాయెను.

మ. అరుణప్రేరితవాజిరాజిరథసూర్యప్రాంతబింబాంతరం
బిరవై భాసిలుశౌరిదారిన్వగరుత్తేన్వచ్ఛానముద్ధచ్ఛదు
ద్ధురవాతోత్థితభూరిభూరజము నుద్ధూతాబ్ధినిర్ధూతపు
ష్కరగంగత్పృథుభంగసంఘములఁ బ్రక్షాళించి డిండీరఖం
డలసత్పుష్పగుళుచ్ఛముల్నెఱపెడిన్ దార్క్ష్యుండ పేక్షావడిన్.

పున రభిధ్యాయన్.—మఱి స్మరించుచు.—

వృ॥ యద్వీక్షా ధైర్యరక్షాంకిలపులకభృతాం ధావతాం దైవతానాం
సేవాసమ్మర్దకాలే గిరిశఫణిగణాద్బిభ్యతా మధ్యతాసీత్
సోఽయం గాంగేయపృథ్వీధరవరశిఖరచ్ఛాయసచ్ఛాయకాయః
భిందన్ బృందం రిపూణాం కలయతు కుశలం ఛాందసో నశ్శకుంతః॥

అ. సేవా-సమ్మర్ద కాలే=భగవత్సేవయందు-ఇరుకుపాటుతోడి కాలములో, గిరిశ-ఫణిగణాత్=శివునియొక్క - సర్పసమూహమువలన, బిభ్యతాం=భయపడుచు, పులకభృతాం=గగ్గురుపాటు పొందినవారై, ధావతాం=పరుగిడుచున్న, దైవతానాం=దేవతలకు, యద్వీక్షా=ఏగరుత్మంతుని దర్శనము, ధైర్యరక్షాం = ధీరత్వసంరక్షణమును, అభ్యతాసీత్కిల = చేసెఁగదా? సః=ఆ, అయం=ఈ, ఛాందసః=వేదమయుఁడై, గాంగేయపృథ్వీధర-వరశిఖరచ్ఛాయ-సచ్ఛాయ-కాయః=బంగారుపర్వతముయొక్క-మేలైన శిఖరాలఛాయ కలదై-మంచికాంతులు కలదైన-శరీరము కలవాఁడైన, శకుంతః=పక్షిస్వరూపుఁడగు గరుత్మంతుఁడు, రిపూణాం=శత్రువులయొక్క, బృందం=సమూహమును, భిందన్=భిన్నపఱచుచు, నః=మాకు, కుశలం=క్షేమమును, కలయతు=కలుగఁజేయునుగాక!

తా. ఈగరుత్మంతుఁ డాభగవంతుని సేవించుటకై వచ్చి, తమతోఁగూడ నుండు నీశ్వరునిశరీరములో భూషణములై యుండు వాసుకి మొదలైన సర్పరాజులఁ జూచి భయపడుచు, వడఁకుచు, పరుగిడుచుండు దేవతలకు ధైర్యము గలుగఁజేయుచును; శత్రువులను పడఁగొట్టుచును; మేరువువలె బంగారుశరీరముతో, వేదస్వరూపముతోను మమ్ము సంరక్షించు చుండుఁగాక!

మ. తనవీక్షఁ ధృతిరక్ష సేయు దితిజాశేతస్పర్థి సేవార్థిదే
వనికాయంబునకుఁ దదంతరహరశ్వ్యాళావళీభీతినూ
డనిఁ బాడఁ గని తోడ నేతఁ, డతఁడేడత్యుష్టాపవాభుండు దా
నొనరించుఁ మదరాతిఘాతి గరుడుం డెమ్మిభద్రంబొగిన్.

సం. ఏయతఁడు ఆరాక్షసవిరోధి యైన విష్ణువుయొక్క సేవ నపేక్షించెడి దేవతలకు వారలలోపల నీశ్వరునిభూషణము లైన సర్పసమూహములభయము చేత పాఱిపోఁగఁ జూచి, తోన తనకటాక్షమున ధైర్యముతోడి రక్షణము చేయునో; అతఁడు మిక్కిలి బంగారమువలె కాంతికలిగినవాఁడై శత్రుసంహారకుఁడైన తాను గరుత్మంతుఁడు వరుసగా అధికమైనక్షేమమును జేయును గాక!

పున స్సవిస్మయమ్.—మఱి యచ్చెరువడి.—

వృ॥నగరూప ముపైతి యుక్తమంగీ
కృతశాఖోఽపి సుపర్ణ ఉన్నతోఽపి
వినతైకవిధేయ ఏష చిత్రం
స్థిర మామోగమధాన్మథోర్ధ్వవక్షాత్॥ 689

అ. అంగీకృత-శాఖోఽపి=స్వీకరింపఁబడినవియు-అవయవములుగాఁ జేసికోఁబడినవియునైన-బుక్కు మొదలైనకళలు - కలవాఁడైనను, సుపర్ణః=మంచి ఱెక్కలు-ఱెక్కలుగలవాఁడు, ఉన్నతోఽపి=పొడవైనవాఁడయ్యును; నగ-రూపం=వృక్షముయొక్క - మేరుపర్వతముయొక్క-స్వరూపమును, ఉపైతి=పొందుచున్నాఁడు; యుక్తం=ఇదిసరే? వినతైక-విధేయః=ఆశ్రితులకు-తల్లియైన

వినతకు ముఖ్యముగ-అడఁగినవాఁడైన, ఏషః=ఇతఁడు, మధోః=వసంతఋతువుకు-మధు వను రాక్షసునకు, విపక్షాత్=విశేషమిత్రమై-శత్రువైనభగవానుని వలన, స్థిరం=స్థిరమైన, ఆమోదం=వాసనను-సంతోషమును, అధాత్=ధరించెను. చిత్రం=ఆశ్చర్యము! (శ్లేషానుప్రాణిత విరోధాభాసాలంకారము.)

తా. ఋక్శాఖాదివేదాంగములే అంగములుగాను, తల్లియైన వినతకు విధేయుఁడుగాను, మహోన్నతుఁడుగాను, మంచిఱెక్కలు కలిగినవాఁడుగాను నున్న యీగరుత్మంతుఁడు కొమ్మలతో మహోన్నతమై ఆశ్రితులకు అణఁగినదై యుండు వృక్షమువలె మధుగాక్షసునకు శత్రువుగాను వసంతర్తువుకు మిత్రముగాను,నుండుభగవంతునివలనసంతోషమును పరిమళమును వహించుచుండెను.

తే. నగముగతి సుపర్ణుఁడు సమున్నతుఁడు నగుచు
శాఖసంగీకృతాఖిలశాఖుఁ డగుచు
వినతివినతుఁడు నామోదకమును లభించె
స్థిరత మధువిపక్షుని గొని చిత్ర మరయ.

గీ॥ అథ సర్వతః పురీం నిరీక్ష్య సాంజలిబంధమ్॥ 690

వ. తర్వాత సర్వత్ర పురి నిరీక్షించి యంజలి బంధించి.

వృ॥ శ్రీవల్లభ దాసేభ్యః
శ్రీరంగక్షేత్రనియత నాసిభ్యః
త్రుటితభవత్రాసేభ్యో
నమోస్తు కృతశిష్యధీవికాసేభ్యః॥ 691

అ. శ్రీరంగక్షేత్రనియతవాసిభ్యః = శ్రీరంగదివ్యక్షేత్రమందు నియతముగా వసించువారును, త్రుటితభవత్రాసేభ్యః=త్రుంచివేయఁబడిన పాపములవలని భయముకలవారును, కృతశిష్యధీవికాసేభ్యః=చేయఁబడిన శిష్యులయొక్క జ్ఞానాతిశయము కలవారునైన, శ్రీవల్లభదాసేభ్యః=శ్రీపతిభక్తులకు, నమః=మానమస్కారము, అస్తు=అగుఁగాక.

తా. ఈ శ్రీరంగమనెడి దివ్యక్షేత్రమున వాసముచేయుచు, సకల దోషవిము క్తులై, శిష్యులకును జ్ఞానప్రదాతలైయుండు శ్రీవైష్ణవులకు దండప్రణామములు చేయువాఁడను.

క. హరిదాసుల శ్రీరంగ
స్థిరవాసుల రచితశిష్యశేధీభాసుల భా
సురచిత్తవికాసుల ధుత
దురితత్రాసుల నెరంగుకొదును దునుమఁగలిన్.

టి. కలిన్ = దోషమును, తునుమన్ = త్రుంచుటకై, ఎరంగుదున్ = నమ స్కరింతును.

కృశానుః — కశానువు. —

గ॥ సఖే! సర్వా నేతత్పురవాస్తవ్యా న్మాస్మభవా న్నమస్కార్షీత్ ॥ 692

వ. ఈరంగనగరమందు నివసించుకొందఱకు నీవు నమస్కారము కావింపకుము.

శ్లో॥ నిబిడీసగుణస్తోమై
ర్హరిదాసై రలంకృతే
అట్టశూలాః కతిపయే
పట్టణేస్మి న్ప్రతిష్ఠితాః॥ 693

అ. నిబిడీసగుణస్తోమైః = దట్టములైన సుగుణములసమూహము గల, హరిదాసైః = భగవద్భక్తులచేత, అలంకృతే = అలంకరింపఁబడిన, అస్మిన్ = ఈ, పట్టణే = శ్రీరంగమందు, అట్టశూలాః = అన్నమునమ్మువారు, కతిపయే = కొందఱు, ప్రతిష్ఠితాః = ప్రతిష్ఠింపఁబడియున్నవారు.

తా. ఈ శ్రీరంగక్షేత్రమందుఁ గొందఱు సుగుణసంపన్ను లుండియు, మఱి కొంద ఱన్నము విక్రయించుకొనువారు నున్నవారు.

క. హరిదాసులు గుణభాసులు
నిరతము నీపురిఁ గరంబు నివసింతురె, యై
న, రమేశనివేదిత మో
గిరమును తో విలిచికొం ద్రాకగిని గొంద అహో!

గ॥ ఇతి నిరూప్య సవిస్మయమ్॥ 694

వ. అని నిరూపించి విస్మయము నతిశయించి.

వృ॥ శక్రాద్యర్థం హవిరఘహరం శౌరిణాఽఽస్వాదితం యత్
దత్తం విత్తగ్రహణచపలాః కేఽపి విక్రీణతే తత్
ధామ శ్రీమద్యది మధుజితా దీయతే స్వీయమేతే
నోత్తృప్స్యంతే ధనకణతృషా తచ్చ విక్రీణతేఽజ్ఞాః॥ 695

అ. శౌరిణా=విష్ణువుచేత, ఆస్వాదితం=ఆరగింపఁబడినదై, అఘహరం=సర్వదోషహరమైన, యత్ హవిః=ఏహవిర్భాగమైనయన్నము, శక్రాద్యర్థం = ఇంద్రాదులకొఱకు, దత్తం=ఈయఁబడినదో, తత్=ఆయన్నమును, విత్తగ్రహణచపలాః=ధనమును సంపాదించుటయందు చాపల్యగుణముగల, కేపి=కొందఱు, విక్రీణతే=విక్రయించుచున్నారు; మధుజితా=విష్ణువుచేత, శ్రీమత్ = సర్వసంపద్యుక్తమై, స్వీయం=తనదైన, ధామ=పరమపదము, దీయతేయది=ఈయఁబడినదేని, ఏతే=ఈ, అజ్ఞాః=అజ్ఞానులు, నోత్తృప్స్యంతే=తృప్తిపొందగలవారుకారు. తచ్చ=ఆపరమపదమును, ధనకణ-తృషా=అణుమాత్రమైనధనమునందుఁగూడ-లోభగుణముచేత, విక్రీణతే = విక్రయించుచునే యుందురు (అర్థాపత్త్యలంకారముచేత అలంకారధ్వని).

తా. ఈశ్రీరంగక్షేత్రమందు శ్రీరంగనాథుని కారాధనము చేసి, అనంతర మాయింద్రాద్యావరణదేవతలకు బలిగా అర్పించి, సకలదోషపరిహారక మైన యన్నమును ద్రవ్యచాపల్యముచేత ఇక్కడియజ్ఞులు అమ్ముకొందురుగాని, శ్రీరంగనాథుఁడు తానిచ్చెడు ఆపరమపదమును గూడ అద్రవ్యలేశాపేక్షచేతనే అమ్మివేసికొందురే కదా?

ఉ॥ శౌరిసమర్పితాన్నమును శక్రముఖాదుల కర్పణం బిడన్
వారు తదన్నము ల్ధనము దాఁపతికమ్మున కమ్ముకొందు రా
వారికె వారిజేతుణుఁ డవారిగ స్వీయపదంబె యిచ్చినన్
వారక దానినిన్ విలిచివత్తురె విత్తకణంబు కేనిటన్.

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ మందమతే ! మైవంభాణీః॥ 696

వ. ఓమందమతీ ! ఈచందము పలుకవలదు.

వృ॥కింకిం నజీర్యతి ముకుందపదారవింద
ద్వంద్వాభివందనకృతామిహ దేహభాజామ్
అత్యద్భుతౌషధవిశేషనిషేవకాణా
మాపాదయేతకి మనర్థ మపథ్యసేవా॥ 697

అ. ఇహ=ఇక్కడ, ముకుంద-పదారవింద ద్వంద్వ-అభివందనకృతాం=భగవానునియొక్క-పాదపద్మ యుగళములకు-ప్రణామములు చేయునట్టి, దేహభాజాం=ప్రాణులకు, కింకిం=ఏమేమి, పాపం=పాపము, నజీర్యతి=జీర్ణించదు? అత్యద్భుత-ఔషధ విశేష-నిషేవకాణాం = అత్యాశ్చర్యమైన-మందుభేదములను-అనుభవించువారికి, అపథ్య-సేవా=పథ్యముకాని పదార్థములను-అనుభవించుట, అనర్థం=చెడుపును, ఆపాదయేతకిం=కలిగించునా?

తా. ఈ శ్రీరంగమందు ఆశ్రీరంగనాథుని పాదపద్మములు సేవించువారికి మేలైనయౌషధములు తీసికొనువారికి పథ్యము తప్పిననుగూడ చెఱుపు గలుగనియట్లు ఏవిధమైన పాపమైనను నశియింపక పోదు.

ఆ. శ్రీపతిశ్రితులకు జీర్ణింపదే? యేన
మెది యెద్దైనఁ గాని విదితమే? య
పథ్యసేవ యేమి పడఁగఁజేయదు ? మహా
షధవిశేషసేవ సలుపువారి.

టి.ఏనము-ఏనస్సు=పాపము,ఏమిపడఁగఁజేయదు=ఏమిచెడుగుపడఁజేయదు.

గ॥ సమంతా త్పురీంనిరీక్ష్య సశ్లాఘమ్॥ 698

వ. అంతట నాపురి నిరీక్షించి యత్యంత శ్లాఘాసహితంబుగ.

శ్లో॥ రంగా దన్య దనంగారేః
కంసారేర్వా స్థలేష్వహో ।
కిం దృష్టం కిమపిక్షేత్రం
సప్తప్రాకార వేష్టితమ్॥ 699

అ. అనంగారేః=శివునియొక్కగాని, కంసారేర్వా=విష్ణువు యొక్కగాని, స్థలేషు=క్షేత్రములలో, రంగాత్=శ్రీరంగమునకంటె, అన్యత్=మఱియొకటి, సప్తప్రాకార వేష్టితం=ఏడుప్రాకారములచేత చుట్టఁబడినట్టి, క్షేత్రం=క్షేత్రము, కిమపి=ఏదియైనను, దృష్టంకిం=చూడఁబడినదా ? అహో=ఆశ్చర్యము !

తా. శివక్షేత్రములలోఁ గాని విష్ణుక్షేత్రములలోఁగాని ఇట్లు ఏడుప్రాకారములుగల క్షేత్రము మఱియొకటి చూచినది లేదు, ఇదాశ్చర్యము!

క. శ్రీరంగంబునకంటె౯
గోరంగ౯ మహి మఱియు నొక్కొండును క్షేత్రం
బారంగను సప్తప్రా
కారంబు హరిది హరునిది సీకంటే ? యొదియేన్.

కృశానుః—కృశానువు—

గ॥ వయస్య ! మైవం వ్రూచః ॥

వ. సఖా ! ఇటులు పలుకాడకుము ?

శ్రీజంబుకేశ్వరవర్ణనమ్.

(జంబుకేశ్వరము.— ఇది-కావేరీనది యుత్తరతీరమున త్రిశిరపురమునకును=తిరుచ్చినాపల్లికి పడమరప్రక్క పరమశివుఁడు అబ్లింగముగ అవహించి జంబూవృక్షముదగ్గర అఖిలాండేశ్వరితోఁగూడ దర్శనమిచ్చుచున్న జంబులింగేశ్వర స్వామి వసియించియుండు శివక్షేత్రము.)

శ్లో॥ అభ్యర్ణేఽస్యపురస్యైత దధిసహ్యాత్మజాతటమ్ ।
 శైవక్షేత్ర మవేక్షేథాః సప్తప్రాకారసంవృతమ్ ॥ 700

అ. అస్యపురస్య= ఈ శ్రీరంగమునకు, అభ్యర్ణే=సమీపమున, అధిసహ్యాత్మజాతటం=కావేరీతీరమందు, సప్తప్రాకారసంవృతం= ఏడుప్రాకారములచేత- శివునిప్రాకారములచేత చుట్టఁబడిన, ఏతత్=ఈ, శైవక్షేత్రం = శివసంబంధి క్షేత్రమును, అవేక్షేథాః=చూడుము?

తా. ఈ శ్రీరంగమునఁగాక, సప్తప్రాకారములుగలది హరిదిగాని, హరుని దిగాని క్షేత్రము మఱొకటి లేదు. అనుదానికై ఈశ్లోకమున సప్తప్రాకారసంవృతమని దీనియందు అర్థాంతరముగా సప్తశబ్దమునకు జటాధరార్థము చెప్పఁబడియె. (చూడు 612.)

క. కావేరీతీరముననె
 శైవక్షేత్రంబు కనుము ? సప్తప్రాకా
 రావృత మయినది యదియును
 నీవిష్ణుక్షేత్రమునకె యెప్పుడు నొరయున్.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ విహస్య ; సత్యం ; జటాధరప్రాకార సంవృత స్యాద్యశ్లేషస్యై
 పుణ్యేనైవ రంగసాధర్మ్యం సమర్థనీయమ్॥ 701

వ. నవ్వి, నిజము, జటాధరప్రాకారసంవృతంబై నయీనగరంబునకు సప్తశబ్దశ్లేషనై పుణ్యముచేతనే యీరంగముతో సాధర్మ్యము సమర్థనీయ మేయనుచు నిపుణంబుగను నిరూపించి.

వృ॥ నందత్కందర్పదర్పక్షపణనిపుణదృగ్వహ్నిసంపన్నఫాలా
 రుణ్యైః ఫణ్యగ్రగణ్యప్రకరమయతయా భీషణోభూషణైర్యః
 కాంతస్సాంతః పురస్సన్ కవలితగరలోరాజతే రాజతేఽద్రౌ
 మహాత్యం సహ్యాత్మజాగ్రే విహరతి సచిరం శంకరశ్శంకరోచిః॥

అ. యః=ఎతఁడు, నందత్-కందర్పదర్ప-క్షపణనిపుణ - దృక్ వహ్ని-సం పన్న-ఫాల-అరుణ్యాః=సంతోషించుచున్న - మన్మథగర్వమును-నశింపఁజేయుట యందు సమర్థమైన-నేత్రాగ్నితో-కూడుకొన్న-నొసటియందలి - ఎఱ్ఱఁదనము గలవాఁడును, ఫణిఅగ్రగణ్య-ప్రకరమయతయా=సర్పశ్రేష్ఠులయొక్క - సమూహమయమై యుండుటచేత, భూషణైః = ఆయాభరణములచేత, భీషణః= భయంకరుఁడును, కవలితగరళః=కబళముగాఁగైకొన్న- విషముకలవాఁడునై, రాజతే=వెండిమయమైన, అద్రౌ=పర్వతమందు, రాజతే=ప్రకాశించుచున్నాఁడో; సః=ఆ, శంఖరోచిః=శంఖమువలె తెల్లని కాంతులుకల, శంకరః=మహేశ్వరుఁడు, సాంతఃపురః=అంతఃపురస్త్రీతోఁ గూడినవాఁడును, కాంతస్సన్ = మనోహరుఁడువగుచు, మహ్యాం=ఈభూమియందు, సహ్యాత్మజాగ్రే = కావేరి ముందట, చిరం=బహుకాలముగా, విహరతి=విహరించుచున్నవాఁడు.

తా. బ్రహ్మమొదలు చీమ దోమవఱకు మోహింపఁజేయుచు జయశీలుఁడైన మన్మథుని యొక్క జయగర్వమును బోఁగొట్టు ఫాలనేత్రాగ్నితోను, భయంకరము లైన సర్పభూషణములతోను, కంఠమున విషముతోను, భయంకరుఁడయ్యును; శరీరమున ధవళవర్ణముతోను, పార్శ్వమున పార్వతితోను మనోహరుఁడై యామహేశ్వరుఁడీ కావేరీతీర జంబుకేశ్వరమున విహరించుచున్నవాఁడు.

సీ. విధ్యాదికీటాంత । విజయుంబునఁబట్టు
కందర్పదర్పంబు । కరఁగఁబెట్టు
చిచ్చఱదృష్టిన । క్రొచ్చర నెఱఁబారు
ఫాలభాగంబునఁ । బరఁగువాఁడు
ఫణిగణగ్రామణుల్ । మణిఫణాగ్రామము
ల్వెలయించు పలువిధంబులను మించు
భూషణావళులతో । భీషణావయవము
ల్గరళంబుగబళంబు । గలుగువాఁడు
తే. రాజతాద్రిని మెప్పు విరాజితుఁడును

నయిన వంతఃపురము నంది । యుండగలుచు
మద్దవిడి నిష్ఠఁ గావేరి । యొద్దఁ గాంచు?
శంఖకుచిరుఁడు విహరించు । శంకరుండు.

కృశానుః.—కృశానువు.—

గ॥ నాత్రస్థాతవ్యం యదిహ విశ్వవిలక్షణా రీతిరాలక్ష్యతే॥ 703

వ. సఖా! ఈకడ నిలిచినది చాలు, ఏల? యిట విశ్వవిలక్షణమైనవిధము కనఁబడుచున్నది.

శ్లో॥ యే తోయై ర్నాదేయై రభిషిక్తా స్తేహి తాప ముజ్ఝంతి!
ప్రత్యుత జహాతి తాపం కావేరీ శంకరాభిషేకేణ॥ 704

అ. యే=ఎవరు, నాదేయైః=నదీసంబంధమైన, తోయైః = జలములచేత, అభిషిక్తాః=అభ్యంజనముచేయఁబడిరో; తేహి=వారుకదా? తాపం = తాపమును, ఉజ్ఝంతి = విడుచుచున్నారు; ప్రత్యుత=మఱేమంటే? కావేరీ= కావేరీనది, శంకరాభిషేకేణ = మహాశివుని యభిషేకముచేత, తాపం= తాపమును, జహాతి = విడుచుచున్నది.

తా. నదీజలమున స్నానముచేయువారు తాపమును విడుచువారగుచున్నారుగాని, ఈకావేరి ఆశంకరుని యభిషేకముచేత తానును తాపమును విడుచునది ఆయెను. ఇది లోకవిలక్షణముకదా?

ఆ. లోకు లాపగాభి । షేకమునన తాప
ముజ్జగింత్రు మిగుల । నుజ్జగించు
శంకరాభిషేక । సంకలనమునఁ గా
వేరి తాన తాప । మౌర! కలద?

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ కుత ఏవమ్ కృశానుః శృణు తావత్॥ 705

వ. విశ్వావసుం డేల యీలాగని యడిగినఁ గృశానుండు వినుమని మరల నిట్లనియె.

వృ॥ గంగానుషంగాద్యమునా సదర్పే
త్యసహ్యతాపా బతసహ్యకన్యా ।
గంగాధరే స్వైరభిషిచ్యమానే
తోయైః స్వయం తాప మియం జహాతి॥ 706

అ. యమునా=యమునానది, గంగా+అనుషంగాత్=గంగానదియొక్క+సంగమమువలన, సదర్పా=గర్వసహితమైనది; ఇతి=అని, బత=అయ్యో! అసహ్యతాపా=సహింపఁగూడని మనస్తాపముకల, ఇయం=ఈ, సహ్యకన్యా=కావేరి, స్వైః=తనదైన, తోయైః=జలములచేత, గంగాధరే=గంగాధరుఁడైన మహేశ్వరుఁడు, అభిషిచ్యమానేసతి=అభిషేకము చేయఁబడుచుండఁగా, స్వయం=తాను, తాపం=తాపమును, జహాతి=విడుచుచున్నది.

తా. ఈగంగాసంగమముచేతనే ఆయమునానదికూడ తాపము త్యజించినదాయెనే; ఈకావేరీనదియు అయ్యో? ఓర్వఁగూడని మనఃపరితాపముకలదియయ్యె, ఆగంగాధరునికి తన జలముచేతనే అభిషేకము చేయుటవలనగదా? తాను తనపరితాపమునుఁ విడిచినదయ్యెను.

తే. యమునగంగానుషంగాన ✽ సమదయని య
సహ్యతాప తా నయి కటా! ✽ సహ్యకన్య
యల్లగంగాధరాభిషే ✽ కాభిషంగ
మునన తనతాపమెల్ల నిం ✽ పొనర విడిచె

గంగానది—ఇది 93 వ శ్లోకమునొద్ద వ్రాసియున్నది.

యమునానది:—ఇది సూర్యునివలన ప్రభవించి కళిందపర్వతమునుండి ప్రవహించి శ్రీకృష్ణుఁడు లీలామానుషవిగ్రహుండై యవతరించియుండు గోకుల బృందావనములందుండి బలరాముని హలాయుధమువలన నూఱుపాయలై పాఱుచుండునది.

కావేరీనది=సహ్యకన్య—ఈనది—544 వృత్తముపైగ చూడు?

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ ఈదృశం దూషణం గుణగ్రాహిణా మభిమతమేవ॥ 707

వ. ఇట్టిదూషణ మట్టిగుణగ్రాహుల కభిమతమే.

చోళదేశవర్ణనము.

(చోళదేశము.—ఇది భరతునితండ్రియయిన దుష్యంతునితమ్ముఁడు దుష్యంతునిపుత్రుఁడయిన కురుధామునిపుత్రుఁడు ఆక్రీతుఁడు, అతనిపుత్రులు పాండ్య చోళ కేరళులు మూవురు; వారిలో చోళుఁడు ఈకాంచీపట్టణమును రాజధానిగాఁజేసికొని యిదిమొదలు పాండ్యదేశమువఱకు పరిపాలించినదేశము.)

గ॥ ఇత్యన్యతో విమానం ప్రస్థాప్య సానందమ్॥ 708

వ. అని మఱొక్కప్రక్కకుఁ విమానముఁ గదలించి కరంబు నానందభరంబున.

అమీఖలు— ఇవికదా?—

వృ॥ వ్యాళాధిపేశయ శుభస్థలభూషితేలాః
క్ష్వేళాశనాయతనసాంద్రతరాంతరాళాః
చోళా విభాంతి పవమానవిహారవేళా
డోలాయమానసహకారనవప్రవాళాః. 709

అ. వ్యాళాధిపేశయ - శుభస్థల—భూషిత—ఇలాః = శేషశాయియైన విష్ణువుయొక్క - శుభాలయములచేత-అలంకరింపఁబడిన - భూప్రదేశములు గలదియు, క్ష్వేళాశన - ఆయతన - సాంద్రతర - అంతరాళాః = విషభక్షకుఁడైన శివునియొక్క - ఆలయములచేత - దట్టములైన - మధ్యప్రదేశములుకలవియు, పవమాన - విహారవేళా - డోలాయమాన - సహకార - నవప్రవాళాః = గాడ్పుయొక్క - సంచారకాలములందు - ఊఁగులాడుచున్న - మామిడివృక్షములయొక్క - క్రొంజిగుళ్లుగలవియునైన, చోళాః=చోళదేశములు, విభాంతి=ప్రకాశించుచున్నవి.

తా. ఈ చోళదేశములు మహావిష్ణ్వాలయములును,మహాశివాలయములును గలిగి; మంచిగాడ్పులును, మంచిమామిళ్లతోఁటలును గలిగియున్నవి.

తే. శ్రీశగౌరీశభవ్యని కేశములను
జోళదేశము లెడనెడ శోభిలు నిట
వాతపోతము చూతప్రవాళపాళి
నోలిఁ గేలికాడోలికాకేళి సేయు.

గ॥ నిపుణం విభావ్య సోత్కంఠమ్॥ 710

వ. నిపుణంబుగ విభావించి నిరుపమోత్కంఠాసహితంబుగ.

శ్లో॥ నాగవల్లీ మతల్లీభిః కామినీభి రివాదరాత్ ।
పరిరబ్ధాః ప్రమోదంతే క్రముకాః కాముకా ఇవ॥ 711

అ. కాముకాఇవ=కాముకులువలె, క్రముకాః=పోఁకచెట్లు, ఆదరాత్= ప్రేమవలన, కామినీభిరివ=కామకాంగనలవలె, నాగవల్లీమతల్లీభిః = శ్రేష్ఠములైన తమలపాకుతీఁగలతో, పరిరబ్ధాః = చుట్టఁబడినవై—కౌఁగిలింపఁబడినవై, ప్రమోదంతే=సంతోషపడుచున్నవి.

తా. ఇక్కడిపోఁకచెట్లు తమలపాకుతీఁగలతోఁ గూడి, కామినులతోఁ గూడినకాముకులవలె కౌఁగిలింపఁబడుచున్నవి.

తే. నాగవల్లులఁ గొని యెల నాఁగలవలె
నాదరముమీఁద నాలింగ నాదికములఁ
గాముకులకులమునువలెఁ గ్రముకకులము
మేదినిని గనుమీ మెందు నామోద మొందు.

గ॥ ఇతశ్చ భవా నవేక్షతామ్॥

వ. ఇందునను నీవు గందువుగాక.

వృ॥ అభ్రం లిహా నహహా పశ్య? మరుద్వ్యాధూయాః
రోధోరుహాః పృథుఫలానిహ నాళికేరాః।

ఆగచ్ఛతే సవితృమండల మాశ్రితాయ
నాథాయ భక్తితఇవా త్తనవోపహారాన్॥ 712

అ. మరుద్వృధాయాః=కావేరియొక్క, రోధోరుహాః=గట్టునఁబుట్టినవై, అభ్రంలిహాన్=ఆకాశమునంటినవై, పృథుఫలాన్ = గొప్పఫలములుగలవైన, నాళికేరాన్ =నారికేళములను, సవితృమండలం=సూర్యబింబమును, ఆశ్రితాయ= ఆశ్రయించినతఁడై, ఆగచ్ఛతే=వచ్చుచున్నతఁడైన, నాథాయ=భగవంతునకు, ఇహ=ఇక్కడ, భక్తితః=భక్తితో, ఆత్త - నవ -ఉపహారాన్ ఇవ=చేకొన్న- క్రొత్తలైన - కానుకలనువలె, పశ్య=చూడుమా?

తా. ఈకావేరిగట్టునందలి టెంకాయచెట్టు లాకాశమునంటి సూర్యమండలమధిష్ఠించి వచ్చియుండు నా సూర్యనారాయణునకు కానుకలుగా సమర్పించుటకై ఫలించియుండునట్టులుండు గొప్పనారికేళఫలములతోనున్నవి. చూడు!

తే. అభ్రలిహములు కావేరి శుభ్రతీర
రుహము లురుఫలములు భూరి మహితనారి
కేళములు వచ్చురవిబింబ కేశవునకు
భక్తి నిచ్చుకాన్కల సరివచ్చుఁ గనుమ?

కృశానుః.—కృశానువు.—

గ॥ మమతుఏవం మతిః॥

వ. నాకును నీలాగుననే తలఁపుఁ గొలుపుచున్నయది.

వృ॥ లోలద్దీర్ఘదళా బృహత్తరఫలా వాతోల్లలద్ధూళిభిః
ఛన్నాః ప్రాంశుతమాః స్ఫురంతిపురతో యేనాళికేరద్రుమాః।
ధూమాస్వాదనపాత్రధారిణఇమే ద్రాఘిష్ఠచంచజ్జటా
భస్మోద్ధూలితమూర్తయో వివసనాః పాషండభేదాఇవ॥ 713

అ. యే=ఏ, నాళికేరద్రుమాః=టెంకాయచెట్లు, లోలత్ - దీర్ఘదలాః = వ్రేలాడుచున్న - నిడివిఆకులుకలవియు, బృహత్తర - ఫలాః=మిక్కిలిగొప్పవై

న - ఫలములుకలవియు, వాత - ఉల్లలత్ - ధూళిభిః=గాలిచేత - పైకిలేచుచు న్న - దుమ్ముల చేత, ఛన్నాః=కప్పఁబడినవియు, ప్రాంశుతమాః=మిక్కిలిపొడవులైనవియో; తే ఇమే=ఆయీవృక్షములు, ద్రాఘిష్ఠ-చంచత్ - జటాః=మిక్కిలిదీర్ఘములై - ఊఁగులాడుచున్న - జడలుకలవియు, ధూమ - ఆస్వాదన - పాత్ర - ధారిణః=పొగయొక్క-రుచిచూచుటకు - పాత్రమునుధరించునవియు, భస్మ - ఉద్ధూళిత - మూర్తయః=బసుమముచేత - పైకిఁబూయఁబడిన - శరీరముకలవియు, వివసనాః=వస్త్రహీనములునైన, పాషండభేదాఇవ=పాషండుల భేదములువలె, పురతః=ఎదురుగ, స్ఫురంతి=ప్రకాశించుచున్నవి.

తా. ఈటెంకాయచెట్లు నిడివాకులును, గొప్పఫలములునుగలిగి, గాలికి ఊఁగినదుమ్ముతగిలి; నిడివిజడలును, పొగత్రాగుపాత్రములును, పైఁగఁబూసికొన్న బసుమములును గలిగి; బట్టలుకట్టని పాషండులువలె కనఁబడుచున్నవి.

ఉ. చాలుదళాలు వాలుజడ ♦ చాలు మహాఫలసత్తమాలె ధూ
మాలను బీల్చుపాత్రలు దు♦మారము దోఁను భూతిపూఁత
యుత్తాలపునాళికేరములె ♦ తారువివస్త్రులు సర్వలింగులన్
బోలికమ్రోలఁగ్రాలెఁ గను ♦ పూర్ణవనాళులఁ జోళదేశముల్.

విశ్వావసుః ——విశ్వావసువు.——

గ॥ సహాస మన్యతో నిర్దిశ్య॥ 714

వ. నవ్వి మఱొకప్రక్కనిర్దేశించి.

వృ॥ పద్మిన్యాకర్షోచితగంధ ప్రసవాన్ ప్రపశ్య పున్నాగాన్ !
అతనూగ్రాశుగకలనా త్సాంప్రాప్తానధికరేణుసంపర్కాన్॥ 715

ఆ. పద్మినీ-ఆకర్ష-ఉచిత-గంధప్రసవాన్=పద్మలతలయొక్క- ఆఁడుఏనుఁగులయొక్క, పద్మినీస్త్రీలయొక్కయు-ఆకర్షణమునకు - తగిన- సువాసనపూవు లు-మదప్రసవములును గలిగియు, అతను-ఉగ్ర-ఆశుగ - కలనాత్=అధికమై-మన్మథునియొక్క-భయంకరమైన-గాలియొక్క=బాణములయొక్కయు- కూడికవలన, అధికరేణు-అధికరేణుసంపర్కం=ఎక్కువపుప్పొడితో- ఏనుఁగులతో-

సంబంధమును-సంభోగమును, సంప్రాప్తాన్ =పొందియున్న,పున్నాగాన్ = సురపొన్నలను- మొగయేనుఁగులను-పురుషశ్రేష్ఠులను, ప్రపశ్య=చూడుము!

తా. పుష్పవతులైనపద్మినీజాతి స్త్రీల నాకర్షించు మన్మథబాణాలతోడి సంభోగముగల పురుషశ్రేష్ఠులును, మదవతులైన ఆఁడుజాతి యేనుఁగుల నాకర్షించు గాడ్పులతోడి సంసర్గముగల మొగయేనుఁగు లట్లును, సువాసన పూవులుగల తామరతీఁగల నాకర్షించు వాసనగాలితోడి సంబంధముగల సురపొన్నచెట్లున్నవి. చూడు?

తే. పద్మినులను నాకర్షించి ప్రసనగంధ
ములను మఱిగొన్నపున్నాగములను గనుమ?
యతను విధుతాశుగములచే నధికరేణు
యోగమును వేగమునఁ గని యుక్తమిదియ.

గ॥ (పార్శ్వతో వీక్ష్య) అహో!మహోన్నతా జనపదానా మమే
షా మభిజాతతా, పశ్య! 716

వ. (పక్కనొక్క చూచి) ఆహా! మహోన్నత మీజానపదుల
యాభిజాత్యము! చూడు?

వృ॥ జ్యోతిష్టోమ స్సాంగ ఉక్థ్యోఽతి రాత్రోఽ
ప్యాప్తోర్యామ షోడశీ వాజపేయః।
ప్రౌఢాయజ్ఞాః పౌండరీకాదయో వా
చోళేష్వేతే నిత్యమేవ క్రియంతే॥ 717

అ. సాంగః=అంగసహితమైన, జ్యోతిష్టోమః=జ్యోతిష్టోమము; ఉక్థ్యః= ఉక్థ్యము, అతిరాత్రోఽపి=అతిరాత్రమును; అప్తోర్యామః=ఆప్తోర్యామము; షోడశీవాజపేయః = షోడశీవాజపేయము; ప్రౌఢాః=గొప్పలైన, పౌండరీకాదయః=పౌండరీకము మొదలైన, ఏతే=ఈ, యజ్ఞాః=యజ్ఞములు, చోళేషు=ఈ చోళదేశములందు, నిత్యం=ఎప్పుడును, క్రియంతఏవ= చేయఁబడుచు నేయున్నవి.

వ. సాంగము లైనజ్యోతిష్టోమోక్థ్యాతిరాత్రాప్తోర్యామ వాజపేయము లనెడియైదు నాల్గు మూడు రెండొక రాత్రులందును జేయు నధ్వరంబులును, అంతకంటె నధికరాత్రు లందుఁ జేయు పౌండరీకాదిక మహాధ్వరంబులును ఈ చోళ జనపదంబు లందు నిత్యంబును జేయుంబడుచున్నయవి.

కించ—మఱియు.—

శ్లో॥ గృహేగృహే పశ్య? కృతాగ్నిహోత్రా
శ్శాస్త్రౌషధోల్లాఘహృదో విదోషాః ।
పుణ్యోత్తరాః పండితపుండరీకాః
పునంతి వేదైకధనా జగంతి॥ 718

అ. శాస్త్రి-ఔషధ-ఉల్లాఘ-హృదః=శాస్త్రములనెడి- ఔషధములవలన-నిర్మలమైన-హృదయముగలవారును, కృత-అగ్నిహోత్రాః = చేయఁబడిన-హోమాగ్నిగలవారును, విదోషాః = దోషములులేనివారును, వేదఏకధనాః= వేదములే ముఖ్యధనముగాగలవారునైన, పండితపుండరీకాః=పండితులలో శ్రేష్ఠులైనవారు, పుణ్య-ఉత్తరాః=సుకృతములచేత ప్రధానులైనవారై, జగంతి=లోకములను, పునంతి=పవిత్రపఱచుచున్నవారు; గృహేగృహే = ఇంటింటను, పశ్య=చూడు?

తా. ఇక్కడ ఇంటింటను పండితశ్రేష్ఠులు. ఔషధములచేతవలె శాస్త్రములచేత పరిశుద్ధహృదయులై నిత్యాగ్నిహోత్రులును, వేదముఖ్యులును, సుకృతముఖ్యులునై యీదేశములను పవిత్రపఱచుచున్నవారు. చూడు?

తే. గృహగృహము సాగ్నిహోత్రు లనవహితశాస్త్ర
భేషజహృదయవిగళితదోషు లగుచు
నతులపుణ్యోత్తరులు పండితాధిపతులు
వేదధనులును భువనపవిత్రు లిచట.

టి. అవహిత...దోషులు=తెలిసికొనఁబడిన శాస్త్రము లనెడియౌషధము లచేత హృదయములందు విడిచిపోయిన వివిధదోషములు గలవారు.

కృశానుః.—కృశానువు.—

గ॥ ఏతద్విషయవిషయా శ్లాఘానుశ్లాఘా నకర్తవ్యా యతఏత
ద్దేశేవసతాం సతామ ప్యనేకప్రకారా దురాచారా ఉప
లభ్యంతే॥ 719

వ. ఈదేశవిషయమై స్తోత్రానుస్తోత్రములు సేయవలదు; ఏలంటే
ఈదేశముల వసించుసజ్జనులయు దురాచారంబు లనేకప్రకా
రంబులుగాఁ గనంబడుచున్నయవి.

శా. స్నాంతి ప్రాత రధిస్రవంతి విధివ త్సంధ్యాదికర్మాచరం
త్యగ్నీనా దధతే మఖాన్విదధతే శాస్త్రాణిచాధీయతే
అభ్యర్చంతి సురాన్ పరార్థ్య కుసుమై రంచంతికించాతిథీన్
అన్నైఃకింతుపురాతనై స్తనుమమీపుష్యంతి దుష్యంత్యతః.

అ. అమీ=వీరు, ప్రాతః=ఉదయాన, అధిస్రవంతి=నదులయందు, స్నాంతి=స్నానముచేయుచున్నారు; సంధ్యాదికర్మ = సంధ్యావందనాదికర్మను, ఆచరంతి=చేయుచున్నారు; అగ్నీన్=త్రేతాగ్నులను, ఆదధతే = హోమము చేయుచున్నారు; మఖాన్ = యజ్ఞములను, విదధతే = చేయుచున్నారు; శాస్త్రాణిచ=శాస్త్రములనున్, అధీయతే=అభ్యసించుచున్నారు; సురాన్ = దేవతలను, పరార్థ్యకుసుమైః = శ్రేష్ఠములైన పుష్పములతో, అభ్యర్చంతి= అర్చించుచున్నారు; కించ=మఱియు, అతిథీన్=అతిథులను, అంచంతి=పూజించుచున్నారు; కింతు=మఱియునో, పురాతనైః=ప్రాఁతలైన, అన్నైః=అన్నములచేత, తనుం=శరీరమును, పుష్యంతి=పోషించుకొనుచున్నారు; అతః = అందువలన, దుష్యంతి=(ఒకరొకరిని) దూషించుకొనుచున్నారు.

తా. ఈదేశపుబ్రాహ్మణు లుదయాననే లేచి స్నానసంధ్యాదినిత్యసత్కర్మ లాచరించి వేదశాస్త్రాదు లభ్యసించుచు, ఆహవనీయదాక్షిణాత్యగార్హపత్యా

గ్నులతో దర్శపూర్ణమాసాది యజ్ఞము లాచరించుచు, సూర్యనారాయణ మహేశ్వరాదుల నర్చించుచు, అతిథ్యభ్యాగతుల నాదరించుచు నున్నారు గాని; దినదినము ప్రాంతపడిపోయిన చలిదియన్నముతో శరీరము పోషించుకొంచు దూష్యులగుచున్నవారు.

మ. చలిదిఁ బాపమువారువీరలు నుషఃస్నానంబొగిఁ జేయుదుర్
కలసంధ్యాదికకర్మకాల్యము కడుఁ గావింత్రు కామ్యాహితా
గ్నులు త్రేల్తుర్ క్రతువుల్ చరింత్రు శ్రుతులుఁ ఘోషింత్రు దైవం
బులఁ, ఫలపుష్పార్చలొనర్తు రాతిథులఁ బాటింతురిం తేలకో?

ఇ. త్రేతాగ్నులు=కామ్యాహితాగ్నులు— ఆవహనీయ గార్హపత్య దాక్షిణాత్యములు.

గ॥ (పునర్నిరూప్య సవిస్మయమ్) కష్ట మేతద్దేశవాసినీనాం విలా
సినీనాం నిత్యమేవ లజ్జావ్యాప్తిరాహిత్యమ్॥ 721

వ. (మఱి నిరూపించి విస్మయ మతిశయించి) అయ్యో! ఈదేశ
వాసిను లయిన సువాసినులకు నిచ్చలును లజ్జయుఁ దెల్వియు
ననునవియే లేవయ్యో.

తథాహి.—అదే కదా?—

వృ॥ అపిహంత? చోలవాసస్థైర్యవతీనాం చిరాయ యువతీనామ్।
అపకం చులికాబంధౌ కుచకుంభావితివిరుద్ధ ముపలబ్ధమ్॥722

అ. హంత=అయ్యో! చిరాయ=బహుకాలముగ, చోలవాసః-వాసస్థైర్యవతీనాం=రైక-అను-వస్త్రమునందు చోలదేశమందు- నివసించుటయందు-నిలకడగలవారైన, యువతీనాం=యౌవనవంతులయొక్క, కుచకుంభౌ=కుంభముల వంటి కుచములు, అపకంచులికాబంధౌ = తొలఁగిపోయినరైకకట్టు కలవి; విరుద్ధం=ఈవిరుద్ధరీతి, ఉపలబ్ధం=పొందఁబడినది.

తా- అయ్యో ! స్త్రీలు రైకలు తొడుగుకొనువారుగానుండియు, ఈదేశవారి స్త్రీలకు రైకలు తొడుగుకొనకయే యుండుట లోకవిరుద్ధముకదా ?

క. కలయఁగఁ జోళీయలకే
లలితకళావతుల కైన ఱ లలిఁ గుచములఁ గం
చులికాబంధము లేమియు
కలిగించును గద? విరుద్ధ ఱ కార్యము ధరకున్

కించ.—మఱియు.—

వృ॥ అగూఢగాఢ స్తన కుంభికుంభ
మంభోజదంభోదయజైత్రనేత్రమ్ ।
చిత్తేన ధత్తే బత ! చోలదేశ
స్త్రైణం ప్రవీణం రతికాంతబాణమ్॥ 728

అ. అగూఢ-గాఢ-స్తన-కుంభికుంభం=మఱుఁగుపఱుచఁబడనివై - దట్టమైన-కుచములనెడి. ఏనుఁగుకుంభస్థలములుకలదియు, అంభోజ - దంభోదయ-జైత్రనేత్రం=తామరలయొక్క-గర్వాభివృద్ధిని-జయించునట్టి కనులుకలదియు నైన, చోళదేశస్త్రైణం=చోళదేశపుస్త్రీసమూహము, ప్రవీణంఅపి=సమర్థమైనదయ్యును; రతికాంతబాణం = (లజ్జఅనెడి) మన్మథబాణమును, చిత్తే=తన మనస్సున, నధత్తే=వహింపదు; బత=అయ్యో ?

ఈదేశపుస్త్రీలు రైకలేకయే ఏనుఁగు కుంభస్థలములవంటి స్తనములను, అందమునఁ దామరలనుమించిన కన్నులునుగలిగి, సమర్థురాండ్రయ్యును, మన్మథబాణాలవలన లజ్జయనునదియే మనస్సునలేనివారై యున్నారే ? అయ్యో ? ఇదేకదా ? లోకవిరుద్ధము ?

తే. నళిన దంభ విజృంభణ ఱ దళన నిపుణ
నయనలై కుంభి కుంభ స్త ఱ నముల మఱప
నందునను దనరెడు చోళ ఱ సుందరులకు
సిగ్గు స్మరశరమున మొగిఁ ఱ జెనక దెదను.

అపిచ.——మఱియు.——

వృ॥ నవార్తవమహోత్సవే నను సహస్రశస్సంగతాః
గృహాద్బహి రశంకితం గదితకామగాథాశతాః।
అహార్యకఠిన స్తనప్రకటనా దనాగస్వినో
మునేరపిమనోధృతిం చులుకయంతి చోళాంగనాః॥ 724

అ. చోళాంగనాః=ఈచోళదేశపు స్త్రీలు, నవ-ఆర్తవ-మహోత్సవే=క్రొత్తయైన-ఋతుమతి అగుటయనెడు - గొప్పవేడుకలో, గృహాత్ = ఇంటికంటె, బహిః=వెలుపల, సహస్రశః=వేలకొలఁది, సంగతాః = చేరినవారై; అశంకితం=జంకులేకుండ, గదిత-కామ-గాథాశతాః=చెప్పఁబడిన-మన్మథక్రీడలయొక్క - నూఱులకొలఁది కథలుకలవారునైనను, నను-ఛే? అనాగస్వినః=నిరపరాధియైన, మునేఃఅపి=మునికిఁగూడ, మనోధృతిం=మనసునధైర్యమును, అహార్య-కఠిన-స్తన-ప్రకటనాత్=కొండలవలె-కఠినములైన - స్తనములను-వెలిపఱచుటవలన, చులుకయంతి=చెఱుచుచున్నవారు.

తా. ఈచోళదేశపు స్త్రీలు పడుచుతనమున సమర్తకాలములలో ఇంటికివెలుపల గుంపులుగూడి యాటలపాటలతో మన్మథక్రీడలు పలుకుచు, ఛే? తమపైఁటలేని చనుగొండలఁ గనుపఱచుచు, కాముకునిఁగాక మునియైనవానిఁగూడఁ జంచలపఱచుచున్నారు.

పృథ్వి. సమర్తలకుఁ జేయు వేడుకలఁ జాల నందంబుగాఁ
బ్రమోదమున మూఁడు వేరజపుఁ బాటలం బాడుచున్
సమస్తమగు చోళకాంతలుఁ గుచాలఁ గాన్పించెదర్
తెమల్చి ముని నేనియుం దెరలఁ దేర్చుచుం దోడ్తనే.

గ॥ అతిదుస్సహామన్యత్॥

వ. తాళుకొనఁ గూడనిది మఱియొకటి.

వృ॥ నకేశేషు స్నేహో నచనయనయో రంజనకథా
నవా వీటీ వక్త్రే నచ కుచతటే చందనరసః।

నచాల్పోఽప్యాకల్పో నచ సువచనం నైవకుసుమం
న్నుపాత్వంపాపానాం ఫలముతబతాత్రత్యసుదృశామ్? 725

అ. ఉత=ఇంతేకాదు, బత=అయ్యో? పాపానాం=పాపిష్ఠులైన, అత్రత్యసుదృశాం = ఇక్కడనుండు స్త్రీలకు, కేశేషు=వెండ్రుకలలో, స్నేహః=నూనె, న=లేదు; నయనయోః=కన్నులందు, అంజనకథాచ=కాటుకయనుమాటయు, న=లేదు; వక్త్రే=నోట, వీటీవా=విడెమైన, న=లేదు; కుచతటే=లొమ్మునందు, చందనరసఃచ=గంధపురసమును, న=లేదు; అల్పోపి=కొంచెమైనను, ఆకల్పః=క్రొత్తసొమ్ము, న=లేదు; సువసనంచ=మంచివస్త్రముకూడ, న=లేదు; కుసుమం=పువ్వు, న=లేదు; స్నుపాత్వం=కోడలగుటే, ఫలం=ప్రయోజనము.

తా. ఇక్కడి స్త్రీలపాపమేమో? తాము తమయింటికోడండ్రుగానుండుటయే ఫలముగానెంతుగాని, తలవెండ్రుకలనూనెయైన, కంటఁగాటుకైన, నోటవక్కాకైన, ఱొమ్మునగంధమైన, ఏదైననొక్కక్రొత్తనగయైన; తుదకు మంచికోకైనఁ గలవారుగాఁ గనఁబడరు.

సీ. తలవెండ్రుకలు చిక్కు । తలఁగ దువ్వెన దువ్వి
చమురొకింతయుఁగాని । చరుమరకట?
కనుఱెప్ప లనువొప్పఁ । గనుగాటుకనొకింత
యద్దముఁగాని కని । దిద్ద రకట?
మొగమందు నగవంద । మగుసటు ల్కపురపు
విడెము నొకింతయు । వేయ రకట?
యురమునఁ బరిమళ । భరమునకై సిరి
చందన మొకయింత । యుంద రకట!

తే. మంచి తొడవులు కడు । మంచి మడుపులైన
మంచిపువ్వులు మఱి । మంచి బువ్వలైనఁ
గొంతకొంతైనఁ గొనరు । తరమంత నకట?
పేద లిండ్లను గోడండ్ర । కేది ఫలము?

అపిచ.—మఱియును.—

వృ॥ అంసౌచే దుదకుంభభారకిణితా వంఘ్రీపునర్గోమయ
స్థాయన్నాట్యమలీమసౌ కరతలం ఘాసచ్ఛిదాకర్కశమ్ ।
పాకాగ్న్యుత్థితధూమమేలనగలద్బాష్పావిలే లోచనే
కష్టం రిక్తగృహిస్నుషాత్వనరక స్త్రీణాం మహోదుస్సహః ॥

అ. అంసౌ=మూపురములు, ఉదకుంభభార- కిణితౌ=నీటికుండలబరువుచేత కాయకాసినవియు; అంఘ్రీ=కాళ్లు, పునః - గోమయ - స్థాయత్ - నాట్య- మలీమసౌ = మాటిమాటికి - పేడలో - అతిశయించుచున్న - త్రొక్కులాటల చేత - మురికైనవియు; కరతలం=అఱచేయి, ఘాసచ్ఛిదా - కర్కశం = పచ్చికగిల్లుటచేత - గడుసుపాఱినదియు; లోచనే = కన్నులు, పాక - అభ్యుత్థిత-ధూమ-మేలన - గలత్-బాష్ప - ఆవిలే-చేత్ = వంటనుండి - పైకిలేచిన- పొగయొక్క - కలియకచేత-జాఱుచున్న - కన్నీళ్ళచేత - కలఁకఁబాఱినవియు నాయెనేని, కష్టం=అయ్యో? రిక్తగృహి - స్నుషాత్వ- నరకః = పేదయింటి వారికి - కోడలుగా నుండుట యనెడు - నరకము, అహో=ఆహా! స్త్రీణాం= స్త్రీలకు, దుస్సహః = ఓర్వఁగూడనిది.

తా. ఇక్కడి స్త్రీలకు నీటికుండలు మోసిమోసి బుజాలు కాయలు కాసిపోవుటయు, కాళ్లు పేడత్రొక్కిత్రొక్కి మఱికలైపోవుటయు, చేతులు పచ్చిక పెరికిపెరికి గడుసుపాఱిపోవుటయు, వంటయింటి పొగ తగిలి తగిలి కన్నులు నీరు కాఱుచుంటయుఁ గలిగియుండుట వీరి కోడండ్రికమీఁద తాళఁగూడని నరకబాధయై యున్నయది. అయ్యో? ఎంతకష్టము?

చ. జలఘటిమోసిమోసి పరుసంబుతదంసయుగంబు,గోమయం
బులనిటుత్రొక్కిత్రొక్కిడనకముఁగ మలినంబుపదద్వయంబు
పెకఁ, బులుసటుపీకిపీకికరకముఁగ గఠినంబు కరద్వయంబు, వం
టలపొగనీరుకాఱునయనంబులయో?యిధనాలయస్నుషల్.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ వయస్య? మాదూషయ? చోళమండల వాసినోజనాన్॥
వ. దూషింపకుసఖా? ఈ చోళమండలవాసులను మానిసులను.

శా. యాభిస్సర్వపదార్థశుద్ధిరుదితా ॥ తాస్వప్సు దేవార్పితమ్
నిక్షిప్తంనిశిరక్షితం శుచిహవి ॥ ర్భక్ష్యేత చేత్కా-క్షతిః?
త్యాజ్యంశాస్త్రనిషేధత స్తదితిచే ॥ త్సాజ్యంసతైలంచతత్
భోజ్యంపర్యుషితంస్మరంతియదతో ॥ యోజ్యంనతద్దూషణైః॥

అ. యాభిః=ఏజలములచేత, సర్వపదార్థ శుద్ధిః=సకల వస్తువులకును పరిశుద్ధత, ఉదితా=పుట్టినదో? తాసు=అట్టి, అప్సు=నీళ్ళయందు, నిక్షిప్తం=ఉంచఁబడినదై, దేవార్పితం=దేవతలకు అర్పింపఁబడినదై, నిశి=రాత్రిలో, రక్షితం=కాపాడఁబడినదై, శుచి=పరిశుద్ధమైన, హవిః=హవిర్భాగమైన యన్నము, భక్ష్యేత చేత్=భక్షింపఁబడెనేని; కా=ఏమి, క్షతిః=చెఱుపు? ; తత్=ఆచలిఁదన్నము, శాస్త్రనిషేధతః = శాస్త్రమందు నిషేధించుటచేత, త్యాజ్యం-ఇతి చేత్=విడువఁదగినది-అనియేని; సాజ్యం=నేతితోఁగూడినది, సతైలం=నూనెతోఁ గూడినదియునైన, తత్ పర్యుషితం = ఆచలిఁది, యత్ = ఎందువలన, భోజ్యం=భుజింపఁదగినదిగా, స్మరంతి=తలఁచుచున్నారో? అతః=అందువలన, తత్=ఆచలిఁది యన్నము, దూషణైః=దూషించుటలతో, నయోజ్యం=చేర్పఁదగినదికాదు.

తా. శాస్త్రవిహితముగ పదార్థములన్నిటినిఁ పవిత్రపఱచు జలమునఁ గూడి, దేవతల కర్పింపఁబడి, యెలుకలు పిల్లులు మొదలైనవి యంటకుండుటకై రాత్రియంతయుఁ గాపాడఁబడి, పరిశుద్ధమైన హవ్యమును భక్షించినయెడల దోషము లేనియట్లే; శాస్త్రనిషిద్ధమైనను, చలిఁదియన్నము నేయి నూనియలతోఁజేరి భుజింపఁ దగినదైనది యనితలఁచుటచేత అది దూషింపఁదగినదికాదు. (ఇది 627 శ్లోకసమాధానము.)

చ. సకలపదార్థసార్థశుచి ॥ నల్పుజలంబుల దైవతార్పితం

బకుటిలబుద్ధిశుద్ధినిడి । యామినులం దభిరక్షితంబుఁ, గౌ
రికఁజలిఁదిగ భుజింపఁజెలు । పేమిదిశాస్త్రనిషిద్ధమైన, నేరి
మఁకఘృతతైలయుక్తమగు । నేనిదియాఁగద? శాస్త్రసిద్ధమున్.

శా. పాతివ్రత్యముపేత్య నిత్యమనఘా । చారావదాతాత్మనామ్
చోళీనాం యదికంచుకంనకుచయో । ర్మాలీమసీకా? తతః
నారీణాంసురతోపయోగ్యవయవ । స్పృష్టీకృతిర్దోష ఇ
త్యుక్తశ్చేదధరాపిధానమపికిం । నస్యాత్సదావాససా.

అ. పాతివ్రత్యం=పతివ్రతా ధర్మమును, ఉపేత్య=పొంది, నిత్యం=ఎప్పుడును, అనఘ-ఆచార - అవదాత-ఆత్మనాం = నిర్దోషమైన - నడవడిచేత - పరిశుద్ధమైన-మనస్సుకల, చోళీనాం=చోలదేశ స్త్రీలయొక్క, కుచయోః=కుచములయందు, కంచుకం=రైక, నయది=లేదేని; తతః=దానివలన, మాలీమసీ=మాలిన్యము, కా=ఏది? సురత ఉపయోగి- అవయవ-స్పృష్టీకృతిః=రతికి-ఉపయోగముగల - అంగములను-స్పష్టపఱచుట, నారీణాం=స్త్రీలకు, దోషఇతి=దోషమని, ఉక్తశ్చేత్=చెప్పఁబడినదేని; వాససా=వస్త్రముచేత,అధర-అపిధానం, అపి=పెదవిని-కప్పుటగూడ, కిం=ఏల? సదా=ఎప్పుడును, నస్యాత్=కలుగదు?

తా. పతివ్రతాధర్మము విడువక, మంచి నడవడికగల సకల స్త్రీలకును రైకలేక యుండుటవలన చెఱుపులేదు. సురతమున కుపయోగించు నంగములలో కొకలోని దానివలె పెదవిఁగూడ ఏల కోకతో మూసికొనఁగూడదు? (ఇది శ్లోక 629 సమాధానము.)

సీ. సతులు పాతివ్రత్య । సద్ధర్మ మెడపక
విధి విహితాచార । విదితకీర్తి
వెలసిన యా చోళ । నళినదళాక్షుల
యురముల అవిక లే । కునికివలని
చెడుపేమొకో? యుల । చెడివెలకైనను
సురతోపయుక్తము । లురుచిరాంగ

కముల స్పష్టము సేయఁ జి గరము దుష్టమనంగ
నఖిలాంగనలుఁగప్ప జె రధరమేల ?
తే. మధుర మకరందమనకంటె మధురతరపు
టమృతమునకంటె మధుర తరమౌ నసమ సుమ
హా కవివచనమునకంటె నతిమధురము
గనఁగ సురతాధి కోప యుక్తమదె గనుక.

శ్లో॥ ఇతిపార్శ్వతో౽వలోక్యసశ్లాఘమ్॥ 728

వ. పార్శ్వము విమర్శించి శ్లాఘించుచు.

కుంభఘోణశార్ఙ్గపాణివర్ణనము.

ఇ. (కుంభఘోణము— ఇది కుంభమువలె ఘోణము=ఘ్రాణము కలిగినది) అనఁగా ఈవిశాలమైన పట్టణాగ్రభాగము కుంభాకారముగా నుండినది యనుట. (మఱియే యది అతివిశాలమైన గోపురప్రాకారములతోను, స్నానమున పావనము చేయఁదగిన మాఘమఖాంగము = మామాంగము అనెడి తటాకముతోను, కోమలాంబాదేవీసహితుఁడైనపరమశివుఁడు కుంభేశ్వరుఁడనెడినామధేయముతోను దర్శనమిచ్చుచున్నపట్టణము.)

శ్లో॥ అస్య దేశస్య భాగ్యవత్త్వాఖల్వియత్తాపరిత్యక్తా॥ 729

వ. ఈదేశము భాగ్యముమితిమీఱినదియై యున్నయది.

యతో౽త్ర.—ఏలంటేనిట.—

వృ॥ మణిమయ ఫణితల్పే మల్లికా పుంజకల్పే
శమిత జగదభద్రాం సంశ్రయన్ యోగనిద్రామ్
దహర కుహరవర్తీ దేవతా చక్రవర్తీ
దలిత దురిత బాణే దృశ్యతే కుంభఘోణే. 730

అ. దహరకుహరవర్తీ=దహరాకాశాన వర్తించువాఁడైన, దేవతాచక్రవర్తీ=సకల దేవతలకును చక్రవర్తియగు శ్రీశార్ఙ్గపాణిస్వామి, దలితదురితబా

నే=తొలఁగఁగొట్టఁబడిన దోషములకు బాణమువలె నున్న, కుంభఘోణే=కుంభ
ఘోణమందు, మల్లికాపుంజకల్పే=మల్లెల సమూహముతో సమమైన, మణిమ
యఫణితల్పే=రత్నమయమైన శేషశయ్యయందు, శమిత జగదభద్రాం=శమిం
పఁజేయఁబడిన లోకముల అశుభములుగల, యోగనిద్రాం = యోగముతోడి
నిద్రను, సంశ్రయన్=చెందుచు, దృశ్యతే=కనఁబడుచున్న యతఁడు.

తా. సకలదోష విముక్తమైన ఈకుంభఘోణమున సకల దేవతా చక్రవర్తి
యైన శ్రీ శార్ఙ్గపాణిస్వామి మల్లెపూలవలె తెల్లన మెత్తన వాసనయుఁగలిగి
రత్నమయముగా నుండు నాదిశేషశయనములో పవళించి సర్వదోష పరిహా
రముగాను సర్వ క్షేమకరముగాను జ్ఞానానందమయమైన యోగనిద్రయం
దున్నవాఁడు.

ఆ. మల్లెశయ్యఁబోలె । మణిమయఫణిశయ్య
యోగనిద్ర జగద । మోఘభద్ర
నదిగో? దేవదేవుఁ । డంతరాత్మ ధుతాఘ
బాణమందుఁ గుంభ । ఘోణమందు.

ఇ. (శ్రీశార్ఙ్గపాణిస్వామి—వీరు ఈకుంభఘోణమందు హేమపుష్కరిణీ
తీరమున కోమలవల్లిత్తాయారుతో వైదికవిమానమున ఉద్యోగశేషశయనము
తో హేమమహర్షికి ప్రత్యక్షమై పూదత్త పేయ తిరుమళిశై తిరుమంగై ఆం
డాళు పెరియాళ్వారు నమ్మాళ్వార్ల మంగళాశాసనములతోను, మఱియు
కొంతసమీపమున కోదండపాణి చక్రపాణి సన్నిధులతోను సేవసాయించు
చున్న ఆరావముదు ప్పెరుమాళ్లు.)

గ॥ అంతర్నాగరికేం జన తామవేక్ష్యసశిరః కంపమ్॥ 731

వ. ఈదేశములోఁగ నాగరికజనుల నంతయుఁ గాంచి శిరఃకంపమ
ఔంతయుఁగావించి.

శా. స్నాత్వాసహ్య సుతాజలే శుచి తమాశ్భూత్వాజపాద్రిక్రమై,
ర్హుత్వాగ్నౌచహవిః, కృతేతరగిరాంకృత్వాచపారాయణమ్

నత్వాశార్ఙ్గధరం భవామయహరం । స్తుత్వాచతం భక్తితః
శ్రేష్ఠాఃకాలమమీక్షిపంతిబహవ । శ్శ్రీకుంభఘోణేద్విజాః.

అ. శ్రీకుంభఘోణే=ఈ సంపద్విశిష్టమైన కుంభకోణమందు, శ్రేష్ఠాః=శ్రేష్ఠులై, బహవః=అనేకులైన, అమీ=ఈ, ద్విజాః=బ్రాహ్మణులు, సహ్యసుతాజలే=కావేరీ జలమందు, స్నాత్వా=స్నానముచేసి; జపాదిక్రమైః=జపము మొదలైన కర్మలచేత, శుచితమాః=పరిశుద్ధులు, భూత్వా=ఐ; అగ్నౌ=అగ్నిహోత్రమందు, హవిశ్చ=హవిర్భాగమునుఁ, హుత్వా=వ్రేల్చి; కృత-ఇతర గిరాం=కల్పితములకంటె - వేఱైన వేదములయొక్క, పారాయణంచ=పారాయణమునుఁ, కృత్వా=చేసి, భవ-ఆమయ-హరం = సకల దోషములనెడి - వ్యాధులను - పరిహరించునట్టి, శార్ఙ్గధరంచ=శ్రీశార్ఙ్గపాణినిఁ, నత్వా=నమస్కరించి, తంచ=ఆభగవంతునిఁ, భక్తితః=భక్తితో, స్తుత్వా=స్తుతించి, కాలం=కాలమును, క్షిపంతి=కడపుచున్నారు.

తా. ఈ కుంభకోణమందు సకల బ్రాహ్మణులును కావేరీ స్నానముచేసి, జపహోమాది కర్మలుచేసి పరిశుద్ధులై, అగ్నిహోత్రములు జరిపి, వేదపారాయణములు చేయుచు, సర్వదోషములు పరిహరించునట్టి శ్రీ శార్ఙ్గపాణిని భక్తితో నమస్కారములుచేసి, స్తోత్రములును చేయుచుఁ గాలము గడపుదురు.

సీ. కావేరివారిని । గర ముపస్నానంబు
కావించికావించి । కలుషమడఁచి
జపములఁదపముల । జంకక చెంగక
జరిగించిజరిగించి । జగతిమించి
యనిశముశుచితము । లతులమానసముల
నగుచునునగుచును । నశుచితొలఁచి
యహరహంబుననాహి । తాగ్నిహోత్రంబున
వ్రేలిచివ్రేలిచి । వేగవలచి
తవిలి భక్తిని సమయ । త్రితయమునందు

శార్ఙ్గధర దేవసేవనా ౯ సలిపి సలిపి
కడపుదురు కాల మా ద్విజా ౯ లడరి యడరి
కుంభ ఘోణా మం దయగంధ ౯ ఘోణమందు.

టీ. అయగంధ-ఘోణమందు = శుభావహావిధుల వాసనకై (అఘ్రాణించు) ఘ్రాణము కలదియైన.

శ్రీ చంపకారణ్య రాజగోపాలవర్ణనము.

ఇ. (చంపకారణ్యము.— ఇది శంఖతీర్థ చక్రతీర్థ కృష్ణతీర్థాది తీర్థతీరము లతోడఁ గూడి గోబలీయ మహర్షి చేత తపస్సు చేయఁబడుచు, కంటికి సొంపును ముక్కున కింపును మనస్సుకుఁ దెంపును గలిగించుదానిపువ్వులతోను దాని సువాసనలతోను మనోహరములైన సంపెంగమ్రాఁకులచేత నలంకరింపఁబడుచు శ్రీ రాజగోపాలస్వామి వేంచేసియున్న క్షేత్రవిశేషము.)

ఇతశ్చ.—ఇందువలన.—

వృ॥ కుటీషు గోపీరుచిరాసు యోఽర్కభూ
తటీషు గోపాల ఇతి శ్రుతశ్చరన్
అకంపకారుణ్య ముపేత్య మోదతే
సచంపకారణ్య మగణ్యవైభవః॥ 732

అ. అర్కభూతటీషు=సూర్యపుత్రియైన యమునానదీతటులయందు, గోపీరుచిరాసు=గోపికలచేత మనోహరములైన, కుటీషు=గుడిసెలలో, చరన్=సంచరించుచు, గోపాలఇతి=గోపకుఁడని, యః=ఏభగవంతుఁడు, శ్రుతః=వినఁబడువాఁడై, అగణ్యవైభవః=లెక్కింప శక్యముకాని మహిమ కలవాఁడయ్యెనో! సః=ఆభగవంతుఁడైన గోపాలుఁడు, అకంపకారుణ్యం=నిశ్చలమైన కృపారసము కలుగునట్లుగా, చంపకారణ్యం=ఈ చంపకారణ్యమును, ఉపేత్య=చేరి, మోదతే=సంతోషపడుచున్నవాఁడు.

తా. ఆ యమునానదీతీరమున గోపికల గుడిసెలలో గోపాలుఁడని పేరితో

సంచరించుచు మహామహిమ కలవాఁడగుచున్న యాభగవంతుఁడు మిక్కిలి కృపతో నిప్పుడీ చంపకారణ్యక్షేత్రమం దానంద మందుచున్నవాఁడు.

(శ్రీ రాజగోపాలస్వామి.— వీరు రాజమన్నారుకోవిలె అను దివ్యదేశమందు ఆ చంపకారణ్యమున వల్మీకములో ఆవిర్భవించి యుండి, గోవే తనంత వచ్చి పొలగిలఁబండుకొని రెండువేళలలోను తనపాలీయ నీయఁగా; తాను దాని పానాహారములుగా నాస్వాదించుకొంచు, అక్కడి గోబలీయ ఋషిశ్రేష్ఠునికి ప్రత్యక్షమైనదేగాక, మఱియు నాయాప్రక్కల బాలగోపాల వేణుగోపాల రాజగోపాలాది స్వస్వరూపములతో చంపకవల్లి త్తాయారు తోఁగూడ సేవసాయించెడి రాజమన్నారుస్వామి.)

తే. యమున తటుల నా గోపికా § యుతనకుటుల
వేడ్క విహరించు గోపాల § విశ్రుతుండు
చంపకారణ్యమునఁదా న § కంప కరుణ
కలిగి క్రీడించెడును గను ? § ఘనమహుండు.

శ్లో॥ అత్రకిల రాజగోపాల పాదకమలముపాశ్రయత స్సాధుజన
స్యేదమిత్థ మనుసంధానమ్॥ 738

వ. ఇట నిటులేకదా ? శ్రీరాజగోపాల పాదపాథోజ సమాశ్రయ సాధుజనానుసంధాన మీయది.

శా. కోపాటోప దశావిశాల పరుషా § లాపాదిరూపా శుభ
వ్యాపారగ్లపితార్థిలోక హృదయై § ర్యాచాలపా శైరలమ్
తాపావిష్ట సకృత్ప్రపన్న జన ము § క్త్యాపాదనే దీక్షితమ్
పాపానా మపనోదనాయకుహనా § గోపాల మేవాశ్రయే.

అ. కోప - ఆటోపదశా - విశాల-పరుష-ఆలాప - ఆదిరూప - అశుభ-వ్యాపార-గ్లపిత-అర్థిలోక - హృదయైః = కోపముయొక్క - విజృంభణస్థితియందు-విస్తారమై-కఠినములైన- మాటలు - మొదలుగాఁగల రూపములతోడి - మంచివి కాని - ప్రవర్తనముల చేత - కష్టపెట్టఁబడిన - యాచక జనులయొక్క - మనస్సు

కలవారైన, భూపాలపాశైః=రాజాధములతో, అలం=చాలును; తాప-అభిష్ట-సకృత్ ప్రపన్నజన - ముక్తి-ఆపాదనే = తాపత్రయములచేత - ఆవేశింపఁబడినను ఒకసారియైన ప్రపత్తి నిష్ఠగలవారికి - మోక్షమును - ఇచ్చుటయందు, దీక్షితం=దీక్షవహించిన, కుహనానాగోపాలం=మాయతోఁ గూడిన రాజగోపాలస్వామిని, పాపానాం=పాపములయొక్క, అపనోదనాయైవ=విడుదలకొఱకే, ఆశ్రయే=ఆశ్రయించు చున్నాను.

తా. యాచకులమీఁద కోపముచేసి, గడుసుమాటలాడి, వారిమనసుకు కష్టమును గల్పించునట్టి రాజాధములతో నాకు పనియేమి? ఒక్కసారి ప్రపత్తిచేసినను, మూఁడు తాపములనుకూడ పోఁగొట్టి మోక్షమునిచ్చుటయే దీక్షగాగలిగిన యీ మాయారూపుఁడైన శ్రీ రాజగోపాలస్వామిని సేవించి, నేను సర్వపాపవిముక్తుఁడ నగుచున్నాఁడను.

శా. కోపాటోపమువేళ వైళమ కటూక్తుల్పల్కి, పైనరుల
వ్యాపారాంతర హీనులఁ బగఱ త్రోకవఁ బెట్టి, నెట్టించునా
భూపాలాధములఁ దొఱంగి, కుహనోకద్యూతుఁ శ్రితశ్రీదుఁ శ్రీ
గోపాలుఁ మదఘాపనోదనముకై కొల్తుఁ దలిర్తుఁ మదిఁ.

కృశానుః.—కృశానువు.—

X॥ అత్రాపి మే విరోధ ఏవ ప్రతిభాతి॥ 734

వ. ఈతనియందును నాకు విరోధమే తోఁచుచున్నయది.

యతః.—ఏలంటే?—

శ్లో॥ న్యస్తపాద స్సుమనసాం శీర్షేషు మధు హారీ ర్యహో?
మురారాతి ర్ద్విరేఫోఽపి చంపకారణ్య మాశ్రితః॥ 735

అ. సుమనసాం=పుష్పములయు . దేవతలయు, శీర్షేషు=పైభాగములందు-శిరస్సులందును, న్యస్తపాదః=ఉనుపఁబడిన పాదములుగల, ద్విరేఫోఽపి=భృంగమయ్యును=రేఫద్వయముతోడి మురారాతి శబ్దవాచ్యుఁడయ్యును; మురారిః=ఈ రాజగోపాలస్వామి, మధుహారీ=మకరందమును హరించుచు-మధు

రాక్షస సంహారియునై, చంపకారణ్యం=చంపకవనమును, ఆశ్రితః=ఆశ్రయించినవాఁడు. అహో=ఆశ్చర్యము ?

తా. పూలమీఁద వ్రాలుచు, తేనియను గైకొనుచు, భ్రమరమని ద్విరేఫములుగల యాభృంగము తనకు విరోధియైన చంపకవనమునుగూడ తాను ఆశ్రయించునట్లు; ఈ రాజగోపాలస్వామి దేవతల తలలమీఁదఁగూడ పాదము లుంచువాఁడై మురారాతియని రేఫద్వయముకూడఁ గలిగియు; మధుఁడను రాక్షసునిఁగూడ సంహారము చేసినవాఁడయ్యును, ఈలోకమున చంపకారణ్యము నాశ్రయించి యున్నవాఁడు. ఇదే మహాశ్చర్యము ?

క. సుమన శ్శిరః పదన్యా
సము మధుహారికగు, నగునె? శ్రీ చంపకకాంతా
రమున విహారము, కడుఁ జి
త్రము? మురహారిద్విరేఫ శ్రీ రాజేతానై.

విశ్వావసుః.—విశ్వావసువు —

గ॥ విరుద్ధానామపిసహావస్థానసంపాదకే దేవేవాసుదేవే కానా
మ విరోధకథా?॥ 736

వ. విరుద్ధులకు సహ సహావస్థానమును సంపాదించు నీవాసుదేవ
దేవునందు నావిరోధకథ యేమిటిది ?

వృ॥ యస్మిన్ విలోచనతయా సహపుష్పవంతౌ
పర్యంకవాహనతయా ఫణిపక్షిరాజౌ
తేజస్వినౌ ప్రముదితౌ స్థితిమాశ్రయేతే
తస్మిన్మహో భగవతిక్వవిరోధగంధః?॥ 737

అ. తేజస్వినౌ=వీర్యవంతులును - కాంతిమంతులు నైన, పుష్పవంతౌ=చంద్రసూర్యులు, ప్రముదితౌ=సంతోషపడినవారై, యస్మిన్=ఎవనియందు, విలోచనతయాసహ = నేత్రములగుటతో, స్థితిం=ఉనికిని, ఆశ్రయేతే=ఆశ్రయించుచున్నవారో; తేజస్వినౌ=అట్టి వీర్యకాంతిమంతులైన, ఫణిపక్షిరాజౌ=

సర్వరాజును పక్షిరాజునైన ఆదిశేషగరుత్మంతులును, ప్రముదితౌ=సంతోష పడినవారై, యస్మిన్ = ఎతనియందు, పర్యంకవాహనతయాసహ= పడకగా నువాహనముగాను అగుటతో, స్థితిం=ఉనికిని, ఆశ్రయేత్ = ఆశ్రయించుచున్న వారో;తస్మిన్=అట్టి, భగవతి=భగవంతుఁడైనయీరాజగోపాలస్వామియందు, విరోధగంధః=విరోధలేశమైనను, క్వ=ఎక్కడిది ? అహో?=ఆశ్చర్యము.

తా. తేజోవంతులయ్యును శీతోష్ణకరులగుటచేఁ బరస్పర విరుద్ధులైన చంద్రసూర్యులు ఎవనికి కన్నులుగాను, పాఁకెడునదియు నెగిరెడునదియు నౌటచేఁ బరస్పరవిరుద్ధులునైన ఆదిశేషగరుత్మంతులెవనికి శయనమునుగా వాహనమునుగానై యన్యోన్యానుకూల్యము కల్గియుందురో? ఆయీభగవంతునికి విరోధ మనునది యేమాత్రమైనను కలిగియుండదుగదా?

ఆ. ఎతని కనులెయగుచు నెనసిరి సరిపుష్ప
వంతు,లురగపతగ పతులు తల్ప
వాహనములె యగుచు వఱలిరి తేజస్వు,
లతనియెడ విరోధ మనసుకలదె ?

గ॥ ఇతి పరిక్రమ్య అవలోక్య ప్రాంజలిః॥ 738

వ. అని చుట్టుందిరిగి వీక్షించి విహితాంజలియై.

వృ॥ పరిగత సహకారైః ప్రాంశుభిర్నాళికేరై
ర్దినకరకరధారాదుష్ప్రవేశాంతరేభ్యః
చులుకిత దురితేభ్యశ్చోల దేశస్థితేభ్యో
నమ ఇదమఖిలేభ్యో నాథదివ్యస్థలేభ్యః॥ 739

అ. పరిగతసహకారైః = సర్వత్రవ్యాపించియుండు మామిడులతో, ప్రాంశుభిః=మిగులపొడవైన, నాళికేరైః=నారికేళవృక్షములతో, దినకర+కరధారా+దుష్ప్రవేశ+అంతరేభ్యః=సూర్యునియొక్క+కిరణసమూహముచేత+చొరఁగూడని+మధ్యభాగముకలవై, చులుకిత దురితేభ్యః=తొలఁగఁద్రోయఁబడిన దోషములుకలవై,చోలదేశస్థితేభ్యః = చోలదేశమునందుండునట్టి, అఖి

లేభ్యః=సకలమైన, నాథదివ్యస్థలేభ్యః = సకలలోకాధినాథుఁడైన స్వామి యొక్క దివ్యస్థలములకు, ఇదం=ఇది, నమః=నమస్కారము?

తా. మామిడితోఁపులతోడను టెంకాయతోఁపులతోడను సూర్యరశ్మి యే తాఁకనివై సకలదోషహారములైన యీచోళదేశపుదివ్యస్థలములను నమస్కరించెదను.

చ. దినకరరోచి యేచియును । దీఱఁజొఱంబడనట్టి మావికుల్
మునుకొని, మీఱనారికెడ । ముల్లలతోఁపుల నింపు కాపులన్
దనరెడు దివ్యదేశముల దాపుల । దాపులఁ జోళదేశమం
దౌనరుతు వందనంబులి వె । యొప్పమి యెప్పుడుఁ దప్పిపోవఁగాన్

కృశానుః — కృశానువు —

గ॥ భవతు భవతఏ తేషు నమస్కర్తృతా మమతు దేవలకాది
దేవాలయోప జీవి దురాచారా నాలోకయతో నభవతినమ
శ్చికీర్షా॥ 740

వ. నీకీదివ్యదేశ విషయమైన నమస్కారకారిత కలిగినను గలుగనీ? నాకీ దేవళకాదులైన దేవళములే పూజించి జీవించు దురాచారుల గుఱించి యోచింప, నమస్కరింపఁ దలంపే కలుగదయ్యె.

తథాహి. — అదిసరే? —

శా. వారస్త్రీకుచమర్దిభి ర్విరచయం । త్యర్ఘ్యాదిదానం కరైః
తద్విటీరసవాసితై శ్చవదనై । ర్జల్పంతి మంత్రా నమీ
ద్రవ్యం దేవలకా హరం త్యచకితా । దేవస్యతత్పూజితా
స్వేతాసు ప్రతిమాను హంత ? భవితా । కిం దేవతాసన్నిధిః.

అ. అమీ=ఈ, దేవలకాః=దేవపూజకులు. అచకితాః=నిర్భయులై, వారస్త్రీకుచమర్దిభిః=వేశ్యలస్తనమర్దనముచేయు, కరైః = చేతులతో, దేవస్య =

తాను దేవునకు, అర్ఘ్యాదిదానం=అర్ఘ్యము మొదలైనవాని సమర్పణమును, విత
చయంతి=చేయుచున్నారు; తద్వీటీరసవాసితైః=వారి విడియముల రసము చేత
వాసనకొట్టుచున్న, వదనైశ్చ=మొగములతోను, మంత్రాన్=మంత్రములను,
జల్పంతి=పలుకుచున్నారు; ద్రవ్యం=దేవద్రవ్యమునుఁ, హరంతి=అపహరించు
చున్నారు; తత్పూజితాసు=అట్టిపూజకుల చేత పూజింపఁబడిన, ఏతాసు=ఈ,
ప్రతిమాసు=విగ్రహములయందు, దేవతాసన్నిధిః=దేవతల సాన్నిధ్యము, భవి
తా కిం=కలుగఁగలదా ?

తా. ఈ చోళదేశపు దేవపూజకులు కొంతయైనను జంకుపడకయే, దేవత
లకు తాము భోగమువాండ్ర చనుల మర్దించిన చేతులతోనే అర్ఘ్యమిచ్చుచు,
వారు నమిలియిచ్చిన తమలపాకుమడఁతలు తాము నమిలిననోటివాసనతోనే
మంత్రములుఁ జెప్పుచునుండుటే గాక, కైంకర్యమునకై భక్తులిచ్చెడి ద్రవ్యమును
గూడ నపహరించుకొనుచున్నారు. అట్టివారు పూజించునట్టి యర్చావిగ్రహ
ములయందు అయ్యాయి దేవతల యావిర్భావ మెట్లు కలుగును? అయ్యో?.

శా. వారస్త్రీకుచమర్ది హస్తములచేఁ బాటింతు రర్ఘ్యాదులా
వారస్త్రీవిడియంపుఁ గంపువులతోఁ బల్కింత్రు మంత్రాల, దే
వారాధ్యంబగు ద్రవ్య మేదయిన నాహా? యాక్రమింత్రక్రముల్,
వీరర్చించెడు విగ్రహాల నెటు లాఁవేశించు నాదైవముల్.

కించ.—మఱియు.—

శా. ఆఘ్రాతా బత పుణ్యయౌవతకథాఁ నోకర్మ సంధ్యాదికమ్
యైరభ్యస్తమదభ్రసభ్యవచనం న త్వేవ వేదాక్షరమ్
అంధశ్చౌర్యపరైర్దురన్వయభవైః సూన్దైరమీభిఃకృతా
న్యన్నాద్యానినివేదితాని భగవానంగీకరోత్యేషకిమ్. 741

అ. యైః=ఎవరిచేత, పుణ్య-యౌవత-కథా=పుణ్యవతులైన-యౌవనస్త్రీల
సమూహము యొక్క-కత, ఆఘ్రాతా=అంగీకరింపఁబడినదో; సంధ్యాదికం=
సంధ్యావందనాదికమైన, కర్మ=కార్యము. నోఆఘ్రాతం=అంగీకరింపఁ బడినది

కాదు. అదభ్ర-సభ్య-వచనం = విస్తారమైన-సభార్హమువలె కపటవచనము, అభ్యస్తం = అభ్యసింపఁబడినదో; వేదాక్షరంతు=ఆ వేదమందలి యొకయక్షరమైన, నైవ అభ్యస్తం=అభ్యసింపఁబడినది కాదు. అంధస్-చౌర్య-పరైః=అన్నముయొక్క - దొంగతనమందు ఆసక్తులై, దురన్వయ-భవైః=దుష్కులమందు-జన్మముగల, తైః=అట్టి, అమీభిః=ఈ, సూదైః=పాచక పరిచారకులచేత, కృతాని=చేయఁబడిన, అన్నాద్యాని=అన్నము పప్పు మొదలైన, నివేదితాని=నివేదింపఁబడినవానిని, ఏషః=ఈ, భగవాన్=భగవంతుఁడు, అంగీకరోతికిం=కైకొంచున్నాఁడా?

తా. ఈ దేవస్థానమందలి స్వయంపాకులు ఆ వారస్త్రీలతో మాటలేగాక సంధ్యావందనాది క్రియలు చేయరు, మఱి ముఖప్రీతిగా కపటవచనములే గాక వేదాక్షర మొకటియైన నేర్చుకోరు, దేవాన్నమునుగూడ దొంగిలించుకొనెడి వీరిచేఁ బక్వమైన యన్నసూపాదులు నివేదింపఁబడినను; భగవంతుఁ డేల యంగీకరించును?

తే. కరము సతికతె కలదు, సన్ త్కర్మ కలదె?
చదురులాడుటెకలదు, ప్రాఁన్ జదువుకలదె?
నన్నచోరులు పచియించున్ నన్నములనె
యటమటింపఁగ భగవంతుఁన్ డెటులఁగొనెడు?

గ॥ విమృశ్య అహో? కలిమాహాత్మ్యాదఖిలజనానా మనివార్యో వివేక విపర్యయః॥ 742

మ. విమర్శించి ఆహా? సకలజనులకును గలిమాహాత్మ్యము వలని సదసద్విచార రాహిత్యము నివర్త్యమె కాదయ్యె.

యతః.—ఏలంటే.—

శా. సద్మస్వాదరతోఽర్పితాని హరయే సత్యోత్తరై ర్ధ్యానరై
రన్నాన్యత్ర సమానయంతి విధివత్సిద్ధాని వృద్ధాఅపి

దేవస్యాయతనేష్వదంతివిభయా వ్రాత్యైః కృతానోదనాన్
స్పృష్టాదుష్టజనేనకష్ట మఖిలై ర్దృష్టానశిష్టాహృతాన్ ॥743॥

అ. సద్మసు=ఇండ్లలో, విధివత్ =ఆచార ప్రకారము, సిద్ధాని=పాకసిద్ధములై, సత్వోత్తరైః=సత్వగుణముచేత శ్రేష్ఠులైన, భూసురైః=బ్రాహ్మణులచేత, హరయే=విష్ణువునకు, ఆదరతః=ఆదరముతో, అర్పితాని=సమర్పింపఁబడిన, అన్నాని=అన్నములను, అత్ర=ఇక్కడ, వృద్ధాఅపి=వృద్ధులుకూడ, నమానయంతి=సన్మానించరు; దేవస్య=దేవునియొక్క, ఆయతనేషు=ఆలయములందు, వ్రాత్యైః=సంస్కారహీనులచేత, కృతాన్ =చేయఁబడినవై, దుష్టజనేన=దోషులచేత, స్పృష్టాన్ =అంటఁబడినవై, అఖిలైః = అనేకులచేత, దృష్టాన్ =చూడఁబడినవై, అశిష్టాహృతాన్ =శిష్టులుకాని వారిచేత తేఁబడినవైన, ఓదనాన్ =అన్నములను, విభయాః=జంకులేనివారై, అదంతి=భక్షించుచున్నారు; కష్టం=అయ్యో?

తా. ఈలోకములో జ్ఞానముచేఁగాని వయస్సుచేఁగాని వృద్ధులైనవారు శిష్టులయిండ్లలో ఆచారప్రకారము చేసి దేవతార్చన చేయఁబడిన యన్నమునుగూడ చేకొనువారు కారుగాని; దేవళములలోనో? సంస్కారహీనులే చేసి దురాచారులంటి అందఱును జూడఁ దెచ్చియిచ్చిన యన్నమునుమాత్రము జంకులేక తీసికొని సాపడెదరు. ఇదేమి యాశ్చర్యమో కదా?

సీ. శిష్టులయిండ్ల విశిష్ట సదాచార
సిద్ధములన్నాదు । లిద్ధమతిని
సత్త్వగుణోత్తమ । సాధుసంఘముచేత
హరికినాదరముతో । నర్పితములై
జ్ఞానవయోవృద్ధు । లైనవారలువారు
నాఁదటగ్రహింప । రైన; వారె
దేవతాలయముల । భావశుద్ధియులేక
సంస్కారమునులేక । సంచరించు

తే. పాచకులచేసి పలుగురు చూచిచెనఁటి
జనులునంటి దురాచార జనులుదెచ్చి
నవియ గ్రహియింతు రన్నంబు లవికలాత్ము
లవుచు, వినఁ గన నాశ్చర్య మనవనియందు.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ మాదృశేభ్యోహి దివ్యక్షేత్ర మాహాత్మ్య వేదిభ్యో భవదీ
యమ్నృపాభాషణ దూషణం నరోచతే॥ 744

వ. దివ్యదేశ మాహాత్మ్య వేదులమైన మావంటివారికి నీయనృ
తభాషణ దూషణము రుచియింపదు కదా?

యతిః —ఏలంటే?—

వృ॥ ఉషస్యేవ స్నానా దుచిత శుచితాశాలి వపుషః
వినీతాః స్వైశాస్త్రే విజితవృజినాః పూజకజనాః
పరిత్రాతుం లోకా న్విధివ దపతంద్రా విదధతే
పవిత్రై రన్నాద్యైః పరమపురుషారాధన మమీ॥ 745

అ. ఉషసి=ఉదయాననే, స్నానాత్=స్నానమువలన, ఉచిత-శుచితా-శాలి-వపుషః = తగినట్టి-పరిశుద్ధిచేత - ఒప్పుచున్న-శరీరము గలవారును, స్వైశాస్త్రే=తమ మత శాస్త్రమందు, వినీతాః= తేఱినవారును, విజితవృజినాః= గెలువఁబడిన (దురాచార) దోషములు గలవారునైన, అమీ=ఈ, పూజకజనాః=అర్చకజనులు, లోకాన్=జనులను, పరిత్రాతుం=రక్షించుటకు, అపతంద్రాః=ప్రమాద పడనివారై, పవిత్రైః=పరిశుద్ధములైన, అన్నాద్యైః=అన్నము మొదలైనవానిచేత, విధివత్ = ఆచారప్రకారము, పరమపురుషారాధనం=పురుషోత్తముఁడైన భగవంతుని యర్చనమును, విదధతే=చేయుచున్నవారు.

తా. ఈ యర్చకజనులు ప్రాతఃకాల స్నానములచేతఁ పరిశుద్ధులై, స్వమతాచార విధులచే దురాచారములు వదిలి, దేవాలయములందు జీవించుచుండు

టకై నియమముతప్పక, పవిత్రాన్నములతో భగవన్నివేదనము చేయుచు, లోకులను భగవత్ప్రసాద లబ్ధులనుగాఁ జేసి రక్షించుచున్నవారు.

సీ. ఉదయాన నుదయాన § నొగిఁ జేయు స్నానాన
శుచిరుచిరశరీర § శుభ్రతరులు
తమతమశాస్త్రాలఁ § దమిఁదమిలోనైనఁ
జదివి తేటిన దానఁ § జతురతరులు
పాపౌఘముల నీఁగ § బాఱఁద్రోలఁగఁ జాలు
విధి విహితాచార § విశద మతులు
పావన పరిపక్వ § పానాన్నముల హరి
కారాధన మొనర్చు § నట్టివారు
తే. హరికి నారాధనము చేసి § నట్టివాని
బానముల భోనములు భువిఁ § బావనములఁ
దానములఁ జేసి యరుదెంచు § దీనులకు నె
దానములఁ జేసి యర్చకు § ల్గొనెలర్తురి.

గ॥ అవకర్ణ్యైతా మిదమపి యద్వాచోఽభ్యుపగమ్యా ప్యభిధాస్యామి॥ 746

వ. ఇదియును వినుము గాక? నే నీ దూషణ భాషణ మీకొని యును వాకొనియెదను.

వృ॥ విధివ దవిధివద్వా భక్తితో ఽభక్తితో వా
నను శుచి రశుచిర్వా నాథమర్చత్విహత్యః
అనుదిన ముపయాతై రర్చ్య మానానుదేవై
రరుచి రజితమూర్తి ప్రాస్తికస్యాస్తి కస్య? ॥ 747

అ. నను=ఓయి కృశానూ? ఇహత్యః=ఇక్కడివాఁడు, శుచిర్వా=పరిశుద్ధుఁడై కాని, అశుచిర్వా=అపరిశుద్ధుఁడై కాని, నాథం=స్వామిని, విధివద్వా=

శాస్త్రరీతిగాఁ గాని, అవిధివద్వా=శాస్త్రరీతి కాకగాని, భక్తితో వా=భక్తితోఁగాని, అభక్తితో వా=భక్తిలేకగాని, అర్చతు=పూజించునుగాక ? అనుదినం=ప్రతిదినమును, ఉపయాతైః=వచ్చుచున్న, దేవైః=ఇంద్రాది దేవతలచేత, అర్చ్యమానాసు=పూజింపఁ బడుచున్న, అజితమూర్తిషు=ఇతరులచే జయింపఁబడనే పడని (భగవంతునియొక్క) ప్రతిమలయందు, అరుచిః=అనపేక్ష, ఆస్తికస్య=పరలోకాపేక్షకలవానికి, కస్య=ఎవనికి, అస్తి=ఉన్నది ?

తా. ఓకృశానూ ? ఇక్కడి దేవపూజకాదులు పరిశుద్ధులై భగవానుని విధిప్రకారము భక్తితో అర్చనచేసినఁగాని; లేక అపరిశుద్ధులై విధితప్పి భక్తిలేక అర్చనచేసినఁగాని; దినదినమువచ్చి యింద్రాదిదేవతలు పూజించెడి యాభగవత్ప్రతిమలలో నాస్తికునకేకాక, పారలౌకికబుద్ధి కలవాని కెవని కేవగింపు గల్గును ?

ఆ. విధిని భక్తిశుచిని ♦ విపరీతమునఁగాని
పూజసేయనిమ్ము ♦ పూజకుండు?
అనుదినాగతామ ♦ రార్చితాచ్యుతమూర్తి
నాస్తికునకయరుచి ♦ యగునుజగతి.

ఇదంచావధేయం —ఇదియును వినుసదియ.—

శా. కేచిచ్చక్రధరాపచారచకితాః క్ష్మాపాలభీతాఃపరే
శ్రద్ధాతఃకతిచిత్పచంత్యవహితా శ్శుద్ధాశ్చదివ్యంహవిః
అగ్రే న్యస్తమిదం ముదైవ భగవా న్నాలోకనై స్స్వీకరో
త్యంహస్సంహరణాశయాచతదిదం ప్రాశ్నంతిభాగ్యోత్తరాః.

అ. కేచిత్=కొందఱు(దేవాలయములలోని పాచకులు), చక్రధర అపచార చకితాః=చక్రపాణియైన మహావిష్ణువునందు-అపరాధమునకు-భయపడినవారు, శుద్ధాశ్చ=పరిశుద్ధులగుచును, పరే=ఇతరులు (కొందఱు) క్ష్మాపాలభీతాః = రాజులవలన భయపడినవారగుచు, కతిచిత్=కొందఱు, అవహితాః=ప్రమాద పడనివారగుచు, శ్రద్ధాతః=శ్రద్ధతో, దివ్యం = నిర్దోషమైన, హవిః = అన్న

మును, పచంతి=పచనముచేయుచున్నారు. అగ్రే = ఎదుట, న్యస్తం=ఉంపఁ బడిన, ఇదం=ఈయన్నమును, భగవాన్=భగవంతుఁడు, ముదైవ=సంతోష ముతోనే, ఆలోకనైః=వీక్షణములతో, స్వీకరోతి=అంగీకరించుచున్నవాఁడు. భాగ్యోత్తరాః=భాగ్యముచేత మేలైనవారు, అంహః-సంహారణ-ఆశయాచ= పాపములయొక్క-నివారణమందు - అపేక్షచేతను, తత్ ఇదం = ఆభగవదంగీ కృతమైన ఈయన్నమును, ప్రాశ్నంతి=భుజించుచున్నారు.

తా. కొందఱు పాచకులు స్వామివిషయమున అపరాధమునకు భయపడి పరిశుద్ధు లయినవారును, కొందఱు కైంకర్యపరులయిన యజమానుల ఉత్త రువు ననుసరించువారును, కొందఱు కార్యాంతరములవలన ప్రమాదపడని వారునై, పచనముచేసితెచ్చి యెదుటనుంచిన దివ్యాన్నమును ఆభగవానుఁడు సంతోషముతో చూపుమాత్రముతోనే, స్వీకరించుచుండును. అట్టి ఆ యార గించినప్రసాదము భాగ్యవంతులు తమతమ సకలదోషనివృత్తి నిమిత్తమై తాము భుజించుచుందురు.

పంచపాదిపద్యము.

ఉ. కొందఱు సాపరాధభయశీగుప్తులు కొందఱుభూపభీతులుఁ
గొందఱు శ్రద్ధధాను లదిగోఁ బరిశుద్ధులు జాగరూకు ల
స్పందులుదివ్యమన్నమునుశీఘ్రముచేసిముకుందుముందిడన్
ఛందమునొంది చూపులనెసాపడు బోఁపఁడు దానిసాపడున్
గొందల మీఁగఁగా వివిధ శ్రీ విదబృందముకూడసాపడున్.

శ్లో॥ పశ్య? తావత్ స్వానుభవసిద్ధౌ ప్రకర్షనికర్షౌ భగవదాయ
తన తదితరస్థల పరికల్పితయో రన్నయోః ॥ 748

వ. చూడుమీవ ? దేవాలయములందును దదన్యస్థలములందు
ను జేయుచున్న యన్నాదులయందలి ప్రకర్షనికర్షములు
తమతమ యనుభవముననే ప్రసిద్ధములు.

అ. భగవదాయతన-తదితరస్థల-పరికల్పితయోః = దేవాలయములందును-

ఇతరస్థలములందును- చేయఁబడిన, అన్నయోః = అన్నములయొక్క, ప్రకర్ష నికర్షౌ=ఉత్కృష్టాపకృష్టతలు, స్వానుభవసిద్ధౌ = తమతమ అనుభవములచేత సిద్ధమైనవి. పశ్య=చూడు ?

తా. భగవత్సన్నిధులయందు చేసిన అన్నము ప్రకృష్టమనియు, ఇతర స్థలములయందు చేసిన అన్నము నికృష్టమనియు-తమతమ అనుభవములచేత నే సిద్ధమయినవి. చూడు? దాని దానిని.

వృ॥ ఉపస్కారైస్స్ఫారై రుపచితరసామోదభరమ
 ప్యవైత్యన్నం గేహే కృత మయ మభోగ్యంబుధజనః ।
 అభూయస్సంస్కారిణ్యపి హవిషి దేవాలయభవే
 త్వనల్పంభోగ్యత్వం పునరఘహరత్వంచ మనుతే॥ 749

అ. స్ఫారైః= బహువిధములైన, ఉపస్కారైః= వ్యంజనములచేత, ఉపచిత-రస-ఆమోద- భరమపి = అతిశయించిన - రసములయొక్క-వాసనలయొక్కయు-అధికతకలది అయ్యును, గేహే = ఇంట, కృతం = చేయఁబడిన, అన్నం=అన్నమును, అయం=ఈ, బుధజనః=శిష్టజనము, అభోగ్యం=అనుభవింపఁదగనిదానిఁగా, అవైతి= తెలిసికొనుచున్నది. అభూయస్సంస్కారిణ్యపి= మిక్కిలి చక్కఁజేసినది కానిది అయ్యును, దేవాలయభవే= దేవాలయములందు కలిగిన,హవిషితు = అన్నమునందో, అనల్పం = అధికమైన, భోగ్యత్వం=భోగ్యతను, పునః=మఱల, అఘహరత్వంచ=దోషహారతనున్, మనుతే=తలఁచుకొనుచున్నది.

తా. మఠమందిరాదులందలి షడ్రసపరిమళములుగల వ్యంజనాలతోడి యన్నము భోగ్యముకాదనియు, దేవాలయములందలి యన్నము ఎంతబాగుచేయనిది అయ్యును అది అధిక భోగ్యమనియు, అఖిల దోషహారమునియు, శిష్టులెంచుకొనెదరు.

తే. గృహాగత ముపస్కృతాన్నమో ౯ యహితమే యు
 భోగ్యమేయని కై కోరు ౯ భోగ్యమని యు

పస్కృతాన్యము వన్నముల్ పరిగృహీత
మగునె యెట్టి దేవాలయములందుఁ గాని
యట్టియఘహరమౌనని బుధాళి చెపుడు.

ఇదంచ బోద్ధవ్యమ్.—ఇదియును తెలియునదియ?—

వృ॥ దేవాగారనిషేవిణః కిల జనా దుష్యంతు శుద్ధ్యంతువా
తేఽమీస్వామిపరిగ్రహేణనియతంమాన్యామనీషాజుషామ్।
ప్రాయేణాశ్రయగౌరవేణ లభతే హీనోఽపిమానార్హతాం
కుబ్జక్లీబముఖోజనోఽపి భజతేపూజాంహిరాజాశ్రయాత్॥

అ. దేవాగారనిషేవిణః = దేవస్థానములందు సేవకులైన, జనాః=జనులు, దుష్యంతు=దూష్యులగుదురు గాని, శుద్ధ్యంతు = పరిశుద్ధులగుదురుగాని, తేఅమీ=ఆయీ సేవకులు, స్వామిపరిగ్రహేణ=స్వామిఅనుగ్రహించుటచేత, మనీషాజుషాం=బుద్ధినందినవారికి, నియతం=నియమముగా, మాన్యాఃకిల = సమ్మాననీయులుకదా? హీనోఽపి=నీచుఁడుకూడ, ప్రాయేణ=మిక్కిలిగా, ఆశ్రయగౌరవేణ=తన ఆశ్రయమువలని గౌరవముచేత, మాన-అర్హతాం = సన్మానమునకు-యోగ్యతను, లభతే=పొందుచున్నాఁడు. కుబ్జ-క్లీబ-ముఖః = పొట్టివాఁడు-పేడివాఁడు-మొదలుగాఁగల, జనోఽపి = మనుష్యుఁడుకూడ, రాజాశ్రయాత్ = రాజునాశ్రయించుటవలన, పూజాం = సన్మానమును, భజతేహి = పొందుచున్నాఁడుకదా ?

తా. దేవస్థానములోని పరిచారకులు పరిశుద్ధులుగాని అపరిశుద్ధులుగాని ఆయాదేవతలుపరిగ్రహించుటచేత తాము బుద్ధిమంతులలో పూజ్యులే అగుదురు. ఎంతటిహీనుఁడైనను గొప్పవారి నాశ్రయించుటచేత తానును పూజ్యుఁడే యగును. కుంటి పేడి మొదలైనవారుకూడ రాజునాశ్రయించుటచేతనే కదా! తామును పూజ్యులై యగుచున్నారు.

శా. దేవాగార నిషేవకుల్ జనులు శుద్ధిన్ లేక శుద్ధిన్ సదా
దేవాధీశ పరిగ్రహంబునన సందీప్తానుభావుల్ మహా

భావోద్భావనలాశ్రయంబుకొలఁదిన్ వ్యాపించుటం గించుకల్
భావింపన్ గురునాశ్రయంబున గురుత్వంబేకదా పొందుదుర్

టీ. సందీప్తానుభావుల్ = ప్రకాశింపఁబడెడి ప్రభావముకలవారు, మహాభావోద్భావనలు = గొప్పమనస్సుగలవారితలంపులను.

గ॥ ఇత్యన్యతః పరిక్రామన్నగ్రతో౽వలోక్య సహర్షం సాంజలిబంధమ్॥ 751

వ. అని మఱొక్కప్రక్కకుఁ బరిక్రమించుకొని యెదురంగని హర్షించి యంజలియు బంధించి.

సేతువర్ణనము.

ఇ. సేతువు-ఇది శ్రీరాములు రావణాసురుని సంహారమునకై లంకకుపోవుటకుఁగాను అనేక వానరసమూహముతోడ సముద్రముదాఁటుటకు శక్యముకాకపోయి, హనుమజ్జాంబవత్సుగ్రీవాదులైన వానరాధిపతుల యాజ్ఞలమూలమున అనేక వానరులుచేరి, ఒక్కొక్కవానరుఁడొక్కొక్కపర్వతము నెత్తుకొని యెత్తుకొని వచ్చివచ్చి క్రిందనుండి పైవఱకు వేసివేసి మిట్టచేసి అందఱును సులభముగ దాఁటిపోవుటకై ఆ దక్షిణసముద్రమందు కట్టినవారధి.

వృ॥ పాతుంపాతకినోజనా నశరణాన్ పాతుం తమస్సాగరమ్
యాతుం యాతుపురీ మరీన్ రణముఖే జేతుం దశాస్యాదికాన్।
నేతుం భూతనయాంముదం విహారిణీ మేతుంయశశ్శాశ్వతమ్
దాతుంశర్మ చ రాఘవేణ రచితం సేతుం నమస్కుర్మహే॥

అ. అశరణాన్ = కాపాడువారులేని, పాతకినః = పాపిష్ఠులైన, జనాన్ = జనులను, పాతుం = కాపాడుటకును; తమః-సాగరం = అజ్ఞానమనెడి - సముద్రమును, పాతుం = త్రాగివేయుటకును, యాతుపురీం = రాక్షసులపట్టణమైన లంకను గూర్చి, యాతుం = పోవుటకును; రణముఖే = యుద్ధారంభమందు, దశాస్యాదికాన్ = రావణాసురుఁడు మొదలుగాఁగల, అరీన్ = శత్రువులను, జేతుం = జయిం

చుటకును; విరహిణీం=భర్తృవియోగముగలిగియున్న, భూతనయాం = భూపుత్రికయైనసీతను, ముదం=సంతోషమును, నేతుం=పొందించుటకును; శాశ్వతం=నిత్యమైన, యశః=కీర్తిని, ఏతుం=పొందుటకును; శర్మచ=సకలవిధానందమునుకా, దాతుం=ఇచ్చుటకును; రాఘవేణ=శ్రీరాముని చేత, రచితం=చేయఁబడిన, సేతుం=వారధిని, నమస్కుర్మహే=నమస్కరించుచున్నాము.

తా. దిక్కులేని మహాపాపులనైనను పావనపఱచి, వారివారి అజ్ఞానమును పోఁగొట్టుటకై లంకకుపోయి రావణాదులను సంహరించి, తనతోడియెడఁబాటున దుఃఖపడుచున్న సీతాదేవిని సంతోషపఱచుటకై మంచికీర్తిని కోరి, అందఱకును మించిన యానందమును కలిగించుటకై ఆ శ్రీరాములచేత కట్టఁబడిన యీ సేతువును మనము నమస్కరించుచున్నాము.

సీ. పాతకిజనులను బరిరక్ష సేయుకై
 తతతమోర్ణవమును ద్రావుకొఱకు
ఆశరపురినిఁ బ్రవేశంబు సేయుకై
 రణమందె రిపుగణంబు బఱఁచుకొఱకు
జానకి విరహము మానంగఁ జేయుకై
 హనుమంతుని ప్రయత్న మడరుకొఱకు
మందోదరిన తా నమంగలిఁ జేయుకై
 సరమ సుమంగలి సలుపుకొఱకు
తే. మంగళములను మహికిచ్చి మనుచుకొఱకు
నసదృశంపుయశంబున నెసఁగుకొఱకు
రామచంద్రుఁడు రచియించి రమ్యమయిన
సేతువునకే తవును జోత సేయనాకు.

టీ. తత-తమః-అర్ణవమును=విస్తారమైన-అజ్ఞానమనెడి - సముద్రమును, ఆశరపురిని = రాక్షసులపట్టణమైనలంకను, మందోదరిన = రావణునిభార్యయైన

మందోదరిని, అమంగలిక్=మంగళసూత్రము లేనిదానింగా - విధవనుగా, సరమత్=విభీషణుని భార్యయైన సరమను, జోత=నమస్కారమును.

గ॥ హంత ? కఠినానా మప్యమీషా మతిమహతీ ప్రీతి రను
బంధిజనే ॥ 753

వ. ఆహా ? ఈ యతికఠినులకుంగూడం దమ యనుబంధి జనమం
దుం బ్రీతి యతి మహతిగనున్నయది.

యతః—ఏలంటేని ?—

వృ॥ లంకాపురే పంక్తిముఖేన రుద్ధాం
భూమేస్సుతాం భూమిభృతోఽనుబంధాత్ ।
సేతూభవంతః స్వయమాప్లవంతే
ప్రీణింపునః ప్రాపయితుం పయోధౌ॥ 754

అ. భూమిభృతః=పర్వతములు, అనుబంధాత్=సంబంధమువలన, లంకాపురే=లంకాపట్టణమున, పంక్తిముఖేన=దశముఖుండైన రావణునిచే, రుద్ధాం=అడ్డగింపంబడిన, భూమేస్సుతాం=భూపుత్త్రియైనసీతను, పతిం=పెనిమిటియైన శ్రీరాముని, ప్రాపయితుం = పొందించుటకై, పయోధౌ = సముద్రమందు, సేతూభవంతః=సేతువులై, స్వయం=తాముగాని, ఆప్లవంతే=తేలుచున్నవి.

తా. రావణుండు తీసికొనిపోయి సముద్రమునడుమ లంకలోచేర్చిన సీతను ఆమెపెనిమిటియైన శ్రీరామునిం జేర్చుటకై భూధరములైన పర్వతములు భూపుత్త్రియైన యాసీతాదేవితోడి తమ దేహసంబంధమైన భూసంబంధము కలవి యవుటచేత తాము నాసముద్రమందె సేతువుగా చేర్చంబడినవై తేలుచున్న యవి.

ఆ. లంక ధాత్త్రిపుత్త్రి ళీ లంకాధి నాథుం డ
ట్టు నుప ధాత్త్రిధరము ళీ లెనసి యిట్టు
లామె నామెపతికి ళీ నర్పింపసేతు నై
యబ్ధియందు వోలళీలాడుం జూడు ?

వృ॥ పయోధిమధ్యే ప్లవమానమూర్తయ
స్తరంగ వేగార్పిత ఫేనచిహ్నితాః ।
హసంతి కిం మందర మంతరర్ణవం
నిమగ్నమేతే నలసేతుభూధరాః ॥ 755

అ. పయోధిమధ్యే=సముద్రమునడుమ, ప్లవమానమూర్తయః=తేలుచున్న స్వరూపముకలవియై, తరంగవేగ-అర్పిత ఫేన-చిహ్నితాః=అలలవేగముచేత-చేర్పఁబడిన నురుఁగులచే - గుర్తింపఁబడినవియైన, ఏతే=ఈ, నలసేతుభూధరాః=నలునిచేఁ జేర్పఁబడిన సేతువునందలి పర్వతములు, అంతఃఅర్ణవం=సముద్రములోన, నిమగ్నం=మునుఁగఁబడిన, మందరం = మందరపర్వతమును, హసంతి=పరిహసించుచున్నవి. కిం=ఏమి ?

తా. సుగ్రీవుని సేనాధిపతియైన నలుఁడు అనువానిచే సేతువుగా చేర్పఁబడిన యీపర్వతములు అలలవలని నురుఁగులచే తెల్లనివై కనఁబడుచున్నందున పాలసంద్రమున అమృతము తఱచుటను అనఁగియున్న ఆ మందరపర్వతమును నవ్వుచున్నవానివలె నున్నయవి.

ఆ. కడలి నడుమఁ దేలికొ కడలు వేగంబున
నురుఁగుఁబూని లోనికెతరిఫిరంబు
ననఁగియున్న దానిఁ కొగని నగెనో ? యన
నలుని సేతు శైలకములు తలిర్చె.

ఇ. మందరపర్వతము = తరిధరము_ఇది ఆ మహావిష్ణువు రాక్షసులవలన మృతియే లేకుండుటకై పాలసముద్రమున వాసుకి త్రాడుగాను, ఈమందర పర్వతము కవ్వముగాను చేసికొని, ఆ దేవ రాక్షసులచేతనే తరువఁబడి, అందుండి కల్పవృక్ష కామధేను ఉచ్చైశ్శ్రవ ఐరావత లక్ష్మి చంద్ర కౌస్తుభ చింతామణులతోడ తేలిన అమృతకలశములోని అమృతమును ఆదేవతలకే యిచ్చుటకుఁగాను, అంతకుముందే మోహినీరూపమున ఆ రాక్షసులను మోసపుచ్చి మఱియొకరూపముతోవచ్చి అమృతమును ఆదేవతలకు పంచిపెట్టి వారు

దానివలన అమరులు=మరణములేనివారు, నిర్జరులు=ముసలితనము లేనివారునై యుండునట్లు చేయుటకు ఉపకరణముగా-కవ్వముగానుండిన పర్వతము.

పునర్విమృశ్య.—మఱలవిమర్శించి.—

వృ॥ లంకాపురావాసిరఘూద్వహారిసంపర్కపాపాదివసింధురాజః ।
సపక్షభూభృన్నిబిడాంతరోఽపివిపక్షభూభృద్భిరబంధికష్టమ్ ॥

అ, సింధురాజః=సముద్రము, లంకాపురావాసి - రఘూద్వహారి-సంపర్క-పాపాదివ=లంకాపట్టణమందు వాసముచేయునట్టి-శ్రీరాముల శత్రువైన రావణునియొక్క-సాంగత్యముతోడి పాపమువలనవలె, సపక్ష-భూభృత్-నిబిడ-అంతరోఽపి = తనయందుపక్షము-ఱెక్కలుగల- రాజులచేతఁగాని-పర్వతములచేతఁగాని-దట్టమైన-అంతర్భాగముకలదియైనను, విపక్షభూభృద్భిః = పక్షములేని రాజులచేతను-పర్వతములచేతను, అబంధి=బంధింపఁబడెను. కష్టం=అయ్యో?

తా. సముద్రము తనవద్దటి లంకారాజైన రావణాసురుని సహవాసదోషమువలనవలె తనయందు పక్షపాతులైన రాజులుండియు నిష్పక్షపాతులైయుండినయట్లు ఱెక్కలతోడి పర్వతములుండియు లేని యాపర్వతముల చేతనే బంధింపఁబడెను, ఇది కష్టకార్యము ?

తే. రావణునితోడఁ గూడిపాపావహమున
నిట్టు లీసింధురాజంబు కట్టువడియె
లోసపక్షభూభృత్తతి లోఁగియున్నఁ
బై విపక్షభూభృత్తతి పాటుపడఁగ.

వృ॥ శుద్ధాస్సంశ్రిత ధర్మసేతవ ఇమే సోఢోగ్రవర్షాతపాః
స్థిత్వాసింధుజలే సదాక్షితిభృతో ఘోరంతపఃకుర్వతే ।
నృత్యంతీ రిహానిత్యమేవ చపలా స్తైక్ష్ణై రతన్వాశుగైః
లావణ్యందధతీః కదాపి నచలంత్యాలోక్యవీచీ రమూః ॥767

అ. సంశ్రితధర్మసేతవః=చేర్పఁబడిన సద్ధర్మమునకు హద్దుగాఁగలవై-చేరిన

ధనుష్కోటికి సేతువుకలవై, సోఢోగ్రవర్షాతపాః=సహింపఁబడినవైనట్టి భయంకరమైనవర్షమును ఎండయునుగలవై, శుద్ధాః=పరిశుద్ధములైన, క్షితిభృతః=రాజులు-కొండలు, సింధుజలే=సముద్రజలమందు, స్థిత్వా=ఉండి, ఘోరం=ఘోరమైన, తపః=తపస్సును, సదా=ఎప్పుడును, కుర్వతే=చేసెదరు; ఇహ=ఇక్కడ, లావణ్యం=సౌందర్యమును-లవణరసమును, దధతీః=ధరించునవియై, తీక్ష్ణైః=చురుకులైన, అతన్వాశుగైః-మన్మథబాణములతోను - గొప్పవాతములతోను, నిత్యమేవ=ఎప్పుడునే, నృత్యంతీః=ఆడుచున్న, చపలాః=జారస్త్రీలనెడు - కదలఁబడుచున్న, అమూః= ఈ, వీచీః = తిరుగుబోతులను - అలలను, ఆలోక్య=చూచి, కదాపి-ఒకప్పుడును, నచలంతి=చలింపకుండెదరు.

తా. ఈసముద్రమునీట రాజులు ధార్మికులైయును, తపోవంతులైయును, ఎండవానలకోర్చియు, లావణ్యమున మన్మథబాణములతో నటనములాడుజార స్త్రీలనువలె పర్వతములు ధనుష్కోటితోడి సేతువుగలిగి లవణరసముతోడి యధికమైన గాలితో ఊఁగులాడుచుండెడి యలలనుజూచి యెప్పటికిని చలించుటలేదు.

సీ. పరిశుద్ధులైతారె ౹ పరమ ధర్మాశ్రయ
సేతువులై యశ ౹ స్స్థిరతనుంద్రు
వర్షమాతపమును ౹ వాలాయము సహించి
క్షమ మించి కన మనః ౹ క్షమతనుంద్రు
సింధుజలంబుల ౹ క్షితిభృత్తులో త్తిలి
తపము ఘోరంబు నేతతిఁ జరింత్రు
ధీరులు ధరలోన ౹ ధీరత్వగుణమున
కుపమింప నుచితులై ౹ యుంద్రు కనుక
తే. నిందు నిత్యంబు నృత్యంబు ౹ నందగిల్లి
యవుల లావణ్య మతిగణ్య ౹ మతిశయిల్లి

చతురతా నతన్వాఖుఁగ నీ చపలలవలె
వీచికలఁ జూచి చలియింప నీ రేచుచున్న.

గ॥ క్షణమభిధ్యాయన్నంజలిం బధ్వా ॥ 758

వ. క్షణ మనుధ్యానించుచు నంజలియు బంధించి.

వృ॥ అస్తోకదృప్తిరపి వారిధి రేష యస్మాత్
త్రస్తో బిభర్తి విపులోపలసాంద్రసేతుమ్ ।
గోపాయతే దురితవంతి జగంతి తస్మై
కోపాయ తే రఘుపతే మహతే నమో౽స్తు ॥ 759

అ. అస్తోకదృప్తిరపి=అధికగర్వముకలదయ్యును, ఏషః=ఈ, వారిధిః=సముద్రము, యస్మాత్=ఏదానివలన, త్రస్తః=భయపడినదియై, విపులోపలసాంద్రసేతుం=విస్తారమైనశిలలచేత దట్టమైన సేతువును, బిభర్తి=భరించుచున్నదో; హేరఘుపతే=ఓరఘునాథా! దురితవంతి=దోషవంతములైన, జగంతి=లోకములను, గోపాయతే=రక్షించునదియై, మహతే=గొప్పదియైన, తస్మై=అట్టి, తే కోపాయ=నీ కోపమునకై, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాత.

తా. ఈ సముద్రము అతి గర్వి అయ్యును, మీకోపమునకు భయపడి మహాపాషాణమయమైన సేతువును మోసికొనుచున్నదికదా? ఓ రఘునాథా! అట్టి జగద్రక్షకమైన మీ కోపమునకు నేను నమస్కరించుచున్నాను.

తే. గర్వి నిధి యిది యొద్దాని నీ కుర్విబెదరి
తొలుత బహుశైలజాలసేతువును దాల్చె
నట్టినీమహాకోపము నీనఘజగత్ప్రి
గోపమును నోరఘూద్వహా! నీ కొలుతుఁ గొలుతు.

కృశానుః—కృశానుఁడు.—
సాక్షేపమ్—ఆక్షేపించి.—

వృ॥ కాకుత్స్థకోపచకితః కమితా నదీనా

మాసీద్యదా నను గురుప్లవనార్హతోయః ।
శక్య స్తదైష తరితుం హరిభిః పదాభ్యాం
కింవా ఫలం కథయ? సేతుకృతిశ్రమస్య ॥ 760

అ. కాకుత్థ్సకోపచకితః=శ్రీరాముల చేత భయపడినట్టి, నదీకాంకమితా=నదీకాంతుఁడైన సముద్రము, యదా=ఎప్పుడు, గురు-ప్లవన - అర్హ-తోయః=గొప్పగొప్పపాషాణాదులయొక్క - తేలుటకుకూడ - తగిన-జలముకలది, ఆసీత్ నను=అయ్యెనో; తదా=అప్పుడు, ఏషః=ఇది, హరిభిః=వానరముల చేత, పదాభ్యాం=కాళ్లతో, తరితుం=దాఁటుటకు, శక్యః=అనుకూలమైనది; సేతుకృతిశ్రమస్య=సేతువును చేయుటయందలి శ్రమమునకు, కింవాఫలం = ఏమిఫలము? కథయ=చెపుము?

తా. ఈసముద్రము శ్రీరాములకోపమునకు భయపడి తనజలములో గొప్ప గొప్ప పర్వతాలను మోసికొన్నదికాక, వానరుల కాళ్లతోఁగూడ దాఁటఁగూడినదై యున్నయది. ఇట్టి దీనియందు సేతువును కట్టుటవలన ఉపయోగమేమి?

తే. రామకోపద్రుతము సముద్రము మహోప
దార్థసార్థము తేల్చుతోయము గలిగియు
హరులు తమకాళ్లు లనదాఁట నర్హమైన,
సేతుకృతిని ప్రయాసకుఁ జెపుమ? ఫలము.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ తత్కథిత మేవమయా, భవతాతు న సమ్యగవధారితం, శ్రుణు? తర్హి పునస్సావధానమ్ ॥ 761

వ. అది నేఁజెప్పినదే, నీవు చక్కఁగ విన్నావు కావు. మఱల సావధానమున వినుము?

వృ॥ అంభోరాశిం వానరా లంఘయంతి
త్వేతద్వ్యాజీకృత్య రాజీవనేత్రః ।

అంహోరాశేర్లంఘనార్థం నరాణా
ముద్వాంరాశౌ సేతు ముచ్చైరబధ్నాత్ ॥ 762

అ. వానరాః=వానరులు, అంభోరాశిం = సముద్రమును, లంఘయంతు= దాఁటుదురుగాక? ఇతిఏతత్=అనిదీనిని, వ్యాజీకృత్య = నెపముగాఁజేసికొని, రాజీవనేత్రః=పద్మాక్షుఁడైనయాశ్రీరాములు, నరాణాం=మనుష్యులకు, అంహో రాశేః=పాపసమూహముయొక్క, లంఘనార్థం=దాఁటుటకై, ఉద్వాంరాశౌ= ఉదకరాశియైన సముద్రమందు, ఉచ్చైః=పొడవుగా, సేతుం = సేతువును, అబధ్నాత్=బంధించెను.

తా. ఆ శ్రీరాములు వానరులు సముద్రమును దాఁటినట్లుగా, మనుష్యులు పాపములనెడు సముద్రమును దాఁటుటకై ఆసముద్రమందె పొడవైన సేతువును కట్టించెను.

క. వారిశ్ వానరు లంభో
రాశిన్ వెసదాఁటఁనోజ శ్రీరాముఁడు నంహో
రాశిన్ దాఁట నరుల్ వా
రాశిన్ సేతువునుగట్టె శ్రీ రాణన్ మీాఱన్.

పునర్నిరూప్య.—మఱల నిరూపించి.—

వృ॥ న సాగరోఽసౌ నభఏవ ఫేన
వ్రజా నచామీా విపులోడువర్గాః ।
న సేతురేషోఽపి నిశాచరాణాం
నృపాతకానా మపి ధూమకేతుః ॥ 763

అ. అసౌ=ఇది, నసాగరః=సముద్రముకాదు, నభఏవ=ఆకాశమే; అమీా చ=ఇవియు, నఫేనవ్రజాః=నుఱుగుసమూహములుకావు; విపులోడువర్గాః=విశేషములైననక్షత్రరాసులు, ఏషోఽపి=ఇదియు, నసేతుః=సేతువుకాదు, నిశాచరాణాం=రాక్షసులకును, నృపాతకానామపి = మనుష్యుల పాతకములకుగూడ. ధూమకేతుః = ధూమకేతువు.

తా. ఈసముద్రము నురుఁగులుగలిగి చుక్కలుగల ఆకాశమువలె నున్నది. ఇందలి సేతువో రాక్షసులకే కాక, సకలమనుష్యుల సకలపాపములకును ఉత్పాత హేతువైన ధూమకేతువువలె పరిహారకమై యున్నయది.

తే. నిధియ కాదిది, యాకాశ మిదియె యగును
నురువు లివె కావు చుక్కల తెఱఁగలగును
సేతువిదె కాదు ఘనధూమకేతు విదియ
నరులపాతకములు నిశాచరులు నడఁగ.

గ॥ పశ్యాత్రజలచరభ్రమ చమత్కారమ్॥ 764

వ. చూడుము మీఁద జలచరభ్రమకారి చమత్కారి భావమును.

వృ॥ గజేంద్రబుద్ధ్యా నలసేతుశైలాన్
గ్రాహా గ్రసంతే జలధౌ వసంతః ।
తద్గ్రాసజాయాస సముత్థదంష్ట్ర
వ్యథాః ప్రధావంతి యథాగతం తే ॥ 765

అ. జలధౌ=సముద్రమందు, వసంతః=వసించుచున్న, గ్రాహాః=మొసళ్లు, నలసేతుశైలాన్=నలునియొక్క సేతువునందలిపర్వతములను, గజేంద్రబుద్ధ్యా=గొప్పయేనుఁగు లనెడితలంపుతో, గ్రసంతే=మ్రింగుచున్నవి. తత్-గ్రాసజ-ఆయాస-సముత్థ-దంష్ట్రా వ్యథాః=వానిని-మ్రింగుటవలనకలిగిన- ఆయాసముచేత-అతిశయించిన-కోఱలబాధలుకలవియై, తే=ఆమొసళ్లు, యథాగతం = వచ్చిన త్రోవనే, ప్రధావంతి=పరుగిడుచున్నవి.

తా. ఈసముద్రమందలి మొసళ్లు ఆసేతువునందలి కొండలను మ్రింగుచు, ఆమ్రింగెడిఆయాసమువలన అతిశయించిన కోఱలబాధలతో వచ్చినత్రోవతోనే పరుగిడుచున్నవి.

ఆ. గ్రాహములు గ్రసింప గజబుద్ధి నలసేతు
శైలజాల మైన జలధిలోన

వానిగ్రాసమునన వ్యథచేసి దంష్ట్రిలు
తోన కదలికదలి తొలఁగికొనును.

పునర్విచింత్య.—మఱలఁ జింతించి.—

వృ॥ డిండీరఖండాన్వయ పాండురాభం
ద్రాఘిష్ఠ ముచ్చైః పరిణాహవంతమ్।
కాకుత్థ్ససేతుం కలయే గుణాఢ్యం
ధౌతోత్తరీయం ధృత మర్ణవేన॥ 766

అ. డిండీరఖండ-అన్వయ-పాండురాభం = నురుఁగుగడ్డలతో-కూడిక చేత-తెల్లనైన కాంతులుకలదియై, ద్రాఘిష్ఠం=దీర్ఘమైు, ఉచ్చైః=పొడవై, పరిణాహవంతం= విస్తీర్ణతకలదియైున, కాకుత్థ్ససేతుం= శ్రీరాముల సేతువును, గుణాఢ్యం=సుగుణముల చేతను - నూల్లో చేతను కూడుకొన్నదై, అర్ణవేన = సముద్రము చేత, ధృతం=ధరించిన, ధౌతోత్తరీయం = తెల్లనిఅంగవస్త్రమునుగా, కలయే=తలఁచుచున్నాను.

తా. నురుఁగులతో తెల్లనై నిడివియు వెడలుపునుగల సేతువును మంచినూలితోఁగూడి సముద్రుఁడు వేసికొన్న తెల్లనిఅంగవస్త్రమునుగా తలఁచుచున్నాను.

ఆ. నురుఁగుతరఁగలూని నెఱి తెల్లనిదియౌచు
నిడుపు వెడలుపూని నెగడు రాము
సేతు వీదృశగుణజాత మౌకతన వా
ర్నిధికి ధౌత ముత్తరీయ మనుదు.

యద్వా—లేదా?—

వృ॥ చిరా ద్ధరాభూరి భరా ర్తమూర్తి
ర్హరిత్కరిష్వర్పిత నైజకృత్యః।
శ్రమచ్ఛిదాయార్ణవ వారిశీతే
శేతే స కిం సేతుమిషేణ శేషః॥ 767

అ. చిరాత్=చాలకాలముగ, ధరా - ధూరిభర - ఆర్త-మూర్తిః=భూమి యొక్క - అధికభారముచేత-పీడింపఁబడిన - శరీరముకలవాఁడై, హరిత్కరిషు= దిగ్గజములందు, అర్పితనైజకృత్యః=ఒప్పగించిన తనపనిగలవాఁడై, శ్రమత్యయాయ=కష్టము తీఱుటకొఱకై, శీతే=చల్లనైన, అర్ణవవారి = సముద్రజలమందు, సశేషః=ఆ యాదిశేషుఁడు, సేతుమిషేణ = సేతువనునెపముతో, శేతేకిం = శయనించుచున్నాఁడా? ఏమి?

తా. ఆదిశేషుఁడు ఆదికాలమునుండి తన భూభారశ్రమ నివారణార్థమై ఆ భూభారకార్యమును దిగ్గజములకిచ్చి, ఈ సేతురూపముతో చల్లని సముద్ర జలములో శయనించుచున్న యట్లున్నవాఁడు.

క. చిరకాలము స్థిరభారము
ధరియించి శ్రమించి దిగిభశ్రీధారితభరుఁడై
యురగేంద్రుఁడు విశ్రమపడ
శరధిఁ సేతువు నెపమున శయనించెనొకో ?

ఇ. శేషుఁడు=ఆదిశేషుఁడు-71 వ పేజిలో ఫణాభృదీశుఁడు చూడు?

ఇ. దిగిభములు=దిగ్గజములు, దిక్కులు=ప్రాచి, మరీచి, ప్రతీచి, ఉదీచి అని వరుసగ చతుర్దిక్కులును. వీనిప్రక్కటి అగ్నిమూల, నైఋతిమూల, వాయుమూల, ఈశాన్యమూల అను చతుర్దిక్కులును అష్టదిక్కులు.

ఇ. ఈ అష్టదిగ్గజములు=వరుసగ ఐరావత, పుండరీక, వామన, కుముద, అంజన, పుష్పదంత, సార్వభౌమ, సుప్రతీకములు. ఇవియు భూభారము వహించుచు నుండునవి.

ఇ. ఈ దిగ్గజాధిపతులైన దిక్పాలకులు=వరుసగ ఇంద్ర, అగ్ని, యమ, నైఋతి, వరుణ, వాయు, కుబేర, ఈశానులు.

విమృశ్య శ్లాఘమ్.—విమర్శించి శ్లాఘించి.—

శ్లో॥ యః పురా పాపదశకచ్ఛేదే సాధనతాంగతః।
న సేతుర్నకథం శక్తః పాపపంచకభంజనే। 768

అ. యః=ఏది, పురా=ముందు, పాపదశకచ్ఛేదే=పాపిష్ఠులైన పదితలల రావణుని పదిపాపములను ఛేదించుటయందు, సాధనతాం = సాధనత్వమును, గతః=పొందెనో; సనేతుః=ఆసేతువు, పాపపంచకభంజనే = ఐదుపాపములను పడఁగొట్టుటయందు, కథం=ఎట్లు, నశక్తః=శక్తికలది కాదు?

తా. ఈసేతువు మొదట పదితలల రావణునివలె పదిపాపములనుఁ బడఁగొట్టినదియై, ఇపుడు ఐదుపాపములనైన పడఁగొట్టుటకు దీనికి చేతకాక పోయినదా ?

క. మును పాపదశక నిహతిని
ఘనసాధనతను గని, యెది కకము ప్రకాశిం
చెనొ; యీసేతువె చాలదె ?
కనుఁగొనఁ నీపాపపంచక నిహతి జగతిన్.

ఇ. పాపపంచకము=పంచమహాపాతకములు-బ్రహ్మహత్య, గోహత్య, సురాపానము, స్వర్ణస్తేయము, గురుతల్పగమనము.

ఇ. పాపదశకము = దశవిధపాపములు-అసత్యోక్తి, దోషారోపణోక్తి, కఠినోక్తి, నిష్ఫలోక్తి, చౌర్యకరణ, దుష్కార్యకరణ, దుష్కార్యాపేక్ష, పరభార్యాపేక్ష, పరద్రవ్యాపేక్ష, హత్యలు.

గ॥ ఇతిపరావృత్య అన్యతోఽవలోక్యసామోదమ్॥ 769

వ. అని మఱలి మఱొకప్రక్క విలోకించి ప్రమోదించి.

గ॥ అహో! కృశానో ! శృణుతావత్కశ్చనైవమావాం ప్రతి
సంప్రతిప్రవదతి ॥ 770

వ. ఓహో ! కృశానూ ! ఒకానొక పురుషుఁడు మనయిద్దఱిని
గూర్చి ఇట్లు ఇప్పుడు చెప్పుచున్నతఁడు వినుము ?

దక్షిణమధురావర్ణనము.

ఇ. దక్షిణమధుర-ఇది వకుళవల్లి, వరగుణవల్లి, మధురవల్లి, అను నాచ్చిమార్లతోడి గూడలళగర్సన్నిధి సుందరవల్లి నాచ్చియార్ తోడి ·కళ్లళ

ఘుర్సన్నిధి, కాలమేఘప్పెరుమాళ్ సన్నిధి, మొదలైన విష్ణుదేవాలయము తోను, మీనాక్షీదేవితో సోమసుందరేశ్వర దేవస్థానము మొదలైన శివ దేవాలయములతో నుచితములైన మఠమందిరారామసత్రములతోను, విచిత్రములైన రాజవీధులతోను రాజిలుచు, పాండ్యరాజైన వల్లవ దేవరాయని రాచఱికమున నుండినది.

శ్లో॥ ఉత్తరమధురేవేయం దక్షిణమధురేతి విఖ్యాతా ।
యశోదానంద నానందా త్సర్వసంపత్సు దృశ్యతే ॥ 771

అ. ఇయం=ఈమధుర, ఉత్తరమధురేవ=ఉత్తరదిక్కుమధురవలె, దక్షిణమధురేతి=దక్షిణదిక్కుమధురఅని, విఖ్యాతా=ప్రసిద్ధమై, యశోదానంద నానందాత్=యశోదాపుత్రుఁడైన శ్రీకృష్ణునివలని ఆనందమువలన-(యశోదా=యశస్సునిచ్చునదై, నందనానందాత్=బిడ్డవలని ఆనందమువలన) సర్వసంపత్సు=సకలసంపదలలోను, దృశ్యతే=కనఁబడుచున్నది.

తా. ఈమధుర దక్షిణమధుర అనఁబడుచు, ఉత్తరమధురవలె యశోదానంద నానందముతో సకలవిధసంపదలతోను కానఁబడుచున్నయది.

క. ఈయమ మధురాపురి తా
నాయుత్తరమధుర సాటియై వివిధవిధం
బైయు యశోదానందనుఁ
డాయతమయి పలుసిరులనియలరుచునుండున్

ఇ. నందయశోదలు - ఉత్తరమధురలోని వ్రేపల్లెయందలి శ్రీకృష్ణుని పెంపుడు తండ్రియు తల్లియు.

వృ॥ వటదళపుటశాయీ వీక్ష్యతాం, విష్ణుచిత్త
స్తముపచరితుమాన, ప్రాదురాసీత్తులస్యామ్ ।
త్రిదశకృతకృతేఽత్రాఽఽముక్తమాల్యప్రదాత్రీ
నమదభిమతదా ? గోదాంతామహంచ ప్రణౌమి ॥ 772

అ. అత్ర=ఇక్కడ, వటదళపుటశాయీ=వటపత్రశాయియైన స్వామి,

వీక్ష్యతాం=సేవింపఁబడుదురుగాక ? విష్ణుచిత్తః=విష్ణుచిత్తులనెడివారు, తం=ఆవటపత్రశాయిని, ఉపచరితుం = ఉపచరించుటకుఁగాను, ఆస=ఉన్నవారు. అముక్తమాల్యప్రదాత్రీ=చూడిక్కొడుత్తనాచ్చియారు, త్రిదశకృతికృతే = ముప్పదిపాశురముల తిరుప్పావును చేయుటకై, తులస్యాం=తులసీవనమందు, ప్రాదురాసీత్=ప్రాదుర్భవించెను. తాం=ఆ, గోదాం=ఆగోదేనాయకినిగూర్చి, నమఇతి = నమస్కారముఅని, వద = చెప్పుము ? అహంచ = నేనును, ప్రణౌమి=నమస్కరించుచున్నాను.

తా. ఈమధురాపట్టణమందు వటపత్రశాయి పెరుమాళ్లును, వారి కుపచారకులుగా విష్ణుచిత్తులనెడి పెరియాళ్వార్లును, తిరుప్పావు తిరుమొళ్లియును పాడుటకై తిరుత్తుళాయివనమున అవతరించి పెరియాళ్వార్లకు పెంపుడు కొమార్తయైన ఆండాళునుఁ సేవసాయించుచున్నారు. ఓకృశానూ ! నీ వాయాండాళుకు దణ్ణముసమర్పించు ? నేనును సమర్పించుచున్నాను.

తే. ఇటను వటపత్రశాయియు | నటుల విష్ణు
చిత్తులును జూడికొడుతయు | సేవ సేయఁ
గానిపింతురు వారి నే | కాంచి కాంచి
యుంజలించెద, నీవును | యుంజలించు ?

ఇ. వటపత్రశాయి=దక్షిణమధురలోనిమహావిష్ణువు. వీరువ్యూహమున యోగనిద్రతోనుండి క్షీరసాగరమునవలె ఇక్కడను వటపత్రములోశయనించుచుండి శ్రీవిష్ణుచిత్త, శ్రీగోదాదేవి, గరుత్మత్సహితముగ ఆండాళ్ పెరియాళ్వార్ల మంగళాశాసనములతోను దక్షిణమధురలో ఐదుమైళ్లదూరములో మధురవల్లి మరకతవల్లి నాచ్చియార్లతోడి కళ్లఴకర్ సన్నిధియు, ఊరనే వకుళవల్లి గుణవల్లి నాచ్చియార్లతోడఁ గూడలఴకర్ సన్నిధియు మొదలైన విష్ణుదేవాలయములతోను, గోపుర మణిమండప ప్రాకారాదులచే మనోహరమై మహోన్నతమైన సన్నిధిలో సేవసాయించుచుండుస్వామి.

ఇ. విష్ణుచిత్తులు=పెరియాళ్వార్లు. వీరుగరుడాంశమున అవతరించి వేదగు

గాళ్వార్లలో నొక్కరై ఆమధురలోని వటపత్రశాయి సన్నిధికి తులసీపుష్ప మాల్యాదికైంకర్యము చేయుచుండువారు.

వీరు. ఆమధురాపట్టణాధిపతి వల్లభదేవరాయఁడు అను పాండ్యరాజు పరతత్వనిర్ణయము చేయువారికి విద్యాశుల్కముగా ముల్లెకట్టించి పండితులను పిలిపింపఁగా, స్వప్నమున ఆ వటపత్రశాయిఅనుజ్ఞ చేత పరమవేదాంతప్రతిపాద్యమైన నారాయణపరత్వమును నిర్ణయించి స్వపక్షమును స్థాపింపఁగా; ఆ రాజు వారిని ఏనుఁగుమీఁద నెక్కించి పండితులతో పరివారములో, కరతాళములతో పంచవిధవాద్యములతోడి ఘంటావాదనములతోను వారికిభట్టనాథులు అను బిరుదునామమిచ్చి,ఊరగించునపుడు అక్కడివడపెరుంకోయిలుడయాన్ స్వామిశిరాట్టితోఁగూడ గరుడవాహనారూఢులై యెదుర్కొని సేవసాయించి, ఆపెరియాళ్వార్లపల్లాండు మంగళాశాసనమున పరమానందభరితులైన ఆస్వామికి పంచశతగాధ, పెరియాళ్వార్తిరుమొழி అను దివ్యప్రబంధముల ననుసంధించి, తర్వాత ఎప్పటియట్ల ఆభగవత్కైంకర్య పరులై యేయున్నవారు.

ధన్విపురీ వర్ణనము.

శ్లో॥ అత్రధన్విపురీసేయం దృశ్యతే సుందరీయథా।
తథాగోదాఖ్య దేవ్యాఽభూ న్నిత్యమంగళసూత్రకా॥

అ. అత్ర=ఈమధురాపురిలో, ఇయం=ఈ, ధన్విపురీ = శ్రీవిల్లిపుత్తూరు, యథా=ఎట్లు, సుందరీ=సుందరస్త్రీగా, దృశ్యతే=కనఁబడుచున్నదో, తథా=అట్లు, గోదాఖ్యదేవ్యా=గోదానామకదేవిచే, నిత్యమంగళసూత్రకా=శాశ్వతమైన మంగళసూత్రము కలదిగాను—శుభకార్యవిధాయకములైన ఆపస్తంబాశ్వలాయనాది సూత్రములతోడి విప్రులుకలదిగాను, అభూత్=అయెను.

తా. ఈ మధురాపురిలోఁ జేరిన శ్రీవిల్లిపుత్తూరు సుందరస్త్రీవలె సుమంగలియై, ఆపస్తంబాశ్వలాయన బోధాయనాది సూత్రములతోడి ద్విజసమూహముకలదియై యున్నయది.

ఆ. అల్లవిల్లిపురియు కే నందునుందరివలెఁ

జూడికొడుతతోడ । వేడుకార
సొగసుగలిగిచెలఁగ । సుభగమంగళసూత్ర
గాఁగ నున్నయదిగఁ । గానిపించె.

ఇ. గోదాదేవి=కోదెనాయకి, ఈయమ ఆ శ్రీవిల్లిపుత్తూరిలో ఆ పెరియాళ్వారి తులసీవనమున అవిచ్ఛిన్నతేజోతిశయముతో ఒక చిన్న బాలికాశిశువుగా కనఁబడి ఆ పెరియాళ్వార్లచే ఇంపుపెంపుతో పెంపఁబడి ఐదవయేఁట ఆ పెరియాళ్వార్లు అక్కడి పెరుమాళ్లకు సమర్పించు పుష్పమాలికలు వారు ఎట్లు తిరువుళ్లపట్టి ఎట్లు శృంగారముతో సేవసాయింతురో; అది కనిపెట్టుదమని తాను ఆ మాలెలు తన క్రొమ్ముడిలో ముడుచుకొని అద్దముచూచి ఆనందించుకొనుచు తోడనే ఆమాలెలు ఎప్పటియట్లె యుంచి యుండినది. ఒకనాఁడు తెలిసికొని, వారు స్వామికి సమర్పింపక, వేఱుమాలెలుకట్టి సమర్పింపఁగా, అది ఆస్వామి చాత్తుకొనక దిగువ జార్చివేసినదికని, మనస్సంకటపడి శరీరము పరవశమై నిదురలోవలె మైమఱచియున్నపుడు వారికాస్వామి స్వప్నముతో ఆమాలెలె నాకు సమర్పింపవలె అని కోరఁగా, విని వీరు మనబిడ్డభాగ్యమెట్టిదో, మనప్రాప్తమెట్టిదో; అనితలఁచి ఆ మునుపటిమాల్యములే తీసికొనిపోయి సమర్పించినందునఁ గలిగిన ఆస్వామి దివ్యసేవకానందించుకొంచు, అందువలన "చూడిక్కొడుత్త" అనిపేరు ప్రఖ్యాతిపడ్డ ఆబిడ్డను గనుఁగొని వయసువచ్చినది అని కల్యాణముజఱుపుట కాలోచించఁగా; నాకెవరును పనికిరారు; శ్రీరంగనాథులనే కల్యాణము చేసికొందును అని నిశ్చయించుకొని ఆమె తిరుప్పావును తిరుమొళియును పాడుకొని వేడుకపడుచు అందఱికిని దానివలన భగవద్జ్ఞాన భక్త్యాసక్త్యతిశయములు గలిగించి రక్షించుచును, తాను గోదాదేవిఅనియు ఆండాళుఅనియు, చూడిక్కొడుత్త నాచ్చియారుఅనియు పేరు పొందుచునుండి, ఆవెనుక తనతో ఆడుకొను పాడుకొను పడుచులతోను, తనుఁ జెంచుకొంచునుండు పెద్దముద్దియలతోను, తన పెంపుడు తలిదండ్రులతోను పోయి ఆరంగపతినే తన పతినిగా చేసికొని, తన ఆలింగనముతో వారి తిరుమేనిలోనే ఐక్యమై ఆనందించుకొనుచున్న భూదేవి.

తామ్రపర్ణీ వర్ణనము.

ఇ. (తామ్రపర్ణి—ఇది చోళదేశమునకు పైఁగ దక్షిణదిక్కున కన్యాకుమారివఱకునుండు పాండ్యదేశములో మధుర తిరునెల్వేలిజిల్లాలమధ్య ముత్తెపుఁ జిప్పలతోఁడ ప్రవహించెడునది.)

వృ॥ తాపం విలుంపతి నృణామిహ తామ్రపర్ణీ
త్యాఖ్యాం వహన్ భవదవానలజృంభితోత్థమ్ ।
పాథోనిధే స్త్రిజగతి ప్రథితోఽవరోధో
రోధోల్లసత్పరమహర్ష మహర్షి యూథః ॥ 774

అ. రోధః-లసత్-పరమహర్ష-మహర్షి-యూథః=గట్లయందు-ప్రకాశించెడి-అతి సంతోషముతోఁడి-మహాఋషులయొక్క-సమూహముకలదియై, త్రిజగతి=ముల్లోకములయందును, ప్రథితః=ప్రసిద్ధమై, తామ్రపర్ణీతి = తామ్రపర్ణి అని, ఆఖ్యాం=పేరిని, వహన్=వహించుచు, పాథోనిధేః=సముద్రునియొక్క, అవరోధః=అంతఃపురస్త్రీ, భవదవానల-జృంభిత-ఉత్థం = సంసారదావాగ్ని చేత-విజృంభితమై-లేచినట్టి, నృణాం తాపం=మనుష్యుల తాపమును, ఇహ=ఇక్కడ, విలుంపతి=నాశము చేయుచున్నది.

తా. తామ్రపర్ణి సముద్రుఁడే భర్తగాఁగలిగి, గట్టున మహర్షులుండియు, సంసార దావాగ్నినుండి లేచిన యిక్కడివారల తాపము తొలఁగఁ జేయుచున్నది.

ఆ. భవ్యతామ్రపర్ణి భవదావపావక
తాపలోపకర్త్రి తనదురోధ
ముల మహర్షుల రసముల బ్రహర్షులఁ జేయు
స్వర్ణపునవరోధ మవుటఁ దాని.

కురుకాపురీ వర్ణనము.

ఇ. (కురుకాపురి-ఇది పాండ్యదేశములో దక్షిణ మధురకుమీఁద తిరునెల్వేలిజిల్లాలో తామ్రపర్ణీతీరమందు బ్రహ్మతీర్థమునొద్ద నాథవల్లితాయారు

తోఁగూడ వేంచేసియుండు ఆదినాథ పెరుమాళ్ సన్నిధితోడనుండు కురుకా పురిఅనెడి ఆళ్వార్తిరునగరి.

గ॥ తదభ్యర్ణం నిర్వర్ణ్య — దాని సమీపమున సమీక్షించి.

శ్లో॥ చకాస్తి కురుకాపురీ శుచిని తామ్రపర్ణీతటే
విరక్తిపరిపక్త్రిమ త్రియుగ భక్తిభిర్వైష్ణవైః।
దృఢవ్రతశఠార్యురోవకుల సంపతద్బంభర
ధ్వనిద్విగుణజృంభణ ద్రవిడవేద ఘోషోజ్జ్వలా॥ 775

అ. శుచిని=పరిశుద్ధమైన, తామ్రపర్ణీతటే=తామ్రపర్ణిగట్టున, దృఢవ్రత-శఠారి-ఉరః-వకుల-సంపతత్-బంభర - ధ్వని-ద్విగుణ - జృంభణ-ద్రవిడవేద-ఘోష-ఉజ్జ్వలా=దృఢమైన నియమముగల - శఠగోపులయొక్క - వక్షస్థలము లోని వకుళమాలికలనుండి-జాఱిపడుచున్న - భృంగములయొక్క - ధ్వనులచేత-హెచ్చించుచున్న-విజృంభణముగల- ద్రావిడవేదములయొక్క-అనుసంధానశబ్దముచేత-ప్రకాశించునదియైన, కురుకాపురీ = కురుకానామనగరి, విరక్తి-పరిపక్త్రిమ-త్రియుగభక్తిభిః=విరక్తిచేత-ఫలించిన - భగవద్విషయిక భక్తిగలవారైన, వైష్ణవైః=వైష్ణవులతో, చకాస్తి=ప్రకాశించుచున్నయది.

తా. ఈ కురుకాపురి ఆ వకుళాభరణుల వక్షస్థల వకుళమాలికలలోని భృంగములు వారివాచా విన్న ద్రావిడవేదానుసంధానముతోను, విరక్తి సంపన్నులై భగవద్భక్తి గలవైష్ణవుల అధ్యయనములతోను ప్రకాశించుచున్నయది.

ను. కురుకాపూర్వరముర్వరం దనరెఁ గోర్యుల్లించనీక్షించినన్
బరిశుద్ధిం దగు తామ్రపర్ణినది విస్ఫారంపుఁ బారంబునన్
బరఁగన్ భక్తి విరక్తిఁ బర్వ భగవద్భక్తిధ్రువు లైష్ణవు
ల్వరుసన్ జేర్చి శఠారిదాల్చు వకుళాలంకార ఝంకార కృ
ద్వరభృంగ ద్విగుణీకృతద్రవిడ వేదధ్వానధామంబుగాన్.

టి. త్రియుగుఁడు=మూఁడుజంటలుగలవాఁడు-షడ్గుణైశ్వర్యములుగల భగవంతుఁడు, షడ్గుణైశ్వర్యములు= "మహాత్మ్యస్య సమగ్రస్య ధైర్యస్య యశస

శ్రియః జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీస్మృతః." మాహాత్మ్యశ్రీ ధైర్య యశశ్శ్రీ జ్ఞానవైరాగ్యములు.

గ॥ అత్రత్యానాం ధర్మసత్యానాం హరిభృత్యానామిత్థ మనుసంధానమ్॥ 776

వ. ఇందలి ధర్మనిష్ణాతులగు వైష్ణవుల యనుసంధాన మీవిధాన (వీనులకింపగుచున్నయది)

శ్రీ శఠకోపమునీంద్ర వర్ణనము.

ఇ. శఠగోపమునులు=నమ్మాళ్వార్లు. వీరు కురుకాపురియందు కారికుమారులై అవతరించినదిమొదలు స్తన్యపానమైన లేక తలిదండ్రులచే గొనిపోఁబడి పొలిందనిన్రపిరాన్ సన్నిధిలో నిలుపఁగా, అదివఱకు కనులె తెఱవని యీబిడ్డ తటాలున కనులుతెఱచి స్వామిని సేవించినతోడనే జరుగుచు వచ్చి అక్కడి తింత్రిణీవృక్షమూలమున ప్రవేశించి అమ్మానితొఱ్ఱలో చేరి యెవరితో పలుకాడక మౌనముద్రలోనైయుండి సహస్రశాఖాద్రావిడప్రబంధములు అనుసంధించుచు రాత్రిలో జ్యోతిరూపముగ కనఁబడుచు, మధురకవియాళ్వార్లు ఆశ్చర్యపడి వచ్చిచూచి ఆవిగ్రహము ప్రభావము తెలిసికొని తమకు దండము సమర్పించి తమతోడనే సహవసించుచు తమకు శిష్యులునైయుండ వారితో నానందించుచే యున్నవారు. అక్కడి అశ్రియఃపతి శ్రీభూనీళాసమేతుఁడై గరుడవాహనారూఢుఁడై సేవసాయించఁగా, సేవించి ఆనందించి వారిని ధ్యానించుచు వారివిషయమున అనుసంధానముఁ జేయుచుండిరి. వీరికి శఠులను=దుశ్శీలురనుదిద్ది రక్షించువారగుటచేత శఠగోపులనియు, ఆశఠులవిషయమై చూడఁగానె కోపపడువారగుటచేత శఠకోపులనియు, వారు తమయొద్దికిరానపుడు వారిని శత్రువులనుగ నెంచుటచేత శఠవైరులనియు తిరునామములు.

వృ॥ పరిస్పృష్టసతే సహస్రశాఖాం
పరిమాంద్రావిడ సంహితాం హితాం నః ।

గురవే కరవామ నిత్యమస్మై
శఠగోపాయ మహర్షయే ప్రణామాన్ ॥ 777

అ. సహస్రశాఖాం=వేయిశాఖలుకలదై, పరమాం = సర్వోత్కృష్టమై, హితాం= అందఱకుహితమై, ద్రావిడీం = ద్రావిడసంబంధమైన, సంహితాం= ప్రబంధమును, నః=మాకై, పరిస్పష్టవతే=నిర్మించినట్టి, శఠగోపాయమహర్షయే=శఠగోపమహామునులు అనెడు, గురవే = ఆచార్యులకై, నిత్యం= ప్రతిదినమును, ప్రణామాన్=నమస్కారములను, కరవామ=చేయుచున్నాము.

తా. మనహితమునకై ద్రావిడ సంహితను సహస్రశాఖలుగాఁ జేసియున్న ఆ శఠగోపమహర్షులనెడి యాచార్యులకు నమస్కారములు చేసెదము.

క. హితముగ శ్రితకృతి వితతికి
సతతముగ జగతికి సహస్ర శాఖాత్మకమై
యతులితముగ ద్రావిడసం
హిత మొగిఁ జేసిన శఠారి కే ప్రణమింతున్

టీ. శ్రితకృతివితతికిన్ = ఆశ్రితులైనసుకృతాత్ముల సమూహమునకు, మొగిన్ = వరుసగా.

తింత్రిణీవృక్షవర్ణనము.

ఇ. తింత్రిణీవృక్షము=చింతచెట్టు, ఇది శేషాంశమున అవతరించి అక్కడి సన్నిధికెదుటనుండి తన కోటరమున నమ్మాళ్వార్లను అవసాన పర్యంతము వేంచేపించుకొని యున్నవృక్షము.

వృ॥ అంచామ చించాతరు మద్భుతం తం
పంచామరద్రూనవధీరయంతం ।
శఠారిసంజ్ఞం కిల యస్యమూలే
తపఃఫలం కించి దుదంచితం నః॥ 778

అ. యస్య=ఏతింత్రిణీవృక్షముయొక్క, మూలే=అడుగున, శఠారిసంజ్ఞం =శఠగోపమునీంద్రులు అనుపేరుకలదై, కించిత్= ఒకానొకటి, ఉదంచితం =

ఒప్పునదియైన, నః=మాయొక్క, తపఃఫలం=తపఃఫలమో ? తం=అట్టి, పంచామరద్రూన్ = ఐదు దేవవృక్షములను,అవధీరయంతం = తిరస్కరించునదియై, అద్భుతం=ఆశ్చర్యకరమైన, చించాతరుంకిల=తింత్రిణీవృక్షమునుగదా ? అంచామః=పూజించుచున్నాము.

తా. తింత్రిణీవృక్షము నడుగున ఆ శఠగోపమునీంద్రులే యుండుట మాకు తపఃఫలమై, ఆ కల్పవృక్షములనుగూడ తిరస్కరించునంతటి కోరికలిచ్చెడి ఆశ్చర్యముగల యీతింత్రిణీవృక్షమునే మేము పూజించుచున్నాము.

ఆ. కల్పవృక్షములనె యల్పములుగనెంచు
చించవృక్షమును ద రించఁగోలు
మాతపఃఫలంబె మహనీయశఠవైరి
దేనిమూలమందుఁ దేజరిలెడి ॥

టి. పంచదేవవృక్షములు=ఐదుకల్పవృక్షములు, ఇవి- "మందారః, పారిజాతకః, సంతానః, కల్పవృక్షశ్చ, పుంసివాహరిచందనమ్" ఈయైదు స్వర్గలోకమందె దేవేంద్రుని నందనవనమున నుండునవి.

వృ॥ దిశన్ శ్రితానా మమృతాత్మకంఫలం
విలక్షణో భాతి స తింత్రిణీతరుః।
సహస్రశాఖం ద్రవిడాగమంసృజన్
సయస్యమూలం సముపాశ్రితో మునిః ॥ 779

అ. సః మునిః=ఆశఠగోపమునులు, సహస్రశాఖం=శాఖాసహస్రములుగల, ద్రవిడాగమం=ద్రావిడవేదమును, సృజన్=సృజించుచు, యస్య=ఏతింత్రిణీవృక్షమునకు, మూలం = క్రేళ్లక్రిందిభాగమును, సముపాశ్రితః = ఆశ్రయించినవారో? సతింత్రిణీతరుః=ఆతింత్రిణీవృక్షము, శ్రితానాం= ఆశ్రితులకు, అమృతాత్మకం=అమృతస్వరూపమైన, ఫలం=ఫలమును, దిశన్ = ఇచ్చుచు, విలక్షణః=అసాధారణమై, భాతి=ప్రకాశించుచున్నది.

తా. ఆశఠగోపమునులు ద్రవిడవేదముగా సహస్రశాఖలుగల బ్రహ్మసం

హితను ఏవృక్షముక్రింద సృజించుచుండిరో అట్టి యాతింత్రిణీవృక్షము తాను లోకవిలక్షణమై తన్నాశ్రయించినవారికి అమృతరూపమైనఫలమును ఇచ్చుచు ప్రకాశించుచున్నది.

ఆ. అమృతమయము ఫలము § నాశ్రితావళి కిచ్చు
నల విలక్షణాత్మ § మామ్లవృక్ష
మాత్మమూలమందు § నాశఠారాతిద్రా
విడసహస్రశాఖ § వెలసిచేయ.

వృ॥ హారిమివకృతావతరణం
వకుళాభరణం వృణీమహేశరణమ్।
ధ్యేయం యం విదురార్యా
ముముక్షుభి ర్యత్ప్రబంధ మధ్యేయమ్॥ 780

అ. ఆర్యాః=శిష్టులు, యం=ఎవరిని, ధ్యేయం=ధ్యానార్హులనుగా, విదుః=తెలిసికొనిరో? యత్ప్రబంధం = ఎవరి ద్రావిడప్రబంధమును, ముముక్షుభిః=మోక్షేచ్ఛకలవారిచేత, అధ్యేయం = అధ్యయనార్హమునుగా, విదుః=తెలిసికొనిరో? కృతావతరణం=ఇట్లు చేయఁబడిన అవతారముకల, హారిమివ=శ్రియఃపతినివలె, వకుళాభరణం=అశఠగోపులను, శరణం=రక్షకముగా, వృణీమహే=స్వీకరించుచున్నాము.

తా. వకుళమాలికలె ఆభరణముగాఁగల ఆ శఠగోపమునీంద్రులను ఆర్యులందఱును ధ్యానించుచు, వారి ద్రావిడవేద ప్రబంధమును మోక్షేచ్ఛకలవారందఱును అధ్యయనముచేయుచు, వారినే శ్రియఃపతినివలె రక్షకులనుగా స్వీకరించుచున్నాము.

తే. ధ్యేయుఁడు నెతఁ డధ్యేయము § నేతనికృతి
యని ముముక్షు లపేక్షింతు § రతనిశరణు
నవధరించెద హారివలె § నవతరించి
వఱలువకుళాభరణుఁ గృపా § భరణునెపుడు.

తత్కృతి ద్రావిడ సంహితావర్ణనము.

ఇ. ఈ శ్రీశఠగోపమునీంద్రులు - ఋగ్వేదసారమును తిరువిరుత్తము గాను, యజుర్వేదసారమును తిరువాశిరియముగాను, అధర్వణవేదసారమును పెరియతిరువందాదిగాను, సామవేదసారమును తిరువాయిమొళ్ళిగాను సాయించినవారు.

ఇట్లు పదుగురాళ్వార్లు సాయించిన తిరువందాది తిరుచ్ఛందవిరుత్తము మొదలైన దివ్యప్రబంధములును, ఆండాళు ఉడయవరులు మొదలుకొని పూర్వాచార్యులు సాయించిన తిరుప్పావు ఉపదేశరత్నమాల మొదలైన దివ్యప్రబంధములునే ద్రావిడప్రబంధము లనఁబడు చుండునవి.

వృ॥ తస్మిన్మతిర్మేఽస్తు దృఢా శఠారౌ
గాయంతఉచ్చైరిహ యస్యగాథాః।
ప్రహాయ దేహం ప్రథయంతి దివ్యే
పదేఽహమన్నాద ఇతిప్రగీతే॥ 781

అ. యస్య=ఎవరియొక్క, గాథాః=ప్రబంధములను, గాయంతః=గానము చేయువారు, ఇహ=ఇక్కడ, దేహం=శరీరమును, ప్రహాయ=విడిచి, అహమన్నాదఇతి=అహమన్నాదఃఅని, ప్రగీతే=స్తుతింపఁబడిన, దివ్యేపదే= పరమపదమందు, ప్రథయంతి=వృద్ధిపొందుచుందురో? తస్మిన్= అట్టి, శఠారౌ= శఠగోపులందు, మే= నాకు, దృఢా = నిశ్చలమైన, మతిః=జ్ఞప్తి, అస్తు= అగుఁగాక.

తా. ఈశఠగోపమునుల సహస్రశాఖావి ప్రబంధములు గానముచేయువారు ఇక్కడనే శరీరము విడిచినను; వారు "అహమన్నాదోహమన్నాద" అను శ్రుతిప్రతికారము పరమపదముననే నిత్యవాసము చేయుచుందురు. అట్టి ఆశఠగోపమునులయందే నాకు దృఢభక్తి కలిగిఁ యుండవలెను.

తే. ఫతనిగాథలు గానంబుశ్రపతిదినం బొ
నర్చువారు వార "కహామకన్నాద" యనఁగఁ

భోగడఁబడు దివ్యపదమునకె నెగడఁగలరు
కడకు, నటువంటి శఠవైరికి నెడఁదనెంతు.

వృ॥ కృతదురితనిరోధానాం
కలితశ్రుతిమౌలి భావబోధానామ్ ।
వశితరమానాథానాం
న సుధాపి సమా శఠారిగాథానామ్ ॥ 782

అ. కృత-దురిత-నిరోధానాం=చేయఁబడిన- దోషములకు- అడ్డగింపుగలవియు, కలిత-శ్రుతిమౌలి-భావ-బోధానాం=కూడుకొన్న -వేదాంతములయొక్క- అభిప్రాయములందు- జ్ఞానముకలవియు, వశిత -రమానాథానాం= స్వాధీనపఱుపఁబడిన-శ్రియఃపతియుకలవియైన, శఠారి-గాథానామ్ = శఠగోపులయొక్క- ప్రబంధములకు,సుధాపి=అమృతముకూడ, నసమా=సరికాదు.

తా. సకలదోషములు నివర్తించుటకై సకలోపనిషత్తుల అభిప్రాయములు కలిగి, శ్రియఃపతియే స్వాధీనమైయున్న యీ సహస్రశాఖాది ప్రబంధములకు ఆయమృతముకూడ సాటిగాదు.

క. దురితనిరోధములకు శ్రుతి
నరశిరముల భావబోధకె వర్ధకములకున్
సరియౌ? రమానాథవశీ
కరములకున్ సుధ శఠారికె గాథలకరయన్.

జనానుద్దిశ్య—జనులనుద్దేశించి.

వృ॥ కఠినశఠనరేంద్ర స్తావకాః శ్లోకపాశాః
జఠరపఠరపూర్త్యై జాతు మాసంగిరధ్వమ్ ।
లుఠతదృఢతమస్కేమాచ సంసారకూలే
పఠతశఠజిదుక్తీః రక్షమానీతముక్తీః॥ 783

అ. జఠర-పిఠర-పూర్త్యై=కడుపులనెడు-కుండ-నింపుటకై, కఠిన- శఠ -

నరేంద్ర-స్తావకాన్=నిర్దయులై-దుష్కృత్యులైన- రాజులయొక్క-స్తోత్రము లుచేయునట్టి, శ్లోకపాకాన్=అధమశ్లోకములను, జాతు=ఒకప్పుడును, మాసంగిరధ్వం=పఠించకుఁడి? దృఢతమసే=దృఢమైనఅజ్ఞానముఅను-అంధకారము కల,సంసారకూపేచ=సంసారమను బావిలోను, మాలుఠత=జాఱకుండి?అశ్రమ-అనీత-ముక్తిః=కష్టములేక-తెచ్చుకొన్న-మోక్షముకల, శఠజిత్-ఉక్తీః=శఠగోపమునీంద్రులయొక్క-శ్రీసూక్తులను, పఠత=పఠించుండి ?

తా. పొట్టనిండుటకై అధములమీఁద అధమశ్లోకములను చెప్పవద్దు?అజ్ఞానమనెడి చీఁకటికల సంసారమనెడి బావిలోన దిగఁబడవద్దు ? కష్టములేకయె మోక్షము కలిగించునట్టి ఆశఠగోపమునుల శ్రీసూక్తులనే పఠించుకొనుచునుండుఁడి?

ఆ. కడుపుకొఱకుఁ గఱకు కుపమీశులనుగూర్చి
విడుఁడుపొగడికలను విడుఁడుభవము
భ్రమణములను, జనులు పఠియింపుఁడింపమై
ముక్తిదములు శఠజిదుక్తిగములు.

ఇతి కృశానుమామంత్ర్య—అని కృశానుఁబిలిచి.

వృ॥ నను శఠగోపాయ త్వం
ప్రణతిం ప్రాప్తాయ భావుకోపాయత్వమ్।
విమలమతే? కురు కాయా
న్నిరసితు మంహో విరాజతే కురుకాయామ్ ॥ 784

అ. నను=ఓయీ ! విమలమతే = మంచిబుద్ధిమంతుఁడా ! త్వం=నీవు, కాయాత్=శరీరమునుండి, అంహః=పాపమును, నిరసితుం= నిరాకరించుటకై, భావుక- ఉపాయత్వం=క్షేమకరమైన-సాధనముగుటను, ప్రాప్తాయ=పొందినవారై, కురుకాయాం=కురుకాపురియందు, విరాజతే = ప్రకాశించుచున్న, శఠగోపాయ = ఈశఠగోపమునులకు, ప్రణతిం=నమస్కారమును, కురు = చేయుమా ?

తా. ఓ బుద్ధిమంతుఁడా ! నీశరీరముతో నీవుచేసికొన్న సకలదోషము

లను్ నిరాకరించుటకు సులభోపాయులై ఈ కురుకాపురియందు ప్రకాశించు శ్రీ శఠగోపులకు నమస్కారము చేయుమా?

క. కురుకాపురి కాఁపురమై
దురితాళి నిరాకరింప ఽ దుర్లభ శుభసం
కరణోపకరణమైన శ
ఠరిపుం బ్రణమింపు మీవి ఽ టఁక విమలమతీ !

కించ—మఱియు.—

వృ॥ వకులాభరణీయానాం
గాథానాం సన్ముఖాబ్జ భరణీయానాం।
హారిగృహమధ్యే తార
స్వరేణ పునతే ప్రపంచ మధ్యేతారః॥ 785

అ. హారిగృహమధ్యే=కోవెలలనడుమ, తారస్వరేణ = గొప్పధ్వనితో, సత్-ముఖాబ్జ-భరణీయానాం=సత్పురుషులయొక్క - ముఖపద్మములయందు-భరింపఁదగినవై, వకుళాభరణీయానాం = శఠగోపమునిసంబంధియైన, గాథానాం=శ్రీసూక్తుల యొక్క, అధ్యేతారః=అధ్యయనము చేయువారు, ప్రపంచం =ఈప్రపంచమును, పునతే=పవిత్రపఱచుచున్నారు.

తా. ఈ శఠగోపమునీంద్రుల సహస్రశాఖాది శ్రీసూక్తులు అనుసంధించువారును, అధ్యయనము చేయువారును, అక్కడక్కడ దేవస్థానములందును ఉచ్చైస్స్వరముతో గానము చేయుచు లోకమును పవిత్రము చేయుచున్నవారు.

ఆ. వకుళభూషణోక్తు ఽ లఖిలార్యముఖధార్య
ములు హారిగృహమధ్య ఽ ములను నధ్య
యన మొనర్చునఘు ఽ లనయంబు భువనంబు
పావనం బొనర్చు ఽ పరమఘనులు.

సశ్లాఘమ్—శ్లాఘించుచు.—

వృ॥ విరక్తేరాస్థానీ, మధుమథనభక్తేర్నటనభూః
విముక్తేర్నిశ్శ్రేణీ సుకృతతరుపక్తేఃఫల, మసౌ ।
ప్రపత్తే రుద్యానక్షితి, రకృతకోక్తేః ప్రియసఖీ
చిదంకూరక్షోణీ, వకుళధరవాణీ విజయతే ॥ 786

అ. విరక్తేః=వైరాగ్యమునకు, ఆస్థానీ = ఆస్థానసభయు, మధుమథనభక్తేః=భగవద్భక్తికి, నటనభూః=నాట్యశాలయు; విముక్తేః=మోక్షమునకు, నిశ్శ్రేణీ=నిచ్చెనయు; సుకృతతరుపక్తేః=సుకృతములనెడి వృక్షముల పరిపక్వతకు, ఫలం=ఫలమును; ప్రపత్తేః=ప్రపన్ననిష్ఠకు, ఉద్యానక్షితిః=క్రీడావనభూమియు; అకృతకోక్తేః=వేదోక్తికి, ప్రియసఖీ = ప్రియమైనసఖియు; చిత్ అంకూరక్షోణీ=బ్రహ్మజ్ఞానమనెడి మొలకకు భూప్రదేశమునైన, అసౌ=ఈ, వకుళధరవాణీ=వకుళమాలికాధరులైన శ్రీ శఠగోపమునీంద్రుల శ్రీసూక్తి, విజయతే=జయశీలమై యున్నయది.

తా. ఈ శఠగోపమునుల శ్రీసూక్తులు విరక్తియు, విష్ణుభక్తియు, ముక్తియు, ప్రపత్తియు, వేదోక్తియు, బ్రహ్మతత్వజ్ఞానమును, అనుసత్కృత్యములు తెలుపుచు సర్వోత్కృష్టమై యున్నయది.

సీ. వీరవిరక్తికి కై విశ్రుతాస్థానంబు,
నళినాక్షభక్తికి కై నటనభూమి
నిర్వాణలక్ష్మికి కై నిక్కితనిశ్శ్రేణి
సుకృతాగపంక్తికి కై ప్రకృతఫలము
అలప్రవర్తిసమృద్ధి కై కారామభూమియుఁ
ద్రయిశాఖలకు సదా కై ప్రియపుసఖియు
జ్ఞానాంకురమున కకైనూనకర్షితభూమి
జ్ఞేయార్థమున కుపాకైధ్యాయపదవి

తే. తింత్రిణీమూలసంశ్రిత శ్రీయుగగుణవ
దంశసంజాతశఠశాత్రవాఖ్య వకుళ
భూషణార్యవర్యవచోవిశేషవైఖ
రీగరీయఃప్రణాళి వర్ణింపఁదరమె?

గ॥ సమంతాదవలోక్య సహర్షం కృశాను ముద్దిశ్య. 787

వ. కలయ నవలోకించి హర్షించి కృశాను నుద్దేశించి.

శ్లో॥ అభ్యస్తవేదమౌళిభ్య స్సద్భ్య స్తత్వబుభుత్సయా
కురుకాపురవాసిభ్యః కురు కామం నమస్క్రియాః॥788

అ. తత్త్వబుభుత్సయా = బ్రహ్మతత్త్వజ్ఞానమును తెలిసికొనఁ గోరికచేత, అభ్యస్తవేద మౌళిభ్యః=అభ్యసింపఁబడిన వేదాంతములు కలవారై, కురుకాపుర వాసిభ్యః=ఈకురుకాపురివాసులైన, సద్భ్యః=సత్పురుషులకై, నమస్క్రియాః =నమస్కారములను, కామం=మిక్కిలి, కురు=చేయుమా ?

తా. బ్రహ్మజ్ఞానమునకై వేదాధ్యయనము చేయుచు చేయించుచు ఈ కురు కాపురివాసులైనవారికి నమస్కారములు చేయుమా?

గ॥ హేకృశానో ! శృణుతావదిదం, అహో ? పురాభూతపు
ర్యాం శ్రీమద్రామానుజ మునిరివాస్యాం కుంతీపుర్యా
మపి (కేన చిత్పురుషేణాయం విషయోనిక్షిప్తో నిక్షేపఇవా
స్మాకం నిరీక్ష్యతే.) సమీక్ష్యతే వా త్వయాపి, శ్రీమార్గవర
వరమునిరితి మనీషిణామేవ మననీయో భవతిహి॥ 789

వ. ఓకృశానూ ! వినుమిది ఆహా ! ముందు శ్రీపెరుంబూదూరు
నందు శ్రీమద్రామానుజ మునీంద్రులవలె నీకుంతీపురియం
దును (ఒకానొకపురుషునిచే నీ విషయవిచక్షణతలు నిక్షేప
మువలె) నిక్షేపింపఁబడినవై మనకును బ్రదర్శింపఁబడుచున్న
వాఁడు; నీవును సందర్శించితివా? శ్రీమార్గ వరవరమును ల
బుద్ధిమంతులకే బోధనీయులగుచున్న వారుగదా?

శ్రీ సౌమ్యజామాతృముని వర్ణనము.

ఇ. శ్రీసౌమ్యజామాతృలు=మణవాళమహామునులు— వీరు - పాండ్యదేశమున కుంతీపురిలో గోమఠకులమున శేషాంశముతో ఉదయవరులకుబదులుగా తిగాళ క్కిడందాన్ తిరునావుడయపిరాన్ తాతరణ్ణర్ వలన శ్రీరంగనాయకియమ్మాళుకు తిరుక్కుమారులై అళగియమణవాళప్పెరుమాళ్ నైనార్ అని తిరునామముకలిగి శ్రీశైలనాథులె ఆచార్యులుగా కలిగి, సాంగోపాంగముగ వేదాధ్యయనముచేసి చతుస్సహస్ర ద్రావిడ వేదాధ్యయనముఁ జేసి, దానిదానికి తత్తద్వ్యాఖ్యానములతో శ్రీరంగమున కాలక్షేపము చేయుచుండినవారు.

వృ॥ శ్రీశేషాంశభవం శ్రితావనజవం కుంతీనగర్యుద్భవమ్
శిష్యోజ్జీవనవైభవం నిజవచోవేద్యాచ్యుతప్రాభవమ్
కారుణ్యామృతసాగరం గురువరం శ్రీసౌమ్యజామాతరమ్
సంసారార్ణవతారకం కలయ ? హే మచ్చిత్త మత్తద్విప ?

అ. హే మచ్చిత్త మత్తద్విప=ఓ నాచిత్తమనెడు మదపుటేనుఁగా ! త్వం =నీవు, శ్రీశేషాంశభవం=శ్రీయాదిశేషాంశమం దావిర్భవించినవారును, శ్రితావనజవం=ఆశ్రితులను రక్షించుటయందలి వేగముగలవారును, కుంతీనగరీ ఉద్భవం=ఈ కుంతీపురియందే జన్మముకలవారును, శిష్యోజ్జీవనవైభవం = శిష్యులను ఉజ్జీవింపఁజేయునట్టి విభవముకలవారును, నిజవచః వేద్య అచ్యుతప్రాభవం= తమ శ్రీసూక్తులచేతనే తెలిసికోఁదగిన శ్రియఃపతియందలి మహత్త్వముకలవారును, కారుణ్య అమృతసాగరం=కృపారసమనెడి అమృతమునకు సముద్రమైనవారును, సంసార అర్ణవతారకం=సంసారమనెడి సముద్రమును తరింపఁజేయువారును, గురువరం = ఆచార్యశ్రేష్ఠులైన, శ్రీసౌమ్యజామాతరం = శ్రీరమ్యజామాతృమునులను, కలయ= సేవించుమా ?

తా. ఏనుఁగువలె మత్తుకలిగియున్న ఓ నామనస్సా! ఈ కుంతీనగరమందే శ్రీ ఆదిశేషుల అంశమం దావిర్భవించి సకలచేతన సంరక్షణ సమీక్షణులై మమ్మాశ్రయించినవారి నుజ్జీవింపఁజేయు వైభవము కలిగి తమ శ్రీసూక్తులచేత

శ్రియఃపతియై భవను తెలుపుచు పరమకృపతో సంసారసముద్రమును ఓడవలె దాఁటించును ఆచార్యశ్రేష్ఠులుగా నుండెడి యా మణవాళమామునులను సేవింపుమా ?

వృ॥ శ్రీసౌమ్యజామాతృ మునీంద్రచంద్రః
శ్రీరంగరాజాంఘ్రి సరోజభృంగః
శ్రీశైలనాథార్య కృపైకపాత్రః
శ్రీలక్ష్మణార్యప్రవణః ప్రదృశ్యతే ॥ 791

అ. శ్రీరంగరాజ - అంఘ్రిసరోజ - భృంగః=శ్రీరంగనాథులయొక్క - పాదపద్మములకు - ద్విరేఫమువంటివారును, శ్రీశైలనాథార్య - కృపైక - పాత్రః=శ్రీశైలనాథులయొక్క - కృపకు - ముఖ్యపాత్రులును, శ్రీలక్ష్మణార్య - ప్రవణః=శ్రీరామానుజాచార్యులయందు - ఆసక్తికలవారునైన, శ్రీసౌమ్యజామాతృ మునీంద్రచంద్రః=శ్రీసౌమ్యజామాతృలనెడి మునిశ్రేష్ఠులలో చంద్రునివలె ప్రకాశించువారు, ప్రదృశ్యతే=కనఁబడుచున్నవారు.

తా. ఈ మణవాళమహామునులు తామరల మకరందమునందు భృంగమువలె శ్రీరంగనాథుల తిరువడిగళందు అత్యాసక్తులై, ఆచార్యులుగా శ్రీశైలనాథుల తిరువడిగ ళాశ్రయించి, ఉడయవరులయందు అతిప్రావణ్యముకలవారై సేవ సాయించుచున్నవారు.

తే. కనుమ? శ్రీరంగరాజాంఘ్రి కమలభృంగ
మనియు శ్రీశైలనాథుల కనుఁగుశిష్యు
డనియు శ్రీయతిరాడ్ప్రవణు డనియును
వఱలు శ్రీసౌమ్యజామాతృ మునుల నిటుల.

శ్లో॥ శ్రీరంగే రంగధామ్న్యేవ ! శ్రీరంగేశ్వర ఏవసః ।
బాలవాగత స్తత్ర గోష్ఠ్యాస్థిత్వా మహాత్మనామ్ 792

శ్లో॥ యస్య కాలక్షేపవశ భగవద్విషయాదికమ్ ।
శృణ్వన్ స్వాచార్య ఇత్యాహ శ్రీశైలేశదయాదికమ్ ॥ 793

శ్లో॥ శ్లోకం తద్విషయే భక్త్యా సౌమ్యజామాతృసంయమీ ।
స ఏవాయ మభూచ్ఛ్రీమాఞ్ చేతనోజ్జీవనక్షమః ॥ 794

దం. శ్రీరంగక్షేత్రములో శ్రీరంగనాథునికోవెలలోనే ఆశ్రీరంగనాథుఁడే పసిబాలుఁడుగావచ్చి నతఁడై అక్కడ మహాత్ములగోష్ఠిలోనుండి, ఎవరి కాలక్షేపములో భగవద్విషయాదికమును వినుచు వారిని స్వాచార్యులని "శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవం । యతీంద్రప్రవణంవందే రమ్యజామాతరం మునిమ్" అను శ్లోకమును అనుసంధించిరో ఆ యీ సౌమ్యజామాతృమునులే చేతనోజ్జీవనమున సమర్థులై శ్రీమంతులై యున్నవారు.

సీ. శ్రీరంగమందున శ్రీరంగధామాన
శ్రీరంగనాథుఁడే స్థిరతఁ గోరి
బాలుఁడై వచ్చి సంభ్రమమునఁ గోష్ఠినిఁ
జేరి భక్తిని దేఱి చెలువుమీఱ
యా భగవద్విషయాది కాలక్షేప
మందుండి వినుచు నానందమంది
యాచార్యులేవార లనుచు శిష్యుఁడు తాము
ననుచు నవ్వారిపైఁ దనియఁ గాఁగఁ
తే. దలఁచి తోన "శ్రీశైలేశ దయ" యటన్న
శ్లోకము పఠించె; దాన నేవే కృతార్థు
లగుచుఁ జేతనోజ్జీవన మాస్థ జరుపు
సౌమ్యజామాతృమునుల నే సంస్తుతింతు.

ఇ. సౌమ్యజామాతృలు—వీరు ఒకప్పుడు శ్రీరంగమున తమస్వప్నములో ఆ శ్రీరంగనాథుల యనుజ్ఞచేఁ స్వశిష్యులైన శ్రీరంగనాథభట్టరునకును ఉత్తమనంబికిని తిరువాయిమొళి సవ్యాఖ్యానముగ కాలక్షేపము సాయించుచుండు నపుడు ఆ శ్రీరంగనాథుఁడే ఐదేండ్ల బాలకుఁడుగా వచ్చియుండి యంతయు

లభించుచుండి యాచార్యవిషయికమైన యా "శ్రీశైలేశదయాపాత్రం" అను శ్లోకమనుసంధించి యందఱ నానందపఱచిరి.

వీరు సాయించినగ్రంథములు—యతిరాజవింశతి, ఉపదేశరత్నమాల, తిరువాయ్మొళ్ళి నూత్తందాది, ముముక్షుప్పడి, తత్వత్రయ, ఆచార్యహృదయ శ్రీవచనభూషణ జ్ఞానసారప్రమేయ సారవ్యాఖ్యానములును, రామానుజనూత్తందాది పురై, భగవద్విషయ ప్రమాణ త్తిరట్టు, ఆర్త్రిప్రబంధము, జీయర్పడి తిరువారాధనక్రమము, శ్రీశైలనాథ దివ్యచరణప్రభావము మొదలైనవి.

వీరిశిష్యులు అష్టదిగ్గజములు—"తేహి తోతాద్రి, శేషాద్రి, పార్థంగె, పరవస్తు, తోక్కవిల్కందాడై, కందాడై, ఏట్టూర్, వాదిభయంకృత్ ఇత్యాదివ్యభిధానేషు దిగ్గజా మతసంజ్ఞకాః"-వానమామలై పట్టరఫిరాన్ జీయర్, పరవస్తు పట్టరఫిరాన్ జీయర్, తిరుమలై యెంబార్ జీయర్, పార్థంగె తిరువేంగడ జీయర్, కోవిల్కందాడై యణ్ణన్, ప్రతివాదిభయంకరణ్ణర్, ఏట్టూరి-సింగరాచార్యర్, కందాడై-వరదనారాయణర్, ఇరుంబలి అప్పావ్, అప్పిళ్లై అప్పిళ్లాన్) మొదలైనవారు, అందు ఆచార్యహృదయ రహస్యములకు వ్యాఖ్యాత=పట్టరఫిరాన్ జీయర్, అందాదిప్రబంధమునకును యతిరాజవింశతికిని వ్యాఖ్యాత=అప్పిళ్లై- ఇట్లు ఏబ్బాఱ్గురు సన్యాసులును, పంద్రెండువేగు రేకాంగును డెబ్బదినాల్గు సింహాసనస్థులును, మున్నూఱ్గురు కొత్తెమ్మలును గాక, మఱియెందఱో శిష్యులున్నవారు. వారిలో పంద్రెండువేల యేకాంగులందఱును, తక్కినవారిలో గృహస్థులలోను సన్యాసులలోను నంబులుకొందఱును, తక్కిన అయ్యర్, దాసర్, అనువార్లును చాత్తాద శ్రీవైష్ణవులు. తక్కిన ఆళ్వార్, ఆండాన్, అయ్యర్, ఆచ్చాన్, జియ్యర్, భట్టర్ మొదలైన వారందఱును చాత్తిన శ్రీవైష్ణవులు. మఱియు నిట్లెందరో అసంఖ్యాతశిష్యులు.

వీరితిరునామములు—అళగియమణవాళప్పెరుమాళ్ నైనార్, అభిరామవరాధీశులు, మణవాళమహామునులు, కాంతోపయంతృలు, సౌమ్యజామాతృలు, రమ్యజామాతృలు, యతీంద్రప్రవణులు, వర వరమునులును,

గ॥ అత్రాపికశ్చన పురుషోముం పూర్వవదేవ శ్రీవానమహాచల విషయమపి సంయోజయతి ॥ 795

శ్రీ వానమహాచలవర్ణనము.

ఇ. వానమహాచలము వానమామలై ఇది చేత్తుత్తామరై అనెడి చెఱువుగట్టున ఇంద్రపుష్కరణీతీర్థతీరమున నందకవర్ధనవిమానమందు శ్రీభూనీళా దేవులతో విష్వక్సేన వైనతేయులతోను, సిరివర మంగనాచ్చియారుతోను, శ్రీదైవనాయకస్వామి చామరకన్యకా చంద్రసూర్యులతోడి రుద్రబ్రహ్మలకును ఊరోమర్శభృగు మార్కండేయ మహర్షులకును ప్రత్యక్షమై నమ్మాళ్వార్ల మంగళాశాసనముతో సేవసాయించుచు విశిష్టాద్వైత దర్శనప్రవర్తనమునకై అష్టదిగ్గజములనెడి యాచార్యమఠములలో పూర్వదిగ్గజమనెడి యీ వానమామలపట్టరఘీరాన్ జీయర్మఠములతోడఁ గూడియుండుతోతాద్రియనియెడి దివ్యదేశము.

వృ॥ శ్రీమద్వానమహాచలేంచల చల న్నైగమ్యగమ్యార్థధీ
భంగాభంగసుధానిధా వుదయరాకాచంద్రబింబాయితః ।
స్వాంతేవాసి చకోరకోత్కర మనోహృద్యానవద్యామృత
శ్రీసూక్తిః కరుణాంకరోతు కలియన్ రామానుజోయంమునిః॥

అ. శ్రీ మద్వానమహాచలే = సర్వసంపద్విశిష్టమైన వానమామలెయందు, అంచల - చలత్ - నైగమ్య - గమ్య - అర్థ - ధీ - భంగ - అభంగ - సుధానిధౌ = ప్రాంతప్రదేశములయందు - వ్యాపించుచున్న - వేదవిషయములందు - గమనింపఁదగిన - అర్థములయందలి - బుద్ధి యనెడి - అలలచేత - విస్తారమైన - పాలసముద్రమందు, ఉదయ రాకాచంద్రబింబాయితః= ఉదయకాలపూర్ణచంద్రుని పోలియున్నవారును, స్వాంతేవాసి - చకోరకోత్కర - మనః - హృద్య - అనవద్య - అమృత - శ్రీసూక్తిః=తమ శిష్యులనెడు - చకోరపక్షులసమూహముయొక్క - మనస్సుకు- మనోహరమై - నిర్మలమైన - అమృతమువంటి శ్రీసూక్తులుకలవారునైన, కలియన్ రామానుజః= కలియన్ రామానుజులనెడి, అయంమునిః= ఈమహామునులు, కరుణాం=కృపను, కరోతు= చేయుదురుగాక ?

తా. వానమామలయందు అలలవలె మించియున్న వేదవేదార్థములందలి జ్ఞానమనెడి పాలసముద్రమునకు పూర్ణచంద్రునివలెనుండి, చకోరకములకువలె తమశిష్యులమనసుకు అమృతమువలె మనోహరమైన శ్రీసూక్తులు సాయించుచుండు నీ కలియన్ రామానుజమునులు మనలను కరుణించుచుందురుగాక ?

సీ. శ్రీ వానమామల । చేరువ జరిగించు
వేదవేదార్థాల । వెలయుమఱియు
తఱఁగుల తెఱఁగున । నెఱసిన పాలసం
ద్రమునంద రాకచంద్రముసుఁబోలి
తనశిష్య సముదాయ । మను చకోరములకు
నమృతరూపం । బగునట్టిసూక్తు
లనువదించుచునుండి । యనువొందుచును నుండి
కరుణారసమునించి । కలిసిమునను

తే. తనియుచుండెడి యలకలి । యలి ననునట్టి
నామమును మును వఱచిన । నామధేయ
మైనయట్టి రామానుజు । లనెడు నట్టి
మునివరేణ్యులఁ బ్రణమింతు । ననుదినంబు.

శ్లో॥ శ్రీమానవాయినోఽష్టో ద్విగ్రహశ్శ్రీశరద్వవత్ ।
తస్యైవ వాంఘ్రియుగం శ్రీమాన్ యతిరాజో జగద్గురుః॥

శ్లో॥ తస్యైవ పాదుకాయుగ్మం సౌమ్యజామాతృసంయమీ ।
తయోః పాదకయో రేఖామయసంజ్ఞాప్రకాశితః ॥

శ్లో॥ యస్స్వానమహాశైల రామానుజమునిః పురా ।
తస్మిన్ సింహాసనే పాదా అష్టదిగ్గజసంజ్ఞకాః ॥

శ్లో॥ శ్రీవానాచలతిర్మల పార్శ్వంగేపరవస్తుత ।
తోళ్కప్పిళ్ళ కందాడకందాడ ఎట్టూర్యాదిభయంకృది. ॥

శ్లో॥ త్యాఖ్యాతేష్వభిధానేషు మఠాశ్శిష్టప్రతిష్ఠితాః ।
తేషుప్రాథమికః పాద స్తద్వానాచలసన్మఠః ॥
శ్లో॥ తత్పంచవింశతితమే పట్టేస్మిన్నభిషేకతః ।
తత్రతత్రచశిష్యాంశ్చ ప్రశిష్యాంశ్చసదాముదా ॥
శ్లో॥ ఉజ్జీవయితుముద్యుక్తో విశిష్టాద్వైతదర్శనే ।
ప్రాదుర్భవిష్యతిపశ్చాత్ కల్యాణరామానుజోమునిః ॥
శ్లో॥ జీయర్జీయాజ్జేతుకామో మతాంతరసముత్థితాన్ ।
తత్రైవ తేతుజీయాను స్తచ్ఛిష్యాస్సర్వఏవహి ॥
శ్లో॥ కలయన్ కలియన్ రామానుజయోగిపదాంబుజే ।
బుద్ధ్వాబద్ధ్వాఽంజలింసేవే సైవేహాకృతకృత్యతా ॥

మంజరులు. శ్రీ దేవితోడి యా శ్రీహరి మేను
శఠవైరి, యతిపతి చరణముల్, సౌమ్య
జామాతపాదుకల్, రామానుజ ముని
యా పాదుకారేఖ, యా వానశైల 2
మాద్య, మాపీఠానఁ బాదామెయష్ట
దిగ్గజాలందుఁ బ్రాగ్దిగ్గజమిదియె, 3
ప్రాగ్దిగ్గజత్వంబె ప్రాథమికంబు,
వాదిభీకరమఠం బాదితక్కినవి, 4
ఇరువదియైదవదిర వొందుపట్ట
మందుల నభిషిక్తు లాకలియనను 5
రామానుజమునులు సామోదులౌచుఁ
దద్విశిష్టాద్వైత దర్శనము నవ 6
శిష్య ప్రశిష్యుల శిష్టులఁ జేసి
యుజ్జీవకులె యైరి యిజ్జగతినిన, 7

సన్నిధి పంచాంగ మన్న యే దేవ
రాజ పెర్మాళ్లయర్ రక్షింత్రుగాక	8
దాసానుదాసుఁడౌ దాన నే నన్ను
అటుకలియనను రామానుజమునుల	9
పాదపద్మములను బ్రణమింతు నెపుడు,
నదె కృతకృత్యత యందఱ కెపుడు.	10
కృశానుః.—కృశానువు.—

గ॥ సత్యమేవం తథాపి పున రతీత శ్రుతిస్మృతయో యతయోపి
కతిచిదత్ర వర్తంత ఇతి భాతీహనాతి మానసీయతా॥	797

వ. నిజమేయైన మఱిశ్రుతులు స్మృతులు నతిక్రమించిన యతు
లు కొంత ఱిందు నుందురువలె నున్నది. వారి కీయెడ మా
నసీయత యనునది కానంబడక యున్నది.

యతిప్రభృతివర్ణనము.

టీ. యతిప్రభృతులు = జితేంద్రియులైన సన్న్యాసులు, సన్న్యసించిన యేకాంగులు, (త్రిదండులు ఏకదండులు మొదలైనవారును.)

తథాహి—అల్లికదా ?—

వృ॥ న సంధ్యాసుస్నానం త్రిసృషు న కమండల్వభిధృతి
ర్నచాతుర్మాస్యాది వ్రతమపి న భిక్షాటనవిధిః ।
న లిప్సాయాస్త్యాగో న పరిపఠనం చోపనిషదాం
యతిత్వం నైతేషాం శ్రుతిగతి మతిక్రమ్య చరతామ్॥	798

అ. త్రిసృషు+సంధ్యాసు = త్రికాలముల+సంధ్యలలోను, స్నానం న = స్నానములేదు; కమండలు+అభిధృతిః = కమండలువును+చేపట్టుటయు, న = లేదు; చాతుర్మాస్యాది+వ్రతమపి=చాతుర్మాసిమొదలైన+వ్రతముకూడ, న = లేదు; భిక్షాటన-విధిః=తిరిపమునకు తిరుగుటయందలి - నియమమును, న=లే

దు, లిప్సాయాః=ధనాపేక్షకు, త్యాగః= విడుపును, న=లేదు; ఉపనిషదాం= ఉపనిషత్తులలో, పరిపఠనంచ-చదువుటయును. న=లేదు; శ్రుతిగతిం=వేదమార్గమును, అతిక్రమ్య=మీఱి, చరతాం=సంచరించునట్టి, ఏతేషాం=ఈయతులకు, యతిత్వం=యతిధర్మము, న=లేదు.

తా. ఈ యతులకు స్నాన,సంధ్యావందన,కమండలుధారణ, వ్రతాచరణ, భిక్షాటన, ధనాపేక్షా విసర్జనములు లేకుండినను, వేదపాఠము, వేదోక్తాచారము లేకుండుటచేత వీరికి యతిత్వ మెట్లు కలుగును?

మ. తగసంధ్యల్ తగస్నానముల్, కరకమండల్వర్ఘ్యసుల్ పౌర్ణమా
సిగురుత్వవ్రతముఖ్యముల్, కడుఁబ్రశస్తిన్ భిక్షగావించుటల్
తగఁగోర్కుల్ తెగటార్చుటల్, శ్రుతులతోన్ వేదాంగవ్యాసంగము
పగడైనన్ గనలేదు, లేదిఁక యతిత్వంబన్నదేమున్నదే? [ల్

గ॥ నకేవల మేతావదేవ శృణుతావ దన్యదపి॥ 799

వ. ఇట్లు నీకు వేదమార్గ మతిక్రమించుటే కాదు. మఱొకటాలకించుము ?

వృ॥ సన్న్యాసాశ్రమమాశ్రితోఽపి సకలవ్యాపారలోపాత్మకమ్
కైంకర్యం చపలో హరేరపదిశన్ ద్రాగ్రాజధానీంవిశన్ ।
అర్థానార్జయతి శ్రితోర్జితమతో మృష్టాన్నమశ్నాత్యసౌ
కోఽమృష్యేదిహ రామరామ తదిదం కష్టం యతే శ్చేష్టితమ్ ॥

అ. సకలవ్యాపార+లోప+ఆత్మకం= సకలకృత్యములు+లోపించుటయే+స్వరూపముగాఁగల, సన్న్యాసాశ్రమం=చతుర్థాశ్రమమును, ఆశ్రితోఽపి = ఆశ్రయించినవాఁడయ్యును, చపలః=చంచలుఁడైన, అసౌ=ఈయతి, హరేః=విష్ణువుయొక్క, కైంకర్యం=కైంకర్యమును, అపదిశన్ = నెపము చేసికొనుచు, రాజధానీం=పట్టణమును, ద్రాక్=త్వరగా, విశన్ =ప్రవేశించుచు, అర్థాన్ =ద్రవ్యములను, అర్జయతి=ఆర్జించుచున్నాఁడు, శ్రిత+ఊర్జిత+మతః=చేరఁబడిన + దృఢమైన-మతముకలవాఁడై, తదిదం=ఆయది, మృష్ట+అన్నం=రసవంతమైన+

అన్నమును, అశ్నాతి=భక్షించుచున్నాఁడు. కష్టం=ఇదికష్టము. యతేః=యతియైనవానియొక్క, చేష్టితం=ఇట్టిచేష్టను, ఇహ=ఈలోకములో, కః=ఎవఁడు, మృష్యేత్=సహించును? రామరామ=అహో?

తా. సామాన్య కార్యములలోనుండక సన్యాసాశ్రమములోనుండు వాఁడు ధనాపేక్షచేత చపలుఁడై భగవత్కైంకర్యమని సాకుచేసికొని గ్రామములలోఁగాక పట్టణములలోఁగూడఁజేరి ధనమార్జించును. ఇదిగాక, మఠాధిపతిగానుండువాఁడైనయెడల షడ్రసోపేతమైన యన్నమునే తినుచుండును. ఇట్టి యతియైనవాని చేష్టను ఎవఁడును సహించుకొనఁజాలఁడు.

చ. చర్యల సన్న్యసించి పరిచర్యల శౌరి కవారిఁ జేయు కైం
కర్యము వ్యాజమోజఁగొని కాంతుఁగరంబు పురంబు చేరుచున్
గార్యము ద్రవ్యసంగ్రహమె కాఁగ రసప్రసరంపుటన్నమా
హార్యముకాఁగ రేఁగుయతి యక్రమమేరికినోర్వనర్హమౌన్

టీ. చర్యలన్=తనపూర్వవర్తనములను, అవారిగన్=విశేషముగ, కైంకర్యము వ్యాజము=కైంకర్యము నెపమును.

కింబహునా—విశేషమేల?—

వృ॥ అన్యాయ్య మస్తి కిమితోఽపి కలౌయుగే యత్
సన్న్యాసినో విదధతే గృహిణాం ప్రణామాన్ ।
ఏతత్తు చేత ఇహ కృంతతి వైష్ణవోఽసౌ
విత్యత్ర శూద్ర మమతిర్నమతి ద్విజో యత్ ॥ 801

అ. యత్=ఏది, సన్యాసినః=సన్యాసులు, గృహిణాం=గృహస్థులకు, ప్రణామాన్=నమస్కారములను, విదధతే=చేయుచున్నారో? ఇతఃఅపి=ఇంతకంటెను కలౌయుగే=కలియుగములో, అన్యాయ్యం=అక్రమము, కింఅస్తి=ఏమియున్నది? యత్=ఏది, అత్ర=ఇక్కడ, శూద్రం=శూద్రుని, అసౌ=ఇతఁడు, వైష్ణవః=వైష్ణవుండు; ఇతి=అని, అమతిః=మూఢబుద్ధియైన, ద్విజః=

బ్రాహ్మణుఁడును, నమతి = నమస్కరించుచున్నాఁడో? ఏతత్తు = ఇదియు, ఇహ=ఈమండలమునందు, చేతః=మనస్సును, కృంతతి=చీల్చుచున్నది.

తా. ఈ యాదేశములందు యతులు గృహస్థులకు నమస్కారము చేయుచున్నట్లు ఇక్కడి బ్రాహ్మణులును శూద్రులు వైష్ణవులని ఆశూద్రులకును నమస్కారము చేయుచున్నవారు. ఇది మనస్సునకు కష్టముగానున్నది ?

ఆ. యతులునతులొనర్తు ♦ కృతకరాంజలులౌచు
నతులమతులగృహుల ♦ కదియకాక
యెవుర? వైష్ణవులని ♦ యవరవర్ణులనేని
నతులొనర్తుద్విజులు ♦ యతులవలెనె.

ఇ. ఇట్లు చాత్తాద శ్రీవైష్ణవులనుగూడ ఎట్టి బ్రాహ్మణ శ్రీవైష్ణవులైనను, "వైష్ణవో వైష్ణవందృష్ట్వా దండవత్ప్రణమేద్భువి" అను ప్రమాణప్రకారము పరస్పరము ప్రణమించుకొనుచుండువారె.

ఇది తప్పిదముగానెంచుట యొప్పిదముకాదు. "నశూద్రాభగవద్భక్తాః" అని శూద్రులుకాని యీ భగవద్భక్తులైన చాత్తాదులను శూద్రులనుగా తలఁచినదిగాక, వీరిలో ఆంధ్రులనుమాత్రము అపవిత్రులనుగా నెంచి తక్కిన ద్రావిడకర్ణాటక మహారాష్ట్రదులను తమకంటె శ్రేష్ఠులనుగా తలంచుకొనిరియని యనుకొనవలసియున్నది ? కనుక ఇత్యాంధ్ర అనుచో ఇత్యత్ర అని మార్పంబడినది.

ఈ చాత్తాద శ్రీవైష్ణవులు=చాత్తుకొననట్టి శిఖా యజ్ఞోపవీత పంచకచ్ఛములవారు. వీరు బ్రాహ్మణాద్యుత్తమజాతులు; ప్రపత్తినిష్ఠచే జాతిభేదమెంచక మతభేదమునెంచక, జ్ఞాన భక్తివైరాగ్యసంపన్నులై ముందటి భారద్వాజబోధాయనాది గోత్ర సూత్రములైన నవలంబింపక, పరాంకుశ పరకాలాది గోత్రసూత్రములె పూర్వోత్తరముగ నవలంబించుచు, శ్రుత్యాదులందొక స్వరమైనను శ్రుతపఱచుకొనక, ఆళ్వారాదుల ద్రావిడవేద ప్రబంధములె అధ్యయనము చేయుచు, వానిని వైష్ణవస్తోత్ర పాఠములతో పారాయణము చేయు

చు, భక్తిపారవశ్యముతో భగవద్ధ్యానధారణ పరాయణులై, భగవత్కైంక ర్య ధుర్యులై, తదీయగోష్ఠి కాలక్షేపములందే కాలముకడపుచు, తదీయారాధన పరులై, ఆచార్యవిషయ పారతంత్ర్యప్రవరులై, సంసారులైనను సన్యాసులైనను, దేహాత్మాభిమానములేక సర్వవిధముల స్వాతంత్ర్యమును విడిచి, శిష్టుల శ్రీపాదతీర్థమే ఆత్మోజ్జీవనముగలభించుచు, అనన్యార్హ అనన్యగతిక అనన్య శరణ్యులై, దేవతాంతర మంత్రాంతర సాధనాంతరములు వదిలి, నైచ్యానుసంధానముతో సహజసిద్ధములైన శిష్టాచారానుష్ఠానములతోను పరిపూర్ణులై పవిత్రులునై యుండువారు.

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ సఖే! మైవం సంభాషిష్ఠాః ॥

వ. సఖా! ఈలాగునఁ బలుకాడకు.

వృ॥ ముంచంతు హంత! యతయః కతిచిద్వ్రతౌఘా-
న్నుజ్ఝంతు భైక్షచరణం కలయంతు వాఽమీ!
హార్యంఘ్రి పంకరుహ కింకరతారతాశ్చే-
త్పంక ప్రసక్తి రకలంక హృదాం క్వ తేషామ్ ॥ 802

అ. కతిచిత్=కొందఱు, యతయః=యతులు, వ్రత - ఓఘాన్ = చాతుర్మాస్యాది వ్రతములయొక్క - సమూహములను, ముంచంతు=విడుతురుగాక? కలయంతువా=చేర్చునైనచేర్తురుగాక? భైక్షచరణం = భిక్షాటనమును, ఉజ్ఝంతు=విడుతురుగాక? కలయంతువా=చేర్చునైన చేర్తురుగాక- అమీ=వీరు, హార్యంఘ్రిపంకరుహ- కింకరతారతాశ్చేత్=శ్రీహరిపాదపద్మములందు-కైంకర్యమున ఆసక్తికలవారైనయెడల, అకలంకహృదాం=నిష్కళంకమైన హృదయముకలవారైన, తేషాం=ఆ యతులకు, పంకప్రసక్తిః=పాపములతోడి సంబంధము, క్వ=ఎక్కడిది?

తా. యతులు కొందఱు స్నానసంధ్యావందనవ్రతాచరణాదులాచరింపనీ! ఆచరింపకపోనీ? భిక్షాటనముచేయనీ! చేయకపోనీ? ఆ శ్రీహరి కైంకర్య

విషయమైన తమ మనస్సు నిష్కళంకమై యున్నయెడల వారికి పాపసంబంధమే కలుగదు.

ఆ. యతులు కొందఱందు సన్యాసులు భిక్షులో
నర్థులేని వారొ యనర్హులేని
హరి పదారవింద సంభరిత దాస్యము లంద
యున్నవారు దోసఁగు సన్నవారె.

టి. దోసగు=దోషమును, సన్నవారె=సులిచినవారె-పోఁగొట్టుకొన్నవారె.

గ॥ యత్త్వన రభిహితం ఫణిపర్యపర్యంక కైంకర్యార్థం పర్యట
నమపి తుర్యాశ్రమా ననుగుణమితి, తదపి నిపుణ నిరూపణ
విరహావిజృంభితమ్॥ 803

వ. చతుర్థాశ్రములకు చతుర్భుజవిషయక కైంకర్యపర్యటనము
కూడఁ గూడనిదని మఱిమఱి విజృంభించియనుట దానిని విశే
షంబుగ విమర్శింపకయే యనుటయై యున్నయది.

వృ॥ కేచన పంకజలోచన కైంకర్యార్థైన పర్యటంతేఽమీ
సన్న్యాసిన ఇహ ధన్యాస్తేహి స్వతఉపగత స్పృహావిరహాః॥

అ. కేచన=కొందఱు, సన్న్యాసినః=యతులు, పంకజలోచన కైంకర్యార్థై
వ=ఆ పుండరీకాక్షుఁడైన భగవానుని కైంకర్యమునకయ్యే, పర్యటంతే=తిరు
గుచున్నారో? స్వతః=స్వభావముతో, ఉపగత - స్పృహా- విరహాః=పొంద
బడిన - ధనాపేక్షయందలి - పరిత్యాగముగలవారైన, తే అమీ= ఆ వీరు,
ఇహ=ఇక్కడ, ధన్యాఃహి=కృతార్థులే కదా?

తా. కొందఱు యతు లిక్కడ తమకై ధనాపేక్షయే విడిచి భగవత్కైం
కర్యమునకైయే పట్టణాదులలో తిరుగుచుండువారౌటచేత వారు కృతా
ర్థులే కదా?

క. పంకేరుహ దళ లోచన
కైంకర్యముకయ్యె కాక సంకామించిరె? తా

మింకను దమకయ్యె యొకటి
జంకకె ధన్యాత్ము లిచటఁ గీ సన్న్యాసు లొగిన్.

గ॥ ఇత్థంహి హేయోపాదేయ విద ఉదాహరంతి ॥ 805

వ. ఇటు లిడి హేయ మిదియుపాదేయమని తెలిసినవా రుదాహరించుచున్నవారు.

వృ॥ భోగాయైవ నితంబినీపరిణయో యాగాహృతిఃఖ్యాతయే
స్వార్థంపాకకృతిః కుపాత్రవిషయత్యాగార్థమర్థార్జనమ్ ।
స్వాధ్యాయాధ్యయనం ప్రతిగ్రహకృతే వాదాయశాస్త్రశ్రమః
దుష్యేచ్చోదరపూర్తయే యది హరేః కైంకర్యమాచర్యతే॥

ఆ. భోగాయైవ=సంభోగమునకై యే, నితంబినీ పరిణయః = స్త్రీతోడివివాహమును, ఖ్యాతయే = ప్రఖ్యాతికై, యాగాహృతిః = యజ్ఞము చేయుటయు; స్వార్థం=తనకొరకే, పాకకృతిః = పాకము చేయుటయు; కుపాత్రవిషయత్యాగార్థం=కుత్సితులయొక్క విషయమున దానమునకై, అర్థార్జనం = ద్రవ్యసంపాదనమును; ప్రతిగ్రహకృతే=మాఱుతీసికొనుటకై, స్వాధ్యాయాధ్యయనం=తన తన అధ్యాయమునకు అధ్యయనమును, వాదాయ=వివాదమునకై, శాస్త్రశ్రమః=శాస్త్రాభ్యాసమును; ఉదరపూర్తయే=పొట్టనిండుటకై, హరేః కైంకర్యంచ=భగవత్కైంకర్యమును; ఆచర్యతేయది=ఆచరింపఁబడుచున్నదేని, దుష్యేత్=దూషింపనే దూషింపఁదగును.

తా. వివాహము సంతానమునకుఁగాక సంభోగమునకేను, యజ్ఞము స్వర్గమునకుఁగాక ఖ్యాతికేను, పాకము చేసికొనుట అతిథులకుఁగాక తనకేను, ద్రవ్యార్జనము ధర్మమునకుఁగాక కుత్సితుల యుపయోగమునకేను, అధ్యయనము బ్రహ్మలోకమునకై కాక బహుళమైన తీసికొనుటకేను, శాస్త్రాభ్యాసశ్రమము జ్ఞానమునకుఁగాక వివాదమునకేను, భగవత్కైంకర్యము పరమపదమునకుఁగాక పొట్టనిండించుకొనుటకేను, ఆచరించికొనిన యెడల అది అది నింద్యమేయగును.

సీ. పుత్త్రార్థమునుగాక భోగార్థమేయేని
పరిణయం బెటుదూష్య పదము కాదు
స్వర్గార్థమునుగాక స్వఖ్యాతికేయేని
క్రతు వెట్లుదూష్యంబు కాంచఁగాదు
అతిథులకునుగాక యది తమకేయేని
పాకంబు నెటుదూష్య పదము కాదు
పాత్త్రంబునకుఁగాక పాత్త్రంబుకేయేని
యర్థార్జన మెటు దూష్యంబు కాదు?
తే. బ్రహ్మార్థమునుగాక ప్రతిగ్రహార్థమెయేని
యధ్యయన మెటు దూష్యంబు కాదు
బోధార్థమునుగాక వాదార్థమేయేని
శాస్త్రశ్రమ మెటు దూష్యంబు కాదు.
ఆ. పరమపదమునందు బరఁగుటకునుగాక
యుదరపోషణమున కొనరనేని
యాచరింపనట్టి హరికైంకర్యంబు
దూషణమునకదియు దొరయుఁగాదె.

అన్యచ్చ — మఱియును —

వృ॥ భూయోదోషైరపి పరివృతఃపూరుషస్సాత్త్వికానామ్
ప్రాయఃపూజ్యోభవతి భగవద్భక్తిమాసాద్యహృద్యామ్
ఆక్రాంతాఽపి ప్రబలభుజగైః కంటకైరప్యనల్పైః
కిన్నాదృత్యా సురభికుసుమా కేతకీ భాగ్యభాజామ్ ॥ 807

అ. భూయః=బహుగా, దోషైః=దోషములచేత, పరివృతోఽపి=చుట్టఁబడినవాఁడయ్యును, పూరుషః=పురుషుఁడు, హృద్యాం=మనోహరమైన, భగవద్భక్తిం=భగవంతునియెడల భక్తిని, ఆసాద్య = పొంది, సాత్త్వికానాం=స

త్వసంపన్నులైనవారికి, ప్రాయః = బహుగా, పూజ్యః = పూజనీయుఁడు, భవతి = అగుచున్నవాఁడు. ప్రబల భుజగైః = బలవంతములైనసర్పములచేతను, అనల్పైః=గొప్పలైన, కంటకైఃఅపి=ముండ్లచేతను, ఆక్రాంతాపి=ఆక్రమింపఁబడినదయ్యును, సురభి కుసుమా = పరిమళించుచున్న పుష్పములుగలదైన, కేతకీ=మొగిలి, భాగ్యభాజాం=భాగ్యమనుభవించువారికి, ఆదృతా=ఆదరింపఁదగినది, నకిం=కాదాఏమి ?

తా. ఎన్నిదోషములున్నను, భగవద్భక్తిగల పురుషుఁడు సాత్వికులలో పూజ్యుఁడుగానుండును. పాములు ముండ్లు నున్నను, పరిమళించు పువ్వులుగల మొగిలి యెంత భాగ్యవంతులకైనను ఆదరింపఁదగినదే కదా ?

మ. భగవద్భక్తిగలట్టియట్టిజనులుం బ్రాయః ప్రపూజ్యుల్ దలం
పఁగదోషచ్ఛటలాక్రమించియును సత్త్వప్రాంతులౌ వారికిన్
మొగిలిన్ సౌరభబంధురంబుఁగను చుట్టుముండ్లున్నగిండ్లున్నఁబ
న్నగముల్ వెల్లుగనున్న మెల్లఁగొనరే శ్రీనైపథ్యభాగ్యోన్నతుల్.

పాండ్యచోలదేశస్థాస్తికవాదిపండితవర్ణనము.

గ॥ ఇత్యన్యతోఽభిక్రామన్ సమంతాదవలోక్య సాంజలిబంధమ్॥

వ. అని మఱొక్కప్రక్కకుంగదలి కలయుం గనుఁగొని బద్ధాంజలి బంధుండై.

శ్లో॥ క్రియాసార్థితవేదేభ్యో గ్రాహయద్భ్యశ్శ్రుతీర్బహూన్ ।
పాండ్యచోలనివాసిభ్యః పండితేభ్యో నమోఽస్తు వః ॥ 809

అ. క్రియాసార్థితవేదేభ్యః = సత్కర్తలచేత ఫలపఱుపఁబడిన వేదములు గలవారై, బహూన్=అనేకులను, శ్రుతీః=వేదములను, గ్రాహయద్భ్యః = గ్రహింపఁజేయువారై, పండితేభ్యః=పండితులైన, వః=మీకు, నమః = నమస్కారము, అస్తు=అగుఁగాక.

తా. వేదములు ప్రమాణములుగాఁగైకొని సత్కర్మలు చేయుచు, శిష్యు

లకు అధ్యయనము చేయించుచున్న, పాండ్యచోళదేశములలోని పండితులకు నమస్కారము.

తే. చెలఁగి పఠియించి పఠియింపఁ జేసి శిష్య
నికరముల వేదముల వేద శిఖరసరణి
నడచి నడపింతు రేవారు పుడమి నట్టి
చోళపాండ్యపండితుల కేజోత లిడుదు.

అందు అద్వైతివర్ణనము.

ఇ. అద్వైతి=అద్వైత మతావలంబి, అద్వైతము=ద్వైతము కానిది, (ద్వైతము జీవాత్మపరమాత్మలు గానుండు బ్రహ్మమును తక్కినజడరూపముగానుండు ప్రపంచమును అనెడివి రెండె; ఈద్వైతము కానిదే అద్వైతము) ఈసత్యనిత్యనిర్వికారనిరవయవనిరవద్యముగానుండు బ్రహ్మమొక్కటియే ఆత్మగానుపరమాత్మగాను ఉండునది తక్కినది అవిద్యఅనెడి మాయారూపమై జడరూపమై ప్రపంచముగనై పరిణమించుచుండెడిది. ఆపరిణామము పృథివ్యాదిపంచభూతములతో మాఱుచుండునది. ఈ మతము శాస్త్రపురాణేతిహాస వేద వేదాంతములు అప్రమాణములనియు నిర్వచించెడు సార్థమతము. ఈద్వైతాద్వైతములు విశిష్టాద్వైతము అని మఱియొక వైష్ణవమతముతో చేరి త్రివిధమతములై యుండును. (ఆ విశిష్టాద్వైతమతమును గుఱించి వెనుకటి సంచికలలో చెప్పఁబడియున్నది.)

తే. సరవిఁ బ్రత్యక్షమగు ప్రపంచంబు గాంచి
మిథ్యయంచు నీమాయ లా సధ్యనే ప్ర
మాణముఁ గ్రమించియుఁ బరోక్షమైన బ్రహ్మ
నిర్విశేషంబుఁ గయికొంద్రు నిక్కమంచు.

పునస్సరోషం — మఱలరోషించి.

గ॥ హంత ? బ్రహ్మబంధవ ఇమే బ్రహ్మణే పరస్మై ద్రుహ్యంతి॥

వ. అహా! వీరు బ్రహ్మబంధువులైనను పరబ్రహ్మమునకును ద్రో
హు లగుచున్నారు ?

యతః.—ఏలంటే ?

వృ॥ యదేవ సర్వజ్ఞ మపాస్తదోషం
భవార్తిహారి శ్రుత మాగమాంతే
అజ్ఞం పరం బ్రహ్మ తదేవభోక్తృ।
సంసారతాపా నితి సంగిరంతే ॥ 811

అ. యత్ =ఏబ్రహ్మము, ఆగమాంతే=వేదాంతమందు, సర్వజ్ఞం=సర్వవేత్తయు, అపాస్తదోషం = తొలఁగిపోయిన సకలదోషములు కలదియు, భవార్తిహారి=సంసార దుఃఖములను పరిహరించునదియు, ఇతి=అని, శ్రుత మేవ=విననే వినఁబడినదో ? తత్ =అ, పరబ్రహ్మైవ=పరబ్రహ్మమే, అజ్ఞం=అల్పవేత్తయు, సంసారతాపాన్ =సంసారదుఃఖములను గూర్చి, భోక్తృ - అనుభవించునదియు, ఇతి=అని, సంగిరంతే=చక్కఁగ చెప్పుచున్నారు.

తా. సర్వజ్ఞుఁడుగా, సర్వదోషములతో సంసారదుఃఖములను పరిహరించునట్టి యా పరబ్రహ్మను అల్పజ్ఞునిఁగాను, సంసారదుఃఖములనే అనుభవించువానిఁగాను చెప్పుచున్నవారు.

తే. ఎవని సర్వజ్ఞు నిర్దోషు నీ భవవినిఘ్ను
నిఁగను నిగమాంతములు తెల్పు నె నెగడువానిఁ
బరము బ్రహ్మను గించిజ్ఞు నీ భవ నిమగ్ను
నిఁగ నె యద్వైతు లనెదరిక వ్వగఁ దెగించి.

గ॥ న కేవల మమీ పరస్మై బ్రహ్మణే ద్రుహ్యంతి, కింతు తత్ప్రమాణేభ్యః శ్రుతిభ్యోఽపి ॥ 812

వ. వీరు కేవలము పరబ్రహ్మకే కాదు, తద్యాథార్థ్యమునకు సాధకప్రమాణంబులైన శ్రుతితతులకును సహా ద్రోహులగుచున్నవారు.

యతః.—ఏలంటే?

వృ॥ మిథ్యార్థావేదకత్వాచ్ఛ్రుతిషు కుమతిభిః కర్మకాండే నిరస్త
ప్రామాణ్యే బ్రహ్మకాండైస్సహ గుణవచనైశ్శేషితో బ్రహ్మశబ్దః
మిథ్యార్థోఽస్మిన్ విభక్తిః ప్రకృతిరపి పరం బ్రహ్మ నైవాభిధ
త్తే, వాచ్యత్వానాశ్రయత్వాత్కథముపనిషదాంమానతాం
జానతాం తే॥ 813

అ. కుమతిభిః=కుత్సితబుద్ధికలవారిచేత, గుణవచనైః=గుణములను చెప్పునట్టి, బ్రహ్మకాండైస్సహ= ఉపనిషత్తులతోఁగూడ, కర్మకాండే=కర్మప్రతిపాదక కాండము, మిథ్యార్థావేదకత్వాత్ =అసత్యార్థములను తెలుపునది యవుటవలన, నిరస్తప్రామాణ్యే = నిరసింపఁబడిన ప్రమాణత్వము కలదియగుచుండఁగా, శ్రుతిషు=వేదములయందు, బ్రహ్మశబ్దః=బ్రహ్మశబ్దము, శేషితః=మిగిలినది ఆయ్యెను, అస్మిన్=ఈ బ్రహ్మశబ్దమునందు, విభక్తిః=విభక్తిగాని, ప్రకృతిః=ప్రాతిపదికరూపముగాని, మిథ్యార్థా=అసత్యార్థమై, పరంబ్రహ్మ=పరబ్రహ్మను, నైవఅభిధత్తే=చెప్పనే చెప్పదు. వాచ్యత్వ అనాశ్రయత్వాత్ =వాచ్యార్థమునకు స్థానము కాకపోవుటవలన, తే=ఆకుత్సితమతులు, ఉపనిషదాం=ఉపనిషత్తులయొక్క, మానతాం=ప్రామాణ్యమును, కథం=ఎట్లు, జానతాం=తెలిసికొందురు?

తా. ఈ బ్రహ్మశబ్దము జ్ఞానప్రతిపాదకమేయైన బ్రహ్మకాండమునఁగాని, కర్మప్రతిపాదకమైన కర్మకాండమునఁగాని అప్రమాణము అని కృతులుచెప్పినను, వాని ప్రకృతిప్రత్యయములచేతనైన అసత్యార్థముగ పరబ్రహ్మము చెప్పఁబడదు. అది దాని అర్థమును అనుసరింపకపోవుటచేత, ఎవరు ఉపనిషత్ప్రమాణము తెలిసికొందురు ?

ఇతి. కర్మకాండము - ఇదియే కర్మమీమాంస - లేక - పూర్వమీమాంస అనియు, బ్రహ్మకాండము - ఇదియే బ్రహ్మమీమాంస - లేక - ఉత్తరమీమాంస అనియు చెప్పఁబడును. ఈ కర్మకాండమే వర్ణాశ్రమోచితకర్మలై తత్తద్దేవపూజామాత్రములైయుండును. బ్రహ్మకాండమో సాక్షాద్బ్రహ్మస్వరూప ప్రతిపాదకమైన ఉపనిషత్తులై యుండును.

సీ. అనృతమంచుఁ బ్రపంచ । మధిగమించుకుబుద్ధు
లా గుణాపాదక । మైనయట్టి
బ్రహ్మాండముతోడఁ । గర్మకాండముకూడ
జగమనృతమెయును । జూడఁబట్టి
ప్రామాణ్యనిరసన । ప్రాచుర్యమైయుండఁ
బ్రామాణ్యమునునుండె । బ్రహ్మమొండె
అందువిభక్తిమి । థ్యార్థకమైయుండ
ముఖ్యార్థమే లేని । మూలశబ్ద
తే. మైన నాపరబ్రహ్మమే । మైనఁజెప్ప
దనఁగ నుపనిషత్తులకెట్టు । లనువుగాఁగఁ
దగుప్రమాణత్వమును బ్రశ । స్తమును గాఁగఁ
జెప్పఁగలవారు సారము । మెప్పమీఱ.

గ॥ న పర మేతే శ్రుతిభ్యో ద్రుహ్యంతి కింతు శారీరకాయ ॥814

వ. వీ రా శ్రుతులకే కాదు, మఱి శారీరకభాష్యప్రవక్తయైనయా
పారాశరికిఁగూడ ద్రోహులై యగుచున్నవారు.

శ్లో॥ పరాశరభువా శాస్త్రం
బ్రహ్మజ్ఞానాయ నిర్మితమ్ ।
అసమంజసతాం నీత
మవేద్యం బ్రహ్మవాదిభిః ॥ 815

అ. పరాశరభువా=పరాశర మహర్షి పుత్రుఁడైన వ్యాసమహర్షి చేత, బ్రహ్మజ్ఞానాయ=బ్రహ్మజ్ఞానమునకై, నిర్మితం=నిర్మింపఁబడిన, శాస్త్రం=శాస్త్రము, అవేద్యం=తెలిసికొనఁజాలనిదియై, బ్రహ్మవాదిభిః=బ్రహ్మవాదుల చేత, అసమంజసతాం=అయోగ్యతను, నీతం=పొందింపఁబడినది.

తా. ఈవ్యాసమహర్షి చేత చేయఁబడిన బ్రహ్మసూత్రశాస్త్రము సాధారణముగ తెలిసికోఁదగినది కాదు అని బ్రహ్మవాదులు చెప్పెదరు.

ఆ. వ్యాసనిర్మితంబు • బ్రహ్మసూత్రం బిది
బ్రహ్మబోధమునకె • పరిఢవిల, న
గోచరంపు బ్రహ్మ • గుఱించి వాదించు వా
రవ్యవస్థమనుచు • నుంద్రుదాని.

ఇ. వ్యాసమహాముని—ఈయన వసిష్ఠమహాముని మునిమనుమఁడును, శక్తి అనుమునికి మనుమఁడును, పరాశరమహాముని కొమారుఁడును, శుకమహాముని తండ్రియునై భారతాదులనే కాక, వేదములనుఁ చతుర్విధముల విభజించి వేదవ్యాసులనియు విష్ణ్వంశమున జన్మించినందున, కృష్ణద్వైపాయనులనియు ప్రఖ్యాతిపొందెను.

కించ.—మఱియు.—

గ॥ యాదృశస్వభావ స్సర్వేశ్వరః, తద్విపరీత మేవ త ముపదిశంతి విరుద్ధబుద్ధయ ఏతే ॥ 816

వ. విరుద్ధబుద్ధులు వీరలు సర్వేశ్వరునిసయితము విపరీతస్వభావునిఁగనె యూహించుచున్నారు.

వృ॥ సర్వజ్ఞమజ్ఞ ఇతి సర్వ పదాభిధేయమ్
కస్యాప్యవాచ్య ఇతిసర్వ మహాగుణానామ్ ।
స్థానంచ నిర్గుణ ఇతీహ సమ స్తవేద
వేద్యం త్వవేద్య ఇతి తే జగదీశ మాహుః ॥ 817

అ. తేతు=ఆ అద్వైతులైతేనో, సర్వజ్ఞం=సర్వజ్ఞుఁడైన, జగదీశంచ=సర్వేశ్వరునిఁ, అజ్ఞ ఇతి=అజ్ఞుఁడనియు; సర్వపదాభిధేయం=సకలశబ్దముల చేతను, చెప్పఁబడెడునతని, కస్యాపి=ఒకశబ్దమునకును, అవాచ్యఇతి=చెప్పఁదగినతఁడు కాఁడనియు, సర్వమహాగుణానాం=సకలసద్గుణములకును, స్థానం=స్థానమైనయతని, నిర్గుణఇతి=గుణహీనుఁడనియు; సమస్తవేదవేద్యం=సకలవేదములచేతను తెలిసికొనఁదగినయతని, అవేద్యఇతి= తెలిసికోఁదగని యతఁడనియు; ఇహ=ఇక్కడ, ఆహుః=చెప్పిరి.

తా. ఇక్కడి అద్వైతులు ఆ సర్వేశ్వరుని సర్వజ్ఞుఁడు కాఁడనియు, ఒక శబ్దమునకైన వాచ్యుఁడు కాఁడనియు, సద్గుణుఁడును కాఁడనియు, వేదవేద్యుఁడును కాఁడనియు చెప్పెదరు.

తే. జగదధీశ్వరు సర్వజ్ఞు । సర్వవాచ్యు
నఖిలగుణ వేదవేద్యుని । నజ్ఞుఁగా న
వాచ్యు నగుణు నవేద్యుఁగా । వరుసఁ జెప్పు
చుందు రిందులవారలు । మందమతిని.

కింబహునా.—విశేషమేల ?

వృ॥ వివిధదురిత వ్రాతస్ఫీత స్థిరవ్యసనాకులా
దతి మితమతేర్జీవాదేవాభిదాం పరమేశితుః ।
అపగత పరిచ్ఛేదా మోదాంబుధే రుపగచ్ఛతామ్
మశక శిశుతో భేదో నస్యాత్కుతో మదహాస్తినః ॥ 818

అ. వివిధ-దురిత-వ్రాత-స్ఫీత-స్థిర-వ్యసన-ఆకులాత్=నానావిధములైన-దోషములయొక్క-సమూహములతో-పెరిగినదై-స్థిరమైన-వ్యసనములచేత-వ్యాకులమై, అతిమితమతేః=అత్యల్పబుద్ధికలదైన, జీవాదేవ=జీవునికంటెనే, అపగత పరిచ్ఛేద-ఆమోద-అంబుధేః=తొలఁగిపోయినకొలఁతలుగల-ఆనందమునకు-సముద్రమైన, పరమేశితుః=పరమేశ్వరునకు, అభిదాం=భేదములేమిని, ఉపగచ్ఛతాం=అంగీకరించెడువారైన యీయద్వైతులకు, మశకశిశుతః=పిల్లదోమకంటెను, మదహాస్తినః=మదపుటేనుఁగునకు, అభేదః=భేదములేమి, కుతః=ఎందువలన, నస్యాత్=కలుగదు?

తా. ఈయద్వైతులు సకలదోషములవలని వ్యసనములచేత జ్ఞానహీనమైయుండు జీవునితో పరమానంద సంపన్నుఁడైన పరమేశ్వరునకు భేదములేదు అనుచుండుట, పిల్లదోమతో మదపుటేనుఁగునకు భేదములేదు అనుటవలె నున్నది.

తే. స్థిరత దురిత వ్యసనము గింౕచిజ్జ్ఞమైన
చిత్తునకు స్థిరతరహర్ష । సింధువగుచు

నఖలవిజ్ఞుఁడు నగుజగ త్తదధిపుతోడి
యభిన్నదోమ కేనుఁగుతోడి త్తయభిదయగును.

అపరంచ.—మఱొక్కటియు.—

వృ॥ దృశ్యంమిథ్యా దృష్టికర్తాపిమిథ్యా
దోషోమిథ్యైవేతి యా ధీ రమీషామ్ ।
సాధిష్ఠానాం శేపి కిం నేతిచింతా
సాధిష్ఠానాం పండితానా ముదేతి॥ 819

అ. దృశ్యం=కనఁదగినదియు, మిథ్యా=అబద్ధము, దృష్టికర్తాపి=కనుటను గలుగఁజేయునదియు, మిథ్యా=అబద్ధము; దోషః=దానివలనిదోషమును, మిథ్యైవ=అబద్ధమే; ఇతి=అని, అమీషాం=వీరికి, యా - ధీః=ఏది - బుద్ధియో; సా=ఆబుద్ధి, అంశేపి=దానిదాని అంశమందును, అధిష్ఠానా=ఆధారమైన, చింతా=తలంపు, నకిం=కాదా ? ఇతి=అని, సాధిష్ఠానాం=సాధించువారిలో ప్రధానులైన, పండితానాం=పండితులకు, ఉదేతి=పుట్టుచున్నది.

తా. ఈ కనఁదగిన ప్రపంచము, ఈకనఁజేయు ఆత్మయు, ఈ విషయమైనజ్ఞానమును అబద్ధములే; అని సాధించెడి అద్వైతులకే ఈ తలంపుఁగలుగుచున్నది.

తే. దృశ్యమును లేదు, లేదు త ద్దృష్టికర్త
దోషమును లేదు, లేద న్న నీమ వారి
దల్ల బ్రహ్మంబునందేల యొల్లదనెడు
ప్రశ్న కలుగదు ? సకల స త్పండితులకు.

విశ్వావసుః.—విశ్వావసువు—

గ॥ వయస్య ! మైవం మహీసురదూషణేషు విజృంభిష్ఠాః ॥ 820

వ. సఖా! ఈలాగి మహీ లేఖుల దూషణరేఖలలోఁ జెలరేఁగకుమీ

వృ॥ పారంపర్యతి ఆగతో నిజకులేపంథా నహాతవ్య ఇ
త్యద్వైతంపరిగృహ్యాహంతి? జగతో మిథ్యాత్వమాచక్షతాం

అధ్యేతుం నియమాన శేషత ఇమే కర్మాణి నిర్మాతుమ
ప్యాస్తిక్యాచ్చతురా నికామమితరే కే తావదేతాదృశాః॥

అ. నిజకులే=తనవంశమందు, పారంపర్యతః=పరంపరతో, ఆగతః=వచ్చిన, పంథాః=మార్గము, నహాతవ్యః=విడువఁదగినది కాదు; ఇతి=అని, అద్వైతం=అద్వైతమతమును, పరిగృహ్య=చేకొని, ఇమే=వీరు, జగతః=ప్రపంచమునకు, మిథ్యాత్వం=అసత్యమును, ఆచక్షతాం=చెప్పుదురుగాక; నిగమాన్=వేదములను, అశేషతః=సర్వమును, అధ్యేతుం=అధ్యయనము చేయుటకును, కర్మాణి=క్రియలను, నికామం=మిక్కిలి, ఆస్తిక్యాత్=ఆస్తికులౌటవలన, నిర్మాతుమపి=అనుష్ఠించుటకును, చతురాః=సమర్థులు. ఇతరే=వేఱువారు, ఏతాదృశాః తావత్=ఇట్టివారైన వారు, కే=ఎవరు ?

తా. తమ వంశాచారమైన అద్వైతమార్గమును విడలక ప్రపంచముమిథ్య అనియు, జీవేశ్వరులకును భేదములేదనియు చెప్పుచున్నను; ఈ అద్వైతులు వేదాధ్యయనము చేయుచు వేదవిహితకర్మలను అనుష్ఠించుచున్నవారు. ఇట్టివారు, మఱెవ్వరున్నారు ?

తే. పథము స్వపరంపరాగత ప్రథ మటంచు
కొంచు నయిన నద్వైతము గొంచ కాగ
మాధ్యయన మాయనుష్ఠాన మాస్తికతన
నెఱపుదురు వీరివలె నేరు నెఱపఁగలరు?

ఇ. ఆస్తిక్యము=ఆస్తికత- ఆస్తికులమతము. ఆస్తికులు=ఆస్తిఅనువారు-పరబ్రహ్మపరలోకాదికముకలదు అనువారు, స్మార్తులు=స్మృతి సంబంధులు, వీరు శాస్త్రోక్త వేదార్థప్రతిపాదకధర్మములను దెలిపెడి మను బృహస్పత్యాది విహితకర్మ లనుష్ఠించువారగు నద్వైతులు.

అందు స్మార్తవర్ణనము.

కించ.— మఱియు.—

వృ॥ శ్రుతీ రధ్యేతారః కిమపి జపితారో మనుగణమ్

క్రతూ నాహర్తారః కిమపి దదితారః ప్రతిదినమ్ ।
అమీ స్మార్తాః శ్రాద్ధాన్యపి రచయితారో విధునతే
శ్రుతే రప్రామాణ్యం ప్రసజ దననుష్ఠాపకతయా ॥ 822

అ. అమీ=ఈ, స్మార్తాః=స్మార్తులు, ప్రతిదినం=నిత్యమును, శ్రుతీః=వేదములను, అధ్యేతారః=అధ్యయనముచేయువారును; మనుగణం=మంత్రసమూహమును, జపితారః=జపించువారును, క్రతూన్=యజ్ఞములను, ఆహర్తారః=చేయువారును; కిమపి = కొంతయైన, దదితారః = దానముచేయువారును; శ్రాద్ధాని = శ్రాద్ధములను, రచయితారోపి = చేయువారునై; ప్రసజత్ = వదలుచు, అననుష్ఠాపకతయా = అనుష్ఠింపనివారవుటచేత, శ్రుతేః = వేదముయొక్క, అప్రామాణ్యం = ప్రమాణరాహిత్యమును, విధునతే = నిరసించుచున్నవారు.

తా. ఈస్మార్తులు వేదములు ప్రమాణములని వేదాధ్యయనమంత్రానుసంధాన హోమకరణ దానకరణ పిత్రాద్యాబ్దికశ్రాద్ధాచరణములు కలవారై అవిలేనివారికి వేదము లప్రమాణములు అనుటను నిరసించుచున్నవారు.

సీ. శ్రుతులు నక్రమమున శ్రుతులుపర్వఁబఠింత్రు
శ్రుత్యర్థములను వి శ్రుతులునగుచు
మంత్రంబులావృత్తి మననంబు లనుపించి
జపియింత్రు మంత్రార్థ చణులునగుచు
నధ్వరమ్మును విహి తాధ్వరమ్మమైన ర్త్వి
రధ్వర్యులనఁగఁ ద్రయ్యధ్వులగుచు
నత్పాత్రదానంబు నలుపుచుందురు తమ
శక్తికొలందిఁ బ్రశస్తులగుచు.

తే. స్మార్తు లద్వైతులగు వీరు శ్రద్ధతోడ
శ్రాద్ధములఁ జేయుచుంద్రిట్లు సరవితోడఁ
జేయలేని ప్రామాణ్యమా మ్నాయమునకు

నెట్లుగలుగును? గలుగుమే కీ లెట్లు? మహికి.

కృశానుః — కృశానువు —

సమంతాదవలోక్య. — అంతటను గనుఁగొని. —

అందు శైవవర్ణనము.

ఇ. శైవులు=శివప్రాశస్త్యము నే తెలిపెడిమతసంప్రదాయ ప్రవర్తకులు.

గ॥ నిస్తులా అప్యమీ విషయాశ్శైవప్రచురతయా న శ్లాఘామర్హంతి. అత్రహి తద్బ్రహ్మపదార్థం యథావస్థిత మనభిదధానా శ్శైవాః విదుషోపి విమోహయంతి ॥ 823

వ. కలయఁగనుఁగొని యవిశేషంబులయ్యు నీవిషయంబులు కేవల శైవప్రచురంబులై శ్లాఘార్హంబులు కానయ్యె. ఇందు బ్రహ్మపదార్థంబునే యథాతథార్థంబుగఁ బలుకనివార లీశైవులు కోవిదులనైనను విమోహపరిభ్రాంతులుగఁ జేయుచున్నారుకదా?

తథాహి — అటులేకదా. —

వృ॥ మదనజనకే వీతాతంకే మహాగుణశేవధౌ
పరమపురుషే నిత్యాసక్తాం శ్రుతిం కమలామివ ।
బత? పశుపతౌ శూలోప్తే మనోభవదాహకే
నిహితహృదయాం శైవా జల్పంత్యభాగ్యహతామివ ॥ 824

ఆ. వీతాతంకే=విడిచిపోయిన ఆటంకములుకలవాఁడును, మహాగుణశేవధౌ=గొప్పగుణములకు నిధియునైన, మదనజనకే=విష్ణువునందు, నిత్యాసక్తాం=ఎప్పుడునుఆసక్తిగల, కమలామివ=లక్ష్మినివలె, శ్రుతిం=వేదమును, శూలోప్తే=శూలరోగముచేత- శూలాయుధముచేతకూడుకొన్నవాఁడును, పశుపతౌ=మూఢశ్రేష్ఠుఁడును- సర్వజంతుశ్రేష్ఠుఁడును, మనోభవదాహకే = మనస్సునఁ గలిగిన కామాదులను - మన్మథుని దహించినవాఁడునైన శివునియందు, నిహి

తహృదయాం=ఉంచఁబడిన అభిప్రాయముకలదానిని, అభాగ్యహతామివ = దౌర్భాగ్యముచేత కొట్టుపడినదానిఁగా, శైవాః=శైవులు, జల్పంతి=పలుకుచున్నారు, బత=అయ్యో ?

తా. ఏదోషమును లేక సద్గుణసంపన్నుఁడైన యావిష్ణువునందు సదాఆసక్తికల లక్ష్మీదేవివలె నుండు బ్రహ్మాండమను శ్రుతిని శూలముకలిగి పశుపతియైన శివునియందే అభిప్రాయముంచి దౌర్భాగ్యమున చెడిపోయిన ఆఁడుదానినిగా శైవులు పలుకుచున్నారు.

సీ. ఈతఁడు మరునకుఁ దాత యే యగు,నగు
నాతఁడా మరునకే ఘాతకుండు
ఈతఁడు భవరోగ ఘాతకుఁడగు, నగు
నాతఁడే భవుఁడు శూలాయుతుండు
ఈతఁడు సుగుణసంఘాత శేవధియగు
నగు నాతఁడహిగుణాయతతనుండు
ఈతఁడు పురుషోత్తమాతతాభిఖ్యుఁడౌ
నాతఁడే పశుపతిప్రాఖ్యుఁడౌను
తే. ఇట్టి యీహరియందు శ్రీయట్టి శ్రుతిని
నట్టి యాహరునం దభాగ్యాభిహతను
బోలఁ బ్రేలెదరా శైవు లోలినవుడు
హరికి నిత్యానపాయిని హరున కవునె.

వృ॥ సూర్యాదారోగ్యమిచ్ఛేత్కమపి హుతవహాత్సంపదుల్లాన మిచ్ఛేత్
ఈశానాజ్ఞానమిచ్ఛేదనవధివిభవం మోక్షమిచ్ఛేన్ముకుందాత్
ఇత్యాద్యాస్సత్యవాచో హితమునిభణితీ రాకలయ్యాపివిజ్ఞాః
శైవాస్స్వాంత్యజంతో బత భవహతయే భావయంతే భవంతే॥

అ. సూర్యాత్ = సూర్యునివలన, ఆరోగ్యం = రోగములేమిని, ఇచ్ఛేత్ = కోరవలసినది; హుతవహాత్ = అగ్నివలన, కమపి = కొంతైన, సంపదుల్లాసం = సంపదవలని సంతోషాతిశయమును, ఇచ్ఛేత్ = కోరవలసినది; ఈశానాత్ = శివునివలన, జ్ఞానం = జ్ఞానమును, ఇచ్ఛేత్ = కోరవలసినది; ముకుందాత్ = విష్ణువలన, అనవధివిభవం = మితిలేనివైభవముగల, మోక్షం = ముక్తిని, ఇచ్ఛేత్ = కోరవలసినది; ఇత్యాద్యాః = ఇదిమొదలైన, సత్యవాచః = సత్యవాక్కులైన, హితమునిభణితీః = హితములైన వ్యాసాదిమునులవాక్కులను, ఆకలయ్యాపి = తెలిసికొనియును, శైవాః = శైవులు, విష్ణోః = మహావిష్ణువుయొక్క, సేవాం = సేవను, త్యజంతః = విడిచినవారై, బత = అయ్యో! భవహతయే = పాపములను పోఁగొట్టుటకై, భవం = శివుని, భావయంతే = తలంచుకొనుచున్నారు.

తా. శైవులు "ఆరోగ్యంభాస్కరాదిచ్ఛేత్" అనునట్లు సూర్యునివలన ఆరోగ్యమును, అగ్నివలన సంపదను, శివునివలన జ్ఞానమునువలె ఆమహావిష్ణువలన మోక్షమును కోరవలసినది. "తమేవం విదిత్వాతిమృత్యుమేతి నాన్యః పంథావిద్యతేఽయనాయ జ్ఞాత్వాతంమృత్యుమత్యేతి నాన్యః పంథావిముక్తయే। జ్ఞానాదేవతేకైవల్యమ్॥" అను వ్యాసాదిమహర్షి వాక్యములు తెలిసియు ఆమహావిష్ణువుసేవను విడిచి సర్వదోషనివారణార్థమై అయ్యో? ఈశివునే తలఁచుచున్నారు.

చ. సవిత నరోగతం గుఱిచి సత్వరమగ్ని సిరిం గుఱించి, యా
శివుని విబోధముం గుఱిచి శ్రీపతి మోక్షమునుం గుఱించి, కో
రవలెనటంచు బ్రోసెడి పురాణములున్నవి యట్టి శ్రీపతిన్
భవహరు వీడివేడి భవు భావనసేయుదు రిదురీహలే.

అపిచ.—మఱియు—

వృ॥ తద్విష్ణోః పరమంపదం హి తమసం పారే సదాపశ్యతా
సాంద్రం సూరిగణేన నిర్మలమహానందాత్మకం శాశ్వతమ్।
అప్రేప్సంత ఇమే సమేత మనిశం వేతాలభూతాళిభి
ర్లోకం భీకర మంచితుం వ్యవసితా మాహేశ్వరంనశ్వరమ్॥

అ. తమసః=అజ్ఞానముయొక్క, పారే= అంతమందు, సదా=ఎప్పుడును, పశ్యతా=చూచుచున్న, సూరిగణేన=జ్ఞానిసమూహముచేత, సాంద్రం=దట్టమై, నిర్మలమహానందాత్మకం_నిర్దోషమైన మహాసంతోషమే స్వరూపముగాగలదై, శాశ్వతం = నిత్యమై, విష్ణోః = మహావిష్ణువుయొక్క, తత్ =ఆ, పరమంపదం హి=పరమపదమునుగదా, అప్రేప్సంతః=కోరనివారైన, ఇమే = ఈశైవులు, బేతాలభూతాలిభిః=బేతాళములయు భూతములయు సమూహములచేత, అనిశం=ఎప్పుడును, సమేతం=కూడుకొన్నదై, భీకరం=భయంకరమై, నశ్వరం=శాశ్వతముకానిదై, మాహేశ్వరం=శివసంబంధియైన, లోకం= కైలాసప్రదేశమును, అంచితుం=పొందుటకు, వ్యవసితాః=నిశ్చయించినవారైరి.

తా. అజ్ఞానమును వదలి జ్ఞానముతోఁ గనుచున్న ఆ సనకాదిమునులతో నిండి పరమానందమయమై నిత్యమైన యాపరమపదమును గోరక ఈ శైవులు అనిత్యమై భూతభేతాళములచే భయంకరమైన యా కైలాసమును పొందుటకే కోరుచున్నారు.

తరువోజ. అది వైష్ణవనివాస ఽ మదియొ వైకుంఠ
మిది శైవవాసమా ఽ నిదియొ కైలాస
మదితమఃపారమా ఽ నదెపరంధామ
మిదిపర్వతమునవు ఽ నిదెపరుషంబు
నదిసూరిసాంద్రమా ఽ నదెమహానంద
మిదిభూతభేతాళ ఽ మిదెమహాభయద
మదిశాశ్వతమునవు ఽ నదియపేక్షితమె
యిదియశాశ్వతమవు ఽ నిదియపేక్షితమె ?
విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే ! గుణగ్రహణ కుతూహలీ భూయాః? 827

వ. సఖా ! గుణగ్రహణమందె కుతూహలివికమ్ము?

వృ॥ నిత్యంకర్మసమాచరంతి నిగమాఃశాస్త్రాణిచాధీయతే

సంతన్వంతిచ సప్తతంతునిచయం ధిన్వంతి భక్త్యాతిథీన్
సాంబం త్ర్యంబక మర్చయంతిశుచయశ్శైవాస్సదై వాదరాత్
ఏషామీదృశకర్మణాం కతిపయే దోషా విషహ్యా నకిమ్॥ 828

అ. శుచయః=పరిశుద్ధులైన, శైవాః=శైవులు,నిత్యం=ప్రతిదినమును, కర్మ=స్నానసంధ్యాదికర్మను, సమాచరంతి=ఆచరించుచున్నారు; నిగమాన్=వేదములను,శాస్త్రాణిచ=శాస్త్రములను,అధీయతే=పఠించుచున్నారు; సప్తతంతునిచయంచ=యజ్ఞసమూహమును, సంతన్వంతి=చేయుచున్నారు; అతిథీన్ అతిథులను, భక్త్యా=భక్తితో, ధిన్వంతి=సంతోషపఱచుచున్నారు; సాంబం=దేవీసహితుఁడైన, త్ర్యంబకం=త్రినేత్రుఁడైన శివుని,సదైవ=ఎప్పుడును, ఆదరాత్=ప్రేమతో, అర్చయంతి=అర్చించుచున్నారు; ఈ దృశకర్మణాం=ఇట్టి సత్కర్ములుకల, ఏషాం=ఈ శైవులకు, కతిపయే=కొన్ని, దోషాః=దోషములు, విషహ్యాః=విశేషముగా సహింపఁదగినవి, నకిం=ఏలకావు ?

తా. ఈ శైవులు పరిశుద్ధులై స్నానసంధ్యాద్యాచరణములను, వేదశాస్త్రాద్యధ్యయనములును, యజ్ఞవిశేషకార్యములును, ఆతిథ్యభ్యాగత సమాదరణములును, పార్వతీసహిత మహేశ్వరార్చనలును,ఎప్పుడు నాదరముతోఁజేయుచుండఁగా, వీరియందలి యేదోషములైన, మనము సహించుకొనఁగూడదా ?

మ. అనిశంబుం గ్రియలాచరింత్రు శ్రుతిశాస్త్రాభ్యాసము ల్సేయు
దురఁ, గనియభ్యాగతులంభరింత్రు క్రతువుల్గావింత్రు శైవు
ల్సదా,వినయోద్భావులుసాంబుశంభు శుచులై శ్రీవీప్సన్ సమ
ర్పింత్రుగ,న్గానఁగ నీరిపయింబొసంగునె దోసంబొకింతైనఁ గల్గంగ నొండొకం
డుండినన్.

అ. సప్తతంతువు=యజ్ఞము,ఇది సప్తపాకయజ్ఞములు, సప్తహవిర్యజ్ఞములు, సప్తసోమసంస్థలు అని వివిధములుగనుండి, 21 విధమయ్యెను, ఈ విధములోను సప్తసప్తఅనియే యుండుటవలన అదియే పూర్వపదమైయున్నయది.

అన్యచ్చ శ్రోతవ్యమ్.—మఱొక్కటియు వినఁదగినది.

వృ॥ స్మరహరపరిచర్యా సాంప్రతం తన్యతే యా
జనయతిహరిభక్తిం హంత? జన్మాంతరే సా।
శమితదురితవర్గం సాచ సూతేఽపవర్గమ్
కుతఇహ ఫలహానిః కుర్వతాం శర్వపూజామ్ ॥ 829

అ. యా=ఏది, సాంప్రతం=ఇప్పుడు, స్మరహరపరిచర్యా = శివుని విషయమైన పరిచారకత్వము, తన్యతే=చేయఁబడుచున్నదో? సా=అది, జన్మాంతరే=వేఱుజన్మములో, హరిభక్తిం=విష్ణుభక్తిని, జనయతి=పుట్టించుచున్నది. సా=ఆ హరిభక్తి, శమితదురితవర్గం=శమింపఁజేయఁబడిన దోషసమూహముగల, అపవర్గంచ=మోక్షమునుకూడ, సూతే=కలిగించుచున్నది. శర్వపూజాం=ఇట్టి శివపూజను, కుర్వతాం=చేయువారికి, ఇహ=ఇక్కడ, ఫలహానిః=ప్రయోజనములేమి, కుతః=ఎక్కడిది? హంత=అయ్యో?

తా. ఇప్పుడిప్పుడు చేయు శివపూజ వెనుక వెనుక హరిపూజను చేయఁగలుగఁజేయుచుండును. అప్పుడా హరిపూజ వానిని నిర్దోషుఁజేసి వానికి మోక్షము నిచ్చును. కాఁబట్టి ఆ శివపూజ చేయువాని కేమియు ఫలహానిలేదు.

క. హరిభక్తినిమిత్తక మీ
హరభక్తి భవాంతరంబునం దఘవర్గం
బరయింపక యపవర్గం
బరయించు, నదేమిహాని హరపరిచర్యన్

పరంతు.—మఱొక్కటియు.—

వృ॥ సా రుద్రభక్తి ర్వితనోతి భద్రమ్
యా విష్ణువిద్వేషలవా సహిష్ణుః।
త ఏవ ధర్మాయ భవంతి దారాః
కదాపి యన్నాభిమృశంతి జారాః॥ 830

అ. యా=ఏ, రుద్రభక్తిః=శివభక్తి, విష్ణువిద్వేషలవాసహిష్ణుః=విష్ణుద్వేషమందు కొంచెమైన ఓర్వనిదియో? సా=ఆ శివభక్తి, భద్రం=క్షేమమును, వితనోతి

నోతి=చేయుచున్నది. యాన్=ఎవరిని, జారాః=విటకాండ్రు, కదాపి = ఒకప్పుడైనను, నఅభిమృశంతి=అంటరో, తే=ఆ, దారాఏవ=భార్యలే, ధర్మాయ=ధర్మముకొఱకు, భవంతి=అవుచున్నారు.

తా. విటకాండ్రు అంటనిఆండ్రు ధర్మార్థమే అగుచుండునట్లు విష్ణువిషయమున ద్వేషము లేకయుండు శివభక్తి మోక్షమునుగూడ ఇచ్చును.

క. శౌరిద్వేషకశివవి
స్ఫారితభక్తియు విముక్తిప్రదమునగునె, ధర్మ
దారజనాళిగుణాళియు
జారజనస్పృష్టధర్మచారిణియగునే.

X॥ శేషశాయి విద్వేష ఏవహి మూర్ధాభిషిక్తో దోషః కాపురుషా
ణామ్ ॥ 831

వ. శేషశాయిద్వేషమే కాపురుషులకు మూర్ధాభిషేకమువలె సర్వాతిశాయిదోషము.

పశ్య — చూడు.

వృ॥ నాస్తిక్యమావహతి నారకమాతనోతి
ప్రౌఢింనిహంతి పరిలుంపతిసంపదంచ ।
ఆయుఃక్షిణో త్యుపచినోతిసమస్తదోషాన్
ద్వేషో ముకుందవిషయో విషయోగతుల్యః ॥ 832

అ. ముకుందవిషయః=విష్ణువిషయకమైన, ద్వేషః=ద్వేషము, విషయోగతుల్యః=విషసంబంధముతో సమానమై, నాస్తిక్యం=నాస్తికత్వమును, ఆవహతి=కలిగించుచున్నది; నారకం=నరకసంబంధమును, ఆతనోతి=చేయుచున్నది, ప్రౌఢిం=సామర్థ్యమును, నిహంతి=పడఁగొట్టుచున్నది; సంపదంచ= సంపత్తినిన్, పరిలుంపతి=తగ్గించుచున్నది; ఆయుః=ఆయుస్సును, క్షిణోతి=క్షీణింపఁజేయుచున్నది; సమస్తదోషాన్ = సకలదోషములనున్, ఉపచినోతి=వృద్ధిపఱచుచున్నది.

తా. విష్ణువిషయకద్వేషము సకలదోషములనుఁ గలిగించి నాస్తికత్వము నరకమునుఁ గలిగించుటయేకాక, సంపత్సామర్థ్యములను పోఁగొట్టి, ఆయుస్సునుఁ దగ్గించును.

ఆ. శౌరివిషయవైర | మారయవిపరీతి
నాస్తికతనునరక | మాస్థనిచ్చుఁ
బ్రాభవ్రచ్చిలచ్చి | రూఢిఁబుచ్చునుబుచ్చు
నాయువును దోసంగు | లన్నిదెచ్చు.

ఇ. నాస్తిక్యము=నాస్తికమతము, నాస్తికులు=పరబ్రహ్మ పరలోకాదులు అసత్యములనియు, వేదశాస్త్రపురాణాదు లప్రమాణములనియు వాదించువారు.

అంకుపాషండవర్ణనము.

ఇ. పాషండులు=పండారాలు. వీరుకాషాయధారులును, జటాధరులును, లింగధారులునైన శైవులు.

కృశానుః—కృశానువు.—

గ॥ సత్యమేవతథాపి అవైదికవృత్తిష్వేవ ప్రయియాసతాం శివభక్తిమభినయతాం పాషండవిశేషాణా మేషోవేష ఏవభీషయతి హృదయమ్ ॥ 833

టి. అవైదికవృత్తిష్వేవ = వేదోక్తములుకాని ప్రవర్తనములందే, ప్రయియాసతాం=ప్రయాసపడఁగోరువారికి,

వ. నిజమేయైనను, అవైదికములే యగువిధుల నాచరించుచు శివభక్తి నభినయించు నీ పాషండ విశేషులవేషమే హృదయభీషకమై యున్నయది.

తథాహి—అటులె కదా ?

వృ॥ శ్రితాభవ్యమార్గా శ్చితాభస్మతుష్య
న్నిటాలా జటాలాః స్ఫుటాలాపశూన్యాః

స్మశానాగ్నిసఖ్యా దృశా నిర్దహంతః
పిశాచా ఇవామీ దిశాసు భ్రమంతి ॥ 884

అ. అమీ=ఈపాషండులు, శ్రిత-అభవ్య-మార్గాః= ఆశ్రయింపఁబడిన-కుశలముకాని-మార్గములుకలవారై, చితా-భస్మ-శుభ్యత్-నిటాలాః= స్మశానమందలి-బసుమముచేత-శోభించుచున్న-నొసటిభాగముగలవారై, జటాలాః=జడలుకలవారై, స్ఫుట-ఆలాప-శూన్యాః= స్పష్టమైన - మాటలచేత-శూన్యులై, స్మశాన-అగ్ని-సఖ్యా=స్మశానమందలి-అగ్నితో-చెలిమిగల, దృశా=చూపుచేత, నిర్దహంతః=దహించుచుండువారై, పిశాచా ఇవ=పిశాచములవలె, దిశాసు=దిక్కు-దిక్కున, భ్రమంతి=తిరుగులాడుచున్నారు.

తా. ఈపాషండులు మంచిమార్గములు విడిచి మంచిమాటలునులేక, నొసట భస్మమును. తలను జడలునువేసికొని, నిప్పువంటికంటితో దహించునట్లుగా పిశాచములవలె పలుదిక్కులఁ దిరుగులాడుచున్నారు.

తే. అశుభమార్గు లన్గళ కభసితఫాలు
రస్ఫుటాలాపులు జటాలుకలపిశాచ
తులితులై స్మశానకృశాను కతులితదృశల
దిశల నేర్చుచుఁ దిరిగెదరిద్దివిరి వీరు.

గ॥ కించ, ఏషా మతిజగుప్సితారీతిః ॥

వ. మఱియు, వీరి రీతి అతి జుగుప్సితమై యున్నయది.

వృ॥ పక్షీకృత్య గిరీశం
సిద్ధ్యా రహితాశ్చ మానహీనాశ్చ।
ఇచ్ఛంత్యధిగంతు మిమే
ధనంజయం లింగదర్శనే నైవ॥ 835

అ. మానహీనాశ్చ=మానములేనివారును,సిద్ధ్యా=ఫలసిద్ధిచేత, రహితాశ్చ=శూన్యులునైన, ఇమే=ఈపాషండులు, గిరీశం=పర్వతశ్రేష్ఠమును - పరమేశ్వరుని, పక్షీకృత్య=పక్షముగాఁ జేసికొని-తనపక్షముగాఁ జేసికొని, లింగదర్శనే

నైవ=శివలింగముయొక్క దర్శనమాత్రముననే, ధనంజయం=ధనమును, జయమునుగా=అగ్ని దేవుని, అధిగంతుం=మించుటకు, ఇచ్ఛంతి=కోరుచున్నారు.

తా. ఈపాషండులు మాననములేక ఫలసిద్ధియులేక (కొండలోపొగనుజూచి అగ్నియున్నదని, అనుమానపడునట్లు) లింగదర్శనమాత్రముచేతనే కొండను పక్షముగాఁ జేసికొనునట్లు పరమేశ్వరుని తనపక్షముచేసికొని, ధనంజయములను వలె అగ్నిదేవునిగా మీఱుటకైయే కోరుచున్నారు.

తే. సిద్ధి మానము లేక పక్షీకరించి
యాగిరీశు, నీపాషండు లేలా ధనంజ
యుంగనంగోరుదురు కుతర్క్యాన్యు లగుచు
లింగదర్శనమాత్రన లైంగు లగుట.

అన్యోచ్చాత్ర—ఇతురులు నిట.

వృ॥ దీర్ఘవక్రనఖరాః ఖరకల్పా
ఉద్ధరంత ఇవ బాహుయుగం తే
శౌచమాచరితు మప్యసమర్థా
నీచబుద్ధిహృదయం భ్రమయంతే॥ 836

అ. దీర్ఘవక్రనఖరాః=నిడివై వంకరలైన గోళ్లుకలవారై, ఖరకల్పాః=గాడిదెలతో సమానులై, బాహుయుగం=రెండుబాహువులనుగా, ఉద్ధరంతః=పైకెత్తికొన్నవారై, తే=అపాషండులు, శౌచం=శౌచమును, ఆచరితుమపి=చేయుటకుఁగూడ, అసమర్థాః=చేతఁగానివారై, నీచబుద్ధిహృదయం=అల్పబుద్ధులమనస్సును, భ్రమయంతీవ=భ్రమింపఁజేయుచున్నారువలె నున్నారు.

తా. ఈ పాషండులు గోర్లుపెంచుకొని గాడిదలవలె చేతులు పైకెత్తుకొని యుండియు, తాము శౌచమైనఁ జేయనివారై నీచులను భ్రమింపఁజేయుచున్నారు.

తే. గాడిదలవలె నిడుద వంకరలుగోర్లు
గేలఁ గాలను గలిగి భుజాలనెత్తి

నెత్తినిడుకొని యడలింతు రుత్తమజల
శౌచమునకేనిచాలని నీచులిచట.

విశ్వావసుః — విశ్వావసువు.

గ॥ విమృశ్య, సఖే! గుణగ్రాహిణా నైతే విదూషణీయాః ॥ 837

వ. విమర్శించి, సఖా! గుణగ్రాహియైన వానికి వీరు దూషణీయులు కారు.

వృ॥ శీతోష్ణజృంభణసహేషు జితేంద్రియేషు
కష్టోపవాస పరిశుష్కకళేబరేషు ।
పుణ్యస్థలాటన పరాకృత కిల్బిషేషు
జానీహి కానపిగుణాన్ జటిలేష్వమీషు ॥ 838

అ. జితేంద్రియేషు=ఇంద్రియజయముకలవారై, శీతోష్ణజృంభణసహేషు=చలివేడుల విజృంభణమును సహించువారై, కష్టోపవాస పరిశుష్కకళేబరేషు = కష్టములైన ఉపవాసములచేత వాడిపోయిన శరీరములు కలవారై, పుణ్యస్థలాటనపరాకృతకిల్బిషేషు = పుణ్యస్థలములలో సంచరించుటచేత తొలఁగఁద్రోయఁబడిన దోషములు కలవారైన, అమీషు = ఈ, జటిలేషు=కుత్సితులయందు, కానపి గుణాన్=కొన్ని గుణములనైనను, జానీహి=తెలిసికొనుమ?

తా. జితేంద్రియులై చలివేడుల నోర్చుకొని, ఉపవాసాదులచేఁ జిక్కి పుణ్యస్థల సంచారముచేత సర్వదోషములు తొలఁగిపోయిన యీ పాషండుల లోకొన్ని మంచి గుణాలున్నవి తెలిసికొమ్మా?

క. వితతోష్ణ శీతవాతము
క్షితి సహియించియును నుపవసించియుఁ బుణ్య
క్షితులఁజరింతు రకృతదు
ష్కృతులగు నీజటిలురం దొకొగిన్ననుం? గుణములె

జ్యౌతిషిక వర్ణనము.

ఇ. జ్యౌతిషికులు=జ్యోతిష సంప్రదాయవేత్తలు, వీరు=తిథి వార నక్షత్ర యోగకరణము లనెడి పంచాంగములతోను, రాశి లగ్నగ్రహ చారభుక్త్యపభుక్తులతోను, శుభాశుభకర్మముహూర్త జాతకాదులను నిర్ణయించి తత్తత్కాల సుఖదుఃఖానుభవములను దెలుపువారు.

గ॥ ఇత్యతో వీక్ష్య సాశంకమ్ క ఇమే పుస్తకహస్తాః కల్యప్రో
త్థాయ తతఇతః పర్యటంతి॥ 839

వ. అని మతిఁ బొక్కఁ బ్రక్కఁ గాంచి సందేహించి ఎవరు వీరు పుస్తకహస్తులై వేకువనె లేచి యిటనటను బర్యటనము చేయుచున్నవారు.

కృశానుః—కృశానువు.

గ॥ నిపుణ మవలోక్య సపరిహాసమ్॥

వ. నిపుణంబుగ నిరీక్షించి పరిహాస సహితంబుగ.

వృ॥ జ్యోతిశ్శాస్త్ర మహోదధౌ బహుతరో త్సర్గాపవాదాత్మభిః
కల్లోలైర్నిబిడే కణాన్ కతిపయాన్ లబ్ధ్వా కృతార్థా ఇవ
దీర్ఘాయుస్సుతసంపదాదికథనై ర్దైవజ్ఞపాశా ఇమే
గేహం గేహ మనుప్రవిశ్య ధనినాం మోహం ముహుః కుర్వతే॥

అ. బహుతర - ఉత్సర్గ - అపవాద - ఆత్మభిః=అనేకవిధములైన - సామాన్యమును - విశేషమును - స్వరూపములుగాఁగల, కల్లోలైః=అలలచేత, నిబిడే=దట్టమైన, జ్యోతిశ్శాస్త్రమహోదధౌ= జ్యోతిశ్శాస్త్రమనెడి మహాసముద్రమందు, కతిపయాన్=కొన్ని, కణాన్=అణువులను, లబ్ధ్వా=లభించి, కృతార్థా ఇవ=కృతార్థులువలె, ఇమే=ఈ, దైవజ్ఞపాశాః=అధమజ్యౌతిషికులు, గేహం గేహం=ప్రతియింటను, అనుప్రవిశ్య=ప్రవేశించి, దీర్ఘాయుస్సుత సంపదాదికథనైః=దీర్ఘాయుస్సు సుతులు సంపదలు మొదలైనవానివాక్యములతో,

ధనినాం=ధనవంతులకు, మోహం=భ్రాంతిని, ముహుః=పలుమాఱు, కుర్వతే=చేయుచున్నారు.

తా. అలలవలె సామాన్యజ్యోతిషము విశేషజ్యోతిషము అను భేదములు గలిగి, సముద్రమువలెనుండు ఈ జ్యోతిశ్శాస్త్రమందు కొన్ని బిందువులను మాత్రము చదివి మేము కృతార్థులమైతిమి. అనుచు, ధనవంతుల యింటింటను జేరి, మీకు దీర్ఘాయువుకలుగును, కుమారులు కలుగుదురు, సంపదకలుగును అని చెప్పుచు, వారివారిని భ్రమింపఁ జేయుచుందురు.

శా. జ్యోతిశ్శాస్త్రమహాపయోధి నపవాదోత్సర్గముల్భంగసం
ఘాతంబుల్పలెఘూర్జిలంగఁగదియం గాఁబోయియుందుత్తముల్
పాథోబిందులు కొన్నికొన్నికొనితత్పారంగతుల్మాకెగా
జాతాయుర్ముఖవృత్తముల్పలుకుదుర్భాగాదులందెల్పుచున్.

టీ. జాతాయుర్ముఖవృత్తములు= జన్మించినవానికాయుస్సు మొదలైనవాని వృత్తాంతములు, భాగాదులన్ = మేషాదిరాసులను.

కించ—ముఱియు.

వృ॥ విలిఖతి సదసద్వా జన్మపత్రం జనానామ్
ఫలతియది తదానీం దర్శయత్యాత్మదాక్ష్యమ్ ।
నఫలతియది లగ్నప్రష్టురేవైషదోషో
హరతిధన మిహైవం హంత? దైవజ్ఞపాశః ॥ 841

అ. దైవజ్ఞపాశః=జ్యోతిషికాధముఁడు, జనానాం=జనులకు, జన్మపత్రం=జాతకము, సత్ - అసత్ వా = యథార్థమో - అయథార్థమో, విలఖతి=వ్రాయుచున్నాఁడు. ఫలతియది=అది ఫలించుచున్నదేని, తదానీం=అప్పుడు, ఆత్మదాక్ష్యం=తనసామర్థ్యమును, దర్శయతి= చూపుచున్నాఁడు. నఫలతియది=ఫలింపకున్నదేని, లగ్నప్రష్టురేవ=లగ్నము అడుగువానికే, ఏషదోషః=ఈదోషము. ఏవం=ఇట్లు అని, ఇహ=ఇక్కడ, ధనం=ధనమును, హరతి=అక్రమించుకొనుచున్నాఁడు. హంత=అయ్యో?

తా. ఈ అధమజ్యోతిషికుఁడు జనులకు వ్రాసినజాతకము ఫలించినయెడల తనసామర్థ్యమును తెలుపును; ఫలింపనియెడల, లగ్నము అడుగువాని మాటలవలనిదోషము; అని యిట్లు చెప్పి, వానివానివలన ధనము నార్జించుకొనుచుండును.

తే. జననపత్రంబు బాగొగొ జనులకొఱకు
వ్రాసి ఫలియింపఁ దమనేర్పె ప్రకటపఱతు
రదియు ఫలియింపదేని లగ్న మడుగుదోష
మనుదు రధమదైవజ్ఞులా ధనముకొఱకె.

అపిచ — మఱియు.

వృ॥ ప్రమోదః ఖేదో వాఽప్యుపనమతి పుంసో విధివశాత్
మయేదం ప్రాగేవాభిహితమితి మిథ్యా కథయతి ।
జనా నిష్టానిష్టాకలన పరిహారైకనియతా
నసౌ మేషాదీనాం పరిగణనయైవ భ్రమయతి॥ 842

అ. పుంసః=పురుషునికి, ప్రమోదో వా=సంతోషమైనను, ఖేదో వా = దుఃఖమైనను; విధివశాత్=కర్మవశమున, ఉపనమతి = ప్రాప్తించుచున్నది. ఇదం= ఇది, మయా = నాచేత, ప్రాగేవ = ముందే, అభిహితం=చెప్పఁబడినది; ఇతి= అని, మిథ్యా=అబద్ధము, కథయతి=చెప్పుచున్నది. ఇష్టానిష్టాకలన పరిహారైకనియతాన్=ఇష్టమును కలిగించుకొనుటకును అనిష్టమును పరిహరించుకొనుటకును ముఖ్యముగా నియమింపఁబడినట్టి, జనాన్=జనులను, అసౌ = ఈ దైవజ్ఞాధముఁడు, మేషాదీనాం= మేషాదిరాసులయొక్క, పరిగణనయైవ= లెక్కించుటచేతనే, భ్రమయతి = భ్రమింపఁజేయుచున్నాఁడు.

తా. మనుష్యునకు తనతన విధివశముగా సంతోషముగాని, దుఃఖముగాని కలుగుచున్నది. నేను ముందే చెప్పినది అని అబద్ధము చెప్పుచున్నాఁడు. ఇష్టమందో అనిష్టమందో నియమింపఁబడిన యీ జనులను గూర్చి ఈ యధమదైవజ్ఞుఁడు మేషాదిరాసులను లెక్కపెట్టి భ్రమియింపఁజేయుచున్నాఁడు.

తే. వెనుక ఖేదంబొ మోదంబొ విధివశాన

నైన మున్నైనచెప్పిన దైవవిదని యు
నిష్టమిష్టము విడఁజేయు నెనఁగుజనులు
మేషవృషభాదిగణనమైఁ మెయిమరల్చు.

గీ॥ అస్తు వా తథ్యవాదీ దైవజ్ఞస్తథాపివృథా తద్వచశ్శ్రవణమ్॥

వ. యథార్థవాదియగు దైవజ్ఞఁడుండిన నుండునుగాని, వాని వచ
నమ్ము వినుట వమ్మైయగుట.

తథాహి—అటులెకదా?

వృ॥ అసుఖ మథసుఖంవా కర్మణాం పక్తివేలా
స్వహహా! నియతమేతే భుంజతే దేహభాజః ।
తదిహ పురత ఏవ ప్రాహ మౌహూర్తికశ్చేత్
కథయ! ఫలమమీషా మంతతఃకింతతస్స్యాత్॥ 844

అ. ఏతే=ఈ, దేహభాజః=దేహధారులు, కర్మణాం=తమకర్ములయొక్క పక్తివేలాసు=పరిపాక కాలములలో, అసుఖం=కష్టముగాని, అథవా=లేకుంటే, సుఖంవా=సుఖముగాని, నియతం=నియమింపఁబడినట్టుగా, భుంజతే=అనుభవించుచున్నారు, మౌహూర్తికః=జ్యోతిషికుఁడు, తత్=ఆ సుఖమొదుఃఖమో, ఇహ=ఇక్కడ, పురతఏవ=ముందే, ప్రాహచేత్=చెప్పెనేని? అమీషాం=వీరికి, అంతతః=దగ్గరఁగాని, తతః= అవతలఁగాని, కింఫలం=ఏమిఫలము, స్యాత్ అగును. కథయ=చెప్పుమ?

తా. దేహధారులు తమపూర్వజన్మ సుకృత దుష్కృతము లాయా కాలములలో అనుభవింతురు అని, యీజ్యోతిష్కుఁడు ముందే చెప్పియుండినను; ఓ విశ్వావసూ! నీవు యీదేహధారులయొక్క ముందటి వెనుకటి ఫలములను దెలియఁజేయుమా ?

తే. సుఖమొ యసుఖమొ కర్మవిశ్రుతముగాఁగ
ననుభవింతురు దేహు లిట్లనుదినంబు

దాని మునుమున్న దైవజ్ఞ ! లూని తెలుపు
దాన ఫలమేమి? కర్మయే ! దానఁదప్పు.

విశ్వావసు—విశ్వావసువు

గ॥ ఐహికాముష్మికా రంభోపయోగినో నోపాలంభ మర్హంతి
జ్యోతిర్విదః॥ 845

శృణుతావత్ — వినుము.

వృ॥ నదైవం నపిత్ర్యంచ కర్మాత్రసిద్ధ్యే
న్నయత్రాస్తిదేశే నను జ్యోతిషజ్ఞః।
నతారా నచారా నవానాంగ్రహాణాం
నతిథ్యాదయోవా యతోత్రైషబుద్ధః॥ 846

అ. నను=ఓకృశానూ ? యత్ర=ఎక్కడ, దేశే=దేశమందు, యతః=ఎందు వలన, ఏషః=ఈ, బుద్ధః=జ్ఞానవంతుఁడైన, జ్యోతిషజ్ఞః=జ్యోతిషికుఁడు, నాస్తి=లేఁడో; అత్ర=అక్కడ, దైవంకర్మ=యజ్ఞాదికర్మయు, నసిద్ధ్యేత్=సిద్ధింపదు. పిత్ర్యంకర్మ=పితృకర్మయు,నసిద్ధ్యేత్=సిద్ధింపదు.నతారాః= నిత్యనక్షత్రములును సిద్ధింపవు. నవానాంగ్రహాణాం=నవగ్రహములయొక్క, నచారాః=సంచారములును సిద్ధింపవు. తిథ్యాదయఃవా=తిథివారాదులైనను, అత్ర=ఇక్కడ, నసిద్ధ్యేయుః=సిద్ధింపవు.

తా. ఏదేశమునఁగాని జ్ఞానవంతుఁడైన జ్యోతిష్కుఁడు లేనియెడల, అక్కడ దైవకర్మపితృకర్మాదులును, తిథివార నక్షత్రాదులును, నవగ్రహచారములును తెలియునట్లు సిద్ధింపవు.

తే. దైవకర్మపైతృకకర్మ ! తారవార
కరణయోగతిథిగ్రహ ! కార్యగతులు
మొదలుగాఁగలయవి యెట్లు ! మొనయుమనకు
నందునందును జ్యోతిషు ! లందకున్న.

గ॥ యచ్చ సమర్థితమాహూర్తికవచశ్శ్రవణం ముధేతి తన్నిపుణనిరూపణా న పణాయంతి॥ 847

వ. జ్యోతిష్కుల మాటవినుట వ్యర్థమని సమర్థించినది నిపుణనిరూపణమైనను అది పందెంబునకుఁ బాత్రంబెకాదు.

యతః—ఏలంటేని.

వృ॥ భానోశ్శీతకరస్యవాపి భుజగగ్రాసే పురోనిశ్చితే
తీర్థానామటనం జనస్యఘటయేత్తాపత్రయోచ్చాటనమ్।
ఇష్టేప్రాగవధారితే సతిధృతేస్తుష్టేశ్చ లాభోభవేత్
కష్టేచవ్యసనేఽత్రతత్పరిహృతిః కర్తుంజపాద్యైఃక్షమా॥ 848

అ. భానోర్వా=సూర్యునికిఁగాని, శీతకరస్యవాపి=చంద్రునికిఁగాని, భుజగగ్రాసే=సర్పరూపమైన రాహువుగ్రహణము, పురః=ముందు, నిశ్చితేసతి=నిశ్చయింపఁబడుచుండఁగా, తాపత్రయోచ్చాటనం= తాపత్రయమును పోఁగొట్టునట్టి, తీర్థానాం అటనం=పుణ్యతీర్థ సంచారము, జనస్య=మనుష్యునికి, ఘటయేత్=ఘటింపఁజేయును. ఇష్టే=ఇష్టము, ప్రాక్=ముందు, అవధారితేసతి=తెలుపఁబడుచుండఁగా, ధృతేః=ధైర్యమునకును, తుష్టేశ్చ=సంతోషమునకును, లాభః=లాభము, భవేత్=అగును. కష్టే=కష్టమైన, వ్యసనేచ=వ్యసనమును, అవధారితేసతి=తెలుపఁబడుచుండఁగా, అత్ర=ఇక్కడ, తత్ పరిహృతిః=ఆకష్టపరిహారము, జపాద్యైః=జపము మొదలైనవానిచేత, కర్తుం=చేయుటకు, క్షమా=సమర్థమైనది, భవేత్=అగును.

తా. సూర్యచంద్రగ్రహణములపుడు గంగానదితీర్థస్నానముచేసి తాపత్రయములు పోఁగొట్టుకొనవలెనని చెప్పఁగా, ఇష్టమైన సంతోష మనుభవించుచు అనిష్టమైనయెడల దానిఁ బోఁగొట్టుకొనుటకై జపాదులు జరుపవలెనని నిర్ణయించిరి.

తే. సూర్యచంద్రులగ్రహణంబు సూచితంబె
యైనఁ దాపహృత్తీర్థ మాడఁగలుగు

నిష్టమర ఖుంపధైర్యసంకేతు ష్టులోనం
గష్టమురయింప జపియింపఁ గలుగవలయు.

టీ. తాపత్రయము=ఆధ్యాత్మిక, అధిభౌతిక; అధిదైవికములు.

౩. సూర్యచంద్రగ్రహణములు—ఇవి క్షీరసముద్రమున దేవతలకై తఱచిన యమృతమును ఆమహావిష్ణువు దేవతలకుపంచిపెట్టునపుడు రాహువనెడు సర్పస్వరూప రాక్షసగ్రహము దేవతలవద్దఁ దాఁగియుండి ఆపంచిన యమృతమును మ్రింగినతోడనే సూర్యచంద్రులవలనఁ దెలిసికొని, అప్పుడె ఆమహావిష్ణువు తన చేతిలోని గండెతో వానికంఠము తెగనఱికివేయఁగా, శిరము కేతువై శరీరము రాహువై తన్నుఁదెలిపినందున ఆ సూర్యచంద్రులమీఁద పగవిడువక కలకాలము తమకు అనుకూలించినప్పుడెల్ల ఆసూర్యుని ఆకేతువును, ఆచంద్రుని తానును పట్టి తమకు వల్లపడినంతవఱకు పూర్ణ అర్ధపాద త్రిపాద భాగములలో ఒక్కొకభాగముగనె మ్రింగియు సహాళించుకొను శక్తిలేక క్రక్కివేయుచుందురు. ఇవియే రాహుకేతుగ్రహగ్రస్త చంద్రసూర్యగ్రహ గ్రహణములు. (ఇది కథారూపము లె.)

మఱి యీచంద్రమండల కళాకిరణములు పౌర్ణమాస్యమావాస్యలయందు ఎక్కువతక్కువ యగుచుండుట ఆ సూర్యమండలకిరణములు అడ్డుపడుటవలనను ఈ సూర్యచంద్రమండల గ్రహణములు భూమండలచ్ఛాయాచ్ఛాదితములగుటవలనను గలుగుచుండును. (అనుటయె వాస్తవము.)

ఇందుకు ముఖ్యకారణములు. గ్రహనక్షత్రభూర్భువరాది సర్వమండలములును చక్రాకారముగ సర్వదా తిరుగుచుండుటయే.

గీ॥ అవిస్రంభశ్చదైవజ్ఞవచనేషు అనుపపన్నః॥ 849

వ.ఆదైవజ్ఞులమాటయందువిశ్వాసము లేకపోవుటకూడఁగూడదు.

వృ॥ పుష్టిర్హసో కుముద సుహృదః పుష్టవంతోపరాగౌ
శుక్రాదీనాం ముదయవిలయా విత్యమీ సర్వదృష్టాః ।

ఆవిష్కుర్వంత్యఖిలవచనే ష్వత్ర కుంభీపులాక
న్యాయా జ్జ్యోతిర్నయగతివిదాం నిశ్చలం మానభావమ్॥౮౫౦

అ. కుముదసుహృదః=చంద్రునియొక్క, పుష్టిహ్రాసౌ= వృద్ధి క్షయములును, పుష్పవంతోపరాగౌ=సూర్యచంద్ర గ్రహణములును, శుక్రాదీనాం=శుక్రాది గ్రహములయొక్క, ఉదయవిలయౌ=ఉదయాస్తమయములును, ఇత్యమీ=అనియివి, సర్వదృష్టాః=సకల జనులకును గనఁబడినవియే; అత్ర=ఇక్కడ కుంభీపులాకన్యాయాత్=(ఉడికిన) కుండలోని అన్నకణమునువలె, జ్యోతిర్నయగతివిదాం=జ్యోతిశ్శాస్త్రమార్గవేత్తలయొక్క, అఖిలవచనేషు=అన్నిమాటలలో, నిశ్చలం=నిస్సంశయమైన, మానభావం=ప్రామాణ్యమును, ఆవిష్కుర్వంతి=కలుగఁజేయుచున్నారు.

తా. చంద్రునివృద్ధి క్షయములు, సూర్యచంద్ర గ్రహణములు, శుక్రాది గ్రహముల ఉదయాస్తమయములు అన్నియు అందఱికి తెలిసినవియే యైనను, అన్నము ఉడికినకుండలోని పైయన్నకణమును మాత్రము కనిపెట్టి అంతయు ఉడికినది అని కనిపెట్టునట్లు ఈ జ్యోతిష్కులు చెప్పెడిమాటలో నిస్సంశయమైన ప్రమాణవచనము మాత్రమునె అంగీకరింపరా? ఏమి?

తే. గ్రహణములుఁ జంద్రువృద్ధియు క్షయము మఱియు
శుక్రు నుదయమ స్తమయముఁ జూచువార
లోఁపి జ్యోస్యులమాట స్థాలీపులాక
న్యాయమునన్నైన నెవ్వారు నమ్మలేరు.

ఇ. చంద్రవృద్ధిక్షయములు-చంద్రుఁడు=అమృతాంశువు=అమృతకిరణుఁడు, కనుక ఇతనికి అమృతమయములైన కిరణములు=కళలు పదియాఱుకలవు. ఇట్టి షోడశకళాపరిపూర్ణుఁడైన చంద్రుఁడు పాల సముద్రమున అమృతమథనమపుడు అమృతకలశ, కామధేను, కల్పతరు, కౌస్తుభ, చింతామణి, కమలాదేవులతోఁగూడ ఆవిర్భవించి ఆ మహావిష్ణువుచేత ఆ యమృతము దేవతలకు పంచిపెట్టి ఆ దేవతలు జరామరణాదులు లేక అమరులుగాఁ జేయఁబడియును; అట్టి

న్యాదులలో రోహిణీమాత్ర ప్రియుఁడని దక్షప్రజాపతి శాపమువలన తన కళలలో ఒక్కొక్కటి తగ్గిపోయెడి కళలు ఆ మహావిష్ణువు సమాజ్ఞచేత దేవతలకే ఆహారమగుచునుండియు, ఆదినుండి సూర్యునితోఁగూడ తాను శ్రీమన్నారాయణుని నేత్రద్వయమై యుండినందున ఆ నారాయణ సంకల్పముచేతనే యథాప్రకారము షోడశకళా పరిపూర్ణుఁడగుచునుండును. అందువలననే యీ చంద్రునకు పూర్ణమాసినుండు వృద్ధియు, అమావాస్యనుండు క్షయమును ఒక్కొక్కకళలో కనఁబడుచుండును.

క॥ ఇత్థం కిల నీతివిదో విదుః॥

వ. నీతివిదు లీవిధమున వివరింతురు.

వృ॥ విద్వైవజ్ఞం గ్రామం విబుధ విధురాం భూపతిసభాం
ముఖం శ్రుత్యాహీనం మనుజపతి శూన్యం చ విషయమ్।
అనాచారా న్దారా నపహరికథం కావ్యమపిచ
ప్రవక్తృత్వాపేతం గురుమపి సుబుద్ధిః పరిహరేత్ ॥ 851

అ. విద్వైవజ్ఞం= జ్యోతిష్కుఁడులేని, గ్రామం=గ్రామమును; విబుధ విధురాం= పండితులచేత హీనమైన, భూపతిసభాం=రాజసభను, శ్రుత్యా=వేదవచనముచేత, హీనం=శూన్యమైన, ముఖం=బ్రాహ్మణముఖమును, మనుజపతి శూన్యం= రాజుచే హీనమైన, విషయంచ=దేశమును; అనాచారా న్=మంచినడవడిలేని, దారా న్ = భార్యలను, అపహరికథం = హరికథలేని, కావ్యమపిచ=గ్రంథమును, ప్రవక్తృత్వ అపేతం=వాచాలత్వముచేత విడిచిపోయిన, గురుమపి = గురువునైనను, సుబుద్ధిః=మంచి జ్ఞానవంతుఁడు, పరిహరేత్=విడిచిపెట్టును.

తా. మంచి జ్ఞానముకలవాఁడు జ్యోతిష్కుడులేని గ్రామమునుగాని, పండితులులేని రాజసభనుగాని, ఒక వేదవచనమైన లేని బ్రాహ్మణవాక్కునుగాని, రాజులేని దేశమునుగాని, మంచి నడవడిలేని పెండ్లమునుగాని, హరికథలేని గ్రంథమునుగాని, ఉపదేశాదివాగ్మిత్వములేని ఆచార్యునిగాని విడిచిపెట్టును.

ఉ. దైవవిదుండులేనిపురికిన్ ధర్మవిదుండును లేనిగోష్ఠియున్

భావరసంబులేని నుడి ♦ భాగ్యపరుండును లేని దేశముం
మేవడిలేనిభార్య హరి ♦ మేకొని వాకొన లేనికావ్యముం
వావిరివక్తగాని గురు ♦ వర్యుఁడు నేల వివేకశాలికిన్.

టీ. భావములు. మేవడి=అణఁకువ, వావిరి=వరుసగా.

భిషగ్వర్ణనము.

ఇ. భిషజులు=వైద్యులు. వీరు ఓషధీవిశేషములచేతను, రసగంధ పాషాణాదులచేతను, వాతపిత్తశైత్యములవలన గలుగు రోగములను నివారించుకొఱకై కషాయచూర్ణలేహ్యాదులుచేసి రోగులకిచ్చి పథ్యములతో ఆరోగ్యము కలుగఁజేయువారు.

కృశానుః—కృశానువు.

గీ॥ అనుష్టుపవమ్. ఇత్యన్యతో వీక్ష్య సోపహాసమ్ ॥ 852

వ. అటులుండిన నుండుఁగాక, అని మఱొకప్రక్క నవలోకించి యుపహసించి యనియె.

వృ॥ మిథ్యౌషధైర్హంత ! మృషాకషాయై
రసహ్యలేహ్యై రయథార్థతైలైః ।
వైద్యాఇమే వంచితరుగ్ణవర్గైః
పిచండభాండం పరిపూరయంతి ॥ 835

అ. ఇమే=ఈ, వైద్యాః=వైద్యులు, మిథ్యా - ఔషధైః=అబద్ధపుమందులచేతను, మృషాకషాయైః=అబద్ధపుఁ గషాయములచేతను, అసహ్యలేహ్యైః=సహింపలేనిలేహ్యములచేతను, అయథార్థతైలైః=అబద్ధపుతైలములచేతను, హంత=అయ్యో ? వంచితరుగ్ణవర్గైః=వంచనచేయఁబడిన వ్యాధిగ్రస్తులసమూహము గలవారై, పిచండభాండం=కడుపనెడికుండను, పరిపూరయంతి=నిండించుకొనుచున్నారు.

తా. ఈవైద్యులు సరికానిమందులు కషాయములు లేహ్యములు తైలములు నిచ్చి వ్యాధిగ్రస్తులను వంచించి కుండనువలె పొట్టను నిండించుకొనుచున్నారు.

ఆ. వట్టియౌషధంబు వట్టి కషాయంబు
నట్టిలేహ్యమును మ ఱట్టితైల
మిచ్చిరోగి మోస పుచ్చి వెజ్జులువీరు
పొట్టపోసికొంద్రు కట్టకడకు.

కించ—మఱియు.

వృ॥ న ధాతోర్విజ్ఞానం నచ పరిచయో వైద్యకనయే
న రోగాణాం తత్త్వావగతిరపి నో వస్తుగుణధీః ।
తథాప్యేతే వైద్యా ఇతి తరలయంతో జడజనాన్
అసూన్ భృత్యా మృత్యోరివ వసు హరంతే గదజుషామ్॥

అ. వైద్యకనయే=వైద్యశాస్త్రమందు, పరిచయః=అభ్యాసము, న=లేదు. ధాతోః = నాడియొక్క, విజ్ఞానంచ = విశేషజ్ఞానమును, న=లేదు. రోగాణాం = వ్యాధులయొక్క, తత్త్వ - అవగతిః = యథార్థతను - తెలిసికొనుటయును, న=లేదు. వస్తుగుణధీః అపి=ఔషధవస్తువులయందు బుద్ధియును, న=లేదు. తథాపి=అట్లైనను, ఏతే=వీరు, వైద్యాఇతి=వైద్యులమని, జడజనాన్=మందమనుష్యులను, తరలయంతః=భ్రమింపఁజేయువారై, మృత్యోః=మృత్యుదేవతయొక్క, భృత్యాఇవ=బంటులవలె, గదజుషాం = రోగమనుభవించువారియొక్క, అసూన్=ప్రాణములను, ధనంచ=ద్రవ్యమునున్, హరంతే=హరించుచున్నారు.

తా. ఈ వైద్యులు వైద్యశాస్త్రపఠనమును, వాతపిత్తశ్లేష్మాది నాడీజ్ఞానమును, జ్వరమేహాది యథార్థజ్ఞానమును, ఔషధగుణజ్ఞానమును లేకున్నను; మేమే వైద్యులమని అజ్ఞులైనరోగులను భ్రమియింపఁజేయుచు, తాము మృత్యుదేవత భృత్యులవలె రోగులప్రాణమునున్ ధనమునున్ హరించుచున్నారు.

తే. వైద్యమును ధాతువును వ్యాధి వగయుమఱి ప
దార్థగుణమును నేమియు నరయఁబడదె?

ద్యైన, నీవైద్యులారోగి ౹ యసువు వసువు
నీడ్చుకొనుచుండ్రు మృత్యువు ౹ భృత్యులట్లు.

అపిచ — మఱియు.

శ్లో॥ కషాయై రుపవాసైశ్చ నృణా ముల్లాఘతాం కృతామ్
నిజౌషధకృతాం వైద్యో నివేద్య హరతే ధనమ్ ॥ 855

అ. కషాయైః=కషాయముల చేతను, ఉపవాసైః=లంకణముల చేతను, కృతాం=చేయఁబడిన, ఉల్లాఘతాం= తేలికను, వైద్యః=వైద్యుఁడు, నృణాం=మనుష్యులకు, నిజౌషధకృతాం=తనయౌషధము చేత చేయఁబడినదిగా, నివేద్య=తెలిపి, ధనం=ద్రవ్యమును, హరతే=హరించుచున్నాఁడు.

తా. త్రికటు త్రిఫలాది కషాయముల చేఁగాని లంకణాల చేఁగాని కలిగిన ఆరోగ్యమును ఈ వైద్యుఁడు తనమందు చేతనే కలిగినది అని ధనమును ఆయా రోగులవలనఁ జేకొనుచున్నాఁడు.

క. త్రికటు త్రిఫలంబులవా
రక వేయు కషాయములను ౹ లంఘనములనున్
లగు వేయగునం దనవై
ద్యకమున నేయనును వైద్యుఁ ౹ డర్థము గొననే.

టి. త్రికటువులు= సొంటి, పిప్పలి, మిరియాలు; త్రిఫలములు= చరక, తాటి, ఉసరిక కాయలు.

విశ్వావసుః — విశ్వావసువు.

గ॥ వయస్య! విశ్వోపకారిషు వైద్యేష్వవద్యాని న కలయేథాః॥
వ, వయస్యా! విశ్వోపకారకులగు నీవైద్యులయం దవద్యములు కల్పింపకుము ?

పశ్య? — చూడు?

వృ॥ మస్తే దుస్తరవేదనాకబలితే మగ్నే స్వగేఽంతర్గళమ్
తప్తాయాం జ్వరపావకే నచతనా తాంతే వ్యాషీక్రవజే

దూనే బంధుజనే కృతప్రలపనే ధైర్యం విధాతుం పునః
కశ్శక్తః కలితామయప్రశమనాద్వైద్యాత్పరో విద్యతే॥857

అ. మస్తే=శిరస్సు, దుస్తరవేదనాకబళితేసతి= దాటఁగూడని తొందరచేత మ్రింగఁబడినది యగుచుండఁగాను, అంతర్గళం=గొంతులోపల, స్వరే=స్వరము, మగ్నేసతి=అణఁగినది అగుచుండగాను, తనౌచ=శరీరమందు, జ్వరపావకేన=జ్వరమనెడి యగ్నిచేత, తప్తాయాం సత్యాం=తపింపఁబడుచుండఁగాను, హృషీకవ్రజే=ఇంద్రియములసమూహము, శాంతేసతి=తగ్గినది అగుచుండఁగాను, దూనే=కృశించిపోయిన, బంధుజనే=చుట్టములసమూహము, కృతప్రలపనేసతి=చేయఁబడిన ప్రలాపములుకలది అగుచుండఁగాను, పునః=మఱల, ధైర్యం=ధైర్యమును, విధాతుం=కలుగఁజేయుటకై, కలిత ఆమయ ప్రశమనాత్=చేరినవ్యాధులయొక్క పరిశాంతికలిగినట్టి, వైద్యాత్ = వైద్యునికంటె, పరః=మఱియొకఁడు, కః=ఎవఁడు, శక్తః=శక్తికలవాఁడుగా, విద్యతే=కనఁబడుచున్నాఁడు?

తా. తలనొప్పియు, గొంతునొప్పియు, ఒడలు జ్వరముకప్పియు, కన్నులు మొదలైన యింద్రియములణఁగియు తల్లిదండ్రులు మొదలైనవా రేడ్చుటయును గలిగియుండఁగా, ఆరోగియొక్క రోగముల పరిశాంతికై ఈ వైద్యుడుగాక, మఱెవఁడు శక్తికలవాఁడు ?

సీ. తలవేదనకునోర్వఁ • దలముకాకయు కాఁక
వలనన్నను జల్బు • వలననున్నఁ
గుత్తికపట్టి డగ్గుత్తిక గట్టినఁ
బలుకొక్కటైనను • బలుకకున్న
నొడలెంతొ చలివేఁకి • నడలింత కనిపింపఁ
బడకనైనఁబరుండఁ • బడకయున్నఁ
గనవిననైనమూ • ర్కొననైన లేకయు
నింద్రియములు బల • మెనయకున్న

తే. నాలుబిడ్డలు తలిదండ్రు ♦ లన్నదమ్ము
లొక్క మొగిఁజేరి పలవింప ♦ నొద్దఁజేరి
ధైర్యమును జెప్పనప్పు డా ♦ ధైర్యశాలి
వైద్యుఁడొక్కఁడె తక్కఁగ ♦ వలఁతి యెవఁడు.

వృ॥ మాబోధి వైద్యకకలామయ మామయేషు
ప్రాప్తేషు యోభిషగితి ప్రథిత స్తమేవ
ఆకారయత్యఖిలఏవ విశేషదర్శీ
లోకోఽపి తేన భిషగేవ న దూషణీయః ॥ 858

అ. అయం=ఈవైద్యుఁడు. వైద్యకకలాం = వైద్యశాస్త్రమునుగూర్చి, మాబోధి=తెలిసికొనఁబడఁడు; విశేషదర్శీ=విశేషము తెలిసినట్టి, అఖిలఏవ=సకలమైన, లోకోపి=జనులును, ఆమయేషు=విధిశాస్త్రములు, ప్రాప్తేషు=ప్రాప్తించుచుండఁగా, యః=ఎవఁడు, భిషక్ ఇతి = వైద్యుఁడుఅని, ప్రథితః=ప్రసిద్ధపడుచున్నాఁడో, తమేవ=వానినే, ఆకారయతి=పిలుచుచున్నారు; తేన=దానిచేత, భిషక్=వైద్యుఁడు, నదూషణీయఏవ=దూషింపఁదగినవాఁడే కాఁడు.

తా. వైద్యుఁడు వైద్యశాస్త్రముమాత్రమైన చదువకయు, లోకులు వైద్యవిషయమున విశేషము తెలిసియు, ఎవఁడు వైద్యుఁడని ప్రసిద్ధపడినవాఁడో, వాఁడే పిలువఁబడుచుండును; అట్టివైద్యుఁడే గౌరవింపఁబడుచుండును.

తే. లోకులొక వైద్యవిద్యయు ♦ లేకయున్న
వైద్యు లనుపేరి ప్రఖ్యాతి ♦ వేద్యులున్నఁ
బిలిచికొనుచుందు రందుచే ♦ భిషజులెపుడు
దూఱఁదగు వారు కారేల? ♦ దూఱవీరి.

గ॥ కష్టమహో నిష్కృతోపకారేష్వగదంకారేషు కృతఘ్నఏవ సర్వో
వేకోలోకః॥ 859

వ. అయ్యో? కృతోపకారులగు నగదంకారులయెడలను నీ లోకులు కృతఘ్నులేయగుచు వివేకవిహీనులగుచున్నవారు.

గ॥ ఇత్థంహికవయః కథయంతి॥

వ. కవులు నిర్విధమున నవ్విషయముననే కథకులగుచున్నారు కదా?

వృ॥ నిర్వృత్తాధ్వరకృత్య ఋత్విజ, మథో త్తీర్ణాపగో నావికమ్
యుద్ధాంతే సుభటంచ సిద్ధవిజయో ప్యాధార, మా ప్తస్థలః
వ్యర్థంవారవధూజనంచకువిటో నిర్విష్టతద్యౌవనో,
ధ్వస్తాతంకచయశ్చికిత్సకమపి ద్వేష్టి ప్రదేయార్థినమ్॥ 860

అ. నిర్వృత్తాధ్వరకృత్యః = నెఱవేర్చుకొన్న యజ్ఞకార్యముకలవాఁడు, ఋత్విజం=యాజ్ఞికునిన్; ఉ త్తీర్ణాపగః= దాఁటిన నదికలవాఁడు, నావికం= ఓడవానినిన్; యుద్ధాంతే=యుద్ధముకడపట, సిద్ధవిజయః = సిద్ధించినవిజయముకలవాఁడు, ఆధారం=వాహనమైన, సుభటం=చెంది, కువిటః=కుత్సితమైన విటుఁడు,నిర్విష్టతద్యౌవనః = నెఱవేర్చుకొన్నయాదాని యౌవనముకలవాఁడై, వ్యర్థం = వ్యర్థముగా, ఆ ప్తస్థలః=ప్రియమైన స్థలముకలవాఁడైన, వారవధూజనంచ=వేశ్యాస్త్రీజనులనున్, ధ్వస్తాతంకచయః = తొలఁగఁ గొట్టఁబడినవై ఆటంకములైన రోగముల సమూహముకలవాఁడు, చికిత్సకమపి = వైద్యునిన్ గూడ; అథ=ఆవెనుక, ప్రదేయార్థినం = ఇయ్యఁదగినదానినిఁ గోరువానినిఁగా, ద్వేష్టి=ద్వేషించుచున్నాఁడు.

తా. యజ్ఞకార్యములు నెఱవేర్చుకొన్నవాఁడు తా నీయవలసిన ధనమును గోరెడి యాజ్ఞికునిఁగాని, ఏటిని దాఁటించఁగా దాఁటి వాఁడు తా నీయవలసిన దాని నడుగఁగా నాయోడవానినిఁగాని, యుద్ధములో తనకు జయముకలిగియు తనకు సహాయుఁడుగానుండిన మహాభటుఁడు వానికీయవలసినదాని నడుగఁగా వానినిఁగాని, మోసికొనిపోయి విడిచినవాఁడు ఆకూలి నడుగఁగా నెక్కిపోయిన వాఁడాకూలివానినిఁగాని, భోగముదాని నెల్లకాల మనుభవించి అది ముసలి

డైన వెనుక దానివిటకాఁడు అడిగినదానినీయక దాని నేగాని, రోగములు మానిచి వైద్యుఁ డడిగినదాని నీయక ఆరోగి ఆవైద్యునిఁగాని వెనుక వెనుక ద్వేషించు వాఁడే మహాదోషి యగువాఁడు.

సీ. క్రతువులు చేయించి కృతకృత్యుఁడై తోడ
నల ఋత్విజునితోడ నలుగువాఁడు
ప్రవహించునీటిని బ్రవహణంబున దాఁటి
దాఁటించు వానితోఁ దగులువాఁడు
యుద్ధముచేయించి యుద్ధజయుంబంది
యందించిన భటునె యలఁచువాఁడు
నెత్తినబరువును నెత్తించుకొనిపోయి
యిలుచేరి కూలినే యెగుచువాఁడు
తే. వయ సనుభవించి వేశ్యను వదలువాఁడు
లేని నెపమూని పనివాని కీచివాఁడు
నడుగ నర్థి నిరర్థుఁగ నడుపువాఁడు
వ్యాధి తీర్చియు వైద్యుని వదలువాఁడు.

కృశానుః—కృశానుఁడు.—

గీ॥ ఇతో విమానమగ్రతశ్చాలయన్నగ్రతోఽవలోక్య సోపాలం
భమ్॥ 861

వ. అని విమాన మ్మానయించుకొని తనయెదుర నిరీక్షించి యుపాలంభ సహితంబుగ.

గీ॥ సఖేఽత్రపశ్య? కవీనామేషాం శాస్త్ర విప్రతిషిద్ధాం చర్యామ్।

వ. సఖా! ఇటఁజూడు మీ కవులచర్యలు శాస్త్రప్రతిషిద్ధములై యున్నయవి.

కవివర్ణనము.

ఇ. కవులు=కవనశక్తికలవారు. వీరు గణయతిప్రాసములతో ఛందోభంగములేక పద్యాదులు రచించువారు.

వృ॥ శ్రీనాథ స్తవనానురూప కవనాం వాణీంమనోహారిణీమ్
కష్టంహా? కవయఃకదర్థకుటిల క్ష్మాపాలసాత్కుర్వతే।
దూరోపాహృతసార సైంధవపయో దేవాభిషేకోచితమ్
సంసేకే వినియుంజతే సుమతయశ్శాకాలవాలస్యకిమ్ ॥ 863

అ. కవయః=కవులు, శ్రీనాథ స్తవనానురూపకవనాం = విష్ణుస్తోత్రమునకు తగుమైనకవిత్వముకలదై, మనోహారిణీం = మనోహరమైన, వాణీం=వాక్కును, కదర్థకుటిలక్ష్మాపాలసాత్కుర్వతే=క్షుద్రులై కుటిలురైనరాజుల కధీనముచేయుచున్నారు. హాకష్టం=ఆహాకష్టము? సుమతయః= బుద్ధిమంతులు, దేవాభిషేకోచితం = శ్రీరామనాథస్వామియొక్క అభిషేకమునకు తగినదై, దూరోపాహృతసారసైంధవపయః=దూరమునుండి తేఁబడిన దేవనదీసంబంధమైననీటిని, శాకాలవాలస్య=కూరగాయలపాతియొక్క, సంసేకే=తడుపుటయందు, వినియుంజతేకిం=ఉపయోగపఱచుచున్నారా? ఏమి?

తా. ఈకవులు శ్రియఃపతిస్తోత్రములకు తగిన తమకవిత్వము నీచరాజులసొంటఁబడవేయుచున్నారు. ఇట్లుచేయుట సేతుబంధముదగ్గర రామేశ్వరమునందలి రామనాథస్వామియభిషేకమునకై ఇన్నాళ్లు మున్నాళ్లుకావడలనుండి తెచ్చిన గంగాజలమును కూరగాయలపాతులకుఁ బోయునట్లున్నది.

ఉ. శౌరి నుతింపనింపయిన సత్కవనంబు నృపాలపాశముల్
సారెకుఁదాఁకవాసనఁగ సాఁగిరి లోఁగుచు వ్యర్థు లీకవుల్
సీరహిరామనాథు నభిషేకము కోసముగాఁగనీరముల్
దూరమునుండి తెచ్చినవికెతోఁగఁగఁజేయరె? శాకసీకముల్

ఇ. రామేశ్వరము—రాముఁడు ఈశ్వరునితోడఁగూడ ప్రతిష్ఠింపఁబడినస్థలము. ఇది దక్షిణమున మధురజిల్లాలో తూర్పున సముద్రతీరమునొద్ద రామ

నాథపురమునకును, దర్భశయనమునకును మధ్యమార్గమునబోవ సముద్రమధ్యమునను౦డునది. ఈ యది శ్రీరాములు వానరులతోఁగూడి లంకాప్రవేశమునకై సముద్రమున సేతువుకట్టించిపోయి, రావణుని సంహారముచేసి మఱలవచ్చినప్పుడు ఆ సేతువువెంబడి తనకులాచార మాచరించుట తనకు ధర్మమని ఆప్రకారము ఈశ్వరుని పూజచేయుటకై యేర్పఱచిన స్థలవిశేషము అని కొందఱు శైవులు చెప్పెదరు.

కించ—మఱియు.

స్రీ॥ స్తువద్భవనివర్తకే సతిహరౌ కవిస్సూక్తిభిః
కరోతివరవర్ణినీచరితవర్ణనం గర్హితమ్ ।
అనీతి రవనీపతిర్గృహశునీతనుంమౌక్తికై
ర్విభూషయతి దేవతాముకుట భాగయోగ్యైర్యథా॥ 864

అ. యథా=ఎట్లు, అనీతిః=నీతిలేని, అవనీపతిః=రాజు, దేవతాముకుటభాగయోగ్యైః=దేవతలకిరీటభాగములకు తగినవియైన, మౌక్తికైః=ముత్యములచేత, గృహశునీతనుం=ఇంటికుక్క యొంటిని, విభూషయతి=అలంకరించుచున్నాఁడో (అట్లు) కవిః=కవియగువాఁడు, స్తువత్ భవనివర్తకే = స్తోత్రము చేయువారి యొక్క దోషములను నివారించునతఁడైన, హరౌసతి = శ్రీహరియుండఁగా; సూక్తిభిః=తనసూక్తులచేత, గర్హితం=నిందింపఁబడినదైన, వరవర్ణినీచరితవర్ణనం=మేలైన స్త్రీయొక్క నడువడివర్ణనమును, కరోతి=చేయుచున్నాఁడు.

తా. పెద్దల యాచారములేనివాఁడు దేవతలకిరీటములకు తగిన ముత్యాలు తెచ్చి కుక్కకు సింగారించినట్లు ఈకవి సకలదోషపరిహారకుఁడైన శ్రీహరిని వర్ణించుట విడిచి, సామాన్యనింద్యమైన స్త్రీ సంభోగాదిచరితము వర్ణించుచున్నాఁడు.

మ. భవహారిన్ హరివీడి వేఱినరితన్ భావింపఁగాఁ దద్భవా
ద్భవసేవర్ణనసేయుదుర్కవులు ప్రోద్యత్సూక్తులన్, వేడ్కభూ

భవులఁ గేహాళులఁ మనంబలర ముక్తాపంక్తులఁ దేవతా
నివహాశ్వాంబులమూలమూలఁ జొఱనన్వేషించిభూషించరే.

టీ. తద్భవోద్భవనే = దానిదోషములతో పుట్టువుకలదానినే, అన్వేషించి= వెదకి.

విశ్వావసుః — విశ్వావసువు.

గ॥ ఆంతరధ్వాంతహారయః కవయస్త్వయా నాధిక్షేప్యాః ॥ 865

వ. ఆంతరధ్వాంతహారులు కవులు నీచే ధిక్కరింపఁదగినవారు కారు.

వృ॥ కామం వాచః కతిచిదఫలాస్సంతు లోకే కవీనామ్
సంత్వేవాన్యా మధురిపుకథాసంస్తవాః కామదోగ్ధ్ర్యః ।
విత్తం కామం భవతు విఫలం దత్త మశ్రోత్రియేభ్యః
పాత్రే దత్తై ర్భవతిహి ధనై ర్ధన్యతా భూరిదాతుః ॥ 866

అ. కవీనాం = కవులయొక్క, కతిచిత్ = కొన్ని, వాచః = వాక్కులు, లోకే=లోకములో, కామం=బహుగా, అఫలాః = నిష్ఫలములుగా, సంతు= అగునుగాక? అన్యాః=మఱికొన్ని, మధురిపుకథాసంస్తవాః=శ్రీహరికథలను స్తోత్రము చేయునవియై, కామదోగ్ధ్ర్యః=కోరికలనుపిండునవి, సంత్వేవ=అగునేగాక? అశ్రోత్రియేభ్యః=అవైదికులకు, దత్తం=ఈయఁబడిన, విత్తం=ధనము, భూరిదాతుః=మహాదాతకు, కామం=బహుగా, విఫలం = నిష్ఫలము, భవతు=అగునుగాక? పాత్రే=యోగ్యవిషయమున; దత్తైః = ఈయఁబడిన, ధనైః=ద్రవ్యములచేత, భూరిదాతుః=ఆమహాదాతకు, ధన్యతా=కృతార్థము భవతిహి=అగుచున్నదికదా?

తా. కవులవాక్కులు కొన్నినిష్ఫలములై కొన్ని భగవద్విషయములై తమకోరికలు నిచ్చును; ఎంతదాతయైనను పాత్రదానముచేయని ధనము వ్యర్థమై, సత్పాత్రదానముచేసిన ధనము ఎవనికిఁగాని తనకు ధన్యతనిచ్చునుకదా?

మ. కవివాక్యంబులు కన్నయన్నులపయిం గల్పించి వ్యర్థంబులై
నవియుఁ గొందుగనుండుఁగాని, హరిపై కీర్తించి కల్పించిన

ట్టివిశేషైననుసార్థముల్వినమెయిశ్వ్వైన్నన్నఁ బ్రతాన్యమా
దృశదాన్యత్వములోక్కపాత్రమునయందెందుం జెంద వేధన్యతన్

వృ॥ కల్యాణం భగవత్కథాగ్రథనతః కావ్యం విధాతుః కవేః
తస్యైవాంగతయా క్వచిద్రచయతి శృంగారవీరాదికమ్
కో దోషో భవితా యదత్ర కవితాశీలైః సమాశ్రీయతే
పంథా వ్యాసవసుంధరాశ్రుతిభవ గ్రంథాదిషు ప్రేక్షితః॥

అ. భగవత్కథాగ్రథనతః=భగవద్విషయికకథలను జెప్పుటచేత, కల్యాణం=శుభకరమైన, కావ్యం=కావ్యమును, విధాతుః = చేయునట్టియితఁడును, తస్యైవ=ఆకావ్యమునకే, అంగతయా=అంగమగుటచేత, క్వచిత్=ఒకానొకచోట, శృంగారవీరాదికం=శృంగారవీరాది నవరసములను, రచయతః=రచించునట్టి యతఁడునైన, కవేః=కవికి, కో దోషః=ఏమిదోషము, భవితా=కలుగఁగలదు? యత్=ఎందువలన, అత్ర=ఇక్కడ, కవితాశీలైః=కవనమే స్వభావముగాఁగలవారిచేత, వ్యాసవసుంధరాశ్రుతిభవగ్రంథాదిషు = వ్యాసులయొక్కయు-వల్మీకసంభవుఁడైన వాల్మీకియొక్కయు - గ్రంథాదులందు, ప్రేక్షితః=చూడఁబడినదో? తత్=అందువలన, పంథాః=ఆమార్గము, సమాశ్రీయతే=అంగీకరింపఁబడుచున్నది.

తా. భగవత్కథల కావ్యములలో అంగమైయుండుటవలన శృంగారాదిరసములను రచియించుటవలన దోషమేమి? వ్యాసవాల్మీకాదులుకూడ భారతరామాయణాదులందును అట్టిరసవర్ణనము అంగీకరింపఁబడుచున్నదా లేదా?

మ. మంగళకారి కావ్యము సొమంచితభక్తిరసంబు కూర్చి కా
వ్యాంగమునోట నన్యరసకీమారసి కూర్తురు కావ్యకర్తలీ
యంగున, వ్యాసముఖ్యకవుశీలాద్యులు సైతమునాత్మ కార్యముల్
రంగలరంగఁ గూర్చి రసశీరానులు కుప్పిరి చూడవేమకై

ఇ. వ్యాసమహర్షి. 709 శ్లోకమున చెప్పఁబడియున్నది.

ఇ. వాల్మీకి=వసుంధరాప్రసూతి- భవుఁడు = భూమిచెవిని - వల్మీకమున-పుట్టి వర్షముగురిసి వెలివడివచ్చినట్టియతఁడు, ఇతఁడు పుట్టలో తపస్సు చేయుచుండఁగా, బ్రహ్మాజ్ఞచేత నారదమహర్షి వచ్చి ఆ పుట్టపైనుండి రామనామోపదేశము చేసినందున అదిమొదలుకొని ఆ రామనామజపముచేత నే రామావతారమునకు మునుపే మహావిష్ణ్వనుగ్రహముచేత భవిష్యత్కథను ఛందోబద్ధముగా రామాయణరూపమున మొట్టమొదట కవనమును సృష్టిచేసిన యతఁడు.

కృశానుః—కృశానుఁడు.

శ్లో॥ నర స్తుతివిధాతారో న వస్తుత ఇమేబుధైః ।
శ్లాఘనీయాఇతి కవీన్ శాస్త్రాధ్వన్యో వినిందతి ॥ 868

అ. నర స్తుతివిధాతారః = నరులస్తోత్రముచేయువారైన, ఇమే=ఈకవులు వస్తుతః=వాస్తవముగ, బుధైః=జ్ఞానులచేత, శ్లాఘనీయాః=శ్లాఘింపఁదగినవారు, న=కారు. ఇతి=అని, కవీన్=కవులను, శాస్త్రాధ్వన్యః=శాస్త్రమార్గప్రవర్తకుఁడు, వినిందతి=నిందించుచున్నాఁడు.

తా. నర స్తుతిచేయు కవులను జ్ఞానులుశ్లాఘించరు. అని శాస్త్రమార్గానుసారియైన యతఁడాకవులను నిందించుచుండును.

క. నరనుతి సేసెడివానిని
నరమతి క్షితి శ్లాఘసేయ రే వాంఛింపఁ డునాఁ
వరకవి యయినన్ శాస్త్రా
ధ్వరతుండయి శ్లాఘసేయు రే వాఁడేని వానిన్.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ ధన చపల సకలపురుష సాధారణ మిదందూషణ మవివేకిభిః
కవిష్వేవ కేవల మాధీయతే. 869

వ. ధనచాపల్యము గల పురుషసాకల్యమునకు సాధారణమైన

యీదూషణము కేవలము నవివేకులు కవులయందె కల్పించెదరు.

యతః—ఏలంటే.

వృ॥ పద్యైర్హృద్యతమైః స్తువంతి కవయః ప్రాయేణ పృథ్వీపతీన్
అన్యేతాన్ స్తువతే వచోభి రచమత్కారై రసారై రపి
పద్యారంభణశక్త్యశక్తి నిహితో భేదః కవీనాం భవ
త్యన్యేషాంచ పరం నరస్తుతికృతో దోషస్తు సార్వత్రికః॥870

అ. హృద్యతమైః=అతిమనోహరములైన, పద్యైః=పద్యములతో, కవయః=కవులు, పృథ్వీపతీన్=రాజులను, ప్రాయేణ=బహుగా, స్తువంతి = స్తుతించుచున్నారు; అన్యేఽపి=ఇతరులును, అచమత్కారైః=చమత్కారికానివై, అసారైః=నిస్సారములైన, వచోభిః=వాక్కులచేత, తాన్=ఆరాజులను, స్తువతే=స్తుతించుచున్నారు; పద్యారంభణశక్త్యశక్తివిహితః= పద్యములారంభించుటయందలి సామర్థ్యాసామర్థ్యములందు ఏర్పఱుపఁబడిన, భేదః=భేదము, కవీనాం=కవులకు, భవతి=అవుచున్నది; అన్యేషాంచ=ఇతరులకును, పరం=మిక్కిలి, నరస్తుతికృతః=నరస్తుతివలన చేయఁబడిన, దోషస్తు=దోషమైతేనో, సార్వత్రికః=సర్వత్రసాధారణమైనది.

తా. సత్కవులు చమత్కారిపద్యములతోఁగాని, అసత్కవులు అచమత్కారిపద్యములతోఁగాని నరస్తుతి చేయుచుందురుగాని; కవనమందు సామర్థ్యాసామర్థ్యము లాకవులయందే యుండినను; ఇతరులయందు ఆ నరస్తుతి దోషమొక్కటియే సర్వసాధారణమైయుండునది.

తే. కవులు రాజుల రాజిలఁ గడు నుతింత్రు
పరులు వారలఁ గాఱులఁ బహు నుతింత్రు
పద్యకృతి శక్తిని నశక్తి నుద్యమించు
భిదను గుణదోషములయందుఁ బెద్దలెవరు ?

గ॥ తృణమాలోక్యసాదరమ్ ॥

న. గుణమాలోకించి సమాదరసహితంబుగ.

వృ॥ ప్రాచేతస వ్యాస పరాశరాద్యాః
ప్రాంచః కవీంద్రా జగదంచితాస్తే
గోష్ఠీ నవీనాపి మహాకవీనామ్
పూజ్యా గుణజ్ఞైర్భువనోపకర్త్రీ ॥ 871

అ. ప్రాచేతస-వ్యాస-పరాశర - ఆద్యాః=వాల్మీకి-వ్యాసులు - పరాశరులు - మొదలైన, తే=ఆ, ప్రాంచః=ప్రాచీనులైన, కవీంద్రాః = కవీశ్వరులు, జగత్ - అంచితాః=లోకుల చేత - పూజింపఁబడినవాఁడు. మహాకవీనాం=మహాకవులయొక్క, గోష్ఠీ=సభ, నవీనా+అపి=క్రొత్తదైనను; భువన - ఉపకర్త్రీ=లోకమునకు - ఉపకారిణియై, గుణజ్ఞైః=గుణజ్ఞులచేత, పూజ్యా=పూజింపఁదగినది.

తా. వాల్మీకి వ్యాస పరాశరాది మహర్షులు పూర్వులు లోకపూజ్యులైన కవీశ్వరులు. ఆధునిక కవులును లోకపూజ్యులే యైనవారు.

తే. వ్యాసవాల్మీకులాద్యులౌ ప్రాక్కవీంద్రు
లెల్లఁబూజ్యులె మఱి యిట్టు లితరకవులు
సుగుణసంగ్రాహ్యులకు గ్రాహ్యులగుచునుండ్రు
భువనమున కుపకారులుఁ బూజ్యులగుట

ఇ. వ్యాసవాల్మీకులు 82 వ పుటలో.

ఇ. పరాశరమహర్షి=వసిష్ఠమహర్షి మనుమఁడు, శక్తిమహర్షి కొమారుఁడు, వ్యాసమహర్షి తండ్రి, శుకమహర్షి తాత; ఇతఁడు యమునానదిదాఁటుటకై పడవలో పోవునపుడు ఆ దాశరాజకూఁతురైన సత్యవతికి యోజన గంధిత్వము నిచ్చి చీఁకటికల్పించి సద్యోగర్భమున ఆమెవలననే తనకు వ్యాసమహర్షి పుత్రుఁడయ్యెను.

ఇ. ప్రాచేతసుఁడు=వాల్మీకి - ప్రచేతస్సనెడి వరుణదేవునివలన వర్షింపఁబడి పుట్టలోనుండి లేచివచ్చినమహర్షి.

తథాహి—అటు లేకదా ?

వృ॥ మాఘశ్చోరో మయూరో మురరిపు రపరో భారవిస్సారవిద్యః
శ్రీహర్షః కాళిదాసః కవి రథ భవభూత్యాహ్వయో భోజరాజః
శ్రీదండీ డిండిమాఖ్య శ్శ్రుతిముకుటగురు ర్భల్లటో భట్టబాణః
ఖ్యాతాశ్చాన్యే సుబంధ్వాదయ ఇహ కృతిభిర్విశ్వమాహ్లాదయంతి॥

తం. మాఘుఁడు, బిల్హణుఁడు, మయూరుఁడు, మఱొకఁడు మురారి, సారవిద్యావంతుండైన భారవి, శ్రీహర్షుఁడు, కాళిదాసకవి, వెనుక, భవభూతి అను పేరుగలవాఁడును, భోజరాజును, దండియు, డిండిముఁడను పేరుగలవాఁడును, వేదాంతగురువును, భల్లటుఁడును, భట్టబాణుఁడును, ఇతరులైన సుబంధ్వాదులును ప్రసిద్ధులై ఇక్కడ కావ్యములచేత ప్రపంచమును సంతోషపఱచుచున్న సంస్కృతకవులు.

ఇ. మాఘకవి-శిశుపాలవధకావ్యకర్త, పదలాలిత్యార్థ గౌరవములతోడి వనకర్త.

చోరకవి=బిల్హణుఁడు- చోరపంచాశికా కావ్యకర్త, యామినీపూర్ణతిలక విద్యాగురువు.

మయూరకవి=తానంధుఁడై యుండి సూర్యునిమీఁద శతకముచెప్పి కన్నులుఁబడసిన యతఁడు.

మురారికవి=అనర్ఘ్యరాఘవీయ నాటకకర్త.

భారవికవి=కిరాతార్జునీయ కావ్యకర్త.

శ్రీహర్షకవి=నైషధగ్రంథములు రచియించినతఁడు.

కాళిదాసకవి = రఘువంశాదికావ్యములను, శాకుంతలాదినాటకములను రచియించినకవి.

భవభూతికవి=మాలతీ మాధవీయనాటకకర్త.

భోజరాజకవి=ఇతఁడు ధారాపురమున రాజుగానుండి సరస్వతీ కంఠాభరణము రచించి, కాళిదాసాదికవులను తనసభలో శ్లాఘించుకొనుచు నున్నతఁడు,

దండికవి=కావ్యాదర్శమునకును దశకుమార చరిత్రమునకునుకర్త.

వేదాంతాచార్యకవి=రంగనాథ పాదుకాసహస్ర, హయగ్రీవ స్తోత్రాది గ్రంథకర్త.

భట్టబాణకవి=కాదంబరీవచన కావ్యకర్త.

సుబంధుకవి=వాసవదత్త అను వచనకావ్యమునకుకర్త.

సీ. చెలఁగె మాఘుఁడనంగ శిశుపాలవధచెప్పి
 చౌరపంచాశిక చోరుఁడనఁగ
సూర్యశతకంబు నంధమయూరుండ
 నర్ఘరాఘవమ్ము మురారియనఁగ
రహిం భారవియనంగ రాతార్జునీయమ్ము
 శ్రీహర్షుఁడనఁగఁ దనైషధమ్ము
మాకాళిదాసుండు నారఘువంశాది
 భవభూతిమాలతీ మాధవమును
ప్రభు భోజరాజు సరస్వతీ కంఠాభ
 రణము కావ్యాదర్శమును నెదండి
వేదాంతమార్గమ్ము వేదాంత దేశికు
 లట్టి కాదంబరిన్ భట్టబాణుఁ
తే. డల్ల వాసవదత్తాదు లెల్లకృతులు
నల సుబంధ్వాదులనఁ గవు లతిసమర్థు
లొనర నొనరించి లోకులం దనరఁజేసి
రిందు నిందనుకన్ సుకీర్తిందు లగుచు.

పరంతు—మఱియు.

వృ॥ సంపన్నిర్మదభావయో రసఘయోస్సాహిత్య పాండిత్యయోః
 సామర్థ్యాన్య జనోపకారకతయోస్సామ్రాజ్యదాక్షిణ్యయోః

ఔదార్యప్రియవాదయోశ్చకథయం త్యాచార్యవిజ్ఞానయోః
సామానాధికరణ్యమేవవిబుధో త్తంసప్రశంసాస్పదమ్ ॥ 873

అ. అనఘయోః=నిర్దోషములైన, సంపత్ నిర్మదభావయోః=సంపదకును అహంకారరాహిత్యమునకును, సాహిత్యపాండిత్యయోః=భాషాజ్ఞానమునకును విద్వత్త్వమునకును, సామర్థ్యాన్యజనోపకారకతయోః=సమర్థతకును ఇతరుల కుపకారము చేయుటకును, సామ్రాజ్యదాక్షిణ్యయోః=చక్రవర్తిత్వమునకును దాక్షిణ్యమునకును, ఔదార్యప్రియవాదయోః = దాతృత్వమునకును ప్రియముగా వచించుటకును, ఆచార్యవిజ్ఞానయోశ్చ = ఆచార్యులకును విశేషజ్ఞానులకును, విబుధోత్తంసప్రశంసాస్పదం = పండితశ్రేష్ఠుల పొగడికలకు ఆధారమైన, సామాన్యాధికరణ్యమేవ=సమానస్థానమగుట నే, కథయంతి=చెప్పుచున్నారు.

తా. సంపదతో గర్వములేకుండుటయును, భాషాజ్ఞానముతో పాండిత్యమును, అన్నిట సమర్థత్వముతో అన్యుల కుపకారము చేయుటయును, తనకున్న చక్రవర్తిత్వముతో పరులయందు దాక్షిణ్యమును, తనకున్న దాతృత్వముతో పరులయందు ప్రియముపలుకుటయును, తనకున్న ఆచార్యత్వముతో తనకు విశేషజ్ఞానమును సమానగుణములు అని చెప్పుచుందురు.

సీ. మదమిచ్చుసిరిని నిగర్వతతో సాహిత్య
మాత్రముఁ బాండిత్య । మహిమతోడ
సామర్థ్యమును నన్యజనతోపకృతితోడఁ
బ్రభుతనుదాక్షిణ్య । పరతతోడ
నౌదార్యమునుబ్రియ । వాదముతోడను
నాచార్యతను జ్ఞాతృ । తాస్థతోడఁ
గవనధోరణిని లా । క్షణికతతోడను
వినతి మహోన్నతి । విధముతోడఁ

తే. జేర్చిసహవాససంస్థితి । కూర్చివానిఁ
దనరఁజేసెడిచాతురి । యనఘులైన

యలఘులకుఁగాక తమయందె । యుండగలఁగఁ
జేసికొనవేరికయిన నీ । వాసికలదె ?

ఇదంచావధేయం—ఇదియుఁ దెలియునదియ.

వృ॥ ప్రణతచరణరేణు విష్ణుచిత్తౌ
శఠమథన సరసౌ మునిస్సభూతః ।
మధురకవి రితో౽పరేచ ధన్యాః
కతి నపునంతి జగంతి సూక్తిపూరైః ॥ 874

అ. ప్రణతచరణరేణువిష్ణుచిత్తౌ=భక్తాంఘ్రిరేణులును విష్ణుచిత్తులును, శఠమథనసరసౌ=శఠగోపులును సరోయోగులును, సః=ఆ, భూతఃమునిః=భూతయోగులును, మధురకవిః=మధురకవులును, ఇతః=వీరికంటె, అపరేచ=ఇతరులును, ధన్యాః=కృతార్థులు, కతి=కొందఱు, జగంతి=లోకములను, సూక్తిపూరైః=శ్రీసూక్తిసమూహములచేత, నపునంతి=పావనపఱచరా?

తా. తొండరడిప్పొడియాళ్వార్లును, పెరియాళ్వార్లును, నమ్మాళ్వార్లును, పొయ్గైయాళ్వార్లును, పూదత్తాళ్వార్లును, మధురకవియాళ్వార్లును, మఱి యితరులైన యాళ్వార్లును తమ శ్రీసూక్తులచేత ఈలోకమును పావనపఱచుచున్నారుకదా ?

సీ. ప్రాబోధికీసూక్తి । పాళికారంగేశు
పయి రచించినభక్తి । పదరజుండు
సుప్రకాశకముల । సువచస్సుల నవిద్య
తమ మడంచినకలి । ధ్వంసకుండు
గురుముఖాధ్యయనమే । యరయ కశేషము
ల్వేదముల్వల్కిన । విష్ణుచిత్తుఁ
డకలంకకవి గాయ । కావళీసార్వభౌ
ముఁడుమునివాహన । స్ఫుటయశుండు

బ్రహ్మసంహిత జగ § త్ప్రచురము చేయ స
హస్రశాఖగఁ జేసి § సలశఠారి
యాశఠారాతివా § గ్వ్యాసము మాధుర్య
కావ్యముఁ జేసిన § కవివరుండు
నలరంగ ననుదిన § మలరంగ యాత్రిలఁ
బురినేలు కులశేఖర విభుండు
నామహీసార పురాధీశుఁ డౌ భక్తి
సారాహ్వయుఁడు సర్వ § సూరినుతుఁడు
కాంచీపురంబునఁ § గాంచనాంబుజమున
జనియించినట్టి కా § సారయోగి
మల్లాపురంబున § మాధవీ సుమమున
భూతాఖ్యఁ దోఁచిన § బుధనుతుండు
మాయూరపురమున § మహిత కైరవమున
మహదాఖ్యఁ దోఁచిన § మహిమశాలి
ఆముక్తమాల్యద § యై తిరుప్పావును
తిరుమొళ్లి తీర్చిన § స్థిరయశస్క
శ్రీభాష్యము మొదలు § శోభితగ్రంథము
లానతిచ్చి నల రామానుజ ముని
మహితత్రయీకంఠ § మంగళసూత్రమా
సూక్తుల వెలయు శ్రీవత్సచిహ్నుఁ
డమలమేధావి మహిమల § నవని మీఱి
మాఱులేక యనేకులు § మానితాత్మ
లతుల కవితాధురంధర § కృతులఁ గృతులు
భువనములఁ బావనము సేయు § స్ఫురణనుంద్రు.

ఇ. శఠమథనులు=శఠారి-వీరు పాండ్యదేశమున తామ్రపర్ణీతీరమున కురుకాపురియందు విష్వక్సేనాంశమున కారిమార్లవలన ఉదయనంగయార్కు అవతరించి, తింత్రిణీమూలమున నివసించి, విష్వక్సేనులే ఆచార్యులై, భగవద్విషయమున తిరువాయిమొழி మొదలైన ద్రావిడప్రబంధములను పాడి; వడతిరుమలె, తెన్ తిరుమలె మొదలైన దివ్యదేశములను మంగళాశాసనము చేసిన నమ్మాళ్వార్లు.

ఇ. మధురకవులు = శ్రీశఠగోపులశిష్యులు— వీరు పాండ్యదేశ తామ్రపర్ణీతీరమున తిరుక్కోళూరున పరిషద్గణాంశమున అవతరించి, తమ యాచార్యులైన నమ్మాళ్వార్ల విషయమై కణ్ణినుణ్ శిరుత్తాంబును పాడిన మధురకవియాళ్వార్లు.

ఇ. విష్ణుచిత్తులు=వీరు పాండ్యదేశమున శ్రీవిల్లిపుత్తూరున వైనతేయాంశమున ముకుందార్యులవలన పద్మయమ్మయారున కవతరించి, సేనమొదలియాళ్వార్లె ఆచార్యులై తిరుప్పల్లాండు పెరియాళ్వార్ తిరుమొழிనిన్ పాడి; తెన్ మధురై వడమధురై మొదలైన దివ్యదేశములను మంగళాశాసనము చేసిన పెరియాళ్వార్లు.

ఇ. భక్తాంఘ్రిరేణులు=వీరు చోళదేశమున కావేరీతీరమున మండం కుడిని వనమాలాంశమున అవతరించి, సేనమొదలియాళ్వార్లె ఆచార్యులై శ్రీరంగముననె నివసించి; తిరుప్పళ్లియెழுచ్చి, తిరుమాలైయుపాడి, నంబెరుమాళ్ సన్నిధిని మంగళాశాసనము చేసిన తొండరడిప్పొడియాళ్వార్లు.

ఇ. కులశేఖరాళ్వారు— వీరు కేరళదేశమున తిరువంజిక్కళమున కౌస్తుభాంశమున కేరరాజును అవతరించిన, సేనముదలియాళ్వారె ఆచార్యులై ముకుందమాలెయు, పెరుమాళ్ తిరుమొழிయు పాడి ; తిరుమలె, అழగర్ తిరుమలె నంబెరుమాళ్ సన్నిధి మొదలైన దివ్యదేశములు మంగళాశాసనము చేసిన కులశేఖరప్పెరుమాళ్.

ఇ. మునివాహనులు—వీరు చోళదేశమున కావేరీతీరమున వరయూరిలో శ్రీవత్సాంశమున వరిపైరున అయోనిజులై అవతరించి, సేనముదలియార్లె ఆచా

ర్యులై, అమలనాధప్పిరాన్ పాడి, తిరువరంగం, తిరుమలైయును మంగళాశాసనముచేసిన తిరుప్పాణియాళ్వార్.

ఇ. కలిధ్వంసకులు—వీరు చోళదేశమున కావేరీ సాగర సంగమమున తిరుక్కుఱైయలూరున శార్ఙ్గాంశమున అవతరించి, సేనమొదలియాళ్వార్లె ఆచార్యులై నిత్య తదీయారాధనపరులై, తిరుక్కురుందాండకం తిరునెడుందాండకం మొదలైనవి పాడి, తంజమామణి, వంజుళాంజోలై మొదలైన దివ్యదేశములు మంగళాశాసనములు చేసిన తిరుమంగైయాళ్వార్లు.

ఇ. సరోయోగి—వీరు తొండమండలముతోడి కాంచీపురమున పొత్తామరైపొయిగలో పాంచజన్యాంశమున అవతరించి, వైయంగోళి అను మొదటి తిరువందాది పాడి కోవెలె, పెరుమాళ్ కోవెలె,తిరుమల, తిరుక్కోవలూర్దివ్యదేశములు మంగళాశాసనముచేసిన పొయ్గైయాళ్వార్లు.

ఇ. భూతయోగి—వీరు తొండమండలముతోడి సముద్రతీరమున మల్లాపురమనెడి తిరుక్కడలెయందు కౌమోదక్యంశమున అవతరించి, అంబేదకళి అను రెండవతిరునందాదిపాడి, కోవిల్, తిరుమలై, తిరుక్కడల్మల్లై, తిరుకోవలూర్దివ్యదేశములు మంగళాశాసనము చేసిన భూతత్తాళ్వార్లు.

ఇ. మహదాహ్వయులు—వీరు మయూరపురమున= మైలాపురమున మణికైరవకూపమందు రక్తోత్పలమున నందకాంశమున అవతరించి, తిరుక్కండేన్ అను మూనాంతిరువందాది పాడి, కోయిల్, తిరుమలై, తిరువల్లిక్కేణి, తిరుకోవలూర్దివ్యదేశములు మంగళాశానము చేసిన పేయాళ్వార్లు.

ఇ. భక్తిసారులు—వీరు పూవిరుందవల్లికి=పూనమల్లికి పశ్చిమమున తిరుమళిశిలో సుదర్శనాంశమున కనకాంగి భార్గవఋషులకు పుత్రులై అవతరించి, నాలాం= నాన్ముకన్ తిరువందాది, తిరుచ్ఛందవిరుత్తముపాడి, పంచశక్తిమయవిగ్రహులై=కోయిల్, తిరుమలై, తిరువల్లిక్కేణి, తిరుకొండందె, తిరుప్పేర్, అంబిల్, కపిస్థలం, తిరువూరకం, తిరుప్పాడకం, తిరువెంకాడు దివ్యదేశములు మంగళాశాసనము చేసిన తిరుమళిశియాళ్వార్లు.

ఆండాళు=గోదానాయకి. ఈమె శ్రీవిల్లిపుత్తూరిలో పెరియాళ్వారి తిర

నందవనమున తిరుత్తుళాయిక్రింద భూదేవ్యంశమున అవతరించి, పెరియాళ్వారి యొద్ద పెరిగి, తిరుప్పావు, నాచ్చియార్ తిరుమొళిపాడి; తిరువాయ్‌ప్పాడి, తిరుప్పార్కడల్ మొదలైనదివ్యదేశములు మంగళాశాసనముచేసిన చూడిక్కొడుత్తనాచ్చియార్.

ఇ. రామానుజమునులు— వీరు తుండీరమండలమున శ్రీపెరుంబూదూరున ఆసూరివంశమున ఆదిశేషాంశమున కాంతిమతీ కేశవదీక్షితుల పుత్రులై శ్రీభాష్య,గీతాభాష్య, వేదాంతసార, వేదాంతదీప, వేందాతసంగ్రహ; గద్యత్రయాద్యనేక గ్రంథములు సాయించి; కోవెల, పెరుమాళ్ కోవెల, తిరుమలై, తిరునారాయణపురం, గరుడాచల సింహాచల శ్రీకూర్మ పురుషోత్తమ బదరికాశ్రమ నైమిశారణ్య సాలగ్రామాది దివ్యదేశములు మంగళాశాసనముచేసిన ఇలైయాళ్వార్లు.

ఇ. శ్రీవత్సచిహ్నులు—వీరు తొండమండలమున కూరముఅనెడి అగ్రహారమున అనంతులవలన పెరుందేవీనాయకికి శ్రీరామాంశమున పుత్రులై అవతరించి; వరదరాజ స్తవ, సుందరబాహు స్తవ, అతిమానుష స్తవ, శ్రీవైకుంఠ స్తవ, శ్రీస్తవములు అనుపంచ స్తవములును, యమకరత్నాకర గద్యత్రయవ్యాఖ్యానాదులును, వేదవిద్యాకంఠమునకు మంగళసూత్రమునలెచేసి, సదా శ్రీమద్రామానుజమునుల తిరువడిగళే సగోత్రముగ ఆత్మోజ్జీవనముగ ఆశ్రయించి సదాధారకపోషక భోగ్యభాగ్యముగ ఆనందించుకొనుచున్న కూరత్తాళ్వార్లు.

తార్కికవర్ణనము.

ఇ. తార్కికులు=తర్కశాస్త్రవేత్తలు, తర్కము- ప్రత్యక్షానుమానోపమానశబ్దములనెడి ప్రమాణములును, ద్రవ్య గుణ కర్మ సామాన్య విశేష సమవాయాభావము లనెడి పదార్థములుగ్ జెప్పునది.

కృశానుః—కృశానువు.

గ॥ పురతో విమానం ప్రస్థాప్య పార్శ్వతో దృష్ట్వా ॥ 875

వ. పురస్థలంబున విమానముపఱపి పార్శ్వంబు వరికించి.

గ॥ పశ్యైతే పతితా నాగ్రహిణః పురుషార్థ యపతే వ్యర్థమేవ న్యాయగ్రంథ సంతత చింతనేన విశ్రామ్యంతి ॥ 876

వ. పరికింపుము? వీరలాగ్రహులై వ్యర్థముగనె యర్థశాస్త్రమును సంతతముం జింతనముం జేయుచు బడలిక పడుచున్నవారు.

తథాహి — అశ్లోకద?

వృ॥ కర్మబ్రహ్మవిచారణాం విజహతో భోగాపవర్గప్రదామ్
ఘోషం కంచన కంఠశోషఫలకం కుర్వంత్యమీ తార్కికాః
ప్రత్యక్షం నపునాతి నాపహరతే పాపాని పీలుచ్ఛటా
వ్యాప్తిర్నావతి నైవపాత్యనుమితిర్నో పక్షతా రక్షతి ॥

అ. అమీ తార్కికాః = ఈ తార్కికులు, భోగాపవర్గప్రదాం = భోగమునకై స్వర్గమునిచ్చునట్టి, కర్మబ్రహ్మవిచారణాం = కర్మవిచారణమైన మీమాంసాశాస్త్రమును బ్రహ్మవిచారణమైన వేదాంతశాస్త్రమును, విజహతః = విడుచుచుండువారై, కంచన = కొంచెమె, కంఠశోషఫలకం = కంఠశోషమే ఫలముగాఁగల, ఘోషం = ధ్వనిని, కుర్వంతి = చేయుచున్నారు. ప్రత్యక్షం = ప్రత్యక్షప్రమాణము, నపునాతి = రక్షించదు; పీలుచ్ఛటా = పరమాణురాశి, పాపాని = పాపములను, నాపహరతే = అపహరించదు; వ్యాప్తిః = వ్యాప్తిప్రమాణము, న అవతి = రక్షింపదు; అనుమితిః = అనుమానప్రమాణము, నైవపాతి = రక్షింపనే రక్షింపదు; పక్షతా = పక్షతయును, నోరక్షతి = రక్షింపదు.

తా. ఈ తార్కికులు కర్మనువిచారణచేయు భోగమునిచ్చు మీమాంసనుఁ, బ్రహ్మను విచారణచేయు ముక్తినిచ్చు వేదాంతమునుఁ విడిచి, ఘోషించి ఘోషించి కంఠశోష చేసికొనుచుందురు; ఆతర్కభేదములలోని ప్రత్యక్షపరమాణువ్యాప్త్యనుమితిపక్షతాదిప్రమాణములు వీరి నేమికాపాడఁబోవుచున్నవి?

తే. ఎచ్చుభోగము నపవర్గ కి మిచ్చునట్టి
దేని మీమాంస వేదాంత కి మెదల వదలి

తార్కికులు విరు ఘోషించెదరు మఱింత
వ్యాప్తి ప్రత్యక్ష పక్షతాద్యములు విడక.

కించ—మఱియు.

వృ॥ హేతుః కించ విశిష్ట ధీ రనుమితౌ నజ్ఞానయుగ్మం మరుత్
వాచో నేతిచ మోహవాద ముఖరా నైయాయికా శ్చేద్బుధాః
మేషస్యాండమియత్ఫలం బలిభుజో దంతాః కియంత స్తథే
త్యేవం సంతత చింతనై శ్శ్రమజుషో నస్యుః కథం పండితాః॥

అ. కించ=మఱియు, అనుమితౌ=అనుమానమందు, విశిష్టధీః=విశేషించిన దానియందలి తలంపు, హేతుః=కారణము; జ్ఞానయుగ్మం = ఇదియని తెలిసికొనుటైన అదియని తెలిసికొనుటైన అనురెండును, నహేతుః=హేతువుకాదు; మరుత్ చ=గాలియును, నత్వాచః = చర్మసంబంధియైనదికాదు; ఇతి=అని, మోహవాదముఖరాః=అజ్ఞానముతో వాదించుటయందు నోరు వాగుచున్న, నైయాయికాః=తార్కికులు, బుధాశ్చేత్=పండితులైనయెడల; మేషస్య = మేఁకయొక్క, అండం=విత్తు, ఇయత్ఫలం=ఇన్నిపలాలుకలది; తథా=అట్లు, బలిభుజః = కాకియొక్క, దంతాః = పండ్లు, కియంతః=ఎన్ని; ఇతి ఏవం=అని ఇట్లు, సంతత చింతనైః = ఎప్పుడును చింతించుటచేత, శ్రమజుషః = శ్రమపడువారు, కథం=ఎట్లు, పండితాః=పండితులు, నస్యుః=కారు.

తా. కొండనుగని నిప్పున్నదని యనుమానపడునపుడు అందు పొగను హేతు వనవచ్చునుగాని; లేనిపొగనుగాని నిప్పునుగాని హేతువనరాదు. గాలి మన యొంటిలోఁ దగిలినపుడు తెలిసికొందురుగాని; ఆగాలికి మనచర్మము హేతువు కాకున్నను; హేతువుగా నెంచుకొను మోసగుణముతో నోరువాఁగించి వాదించెడి యీ తార్కికులు జ్ఞానవంతులే యగుదురు ? మేకలయండాలిన్నిపలాలు, కాకులపండ్లిన్ని, అని యెంచుకొనుటయందలి శ్రమకలవారే యగుదురనుట.

సీ. పర్వతం బిది వహ్ని కి పర్వినదా? యను
నమమితియందు కి ధూమాదిబుద్ధి

హేతువుగాని; వహ్ని వ్యాప్య ధూమము
ధూమవద్వహ్ని యర్క దోయికాదు
గంధవాహంబు త్వగ్గ్రాహ్యంబు గాదను
మోదంబుతో వాగ ముఖరులైన
నైయాయికుల్వీరె నైజపండితులైన
ధారుణింబండితు ల్గారె నుండి ?

తే. మేషముల యండముల పలాశలీపదంశ
మైనఁ గొఱలేక యిన్ని యే యనుచునుఱియుఁ
గాకిపండ్లను నిన్ని యే కలుగుననుచు
సంతతంబును జింతించు శ్రమగలారు.

గ॥ విశిష్య చైతస్య శుష్కతార్కికస్యరీతి ర్వివేకినా ముపహాసా
స్పదమ్ ॥ 879

వ. విశేషించి వీరి శుష్కతార్కికరీతి వివేకుల యుపహాసమున
కాస్పదమై యున్నయవి.

శ్రుణు తావత్ — వినుము ?

వృ॥ నజిఘ్రుత్యామ్నాయం స్పృశతి న తదంగాన్యపి సకృత్
పురాణం నాధీతే నగణయతి కించ స్మృతిగణమ్
వదన్ శుష్కం తర్కం పరపరిభవార్థోక్తిభిరసా
వయత్యాయుస్సర్వం నిహిత పరలోకార్థయతనః ॥ 880

అ. నిహితపరలోకార్థయతనః=విడువఁబడిన పరలోకనిమిత్తమైన యత్నము
కల, అసౌ=ఈతార్కికుఁడు, ఆమ్నాయం=వేదమును, నజిఘ్రతి=వాసనయైనఁ
జూడఁడు; తదంగాన్యపి=ఆవేదాంగములైన, నస్పృశతి=అంటఁడు; సకృత్=
ఒకప్పుడును, పురాణం=పురాణమును, నాధీతే=చదువఁడు; స్మృతిగణం=స్మృతి
సమూహమును, కించ=కొంతయైన, నగణయతి=ఎంచఁడు; పరపరిభవార్థోక్తి

భిః=పరులను అవమానపఱచుటే ఫలముగాఁ గలమాటలచేత, శుష్కం=నిష్ఫల మైన, తర్కం=తర్కమును, వదన్=వచించుచు, ఆయుః=ఆయుస్సు, సర్వం= అంతయు, నయతి=కడపుచున్నాఁడు.

తా. ఈతార్కికుఁడు పరలోకనిమిత్తము ఏయత్నము చేయనివాఁడై వేద ముగాని, దానియంగముగాని, పురాణముగాని, స్మృతియైనఁగాని పలుకక, పరులను పరిభవించుటకై నిష్ఫలమైనతర్కము నే పలుకుచు, తన ఆయుస్సంత యు కడపుకొనుచున్నాఁడు.

సీ. ఆమ్నాయగంధంబు ♦ నగసిమూర్కొనరు త
　　　దంగవిశేషంబు ♦ నంటికొనరు
కొండొకతఱినేని ♦ కొనరుపురాణంబు
　　　నొకస్మృతింగాని ♦ లెక్కగొనరు
మీమాంసయందొక ♦ నామాంశమేనివా
　　　కొన రొకవడికేని ♦ కోరి యిట్టులు
తద్వేద వేదాంగ ♦ తత్పురాణస్మృతి
　　　మీమాంసలేమేని ♦ మీఱకున్న
తే. నిట్టుల శుష్కంబు తర్కంబె ♦ చాఁటల గతిని
బరసచేయుచుఁ బరులను ♦ బరిభవించు
నుక్తులనె యుక్తులనె నిజా♦యువును గడపు
చింతయేనియుఁ బరలోక ♦ చింతకొనరు.

ఇ. ఆమ్నాయము=వేదము - ఋగ్యజుస్సామాథర్వణములు-4.

తదంగములు=వేదాంగములు - శిక్షా, వ్యాకరణ, ఛందో, నిరుక్తి, జ్యోతి ష కల్పములు. 6.

పురాణములు=సృష్టి, ప్రతిసృష్టి, మన్వంతర, వంశ, వంశానుచరిత లక్షణ ములు. అవి-బ్రాహ్మ, పాద్మ, శైవ, వైష్ణవ, కూర్మ, మాత్స్య, లైంగ

స్కాంద, గారుడ, వామన, వారాహ, భాగవత, నారదీ, యాగ్నేయ, మార్కండేయ, భవిష్య, బ్రహ్మకైవర్త, బ్రహ్మాండములు-18.

స్మృతులు=వేదార్థప్రతిపాదక ధర్మశాస్త్రములు. అవి - మను, బృహస్పతి, దక్ష, గౌతమ, యమాంగీరస,యాజ్ఞవల్క్య, ప్రచేత, శాతాతప,పరాశర, సంవర్త, ఔశనస, శంఖ,లిఖి, తాత్రేయ, విష్ణ్వాపస్తంబ, హారీతస్మృతులు. మీమాంస=వేదార్థన్యాయశాస్త్రము - ఇది - పూర్వమీమాంస = కర్మకాండము, ఉత్తరమీమాంస=బ్రహ్మకాండము అని 2 విధములు.

అపిచ—మఱియు.

వృ॥ ప్రయత్నై రస్తోకైః పరిచిత కుతర్క ప్రకరణాః
పరంవాచోవశ్యాన్ కతిపయపదౌఘాన్ విదధతః
సభాయాం వాచాటాశ్శ్రుతికటు రటంతో ఘటపటాన్
నలజ్జంతే మందాస్స్వయ మపితు జిహ్రేతి విబుధః॥ 881

అ. అస్తోకైః=విస్తారములైన, ప్రయత్నైః=ప్రయత్నములతో, పరిచితకుతర్కప్రకరణాః=అభ్యసింపఁబడిన కుత్సితతర్కమందలి భాగములుకలవారై, కతిపయపదౌఘాన్=కొన్ని పదసమూహములను, వాచః=నోటికి, పరం = మిక్కిలి, వశ్యాన్=వశములుగా, విదధతః=చేయువారై, వాచాటాః = వదరుపోతులైన, మందాః=ఈ మూఢతార్కికులు, సభాయాం=సభలో, ఘటపటాన్=ఘటపటశబ్దములను, శ్రుతికటు=కర్ణకఠోరముగా, రటంతః=వదురువారై, స్వయం=తాముగా, నలజ్జంతే=సిగ్గుపడరు; అపితు=అయినను, విబుధః=జ్ఞానవంతుఁడు, జిహ్రేతి=సిగ్గుపడుచున్నాఁడు.

తా. బహుప్రయత్నముతో ఆ కుతర్కప్రకరణములు కొన్ని పరిచయము చేసి వానిలోని కొన్ని పదాలు తమనోట వదురుకొనుచు సభలోఁగూడ సిగ్గు పడనియీ తార్కికులు చెవికి గడుసుగా ఆ ఘటపటాదిశబ్దములనే వాఁగుచుందురుగాని, అందు జ్ఞానవంతుఁ డెవఁడైన నొకఁడు సిగ్గుపడుచుండును.

తే. కరము పఠియించి తర్క ప్రకరణములఁ బ
దంబులటు కొన్ని కంఠపాఠంబు చేసి

కర్ణకటువుగఁ బలుకుదు ఘటపటములె
లజ్జపడఁబోగు నీ, రాజ్జె లజ్జపడఁడు.

విశ్వావసుః — విశ్వావసువు.

గీ॥ వయస్య ? వివిధోపాయ విధాయకాన్ నైయాయికాన్
మావమంస్థాః ॥ 882

వ. సఖా ! సకలోపాయములకున్ సంవిధాయకులగు వీరల సన్మా
నింపు మవమానింపకు ?

శృణు తావత్ — వినుము ?

వృ॥ మోహం రుణద్ధి విమలీకురుతే చ బుద్ధిమ్
సూతే చ సంస్కృత పద వ్యవహారశక్తిమ్
శాస్త్రాంత రాభ్యసన యోగ్యతమం వ్యనక్తి
తర్కశ్రమో న తనుతే కిమిహోపకారమ్ ॥ 883

అ. తర్కశ్రమః=తర్కశాస్త్రమందలి శ్రమము, మోహం=బుద్ధిమాంద్యమును, రుణద్ధి=నివారించుచున్నది; బుద్ధించ=బుద్ధిని, విమలీకురుతే=పరిశుద్ధపఱచుచున్నది. సంస్కృతపదవ్యవహారశక్తించ= సంస్కృతపదములందు వ్యవహరించుశక్తిని, సూతే=పుట్టించుచున్నది. శాస్త్రాంతరాభ్యసనయోగ్యతమం=వేఱుశాస్త్రముల నభ్యసించుటయందు అత్యంతయోగ్యనిఁగా, వ్యనక్తి= స్పష్టపఱచుచున్నది. ఇహ=ఇక్కడ, కిం=ఏమి ? ఉపకారం=ఉపకారమును, నతనుతే=చేయదు ?

తా. తర్కశాస్త్రమును అభ్యాసముచేసెడి శ్రమము బుద్ధిమాంద్యమును మాన్చి, స్వబుద్ధిని నిర్మలపఱచి, సంస్కృతభాష వ్యవహరించు శక్తినిచ్చి, వేఱువేఱు వ్యాకరణాదిశాస్త్రములనుకూడ అభ్యసించుశక్తిని నిచ్చుచున్నది. ఇట్టి యుపకారము చేయలేదా ?

తే. బుద్ధిమాలిన్య ముడిపి వైశద్యమిడును
సంస్కృతంబున వ్యవహారశక్తి నిడును

మఱియు శాస్త్రాంతరాభ్యాస ◊ మహిమనిడును
ఇటులు తర్కపరిశ్రమ ◊ మేదియిడదు ?

తథాహి — అశ్లోకద ?

వృ॥ ప్రాయః కావ్యై ర్గమితవయసః పాణినీయాంబురాశేః
పారజ్ఞస్యా ప్యపరికలితన్యాయశాస్త్రస్య పుంసః
వాదారంభే వదితుమనసో వాక్యమేకం సభాయాం
ప్రహ్వా జిహ్వా భవతి కియతీం పశ్య? కష్టా మవస్థామ్ ॥684

అ. కావ్యైః=కావ్యములచేత, గమితవయసః = జరిగిపోయిన వయస్సుకలవాఁడును, పాణినీయాంబురాశేః = పాణినీయ వ్యాకరణమనెడు సముద్రముయొక్క, పారజ్ఞస్యాపి=గట్టెక్కినవాఁడయ్యును, సభాయాం= సభయందు, వాదారంభే=వాదమునకు ఆరంభించుటయుండె, ఏకంవాక్యం=ఒకమాటను, వదితుమనసః=చెప్పుటకు మనస్సుకలవాఁడును, అపరికలితన్యాయశాస్త్రస్య=చక్కఁగాఅభ్యసింపఁబడని తర్కశాస్త్రముకలవాఁడునైన, పుంసః=పురుషునికి, జిహ్వా=నాలుక, ప్రాయః=బహుగా, ప్రహ్వా = అణఁగినది, భవతి=అగుచున్నది. కియతీం= ఎంతమాత్రమైనో? కష్టాం=కష్టమైన, అవస్థాం=స్థితిని, పశ్య= చూడుమా ?

తా. కావ్యములు చదివి, పాణినీయవ్యాకరణమును కడవఱకుచదివియు, తర్కశాస్త్రమును చక్కఁగాచదువక సభలోవాదించుటకు నోరు తగ్గిపోఁగా తార్కికుని యవస్థయెట్టిదియో ? చూడు ?

తే. కావ్యములచేతఁ బ్రాయంబు ◊ కడచిన్మైనఁ
బాణినీయాబ్ధిపారంబు ◊ పడసినైన
ననధిగతతర్కు నైనైన ◊ నడుగునపుడు
జిహ్వ ప్రహ్వయౌ దురవస్థ ◊ చెప్పనగునె ?

కింబహునా — విశేషమేల ?

వృ॥ అపరీక్షిత లక్షణప్రమాణై

రపరామృష్టపదార్థ సార్థతత్త్వైః
అవశీకృత జైత్రయుక్తిజాలై
రల మేతై రనధీతతర్కవిద్యైః ॥ 885

అ. అపరీక్షితలక్షణప్రమాణైః = పరీక్షింపఁబడని అసాధారణలక్షణములతో ప్రమాణములు గాఁగలవారును, అపరామృష్టపదార్థసార్థతత్త్వైః = పరామర్శింపఁబడని ద్రవ్యాది పదార్థముల సమూహముయొక్క నిజస్థితులు కలవారును, అవశీకృతజైత్రయుక్తిజాలైః=వశపఱచుకొనఁబడని జయశీలములైన యుక్తిసమూహముకలవారును, అనధీతతర్కవిద్యైః=చదువఁబడని తర్కశాస్త్రము కలవారునైన, ఏతైః= ఈ తార్కికులతో, అలం=చాలును.

తా. తర్కశాస్త్రముచదువక, దానిలక్షణములైన ప్రత్యక్షాదిప్రమాణములును, దానియందలి ద్రవ్యగుణకర్మాది పదార్థతత్త్వములును తెలియక, తమయుక్తులు జయశీలములని తలంచుకొనుచుండు నీ మూఢ తార్కికులతో పనియేమి ?

ఆ. లక్షణప్రమాణశీలక్షకుల్గాక, ప
దార్థసార్థతత్త్వ శోధ్యమనయ లేక
జయదశీలయుక్తి శాలులుం గానియీ
తార్కికులను మనకుఁ దలఁపనేల ?

నిరూప్య—నిరూపించి.

శ్లో॥ అద్భుత స్తర్కపాథోధి రగాధో యస్య వర్ధకః
అక్షపాదో ఽతమస్స్పృష్ట స్త్వకలంకః కలానిధిః ॥ 886

అ. అతమస్స్పృష్టః=రాహువు చేతను-చీఁకటిచేతను-అజ్ఞానిచేతను అంటఁబడినవాఁడు కానివాఁడును, అక్షపాదః = ఇంద్రియములు కిరణములుగాఁగలవాఁడును, (నేత్రేంద్రియము పాదమందుకలవాఁడగు గౌతమమహర్షి) అకలంకః =నిష్కళంకుఁడు - నిర్దోషియునై, కలానిధిః=చంద్రుఁడు-విద్యాసముద్రుఁడు, యస్య=ఏసముద్రమునకు, వర్ధకః=వృద్ధిపఱచువాఁడో ? అగాధః=దురవగాహమైన, తర్కపాథోధిః=ఆ తర్కమను సముద్రము, అద్భుతః=ఆశ్చర్యకరము ?

తా. ఇంద్రియములే కిరణములై రాహు వంటక కళంకములేని చంద్రుఁడు సముద్రమును వర్ధిలఁజేయుచుండునట్లు నేత్రేంద్రియము పాదమందును గలిగి అజ్ఞానములేక నిర్దోషియైన గౌతమమహర్షి యీ తర్కమును వర్ధిలఁజేయుచుండును. కాఁబట్టి యీ తర్కసముద్రము ఆశ్చర్యకరము.

తే. అక్షపాదుఁడు ప్రక్షిప్తదక్షితముఁడు
తనకు వర్ధకుఁ డకళంకుఁడును గళాని
ధానమగునట్టి నయవార్ధి విధానమిది, మ
హాద్భుతంబె యగాధాత్మ కనువుట నవుర ?

ఇ. అక్షపాదుఁడు=గౌతమర్షి. ఈయన శతానందునితండ్రి, కృపాచార్యులి తాత.

టి. ప్రక్షిప్తపక్షతముఁడు=ఎగరఁగొట్టఁబడిన అంధకారము = రాహువు - అజ్ఞానము కలవాఁడు.

ఇ. కళలు=షోడశకళలు. ఇవి - పున్నమ అమావాస్యలముందు ఎక్కువ తక్కువగనుండు చంద్రకళలు.

ఇ చతుర్దశకళలు=చతుర్వేదములు, షడంగములు, పురాణ, తర్క, ధర్మ, మీమాంసాశాస్త్రములు.

గ॥ పునరాలోచ్యసశ్లాఘమ్ ॥

వ. మఱల నాలోచించి శ్లాఘించి.

వృ॥ జ్ఞానాబ్ధి రక్షచరణః కణభక్షకశ్చ
శ్రీ పక్షిలోఽప్యుదయన స్సచవర్ధమానః
గంగేశ్వర శ్శశధరో బహవశ్చ నవ్యాః
గ్రంథైర్నిరుంధత ఇమే హృదయాంధకారమ్ ॥ 887

అ. జ్ఞానాబ్ధిః=జ్ఞానసముద్రుఁడైన, అక్షచరణః=గౌతముఁడును, కణభక్షకశ్చ=కణాదుఁడును, శ్రీపక్షిలోపి=పక్షిలుఁడును, ఉదయనః = ఉదయనుఁడును, సచ వర్ధమానః=ఆ వర్ధమానుఁడును, గంగేశ్వరః=గంగేశ్వరుఁడును, శశ

ధరః=శశధరుఁడును, బహవః=అనేకులైన, నవ్యాశ్చ=నూతనులునైన, ఇమే=ఈతార్కికులు, గ్రంథైః=తమగ్రంథములచేత, హృదయాంధకారం=ఇతరుల హృదయములందలి అజ్ఞానాంధకారమును, నిరుంధతే=పరిహరించుచున్నారు.

సీ. న్యాయసూత్రమనంగ నర్థశాస్త్రమునకుం
గర్తయక్షపదుండు గౌతముండు
తానువైశేషిక దర్శనకర్తయే
కనఁగ భిన్నమతుండు కణభుజుండు
కుసుమాంజలియనంగ నసమానమాగ్రంథ
ముదయింపఁగర్త తా నుదయనుండు
ననుమాన చింతామణిని రచించి ప్రశస్తి
నిలఁగాంచి మించు గంగేశ్వరుండు

తే. మణి శిరోమణికర్త్రాది మహితనవ్య
తార్కికులు జగదీశ ప్రధానులైన
చతురమతులెల్లు తమగ్రంథ తతులవలనఁ
బుడమి హృదయాంధకారంబు నడఁతు రెపుడు.

ఇ. అక్షచరణుఁడు=గౌతముఁడు - న్యాయసూత్రతర్కశాస్త్రకర్త.
కణభుజుఁడు=కణాదుఁడు - వైశేషికదర్శన తర్కశాస్త్రకర్త.
పక్షిలుఁడు=వాత్స్యాయనస్వామి - గౌతమసూత్రవ్యాఖ్యాత.
ఉదయనుఁడు=కుసుమాంజలి తర్కశాస్త్రకర్త.
వర్ధమానుఁడు=గణరత్నమహోదధి తర్కశాస్త్రకర్త.
గంగేశ్వరుఁడు=అనుమానచింతామణి తర్కశాస్త్రకర్త.

మీమాంసక వర్ణనము.

ఇ. మీమాంసకులు = మీమాంసాశాస్త్రప్రవర్తకులు, మీమాంస=వేదార్థ నిర్ణాయక న్యాయ నివేదకశాస్త్రము. ఇది కర్మమీమాంస, బ్రహ్మమీమాంస అని ద్వివిధములు.

కృశానుః—కృశానువు.

గ॥ అపరత్ర వ్యోమయాన మానయ న్నగ్రతోనిర్వర్ణ్య సోపా
లంభమ్ ॥ 888

వ. మఱొక్కప్రక్క విమాన మానయించుకొంచు నెదుర నిరీక్షించి యుపాలంభనంబునుం గావించుచు.

వృ॥ మీమాంసకాః కతిచిదత్ర మిలంతి వేద
ప్రామాణ్య సాధనకృతోఽపి న తే ఽభివంద్యాః
ఉద్ఘోషితోఽప్యుపనిషద్భి రశేష శేషీ
బ్రహ్మైవ నాభ్యుపగతః పురుషోత్తమో యైః ॥ 889

అ. యైః=ఏమీమాంసకులచేత, అశేష శేషీ = సకలప్రపంచమునకును పరమగురువుగా, ఉపనిషద్భిః=వేదభాగములచేత, ఉద్ఘోషితః = ఘోషింపఁబడునతఁడైన, పురుషోత్తమః=శ్రీమన్నారాయణస్వరూపమైన, బ్రహ్మైవ = పరబ్రహ్మమే, న అభ్యుపగతః=అంగీకరింపఁబడఁడో, తే=ఆ, మీమాంసకాః=మీమాంసాశాస్త్రప్రవర్తకులు, కతిచిత్ =కొందఱు, అత్ర=ఇక్కడ, మిలంతి = చేరుచున్నారు. వేదప్రామాణ్య సాధనకృతోఽపి=వేదములు ప్రమాణ మనుటను సాధించువారయ్యును, న అభివంద్యాః=వందనము చేయఁదగినవారు కారు.

తా. ఈ మీమాంసకులు వేదములు ప్రమాణములుగా తలంచువారైనను, సర్వశేషియై సర్వోపనిషత్తులచే జగజ్జన్మకర్త అని ఘోషింపఁబడుచున్నను; ఆ శ్రీమన్నారాయణుఁడే బ్రహ్మమని యెంచనివారగుటచే వారు మనకు వందనీయులు కారు.

తే. శ్రుతుల ప్రామాణ్య సాధన చతురులయినఁ
గొంద ఱిందు మీమాంసకు ల్వంద్యులెపుడు
కా, రశేష శేషియు బ్రహ్మ పూరుషోత్త
ముఁడె యటంచు నుద్ఘోషించు మొగిని నుపని
షత్తు, లది వీరుమదిఁ గోరఁ జాల, రగుట.

ఇ. ఉపనిషత్తులు=బ్రహ్మస్వరూప నిరూపక వేదభాగములు, ఇవి 108 ఈశావాస్య, కేన, కఠవల్లీ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యాదులు.

గీ॥ విశిష్యచ మీమాంసక గోష్ఠ్యాం విశ్రుతా శ్శబరాదయశ్శ
బరాఇవ భగవద్భక్తానాం వినిందనీయాః. 890

వ. విశేషించియు మీమాంసక గోష్ఠియందుఁ బ్రసిద్ధులైన మీ
మాంసాసూత్రభాష్య కర్తయైన శబరుఁడు మొదలగువారు
శబరులవలె భగవద్భక్తులకు మిగుల నిందనీయులుగనే
యున్నవారు.

వృ॥ తే మీమాంసాశాస్త్రిలోకప్రసిద్ధాః
సర్వర్షీణాం నేహిరే నైవ సత్త్వమ్
చైతన్యస్యాపహ్నవం దేవతానాం
చక్రు ర్విశ్వం వీశ్వరం మన్యమానాః ॥ 891

అ. మీమాంసాశాస్త్రిలోకప్రసిద్ధాః= మీమాంసాశాస్త్రియొక్క ఆలోకనమునందు ప్రసిద్ధులై(అమీ=ఈ, మాంసాశ= మృగాదిమాంసాశనములను, అస్త్రి=బాణాదులునుగల, లోక= కిరాతజనులయందు, ప్రసిద్ధాః=ప్రసిద్ధులుగా) తే=ఆ, మీమాంసకాః = మీమాంసకులు, విశ్వం=ప్రపంచమును, వీశ్వరం=ఈశ్వరుఁడులేనిదానిఁగా, మన్యమానాః=తలఁచువారై, సర్వర్షీణాం=సకలఋషులయొక్క, సత్త్వం=సత్త్వమును, నైవనేహిరే = కోరనేకోరరు. దేవతానాం=అగ్నిషోమాదిదేవతలయొక్క, చైతన్యస్యఅపహ్నవం = ఆత్మకు అబద్ధమును, చక్రుః=చేసిరి.

తా. ఈమీమాంసకులు శాస్త్రిజ్ఞులయ్యును, బోయలవలె ఈప్రపంచమునకు ఈశ్వరుఁడే లేడనితలంచుచు, మహర్షుల నంపత్తినిఁ గోరరు; అగ్నిషోమాది దేవతలకును దేహేంద్రియాదులతోడి యాత్మయును లేదు అనుకొనియెదరు.

క. ఏ మీమాంసాకులు వా
రాశూదిరినే నికిత్వాకరాభిప్రాయుల్
తాము మహార్షిస్థితి, స్వ
ర్థాములఁ జైతన్యమిథ్య కే తెలఁపకె తల్పఁతుర్.

తె. ఏ మీమాంసాకులు (ఏమీమాంసాకులు) ఇట శ్లేషాలంకారము, మహర్షిస్థితి తెలఁపక. (స్వర్థాముల చైతన్యమిథ్యతెలఁతురు) ఇది క్రమాలంకారము.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ సఖే! నిఖిల నిగమార్థ నిర్ధారణ బద్ధాదరేషు మీమాంసకేషు మాసన్నవ్యథాః ॥ 892

వ. నిగమార్థముల నిర్ధారణమందే బద్ధాదరులైన యీ మీమాంసకులమీఁద సన్నద్ధుఁడవు కాకుము ?

శృణు—విను ?

వృ॥ ఆదౌ ధర్మే ప్రమాణం ప్రథితమథభిదాం శేషతాంచ ప్రయుక్తిమ్, పౌర్వాపర్యాధికారౌ తదను బహువిధం చాతిదేశం తథోహమ్, బాధం తంత్రం ప్రసంగం నయనయనశతైః స్సమ్యగాలోచయద్భ్యః, భిన్నా మీమాంసకేభ్యో విదధతి భువి కే సాదరం వేదరక్షామ్ ? 893

అ. ఆదౌ=మొదట, ధర్మే=(వేదవిహితమైన) ధర్మవిషయమున, ప్రథితం=ప్రసిద్ధమైన, ప్రమాణం=ప్రమాకరణమును, అథ=వెనుక, భిదాం = ఆధర్మవిషయభేదమును, శేషతాంచ = ఆధర్మముల శేషసంబంధమును, ప్రయుక్తిం=ఆధర్మముల ప్రయోగమును, పౌర్వాపర్యాధికారౌ=ఆధర్మముల పూర్వాపరక్రమ (అధికారి)ఫలములును, బహువిధం అతిదేశంచ=బహువిధమైన ప్రకృతికర్మసామ్యము నతిదేశించుటయు, ఊహం=మంత్రాది కర్మ నూహించుటయును. బాధం=అతిదేశప్రాప్తికి బాధకును, తంత్రం=అనేకోపకారకత్వమును, ప్రసంగ

=అన్యకర్మప్రసక్తియును, నయనయనశతైః=నూఱునూఱుల న్యాయశాస్త్ర నేత్రములతో, సమ్యక్ ఆలోచయద్భ్యః=చక్కఁగా విచారించుచున్న, మీమాంసకేభ్యః=మీమాంసకులకంటె, భిన్నాః=వేఱువారు, భువి=ఈభూమిలో, కే=ఎవరు, వేదరక్షాం=తమవేదసంరక్షణమును, సాదరం = ఆదరముతో, విదధతి=చేయుచున్నారు ?

తా. వేదవిహిత ధర్మములందు ప్రమాణ, భేద, శేషతా, ప్రయోగ, పౌర్వాపర్య, అధికార, బహువిధాతిదేశ, ఊహ, బాధ, తంత్ర, ప్రసంగములనెడి పండ్రెండింటిని ఆన్యాయశాస్త్రములే కన్నులుగాఁగలిగి చక్కఁగా ఆలోచించుచుండు నీమీమాంసకులకంటె ఇతరు లెవరును ఆవేదములను సంరక్షించువారులేరు.

సీ. మొదలధర్మంబుల । మొనయుప్రమాణంబు
        నవలధర్మముభేద । మరసిమదిని
    నవతల నలవాని । యంగంబులనరసి
        వానిప్రయోగ మ।వ్వలను నరసి
    యావలవాని పౌ।ర్వాపర్యమారసి
        యావానియధికార । మరసియవల
    నరసియవ్వలవాని । యతిదేశమఖిలంబు
        వానియూహంబు త।ర్వాతనరసి
తే. నరవిఁదద్బాధ తంత్ర ప్ర।సంగములను
    నరయు నయనయనంబుల । ననయ మెసక
    మెసఁగు మీమాంసకులకంటె । నితరు లెవరు?
    వేదరక్షణదక్షులీ । విశ్వమునను

గ॥ పశ్యతావ ద్భగవత ఇవ జైమినిమునే శ్శాసనం వైదికై
    స్సర్వైర ప్యనతిక్రమణీయమ్ ॥ 894

వ. కనుఁగొనుము? భగవానుని శాసనమువలెనే జైమినిముని

శాసనము సైతము సకలవైదికులకు నతిక్రమింపఁ గూడనిది యై యున్నయది.

తథాహి—అల్లికదా?

వృ॥ నైయాయికావా ననుఽ శాబ్దికావా
త్రయీశిరస్సు శ్రమశాలినో వా
వాదాహవే బిభ్రతి జైమినీయ
న్యాయోపరోధే సతి మౌనముద్రామ్॥ 895

అ. నైయాయికావా=తార్కికులైనను, నను = మంచిదిఽ శాబ్దికావా=వైయాకరణులైనను, త్రయీశిరస్సు = వేదాంతములందు, శ్రమశాలినోవా = శ్రమపడువారైనను, వాదాహవే = వాదమనెడియుద్ధమందు, జైమినీయన్యాయోపరోధే=జైమినిప్రోక్తమైన మీమాంసాన్యాయశాస్త్రమునకు ఆటంకము కలుగుచుండఁగా, మౌనముద్రాం= నోరుమూసికొనుటను, బిభ్రతి = ధరించుచున్నారు.

తా. తార్కికులుగాని, వైయాకరణులుగాని, వేదాంతులుగాని, వాదించునపుడు ఈ జైమినిముని మీమాంసాశాస్త్రమునకు ఆటంకము కలిగినయెడల మౌనముద్ర నవలంబించి యుందురు.

తే. వాద యోధఃపతిఁ దాఁట ◆ వాంఛ చేసి
సాటి మీఱిన తార్కికుల్ ◆ శాబ్దికులును
నతులవైదికుల్ మీమాంస ◆ న్యాయమునకు
బాధ గని రేని మౌన పాథోధి డిగరె?

ఇ. జైమినిముని=ఇతఁడు వ్యాసమహర్షి శిష్యుఁడును, సామవేదపాఠియును మీమాంసాన్యాయశాస్త్రకర్తయునైన యతఁడు.

గ॥ యచ్ఛ్రుమీమాంసకేషు దోషోద్ఘాటనం తత్ర తావదవధేహి॥

వ. మీమాంసకులమీఁది నీ దోషోద్ఘాటనముమీఁద నవధానముతో నిది వినునది ?

వృ॥ భగవ దనభ్యుపగమనం దైవత చైతన్య నిహ్నవశ్చైషామ్
కర్మశ్రద్ధావర్ధకతత్ ప్రాధాన్య ప్రదర్శనాయైవ ॥ 897

అ. ఏషాం=వీరికి, భగవత్-అనభ్యుపగమనం = భగవానుని - అంగీకరించక పోవుటయును, దైవతచైతన్య - నిహ్నవశ్చ=దేవతల చేతన ధర్మము- అబద్ధమనుటయును, కర్మశ్రద్ధావర్ధక-తత్ప్రాధాన్య ప్రదర్శనాయైవ=కర్మయందు శ్రద్ధను వృద్ధిపఱచునట్టి-ఆకర్మయొక్క ప్రధానతను చూపుటకొఱకే.

తా. ఈ మీమాంసకులు భగవంతుని అంగీకరించక పోవుటయును, దేవతలకు దేహేంద్రియాదు లబద్ధమనుటయును తమ కర్మల శ్రద్ధయే తమకు ప్రధానమని తెలుపుటకై యని యనుకొనవలసినదిగా నున్నది.

క. భగవ దనంగీకారము
తగు దైవత చేతనత్వ తథ్యానికారం
బాగఁగర్మశ్రద్ధావ
ర్ధకమౌతత్కర్మపటిమ దర్శనమునకే.

గ॥ పునరాలోచ్య సబహుమానమ్ ॥

వ. మఱల నాలోచించి బహుమాన పురస్సరంబుగ.

వృ॥ ఆగమరూపవిచారిణ్యధికరణ సహస్ర శిక్షిత విపక్షే
స్వామిని జైమినియోగిన్యపిరజ్యతి హృదయమస్మదీయమిదమ్॥

అ. ఆగమరూపవిచారిణి= వేదముయొక్క స్వరూపమును - వేదముల చేత స్వస్వరూపమును విచారించు నతఁడును, అధికరణసహస్ర శిక్షితవిపక్షే=న్యాయములయొక్క - అధిక యుద్ధములయొక్క సహస్రము చేత శిక్షింపఁబడిన పూర్వపక్షములు - శత్రువులు కలుగునతఁడునైన, జైమినియోగిని=జైమినిముని యనెడు, స్వామిన్యపి=స్వామియందును, అస్మదీయం = మనదియగు, ఇదం= ఈ, హృదయం=మనస్సు, రజ్యతి=రంజింపఁ బడుచున్నది.

తా. వేదముల చేత తనస్వరూప విచారముకలిగి యుద్ధముల చేత శత్రువులను శిక్షించు భగవంతునియందువలె, వేదముల స్వరూప విచారముకలిగి,

న్యాయములచేత శాస్త్రాంతర పూర్వపక్షములను దిద్దెడు నీజైమినిమునియందు నామనస్సు రంజింపఁబడుచున్నది.

తే. ఆగమ స్వరూప విచారి యగుట కతన
నధికరణశిక్షిత విపక్షుఁ డగుట కతన
స్వామియందున చందాన జైమినిముని
యందు రంజించు నీ నాదు డెంద మెపుడు.

కించ—మఱియు.

వృ॥ శబరకుమారిల గురవో మండన భవదేవ పార్థసారథయః
అన్యేపి విశ్వమాన్యా జయంతిసంత్రాయమాణ తంత్రాస్తే॥

అ. సంత్రాయమాణతంత్రాః= కాపాడఁబడుచుండు మీమాంసాశాస్త్రము కలవారైన, తే=ఆ, శబరకుమారిలగురవః= శబరుఁడు, కుమారిలుఁడు, గురుడు; మండనభవదేవపార్థసారథయః= మండనుఁడు, భవదేవుఁడు, పార్థసారథి; అన్యేపి=ఇతరులును, విశ్వమాన్యాః = ప్రపంచములో సన్మానింపఁదగినవారై, జయంతి=సర్వోత్కృష్టులుగనున్నారు.

తా. శబర కుమారిల ప్రభాకర మండన భవదేవ పార్థసారథులును, మఱి యితరులును ఈ మీమాంసాశాస్త్రమును గాపాడుకొనువారు.

తే. పరఁగు శబరుఁడు మీమాంస భాష్యకర్త
యట్టులనె కుమారిలుఁడను భట్టఘనుఁడు
మఱి ప్రభాకరుఁ డనునట్టి మహితగుణుఁడు
నాద్యులగు తంత్రసంత్రాత లతిశయింత్రు.

ఇ. శబరుఁడు=మీమాంసాసూత్రభాష్యకర్త.
కుమారిలుఁడు=భట్టుఁడు—తంత్రవార్తిక మీమాంసాకర్త.
గురువు=ప్రభాకరగురువు—జైమినిసూత్రమీమాంసావ్యాఖ్యాత.
మండనుఁడు = శంకరగురుప్రతివాది—నైష్కర్మ్యసిద్ధికర్త, వార్తికమీమాంసాకారుడు.
పార్థసారథి=శాస్త్రదీపికా మీమాంసాకారుఁడు.

వైయాకరణవర్ణనము.

ఇ. వైయాకరణులు=వ్యాకరణవేత్తలు, వ్యాకరణము=ప్రకృతిప్రాతిపదిక ప్రత్యయానుబంధ పురుష విభక్తి వచనాదులతోను, పరస్మైపద్యాత్మనే పది కర్త కర్మాదులతోను వ్యస్తపద సమాసపద వాక్యములయందు అపభ్రంశము లు లేక సంస్కరణము చేసెడిశాస్త్రము.

కృశానుః—కృశానువు.

గ॥ అస్త్రీత్వేతి విమాన మన్యత్రోగమయత్ పార్శ్వతో దృష్ట్వాసో
పహాసమ్ ॥ 900

వ. అప్పుఁగాకయని విమాన మునలికింబఱపి పార్శ్వమునఁలోకించి
యుపహాసము కావించి.

వృ॥ టిడ్ఢాణఞ్ ద్వయస, చ్ఛుటూ, జసిజసో స్త్రిప్తస్ ఝసిప్థస్ ఖమిప్
వస్ మస్తా, నచిచ, ష్టునాష్టు, రతఇఞ్, శశ్ఛో ఽట్యుచోఽన్త్యాదిటి,
లోపో వ్యోర్వలి, వృద్ధిరేచి, యచిభం, దాధాఘ్వదా, మ్నాజ్ఝలా,
విత్యే తేదివసాన్న యంతికతిచి చ్ఛబ్దాః పఠంతః కటూః ॥

అ. టిడ్ఢాణఞ్ ద్వయసజ్ దధ్నఞ్ మాత్రచ్ తయప్ ఠక్ ఠఞ్ కఞ్ క్వరప్ జేప్=టిత్—కురుచరీ=కురుదేశచరీ, ఢ—సౌపర్ణేయీ= సుపర్ణాపత్యస్త్రీ, అణ్=ఐంద్రీ = ఇంద్రాపత్యస్త్రీ, అఞ్— ఔత్సీ = ఉత్సాపత్యస్త్రీ, ద్వయసచ్ - ఊరుద్వయసీ, దధ్నఞ్ - ఊరుదఘ్నీ=ఊరువఱకు జలముకలది, మాత్రచ్ - ఊరుమాత్రీ=తయప్ - పంచతయీ = పంచకం, ఠక్ - ఆక్షికీ= పాచికలాడుస్త్రీ, ఠఞ్ - లావణికీ=ఉప్పమ్ముస్త్రీ, కఞ్ - తాదృశీ=అట్టిస్త్రీ, క్వరప్ - ఇత్వరీ=పోవుస్త్రీ.

చుటూ=ప్రత్యయాది చవర్గటవర్గములు ఇత్సంజ్ఞకములు, రామా - జస్ప్రత్య యాదిజకారముతో అస్ప్రత్యయమాత్రమే.

జసిజసోశ్చ=ఏఙ్ పై జసిజసుల అచ్చుపరమైనపుడు పూర్వరూపమే కాదేశ మగును - హరేః అనుచో అకారలోపము.

తిప్ తస్ ఝిసిప్ థస్ థమిప్ వస్ మస్ త ఆతాంఝ థాస్ ఆథాధ్వమిడ్వహి మహిఙ్-కరోతికురుతే అనునిట్టివి పరస్మైపద్యాత్మనే పదిధాతువులలో వచ్చు ప్రత్యయములు.

అనచినః=అచ్చుకు పరమైన హకారముతక్క తక్కినహల్లులకు అచ్చు పరముకానపుడు ద్విత్వము వికల్పము—సుధ్+ధ్+య్+ఉపాస్యః - సుద్ధ్యుపాస్యః.

ష్టునాష్టుః=సవర్గతవర్గములకు షవర్గటవర్గములు పరమైనపుడు షవర్గటవర్గములే ఆదేశములు—రామస్షష్ఠః=రామష్షష్ఠః, తత్ టీకా=తట్టీకా.

అతఇఞ్ = అదంతప్రాతిపదికమునకు అపత్యార్థమందు ఇఞ్ ప్రత్యయమాదేశము - దశరథాపత్యంపుమాన్ = దాశరథిః.

శశ్ఛోటి=వర్గప్రథమ ద్వితీయతృతీయ చతుర్థాక్షరములకు పరమైనశవర్ణమునకు అచ్చుగాని యవరలుగాని పరమైనపుడు ఛవర్ణమాదేశము - వాక్ శాంతిః= వాక్ఛాంతిః.

అచోంత్యాదిటి=అచ్చులలో అంత్యాచ్చు ఆదిగాఁగలది టిసంజ్ఞకము. మనస్ ఈషా=మనీషా అనుచో అస్ టిసంజ్ఞకము గనుక పరరూప మేకాదేశము మొదలైనవి.

లోపో వ్యోర్వలి = వకార యకారములకు యకారము తక్క తక్కిన హల్లు ఆదినిగల ప్రత్యయము పరమైనపుడు లోపము - జానకీజాని అనుచో జాయ్ యకారమునకు నిఙ్ పరమైనపుడు యకారలోపము మొదలైనవి.

వృద్ధిరేచి=అ ఆ లకు ఏ ఓ ఐ ఔ లు పరమైనపుడు వృద్ధి ఏకాదేశము-శుద్ధ ఏకాదశీ=శుద్ధైకాదశీ.

యచిభం = అజ్యకారము లాదిగాఁగల ప్రత్యయము స్వాదియై కబంతములైన ప్రత్యయములలో నొకటియై అసర్వనామస్థానమై యున్నయెడల ఆ అజ్యకారాది ప్రత్యయమునకు ముందటిది భసంజ్ఞకము.

దాధాఘ్వదాప్=దాప్ దైప్ తక్క తక్కిన దారూపధారూప ధాతువులు ఘుసంజ్ఞకములు.

నాజ్ఝలౌ=నఆఅచ్ హలౌ - ఆ అను ఉపసర్గకును అచ్చులకును హల్లులకును సావర్ణ్యములేదు.

ఇతి=ఇట్లని, ఏతే = ఈవైయాకరణులు, కటూన్ = కఠినములైన, కతిచిత్=కొన్ని, శబ్దాన్ =శబ్దములను, పఠంతః=పఠించుచు, దివసాన్ = దినములను, నయంతి=కడపుచున్నారు.

తే. పాణినిప్రోక్తములను టిడ్ఢాణఞాది
సూత్రములఁ జెప్పచెప్పుడు శ్రోత్రపుట వి
పాటకముగాఁగ నుద్భట పటుకుఠార
మటు కఠోరరవంబుమై నార్భటింత్రు.

వృ॥ ఝయోహోఽన్యతః, శశ్ఛోటి, శేషోధ్యసఖి, ససజుషోరుః, ర్వరామాఽనసానమ్ । ఛేచేతి వ్యర్థవాచ స్సదసియదిసతాం శాబ్దికాశ్చేద్బుధాస్స్యుః । కింతైరేవాపరాద్ధం నటవిటగణికానృత్యహస్తప్రచారైః । తోధీతోధీతధీతి త్తకిట తకిటధిక్ తాహధిక్ తత్తకారైః॥

అ. ఇతి = పై సూత్రములు ఇటుని, సతాం = సత్పురుషులయొక్క, సదసి = సభలో, వ్యర్థవాచోయది = వ్యర్థవాక్కు కలవారైనయెడల, శాబ్దికాః=ఈవైయాకరణులు, బుధాః=జ్ఞానులు, స్యుశ్చేత్ =ఐరేని, నటవిటగణికానృత్యహస్త ప్రచారైః=ఆటకాండ్రయొక్కయు విటకాండ్రయొక్కయు భోగమువాండ్రయొక్కయు ఆటపాటలయందలి చేయివాపుటలతో తోధీతోధీ తధీతి త్త కిటతకిటధిక్ తాహధిక్ త త్తకారైః=అను నీతకారధ్వనుల చేత, తైరేవ = వారిచేత నే, అపరాద్ధం = అపరాధము చేయఁబడినది, కిం=ఏమి ?

తా. ఆటగాండ్రుగాని, విటకాండ్రుగాని భోగమువాండ్రుగాని చేతులుతట్టి తాళాలువేసినట్లు ఈ వైయాకరణులు ఝయోంతః మొదలైన సూత్రములు సభలో పఠించుచుందురుగాని,లేక జ్ఞానవంతులైనయెడల అపరాధ మేమియులేదు.

ఆ. అటులఁ జటుల శబ్దపటల ముద్ఘటించు

నంత, శాబ్దికులును నధికులేని
తకిట తకిట ధిక్త తాహిధిక్తత్థితా
మ్మనెడునటులు విటులు నధికులేక ?

కించ—మఱియు.

వృ॥ సూత్రైః పాణినికీర్తితై ర్బహుతరై ర్నిష్పాద్య శబ్దవ్రజమ్
వైకుంఠ స్తవ మక్షమా రచయితుం వంధ్యక్రమాశ్శాబ్దికాః
పక్త్వాన్నం మహతా క్రమేణ వివిధాపూపాగ్ర్యసూపాన్వితమ్
మందాగ్నీ ననురుంధతే మితబలా నాఘ్రాతు మప్యక్షమాన్॥

అ. పాణినికీర్తితైః = పాణినిమునిచేత కీర్తింపఁబడినవియై, బహుతరైః = అనేకవిధములైన, సూత్రైః = సూత్రములచేత, శబ్దావళిం = శబ్దసమూహమును, నిష్పాద్య = కలిగించి, వంధ్యక్రమాః = వ్యర్థక్రమమైన, శాబ్దికాః = వైయాకరణులు, వైకుంఠస్తవం = శ్రీవిష్ణుస్తోత్రమును, రచయితుం = చేయుటకు, అక్షమాః = అసమర్థులై, మహతా = అత్యంతమైన, క్రమేణ = క్రమతో, వివిధ-అపూప - అగ్ర్యసూప - అన్వితం = అనేక విధములైన - అప్పములతోను - మేలైన పప్పుతోను - కూడుకొన్న, అన్నం = అన్నమును, పక్త్వా = వండి, మితబలాన్ = కొద్దిబలము కలవారై, ఆఘ్రాతుమపి = వాసన చూచుటకైనను, అక్షమాన్ = శక్తిలేనివారైన, మందాగ్నీన్ = ఆఁకలిలేనివారిని, అనురుంధతే = అనుసరించుచున్నవారు,

తా. ఈ వైయాకరణులు ఆ పాణినీయ సూత్రములలో వ్యర్థక్రమపడియైనను; విష్ణు వినుతిని పరచింపలేనివారై పప్పుతోను అప్పములతోను అన్నము వండి అతిబలహీనులై తినియే లేనివారిని అనుసరించువారివలె నున్నవారు.

చ. సొరిదిని పాణినీయముల సూత్రములం బదముల్ రచించియున్
సరసిజనేత్రుసంస్తవము సల్ప నసమర్థులు కాని శాబ్దికుల్
కరము వృథాక్రమముల్ మెసుగంధరసాంధ మపూపసూపముల్
విరివిఁ బచించి జీర్ణతయె వీసినవారికిఁ బెట్టువారొకా ?

టి. సుగంధరసాంధము = సువాసనగల పొంగలి మొదలైన అన్నమును.

విశ్వావసుః—విశ్వావసువు.

గీ॥ మహీభరణేషు వైయాకరణేషు భవాన్ మాస్మ కలయతు
దోషశకలమ్ ॥ 904

వ. ఈధరణీతలాభరణములైన వైయాకరణులపై నీవు శకలమేని దోష మారోపింపకుము?

యతః—ఏలంటేని.

వృ॥ కృతదురిత నిరాకరణం వ్యాకరణం చతురధీ రధీయానః
బుధజనగణనావసరే కనిష్ఠికామేవచైష రంజయతి ॥ 905

అ. ఏషఃచ = ఈ వైయాకరణుఁడును, చతురధీః=సమర్థమైన బుద్ధికలవాఁడై, కృతదురిత నిరాకరణం = చేయఁబడిన దోషనివారణము కలిగిన, వ్యాకరణం = వ్యాకరణమును, అధీయానః=చదువువాఁడై, బుధజనగణనావసరే=జ్ఞానులను లెక్క చేయునప్పుడు, కనిష్ఠికామేవ=కడపటి వ్రేలినే, రంజయతి=రంజలఁజేయుచున్నాఁడు.

తా. ఈ వైయాకరణుఁడు వ్యాకరణము వేదాంగమగుటచేత దీని నధ్యయనముచేసి దోషరహితుండై బుధజనుల గణనములో కడపటి వ్రేలినే మొదటి వ్రేలుగాఁ జేసికొని దాని రంజిల్లఁజేయుచున్నవాఁడు.

క. దురితనిరాకృతి వ్యాకృతి
కరమధ్యయనంబుచేసి కడుఁజతురుండై
యరయఁగ బుధగణనంబున
నిరతము రంజించుచుం గనిష్ఠిక నుండున్.

టి. ఏదియైన లెక్క పెట్టునప్పుడు చేతి యైదువ్రేళ్లలో చిన్నదైన కడపటి వ్రేలినే మొదటి లెక్కకు మొదలుపెట్టుకొనుట యందఱికి వాడుక గనుక కనిష్ఠికాంగుళమే ప్రథమాంగుళమయ్యె.

వృ॥ పాతంజలే విష్ణుపదాపగాయాః

పాతం జలే చాపిచ యేఽవగాహమ్
ఆచక్షతే శుద్ధిద మాప్రసూతే
రాచక్షతే రక్తి మధోక్షజేచ ॥ 906

అ. యే=ఎవరు వైయాకరణులలో వారు, పాతంజలే = పతంజలి భాష్యమందు, విష్ణుపదాపగాయాః = విష్ణుపదియైన గంగయొక్క, జలేచ =జలమందును, ఇత్థం=ఇట్లు, అధోక్షజేపిచ = విష్ణువునందును, పాతం=ప్రవేశమును, అవగాహం=స్నానమును, రక్తిం=మనోనురాగమును, అప్రసూతేః = జన్మము మొదలుకొని, ఆక్షతేశ్చ=మరణము వఱకును, శుద్ధిదం=పరిశుద్ధిప్రదముగా, ఆచక్షతే=చెప్పుచున్నారు. ఇందు క్రమాలంకారము.

తా. పతంజలి భాష్యపఠనమును, గంగాస్నానమును, విష్ణుభక్తియును ఈ 3 ను పుట్టినది మొదలు మరణమువఱకు పరిశుద్ధిప్రదము అనిచెప్పుచుందురు.

తే. ఆపతంజలి శబ్ద భాష్యంబునందు
విష్ణుపద నది యందు నవిష్ణునందుఁ
గరణి నవగాహ మతి శుద్ధికర మటంచు
నెంతు రాజన్మమా మరణాంతమనని.

ఇ. పతంజలి=ఇతఁడు శబ్ద భాష్యకర్తయు, యోగశాస్త్ర ప్రవర్తకుఁడును, ఆదిశేషుని యంశావతారము నైన యతఁడు.

అవగాహము = మనః ప్రవేశమును, జలప్రవేశమును, జ్ఞానప్రవేశమును అర్థములు.

అపిచ—మఱియు.

వృ॥ నృణామనర్ఘ్యస్త ఫణాభృదీశ
గిర్వాం దురాపా బుధరాజగోష్ఠీ
అబుద్ధచాపశ్రుతి పద్ధతీనాం
యుద్ధక్షమే వ్యోద్యతయోధసార్థా ॥ 907

అ. అనభ్యస్త - ఫణాభృదీశ-గిరాం = అభ్యసింపఁబడని-శేషాంశమైన పతంజలియొక్క - భాష్యవాక్కులుగల, నృణాం=బుధజనులయొక్క, బుధరాజగోష్ఠీ=పండితశ్రేష్ఠులసభ, అబుద్ధచాప శ్రుతిపద్ధతీనాం = తెలియఁబడని ధనుర్వేదముయొక్క మార్గము గలవారికి, ఉద్యతయోధ సార్థా = పైకిరేఁగిన యుద్ధవీరుల సమూహముగల, యుద్ధక్షమేవ = యుద్ధభూమివలె, దురాపా = చేరఁగూడనిది.

తా. ధనుర్వేదము తెలియనివారికి యుద్ధవీరులుగల యుద్ధభూమివలె పతంజలి భాష్యము చదువనివారికి పండితగోష్ఠి ప్రవేశింపందగినదియే కాదు.

క. అనధీతవ్యాకరణున
కు నధికకష్టంబు బుధుల గోష్ఠిఁజొరంగా
ననధిగత ధనుర్వేదుల
కును యోధ నిరుద్ధయుద్ధ కుంభినిఁబోలెన్.

తథాహి—అత్రైకదా?

వృ॥ అస్వీకృతవ్యాకరణౌషధానా
మపాటవం వాచి సుగాఢమాస్తే
కస్మింశ్చిదుక్తేతు పదే కథంచిత్
స్వైరం వపుః స్విద్యతి వేపతేచ ॥ 908

అ. అస్వీకృత వ్యాకరణౌషధానాం - అంగీకరింపఁబడని వ్యాకరణమనెడి ఔషధము కలవారికి, వాచి=వాక్కున, సుగాఢం=అత్యధికమైన, అపాటవం=అశక్తి, ఆస్తే=ఉన్నది; కస్మింశ్చిత్ = ఒకానొక, పదేతు = పదమైతేనో, ఉక్తేసతి=పలుకఁబడుచుండఁగా, కథంచిత్=ఎట్లైన, వపుః=శరీరము, స్వైరం స్వేచ్ఛగా, స్విద్యతి=చెమర్చుచున్నది, వేపతేచ=వణుకుచున్నది.

తా. ఔషధము తీసికోనివానికివలె వ్యాకరణము చదువనివానికి నోటిమాటకు శక్తిలేక, ఒకమారైనఁ బలికినచో ఒడలువడఁకి చెమటపట్టుచుండును.

క. వ్యాకరణౌషధమెపుడే

స్వీకరణముసేయుసతని కే స్థిరతరవాక్కుల
చేకె త్తిపటిమదక్కుల
వాకొనఁబల్కెఁ గ్రుక్కి, మెయి కే వణఁకుచు జెమర్చున్.

కృశానుః—కృశానుఁడు.

సాక్షేపమ్—ఆక్షేపించి.

గ॥ కథంసఖే ! శతకోటిపాణి నిగదితాదపిపాణిని గదితమేవ వ్యాకరణమాద్రియతే ? 909

వ. సఖా ! శతకోటిపాణి నిగదితమైన యా వ్యాకరణముకంటెఁ బాణిని గదితమైన వ్యాకరణమె యాదరింపఁబడు టెట్లు?

టి, శతకోటిపాణి నిగదితము = వజ్రాయుధపాణియైన యింద్రునిచేఁ జెప్పఁబడినది.· అదియే ఐంద్రవ్యాకరణము.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ పాణినీయమేవహి వ్యాకరణం ప్రాయేణానాపాధిక ప్రవిశద ప్రతీతికారణమితి తత్రైవాదరః పండితానామ్ ॥ 910

వ. పాణినీయ వ్యాకరణమే పరకీయ వ్యాకరణాపేక్ష లేక ప్రాయశః ప్రవిశదమై నిర్దోషమైన శబ్దతత్వ ప్రతీతియం దసాధారణకారణమని యఖిలపండితులకు నందే యాదరణము.

తథాహి—అట్లేకదా?

వృ॥ సూత్రం పాణినిబద్ధం కంఠేకలయన్ సముద్వహతి సుదృశమ్
వర్ణాదీనాం ధర్మాన్ బుద్ధ్వా విధివద్బుధః ప్రయుంక్తే సా ॥

ఆ. పాణినిబద్ధం=పాణినిచేత కట్టఁబడినట్టి - పాణిని మునిచేత కట్టఁబడినట్టి, సూత్రం=మంగళ సూత్రమును - వ్యాకరణ సూత్రమును, కంఠే=కంఠమందు - హిక్కునందు, కలయన్ = చేర్చుచు, సుదృశం = స్త్రీని-సుజ్ఞానమును, సముద్వహతి = వివాహముచేసికొనుచున్నాఁడు - చక్కఁగ ధరించుచు

వాఁడు. అసౌ = ఈ, బుధః = పండితుఁడు, వర్ణాదీనాం = వర్ణాశ్రమాదుల యు - అక్షర పదాదులయు, ధర్మాన్ = అధ్యయనాదులను - హ్రస్వదీర్ఘపుం లింగాదులనున్, బుద్ధ్వా = తెలిసికొని, విధివత్ = శాస్త్రప్రకారము, ప్రయుంక్తే = ప్రయోగించుచున్నవాఁడు.

తా. ఈవ్యాకరణపండితుఁడు తన చేతులార స్త్రీకి మంగళసూత్రము కట్టి వివాహముచేసికొని వర్ణాశ్రమధర్మములు నడుచుకొనునట్టుగానే, ఆ పాణినీయవ్యాకరణసూత్రములు పఠించి మంచిజ్ఞానము సంపాదించుకొని అక్షరపద లింగాదులను దెలిసికొని వానిని ప్రయోగించుకొనుచుండును.

ఉ. పాణిని బద్ధసూత్ర మనుకంబంధితఁ గంఠముసేర్చి కూర్చి తా
జాణయువందనంత సుదృశశ్రవహించుచు వర్ణముఖ్యమా
వాని ప్రశస్తధర్మముల కవార కెఱింగి యథావిధిం బ్రయో
గాన సమర్థుఁడౌచు నెనఁకగండెకి బుధుండు జగానఁగానఁగాన్

వైదికవర్ణనము.

ఇ. వైదికులు=వేదాధ్యయనాధ్యాపన తద్విహితాచార ధర్మప్రవర్తకులు. వేదములు=ఋగ్యజుస్సామాథర్వణములు. తదంగములు=శిక్షావ్యాకరణఛందో నిరుక్తజ్యోతిషకల్పములు.

కృశానుః—కృశానువు.

గ॥ (అస్తు ఇతి విమాన మన్యతిశ్చాలయన్ పురోవలోక్య) సఖే!
పశ్య? ఛాందసాన్ ధనచాపలేన విక్రీయమాణానాన్నాయాన్ ॥

వ. (అవుఁగాకని విమానం బస్యత్రకుం ఐఱచుచుం బురోభాగం బవలోకించి) సఖా! కనుము? ధనచాపలముచేత నే క్రేతుల భృతులకై విక్రయించు నీ కేవలచ్ఛాందసులను.

వృ॥ అఃకష్ట మప్రహృష్టా శ్శిష్టా అపి విత్తచాపలావిష్టాః
అధ్యాపయంతి వేదా నాదాయచిరాయ మాసిమాసిభృతిమ్॥

అ. విత్తచాపలావిష్టాః=ధనచాపల్యమున ప్రవేశించినవారై, అప్రహృష్టాః సంతోషించనివారగుచు, శిష్టా అపి = పెద్దలైనను; ఛాందసాః = ఈ వైదికులు, మాసిమాసి=ప్రతిమాసమును, భృతిం = సంబళమును, ఆదాయ=తీసికొని, వేదాన్=వేదములను, చిరాయ = బహుకాలమునుండి, అధ్యాపయంతి=అధ్యయనము చేయించుచున్నారు. అః కష్టం=అయ్యో ? కష్టము ?

తా. ఈ వైదికులు తాము పెద్దలయ్యును,ధన సంపాదనమందు చాపల్యముతో ప్రతిమాసము సంబళము తీసికొనుచు వారివారికి అధ్యయనము చేయించుచున్నారు.

తే. అకట? శిష్టులు నప్రహృష్టాత్ములగుచు
విత్తచాపలావిష్టులు వేదములను
శిష్యు లధ్యయనము చేయఁ జేయుచుంద్రు
మాసమాసము భృతిఁగాంచు మానసాన.

విశ్వావసుః—విశ్వావసువు.

వయస్య ! మైవంవాదీః— చెలికాఁడ ? పలుకాడకుము ?

వృ॥ నాధ్యాపయిష్యన్నిగమాన్ క్రమేణో
పాధ్యాయలోకా యది శిష్యవర్గాన్
నిర్వేదవాదం కిల నిర్వితాన
ముర్వీతలం హంత ? తదాభవిష్యత్ ॥ 914

అ. ఉపాధ్యాయలోకాః = ఉపాధ్యాయ జనులు, శిష్యవర్గాన్ =శిష్యసమూహములను, నిగమాన్ = వేదములను, క్రమేణ=కష్టముతో, నాధ్యాపయిష్యన్ యది=అధ్యయనము చేయించక పోయిరేని, తదా=అప్పుడు, ఉర్వీతలం=భూప్రదేశము, నిర్వేదవాదం=వేదవాదమే లేనిదిగాను, నిర్వితానం=యజ్ఞములేనిదిగాను, అభవిష్యత్ కిల = అగునుగదా? హంత=అయ్యో?

తా. ఈ భూమండలములో ఉపాధ్యాయులు శిష్యులకు వేదాధ్యయనము చేయించనియెడల, ఎక్కడఁగాని వేదమే లేక దేవపూజయే లేక పోవును.

తే. అలసి శిష్యులకాఁగ మాకధ్యాపకులుఁగ
నొగి నుపాధ్యాయులే లేక యుండిరేని
నుర్వి నిర్వేదవాదము నిర్వితాన
మగును నపుడెట్లు కడతేఱనగును నకట?

కృశానుః—కృశానుఁడు.

గ॥ విరుద్ధమిదం భాషితం యద్వేదాపాయేసతి నయజ్ఞాభ్యుదయ
స్స్యాదితి ॥ 915

వ. ఆమ్నాయముల కపాయము కలిగినను, యజ్ఞముల కభ్యు
దయము కలుగదనునది విరుద్ధ వచనముగ నున్నయది.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ అవగచ్ఛ తావ దేత దవిరుద్ధమేవ ॥

వ. ఇది యవిరుద్ధవచనమేయని యనుకొనుము?

శ్లో॥ నామ్నాయజ్ఞో మఖేయస్మిన్ యజమానతయాస్థితః
తత్సమాగమతస్సోఽపి నామ్నాయజ్ఞో భవేన్నకిమ్ ॥ 916

అ. యస్మిన్=ఏ, మఖే=యజ్ఞమునందు, నామ్నాయజ్ఞః=ఆమ్నాయజ్ఞుఁడు-వేదవేత్తకానివాఁడు, యజమానతయా=యజ్ఞము చేయువాఁడగుటతో, స్థితః=ఉండువాఁడగునో? తత్సమాగమతః=ఆయజమానునిరాకచేత, సోఽపియజ్ఞః=ఆయజ్ఞముకూడ, నామ్నాయజ్ఞః= ఆమ్నాయజ్ఞుఁడులేనిదే - పేరుమాత్రము చేతనే యజ్ఞము, నభవేత్కిమ్=కాదుకదా?

తా. వేదవేత్తకాని యాజ్ఞికుఁడులేని యజ్ఞము యజ్ఞమే యనఁబడునది కాదుకదా?

క. ఆమ్నాయజ్ఞని యజ్ఞమె
సన్నామ్యమగున్ సుయజ్ఞ సంస్థితిఁ బ్రాజ్ఞుల్
"నామ్నాయజ్ఞో యత్రస
నామ్నాయజ్ఞో" యటంచు నలుఁగడఁ బలుకన్.

టీ. ఆమ్నాయజ్ఞః=వేదవార్త, యత్ర=ఏయజ్ఞమందు, న=లేదో ? సయజ్ఞః=ఆయజ్ఞము, నామ్నా (ఏవ) పేరుమాత్రముచేతనే.

రాజసేవకవర్ణనము.

రాజసేవకులు=అధికారులయొద్ద నుద్యోగస్థులు.

కృశానుః —కృశానుఁడు.

గ॥ పునరన్యల్లో దృష్ట్వోపహాసమ్ పశ్యే? ఏతాౝ రాజసేవినః
పరిత్యక్తలోకద్వయసౌఖ్యాౝ స్పష్టమూర్ఖాౝ పురుషాౝ॥

వ. మఱియొకటిఁ జక్కఁగాంచి యుపహాసముంగావించి ఈ రాజసేవకులు ఉభయలోకసౌఖ్యములుౝ విడిచి మూర్ఖులై యున్నారు.

వృ॥ నైషాంసంధ్యా భవతిసకలా నాచ్యుతార్చాఽపిసాంగా
నస్వేకాలే హవననియమో నాపివేదార్థచింతా।
నక్షుద్వేళానియత మశనం నాపినిద్రావకాశః
నద్వౌలోకావపి తనుభృతాం రాజసేవాపరాణామ్॥ 918

అ. ఏషాం=ఈ, రాజసేవాపరాణాం=రాజసేవయందు ఆసక్తులైన, తనుభృతాం=మనుజులకు, సంధ్యా= సంధ్యానుష్ఠానము, సకలా= అంతయు, నభవతి=లేదు; అచ్యుతార్చాపి=భగవదర్చనయు,సాంగా=సాంగముగ, నభవతి=లేదు; స్వేకాలే=స్వకాలములో, హవననియమః= ఔపాసననియమము, నభవతి=లేదు; వేదార్థచింతా=వేదార్థములను చింతించుట, నభవతి=లేదు; క్షుత్ వేళానియతం = ఆఁకలివేళలో, నియమింపఁబడిన, అశనం=ఆహారము, నభవతి =లేదు; నిద్రావకాశోఽపి= నిద్రకుసమయమును, నభవతి=లేదు; ద్వౌలోకావపి=రెండులోకములుకూడ, నభవతః=లేవు.

తా. ఈరాజులయొద్ద కొలువుచేయువారికి స్నానసంధ్యలును, దేవతార్చనదేవోపాసనములును, వేదాధ్యయన వేదార్థ విచారణలును లేకున్నను; అఁ

కలివేళకు అన్నమును నిద్రవేళకు అవకాశమును లేకుండుట ఇహలోకపరలోక సుఖము లనుటయే లేకయున్నవి.

సీ. సంధ్యాద్యనుష్ఠాన । సాకల్యమును లేదు
సారసారసమర్చ । సరిగ లేదు
సమయంబున హవన । నియమంబునుం లేదు
నిగమార్థచింతన । న్నిరతి లేదు
అతిథులకాతిథ్య । యంబన్నదియు లేదు
సతులతో సుతులతోఁ । జనవు లేదు
ఆఁకలివేళల । నాహారమును లేదు
నిదుర వేళలమంచి । నిదుర లేదు.

తే. లేదు సుఖ మైహికముగాని । లేదు మీఁద
సుఖము నాముష్మికముగాని । సుంత యేని
రాజరాజ నిషేవక । ప్రజలద్విజుల
జీవనముకంటెఁ యాంకాశ । జీవనంబు.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ దుస్సహైషా బహుజన పోషకాణా మేషాం నిందా॥

వ. ఈ బహుజన పోషకులగు రాజసేవకుల విషయమైన దూషణము దుస్సహము. 919

వృ॥ అశుభపుషికలావ ప్యప్రమత్తాస్స్వధర్మా
దనుదినముపకారా నాచరంతో బుధానామ్ ।
బహుజనపరిపుష్టా బద్ధదీక్షా స్త ఏతే
తనుసుఖమపిహిత్వా తన్వతేరాజసేవామ్॥ 920

అ. అశుభపుషి = అశుభకార్యములను వృద్ధిచేయునట్టి, కలావపి = కలియుగమునఁగూడ, స్వధర్మాత్ = స్వధర్మకార్యమువలన, అప్రమత్తాః = మత్తు

లకానివారై, బహుజనపరిపుష్టౌ = బహుజనుల పోషణమందు, బద్ధదీక్షాః = కట్టఁబడిన దీక్షకలవారై, తే = ఆ, ఏతే = వీరు, అనుదినం = ప్రతిదినమును, బుధానాం = పెద్దలకు, ఉపకారాన్ = ఉపకారములను, ఆచరంతః = నడపు వారై, తనుసుఖమపి = శరీరసౌఖ్యమును కూడ, హిత్వా = విడిచి, రాజసేవాం = రాజులకొలువును, తన్వతే = చేయుచున్నారు.

తా. దుష్కృతులను పెంచునట్టి యీకలియుగములోఁగూడ తమతమ ధర్మములలో ప్రమాదపడక, అనేకులను కాపాడుటయందు అక్కఱ కలిగి, పెద్దలకుపకారము చేయుటకై వీరు తమసౌఖ్యమును గూడఁ జూడక, రాజులయొడలఁ గొలువులోనే యుందురు.

చ. కలికలుషంబులుం గలుగు నీ కాలమె యైనను, నప్రమత్తులై
కలిగెడి ధర్మముల్విడక నీ కాంచిబుధోప కృతుల్చరింతు,రి
ట్టుల జనపోషణార్థమె పటుతరమ దీక్షవహింతు రీరు, తా
తలములు స్వీయసౌఖ్యమును నెనందరు, కొందురు రాజసేవయే

దివ్యక్షేత్రాదివర్ణనోపసంహారము.

గ॥ సర్వాణి దివ్య క్షేత్రా ణ్యవలోక్య సాంజలిబంధం, కృశాను
ముద్దిశ్య॥ 921

వ. అట్లా సర్వదివ్యక్షేత్రము నొక్కమొగిన కాంచి యంజలి కావించి తోన కృశాను నుద్దేశించి.

వృ॥ గంగా ఝరీపరిచితాంఘ్రి జగన్నిదానమ్
రంగాదిధామను చిరాత్కృత సన్నిధానమ్
విశ్వంస్వతో విశదమేవ విలోకమానమ్
వందస్వ వస్తు వరదార్తిహరాభిధానమ్॥ 922

అ. రంగాదిధామసు = శ్రీరంగము మొదలైన దివ్యస్థలములయందు, చిరాత్ = బహుకాలముగా, కృతసన్నిధానం = కల్పింపఁబడిన సన్నిధికలదియు, విశ్వం = ప్రపంచమును, స్వతఏవ = స్వభావముతోనే, విశదం = స్పష్టముగా,

విలోకమానం = చూచుచుండునదియు, గంగాఝరీపరిచితాంఘ్రిః = గంగా ప్రవాహము చేత వాడుకపడిన పాదములు కలదియు, వరద-ఆర్తిహర-అభిధానం=వరములిచ్చునవియు - కష్టములను హరించునవియునైన - నామధేయములు కలదియు, జగన్నిదానం = లోకములకు ఆదికారణమైనదియు నైన, వస్తు= పరమవస్తువును, వందస్వ = వందనము చేయుమ ?

తా. శ్రీరంగాది దివ్యదేశములందుండి ప్రపంచమునంతయుఁ గటాక్షించుచు గంగానది ప్రవహించిన శ్రీపాదములతోను, ఆశ్రితుల దోషములు తొల్చి వరము లిచ్చుచు, సకలలోక కారణమై పరమవస్తువైన యా శ్రీరంగనాథులను నమస్కారము చేయుమా ?

శా. రంగాద్యంబగు దివ్యదేశముల శ్రీ శ్రీ రంగాధిపా ద్యాఖ్యలన్
రంగారంగల దివ్యమూర్తి చెలువా శ్రీ రం గాంచి గంగాఝరీ
సంగాంఘ్రిద్వయుఁడై సమస్తముఁ బ్రపంచంబున్ సమీక్షిం
చు శ్రీ,శుంగాంక్షింపు? నమస్కరింపు?వరదశ్చార్తిఘ్నాయమా
నాహ్వయున్.

కృశానుః—కృశానువు.

గ॥ నను? అత్ర తృతీయచరణార్థో న మహ్యం రోచతే॥ 923

వ. సరేకాని? దీని మూడవపాదము నర్థము నాకేమియున్ రుచి
యించునది కాదయ్యె.

శ్లో॥ విలోచనే విభోర్యస్య విఖ్యాతే పుష్పవత్తయా
సాక్షాత్కర్తుం స్ఫుటం సర్వం స శక్నోతి కథంహరిః॥ 924

అ. యస్య=ఏ, విభోః=ప్రభువుయొక్క, విలోచనే = కన్నులు, పుష్పవత్తయా=సూర్యచంద్రులు కలవియగుటచేత, విఖ్యాతే=ప్రసిద్ధములైనవో ? సహరిః=ఆవిష్ణువు, సర్వం=అంతయును, స్ఫుటం=స్పష్టముగా, సాక్షాత్కర్తుం=ప్రత్యక్షముచేసికొనుటకు, కథం=ఎట్లు, శక్నోతి=శక్తుఁడగుచున్నాఁడు?

తా. ఆ మహావిష్ణువు సూర్యచంద్రులే కన్నులుగాఁ గలిగియున్నందున అంతయును ప్రత్యక్షము చేసికొనుటకు శక్తుఁడు కాఁడా?

క. అరయ సమీక్షించెదు నే?
పురుషోత్తముఁడుఁ బురాణ పురుషుఁడయి సం
తత పుష్పవదక్షుఁ డయినఁ
బరమాశ్చర్యంబె? పరఁగఁ బలికెద వెపుడున్.

విశ్వావసుః—విశ్వావసువు. 295

గ॥ సూర్యచంద్రలోచనతయా స చమత్కారం చక్రధరంస్తువ
తే తుభ్యం నమస్యామి॥ 926

వ. చమత్కారముతోఁ జక్రధరుఁడు చంద్రసూర్యలోచనుఁడని
యుఁ బురాణపురుషుండనియుఁ బ్రణుతించు నీకు నేఁ గోపగిం
చువాఁడను గాను జుమీ!

శృణు తావదిదమ్—వినుమీ యిది.

వృ॥ శ్రేయస్తోయదసంప్రదాయరసికచ్ఛాయ స్సహాయశ్శ్రియః
చింతారత్నసపత్నవీక్షితలవశ్శ్రీక్రీయతామాయతిమ్ ।
యో విశ్వేనహి గాత్రవాన్ హిమరుచాప్యుష్ణాంశునా నేత్రవాన్
సుగ్రీవేణ చ మిత్రవాన్ కుశలవ బ్రహ్మాదిభిః పుత్రవాన్॥ 927

అ. యః=ఏతఁడు, విశ్వేనహి=ప్రపంచముతోనే, గాత్రవాన్ =శరీరముకలయతఁడో; హిమరుచా=చంద్రునితోను, ఉష్ణాంశునాపి=సూర్యునితోను, నేత్రవాన్ =కన్నులుకలయతఁడో; సుగ్రీవేణచ = సుగ్రీవునితోను, మిత్రవాన్ = స్నేహితుఁడుకలయతఁడో; కుశలవబ్రహ్మాదిభిః = కుశలవులతోను బ్రహ్మాదులతోను, పుత్రవాన్ = పుత్రులుకలయతఁడో; సః= అట్టి, తోయదసంప్రదాయ రసికచ్ఛాయః = మేఘస్వభావమందు సారస్యముగలచాయగలతఁడును, చింతారత్నసపత్న వీక్షితలవః=చింతామణికి సాటియైన కటాక్షలేశముకలతఁడునైన

శ్రియస్సహాయః = లక్ష్మీసహాయుఁడగు ఆ విష్ణువు, ఆయతం = విశేషమైన, శ్రేయః = క్షేమమును, చేక్రియతాం=మిక్కిలి చేయుఁగాక !

తా. సర్వప్రపంచమే శరీరమై సూర్యచంద్రులు నేత్రములై, సుగ్రీవాదులు మిత్రములై, కుశలవబ్రహ్మాదులును పుత్రులై, చింతామణివలె కోరికలిచ్చుకటాక్షము కలిగి, నీలమేఘచ్ఛాయగల యావిష్ణువు మనకు శ్రేయస్సు నిచ్చుచుండుఁగాక ?

సీ. నీలనీరదవర్ణ ♦ నిర్ణాయకాయత
కమనీయసచ్ఛాయ ♦ కాయుఁ డెతఁడు
నిజగుణానిజరూప ♦ నిరతానుగుణఖని
రూపనిరూపక ♦ శ్రీపుఁడెతఁడు
చింతామణిస్స్వైర్వఁ ♦ జింతావళిందీర్వ
దక్షకటాక్షుస ♦ మీాక్షుఁ. డెతఁడు
ఉష్ణాంశుశీతాంశు ♦ యుగళనేత్రపవిత్ర
లోకనచిత్రత్రి ♦ లోకుఁడెతఁడు,

తే. వసుధ సుగ్రీవుచే మిత్రవంతుఁ డెతఁడు
వసుమతీజచేతఁ గళత్రవంతుఁ డెతఁడు
వరపితామహుచేఁ బుత్రవంతుఁ డెతఁడు
అతఁడు శ్రేయశ్ఛటా దాత ♦ యగును గాత ?

ఇ. చింతారత్నము = శ్రీమహావిష్ణుప్రేరణమున దేవరాక్షసులు పాలసముద్రమున అమృతము తఱచునపుడు అందు చంద్ర లక్ష్మీ కల్పవృక్ష కౌస్తుభ మణ్యాదులతోఁ బుట్టినది.

సుగ్రీవుఁడు - విభీషణునివలె శ్రీరాములను శరణుచేసికొన్న వానరరాజు-వాలి యితనికి అన్న, హనుమంతుఁ డతనికి మంత్రి.

కుశలవులు—శ్రీరాముల పుత్రులు.

బ్రహ్మ—శ్రీమహావిష్ణువు నాభికమలమందుఁ బుట్టినతఁడు, సరస్వతిభర్త, సనక సనందన నారదాదులతండ్రి, సృష్టిస్థితిలయములలో ప్రపంచములకు సృష్టికర్త.

గ॥ సఖే! సంక్షిప్య వక్ష్యమాణం సారతమ మర్థంగృహాణ? 928

వ. సఖా! సంక్షేపరూపంబై యీ వక్ష్యమాణంబగు సారతమా
ర్థంబు గ్రహింపుము ?

వృ॥ యామున తీర్థాశ్రమిణౌ రామానుజముని ర్ముకుందశ్చ
ఆద్యంత్రివేణుధర మధిక మన్య మంతాద్య మేకవేణు ధరమ్॥

అ. రామానుజశ్చ= శ్రీమద్రామానుజులును, ముకుందశ్చ = శ్రీకృష్ణులును, యామున తీర్థాశ్రమిణౌ = యామును నాచార్యులనుఁ, యమునా సంబంధి తీర్థమునుఁ· ఆశ్రయించినవారు. (వారిలో) ఆద్యం = మొదటివారిని, త్రివేణు ధరం = త్రిదండమును ధరించినవారిని గాను, అధికం = అధికులనుగాను, అన్యం = వేఱువారిని, ఏకవేణుధరం = ఒకపిల్లనగ్రోవినే ధరించినవారినిగాను, అంతాద్యం = ఆదినుండి అంతము వఱకు నుండువారినిగాను, గృహాణ = గ్రహింపుమా ?

తా. శ్రీకృష్ణులను యమునా తీర్థము నాశ్రయించి పిల్లనగ్రోవి నూఁదుకొను చుండువారినిగాను, శ్రీరామానుజులను సన్యసించి త్రిదండమును ధరించుకొను చుండువారినిగాను గ్రహించుమా ?

సీ. రామానుజులు తామె § యా మహామహు లిరు
వురును యామున తీర్థ § నిరతులైన;
నొకఁడు శంఖమ్ము చక్ర § మొకనాఁడు నేమఱిఁ
డొకఁ డతనికి నొంట § నొసఁగవాని
నొకఁ డనంతునిఁ గ్రింద § నొదిఁగించెఁ గ్రించుగా
నొకఁడు తానతఁడె గా § నుండెనెపుడు
నొకఁ డొక్కరుని కొలి § కొక గీత యొసఁగె,

శోకదండలకుఁ డీక ప్రకట పఱచె

తే. మఱియు శోకశోక వేణువే మహినిఁ దాల్చె
మఱియొకండు త్రివేణువుఁ మహిమఁ దాల్చె
లోకరక్షణకే యిట్లు లోక నవత
రించి రొకరొక్కరిఁ మించి మించికృపను.

శ్లో॥ నచేద్రామానుజేత్యేషా చతురా చతురక్షరీ
కామవస్థాం ప్రపద్యంతే జంతవో హాంత ? మాదృశః॥ 930

క. ఈ మహిఁ జతురక్షరియై
పామరులను బ్రోవఁ జతుర పద్ధతినుండన్
రామానుజయని యవనిన్
వేమాటికి నోట ననక వీఱిఁడులైనన్
దామే మవస్థపడుదురో ?
యీ మాదృశులున్ దదీయులేకాక మదిన్.

అ. చతురా=సమర్థమై, చతురక్షరీ = నాలుగక్షరములుగలదియైన, రామానుజేతి=రామానుజయని, ఏషా=ఈతిరునామము, నచేత్ = లేదేని; మాదృశః= మావంటి, జంతవః=ప్రాణులు, కాం=ఏమి, అవస్థాం=అవస్థను, ప్రపద్యంతే= పొందుచున్నారో ? హంత=అయ్యో ?

తా. ఈరామానుజయను చతురక్షరితిరునామము అనుసంధించుటకు లేక పోయినయెడల మాబోఁటి ప్రాణులేమియవస్థపడుదురో ? అయ్యో ?

వృ॥ నరాస్సురావాపశవః పరేఽపివా
న నిందనీయాః పురుషేణ భూష్ణునా
యతోఽతి దోషప్రచురే జగత్త్రయే
న సంతి తే వీతగుణాః కలావపి॥ 931

అ. యతః=ఎందువలన, కలావపి=కలియుగములోను, అతిదోషప్రచురే= విశేషదోషములచేత ప్రసిద్ధపడిన, జగత్త్రయే=త్రిలోకములందును, నరాః=

మనుష్యాలైనను, సురావా=దేవతలైనను, పశవోవా = చతుష్పాజ్జంతువులైనను, పరేఽపివా=ఇతరములైన పక్ష్యాదులైనను, వీతగుణాః=విడిచిన సుగుణములు కలవారుగా, నసంతి=ఉండరో? తే=వారు, భూష్ణునా = బలవంతుఁడైన, పురుషేణ=పురుషునిచేతను, నిందనీయాః = నిందింపఁదగినవారు, న=కారు.

తా. దోషప్రచురమైన యీ లోకత్రయములోను సుగుణములు ఉన్నయెడల నరసురపశుపక్ష్యాదులందఱును ఎవరిచేతఁగాని దూషింపఁబడరు.

క. సురనర పశుపక్షులయెడఁ
 బురుషునకుం జనదునింద ♦ పొరయింపఁగరం
 బురుదోషంబగు జగమునఁ
 బరిహృతగుణులే కలారె? ♦ పరికింపఁగలిన్.

కృశానుః—కృశానువు.
అభ్యుపగమ్య—దగ్గఱించి.

వృ॥ దార్ఢ్యాయ గుణసమృద్ధే
 ర్దూషణభణితి స్సమ స్తవస్తూనామ్
 అస్మాక ముపనిబద్ధా
 సిద్ధాంతస్యేవ పూర్వపక్షోక్తిః॥ 932

అ. అస్మాకం = మాయొక్క, దూషణభణితిః=దూషణవచనము, సమస్తవస్తూనాం = సకలపదార్థములకును, పూర్వపక్షోక్తిః = పూర్వపక్షవచనము, సిద్ధాంతస్యేవ=సిద్ధాంతమునకువలె, గుణసమృద్ధేః=గుణసమృద్ధికి, దార్ఢ్యాయ= దృఢత్వముకొఱకు, ఉపనిబద్ధా=చేర్పఁబడినది.

తా. మా దూషణము పూర్వపక్షము సిద్ధాంతమునకుం బోలె వస్తుగుణము సమృద్ధికే దృఢతను గలిగించుచుండును.

క. సకలపదార్థములకు దూ
 షకమగు నీపణితివాని ♦ సద్గుణ దార్ఢ్యా

ర్థకమగుట్ల సిద్ధాంతము
వకె యగు మత్పూర్వపత్పక్షె సద్యో క్తి తుదన్.

సంస్కృత కవివాక్యము.

వృ॥ ఇతి సకలజనానా మీరయంతౌ స్వభావా
మధుమథన పవిత్రక్షేత్ర సేవాకృతార్థౌ
అనుపథి దృఢసఖ్యావాంత ? గంధర్వముఖ్యౌ
నిజసదన మగాతాం నిర్భరానంద సాంద్రౌ॥ 933

అ. ఇతి=ఇట్లని, సకలజనానాం = సమస్తజనులయొక్క, స్వభావాన్ = స్వభావములను, ఈరయంతౌ=వచియించుచు, అనుపథి = మార్గముననుసరించి, మధుమథనపవిత్రక్షేత్రసేవాకృతార్థౌ = మధువైరియైన మహావిష్ణువుయొక్క పవిత్రమైన క్షేత్రముల సేవలచేత కృతార్థులై, దృఢసఖ్యౌ=దృఢమైనస్నేహము గల, గంధర్వముఖ్యౌ=ఆయిద్దరుగంధర్వులును, నిర్భరానందసాంద్రౌ=భరింప శక్యముకాని ఆనందముచేత దట్టమైనవారగుచు, నిజసదనం = తమయింటిని, అగాతాం=పొందిరి, హంత=ఆహా ?

తా. కృశానువిశ్వావసులుఅను గంధర్వులు ఇరువురును ఒక్కొక్కరితో మిక్కిలి స్నేహముకలిగి అందఱస్వభావములనుం దెలుపుచు మహావిష్ణు దివ్య క్షేత్రములను సేవించుచు మహానందమంది స్వస్థానముచేరిరి.

తే. అనుచు నందఱచందము లెలను నదించు
చును జనార్దను క్షేత్ర దర్శన కృతార్థు
లగుచు గంధర్వు లిర్వురు నంతి నిజ ని
శాంతమును జేరి రానంద సాంద్రులగుచు.

వృ॥ సకలకుశలసిద్ధ్యై సర్వదేవస్థలేషు
వ్రజతు భువిచవృద్ధిం వత్సరాద్యుత్సవశ్రీః
అపగతభవరోగా రధ్వరాణాంప్రయోగా
అఖిలశుభకరాణా మస్తు భద్రం ద్విజానామ్॥ 934

అ. భువి=భూమండలమందు, సర్వదేవస్థలేషు=సకలదేవస్థానములయందు, వత్సరాద్యుత్సవశ్రీః=సంవత్సరోత్సవము మొదలైన యుత్సవాల సంపత్తి, సకలకుశలసిద్ధ్యై=అంతటను క్షేమముసిద్ధించుటకై, వృద్ధించ=అభివృద్ధినిన్, వ్రజతు=పొందునుగాక ? అపగతభవరోగైః = తొలఁగిపోయిన సంసారమను రోగములగల, అధ్వరాణాం=యజ్ఞములయొక్క, ప్రయోగైః=చేయుటలచేత, అఖిలశుభకరాణాం=సకలశుభములనున్ కలుగఁ జేయునట్టి, ద్విజానాం = బ్రహ్మక్షత్రవైశ్యులకు, భద్రం=క్షేమము, అస్తు=అగుఁగాక ?

తా. ఈభూమండలములోని సర్వదివ్యదేశములలో సంవత్సరోత్సవాది యుత్సవములును, సర్వదోషహారములైన యజ్ఞములను జరిపెడు త్రివర్ణులును క్షేమముగనుందురుగాక ?

మా. సకలకుశలసిద్ధిన్ సర్వదివ్యదేశ
ప్రకరములకు వృద్ధిన్ వత్సరాద్యుత్సవశ్రీ
లకుఁ, గ్రతుల జగత్క ల్యాణకారిద్విజాతి
ప్రకరమునకు శ్రేయః ప్రాప్తియున్ శౌరిసేయున్.

వృ॥ జయతుజగతిలక్ష్మణార్యపక్షో
జయతువచ శ్శ్రుతిమౌళిదేశికానామ్
జయతు నిగమవర్త్మ సుప్రసన్నమ్
జయతుచిరాయ మురారి రంజనాద్రౌ॥ 935

అ. జగతి=లోకమందు, లక్ష్మణార్యపక్షః=రామానుజసిద్ధాంతము, జయతు=సర్వోత్కృష్టముగానుండుఁగాక ? శ్రుతిమౌళిదేశికానాం= వేదాంతదేశికుల యొక్క, వచః=శ్రీసూక్తి, జయతు= సర్వోత్కృష్టముగానుండుఁగాక? సుప్రసన్నం = మిక్కిలి విశదమైన, నిగమవర్త్మ = వేదమార్గము, జయతు=సర్వోత్కృష్టముగానుండుఁగాక? అంజనాద్రౌ=వేంకటాచలమందు, మురారిః= వేంకటేశ్వరులు, చిరాయ = బహుకాలముగ, జయతు = సర్వోత్కృష్టముగానుండుదురుగాక ?

తా. శ్రీమద్రామానుజపక్షమైన విశిష్టాద్వైతసిద్ధాంతమును, వేదాంతాచార్యుల వివిధగ్రంథప్రసూక్తులును, మఱియు వేదవైదికమార్గములును, మఱియు తిరుమలయందలి శ్రీనివాసప్పెరుమాళ్లును సర్వోత్కృష్టముగా నుందురుగాక.

ఆ. జయము లక్ష్మణార్య సత్పథమునకును
జయము దేశికులవచస్సులకును
జయముసూక్తిసుప్రసాద వేదమునకుఁ
జయము శేషశైల సదనునకును.

వృ॥ ప్రకాశదోషప్రచురే మదీయే
గ్రంథేఽప్యముష్మిన్ కరుణానుబంధాత్
ప్రసాదవంతో నకృశానవంతు
పరంతు విశ్వావసవంతు సంతః॥ 936

అ. ప్రకాశదోషప్రచురే= స్పష్టముగా దోషవిస్తారమై, మదీయే=నాదియైన, అముష్మిన్ గ్రంథేఽపి= ఈగ్రంథమందును, సంతః=సత్పురుషులు, కరుణానుబంధాత్=కృపతోడి సంబంధమువలన, ప్రసాదవంతః= అనుగ్రహముకల్గువారై, నకృశానవంతు = కృశానువంతులు కాకుందురు. పరంతు=మిక్కిలి, విశ్వావసవంతు=విశ్వావసంతులు కండి?

తా. ఈనాగ్రంథమందెన్నో దోషములున్నను; సత్పురుషులౌ మీరు సకరుణులై కృశానువలె దోషములే వెదుకక, విశ్వావసువలె గుణములే వెదకుచుందురుగాక?

ఆ. ఒగిఁ బ్రకాశదోష మగు మదీయగ్రంథ
మిది కనుంగొనంగ నీ కృశాను
డెపుడుఁగాక, జోక నెసఁగి విశ్వావసు
లగుఁడి? నెగడి కరుణ నార్యులార!

ఆంధ్రకవివాక్యము.

శ్లో॥ అస్మిన్ విశ్వగుణాదర్శే నిదర్శనమితీఃపరమ్ ।
కృతంమయాంధ్రభాషాయాం గద్యపద్యాత్మకం హ్యతః॥
తస్మిన్నర్థంచ తాత్పర్య మితిహాసాంశ్చసర్వతః ।
వ్యలిఖంసన్నిధిపంచాం గాన్వయోదేవరాట్సుధీః ॥ 987

తే. మునుగవిశ్వగుణాదర్శకమున నిదర్శ
నమని యాంధ్రాన గద్యపద్యముగ నిటులఁ
గావ్యమొనరిచి యిపుడును § నవ్యముగను
నర్థతాత్పర్యములు నితిహాసములును.

తే. దీర్తు సన్నిధిపంచాంగ § దేవరాజ
పండితుం డనుపేరను § బరఁగుచుండు
సుగుణు లగునెల్లపండితు § ల్వినుచుఁ గనుచు
సంతసింపఁగ వలయును § సంతతంబు.

ఆంధ్రకవివంశవిషయము.

సీసమాలిక.

శ్రీ తిరుక్కోవలూర్ § శ్రీలక్ష్మణాచార్య
శిష్యు లసంఖ్యాతి § శిష్యులందు
నాదిఁ గస్తూరి రంగాచార్యు లా భర
ద్వాజ గోత్రులును దద్వరమతాన
ఛాత్రు లాపస్తంబ § సూత్రులు స్వాచార్యు
లెన్నఁటకన్నిజ § సన్నిధి తిరు
వారాధనమును సమర్పింప నియమింపఁ
దదితరశిష్యులందఱును మఱియుఁ
దత్సదృశాచార్య § తల్లజు లెల్లరు

సరవినాకార సౌష్ఠవపటిష్ఠ
దమశమధృతి దయా ✤ దాక్షిణ్యసౌశీల్య
సౌలభ్యవైదుష్య ✤ సరణిఁబట్టి
యాచార్యులనిశిష్యు ✤ లనిభేదమరయక
తత్ప్రతిపత్తియ ✤ తమరుఁజేయఁ
గనికనిమనమునఁ ✤ గనుకనిఁగలఁగుచు
నపచారము క్షమింపుఁ ✤ డాజ్ఞ యొసఁగుఁ
డనిత దాజ్ఞ నె శిఖా ✤ యజ్ఞోపవీత వి
సర్జనమప్పుడె ✤ సలిపిమున్న
వలెనె సన్నిధియందుఁ ✤ గల సర్వకైంకర్య
ములు నడపుచు భక్తి ✤ వెలయ మఱియు
నాసన్నిధిని నె పం ✤ చాంగశ్రవణ మను
దినమును నడపుట ✤ యును దనంతఁ

తే. గన్నసన్నిధిపంచాంగ ✤ మన్నసంజ్ఞ
యొనఁగెఁ దద్వంశమున వారి ✤ యింటిపేర
జగతి నాచంద్ర తారార్క ✤ ముగను గానఁ
గాన సుప్రశస్తమునుము? ✤ దానఁదాన.

తే. అట్టివంశవారిధివారి ✤ కవతరించి
చంద్రమనుగతి వసుమతి ✤ సర్వకళల
సలరునాళ్వాను దేశికు ✤ లనఁగనుండి
రార్యమండలిఁ గుండలి ✤ వర్యునట్లు.

సీ. ఇల ననంతాళ్వాను ✤ నల యనంతాళ్వాను
వలె వచోవైభవ ✤ ములను నొకరిఁ
గులశేఖరాళ్వానుఁ ✤ గులశేఖరాళ్వాను

వలె రంగరా డర్చకులను నొకరి
లోకార్యు నల పిళ్లై । లోకార్యువలె శ్రీవ
చనభూషణార్థ చర్చలనునొకరిఁ
గస్తూరిరంగార్యుఁ । గస్తూరిరంగేశు
వలె శ్రీతోజ్జీవనములను నొకరి

తే. నలరి యాళ్వాను దేశికు । లాత్మజులుగ
నల చతుర్బాహు బాహుల । నలెను నిలను
నపుర? నలువుర నలువుండ । నవతరింప
నవధరించిరి దేశికు । ల్సవదరింప.

క. ఆపాంతమురంగస్థలి
కీపాంతము తిరుమలిసికి । నీప్రాజ్ఞులె య
ధ్యాపకు లాపక రోపక
యేపారఁగ సాటిలేక । యేర్పాటుమెయిన్.

తే. అందుఁ బ్రథములు తమ బాల్య । మందె యతులు
తగ ద్వితీయులు తనయ ద్వితీయులు నయిరి
యొగిఁ దృతీయచతుర్థులు । నొక్కరొకరిఁ
బుత్రులనుగని మననుతి । పాత్రులయిరి.

తే. అట్టికస్తూరి రంగార్య । పట్టియయిన
యట్టి వేంకటకృష్ణార్యు । నెట్టి బుధులు
నిట్టి గ్రాంథికశక్తియు । నిట్టినిష్ఠ
నిట్టలంబని యనకుండ । రెట్టకేని.

క. ఆవేంకటకృష్ణార్యుల
కావిర్భవమొంది నమ్మ । యాళ్వారులతోఁ
దేవప్పెరుమాళ్ పెరుమాళ్

కావింపంగఁ గృప గడుం బ్రకాశించి రిలన్.

క. ఆనమ్మాళ్వారులకుఁ
మానితసుగుణాతిశాయి మానసశాయిన్
శ్రీనాథుఁడు కృపచేసెను
వేనోళ్లుల నతని కృపను వినుతింపవలెన్.

తే. అట్టి కులశేఖరాళ్వాను లిట్టిరనియు
నుడువవలఁతిని యలఁతియే నోడువారి
వైభవము వైదుషీప్రాభవమును వారి
సలువకేనికఁ వేనోళ్ల బిలువకేని.

క. వారికి సుతు లెంబెరుమా
నారన, నమ్మాళువార నా, నిమ్మహిఁ జె
ల్వారి రల విష్ణుదాస్య శ
తారి పదాంభోరుహాళు లతిసహాయాళుల్.

తే. వేదవేదాంతవశులందు వైదికప్ర
కార శుభ శుభేతర సముత్కర వసిష్ఠ
యశులు శ్రీవైష్ణవుల పురో ధనులు నగ్ర
భవులు కవులు జ్యోతిష బృహస్పతులు కృతులు.

తే. సహాభవులో ద్రావిడామ్నాయ సంహితలకుఁ
దత్త్వమునని సాంగాధ్యాపకత్వమునను
శాంతిదాంతివేదాంతి విశ్రాంతికలనఁ
గారిమారి కుమారాను కారులార ?

క. ఔరసిసుతులాత్రిమానుజ
కారి సుతులుస్సరితతులు కావింపసుతుల్
శ్రీరమణీయరమారమ

ణారుణచరణాంబుజశుగ ణావరణరతుల్.
వానొందరెఁ యలమొంబెరు
మానారులసూనులగుచు మణవాళమహా
మానులుఁ గుల శేఖరమణు
లానసఁగా నొగిని ననుజ లగ్రజులగుచున్.

క. ఆకుల శేఖరమణుల క
నేకార్యుల శేఖరమణు లెంబెరుమానా
రాకలితాఖిల గుణమణు
లై కలిగిరి సరెఁ కుమారులై సుకుమారుల్.

క. ఆకారికుమారులకున్
శ్రీకారి కుమారులైరి శ్రీనాథమునుల్
సాకారశము లయారెఁ
యాకారికుమారులె తమ యనుఁగు గుమారుల్.

క. శ్రీమానులు మణవాళ ను
మహామానులు భావశుద్ధి ససమానులు చిం
తామణులు ప్రణతులకు: జ్ఞా
డామణులు నభిజ్ఞులకును దైవజ్ఞులకున్.

తే. అట్టిమణవాళమామును లాత్మభవుల
దేవరాజ పండితరాజుఁ దేజరిలఁగఁ
బ్రణత చక్రపాణిని జక్రపాణి, గుణవి
తానుఁ దిరువేంగడత్తానుఁ దనరఁగనిరి.

సీ. వారిలోఁ గవిలోక వరకృప నీదేవ
రాజపండితరాజు రాజిలంగఁ
దనకులదేవి తన్మనుప సాలంకార

చూడికొడుతసూక్తి । సుధనుగూర్చి
రాజమన్నారుపై । రంగమన్నారుపై
శతకములన్భక్తి । నరవిఁగూర్చిఁ
దనసుహృత్తులుకోరఁ । దగునాంధ్రసంస్కృతుల
బిల్హణకావ్యంబుఁ । జేర్చిఁగూర్చి
నలపారిజాతావ । హరణాబ్ధిమథననా
టకములు యతిగీతములఁ గూర్చి
దనక్షేత్రదర్శనాసక్తని యాంధ్ర విశ్వగు
ణాదర్శము నిదర్శనమిదిచేసి
సకల కథాసార । సంగ్రహం బనగద్య
కావ్యంబు మృదుశైలి । గలుగఁజేసెఁ
దన ఛాత్రవాత్సల్యమున నాంధ్రశబ్ద ర
త్నాకర వ్యాకృతి । నరసిచేసి
హితమెంచి తనుగ సాహిత్యసంతానం బ
లంకారసరణి సెలంగఁజేసె

తే. నిఖిలవిద్యార్థులకుఁగాను । నిరతముగను
శ్రేయమును గోరి యిట్టులఁ । జేసి నందు
వలన నాంధ్రకవు ల్పండితులు విని గని
యితనిఁ గరుణింపఁగ ననుగ్రహింపవలయు.

సంస్కృతకవివంశ విషయము.

గ॥ ఇతి పంచమతభంజన నిబంధన విఖ్యాత తాత యజ్వభాగి
నేయ వాజపేయ సార్వప్రష్ఠాప్తోర్యామాది యాజ్యాత్రేయ
వంశమౌక్తికీభవ దప్పయార్య తనూభవ శ్లేష యమక చక్ర
వర్తి రఘునాథాచార్య తనయస్య శ్రీనివాస కృపాతిశయ

సంవిదిత నయస్య సీతాంబాగర్భసంభవస్య శ్రీమత్కాంచీ నగరవాస్తవ్యస్య వేంకటార్యయజ్వనః కృతిషువిశ్వగుణాదర్శ కావ్యం సంపూర్ణమ్ ॥

గద్యము. ఇది పంచమతభంజన నిబంధనముచేత ప్రఖ్యాతయయిన తాతయజ్వకు భాగినేయుఁడై వాజపేయ సార్వప్రష్ఠాప్తోర్యామాదులకు యాజకుఁడు నాత్రేయ వంశమునకు మౌక్తికమునగు నప్పయార్యునకుఁదనూభవుఁడై శ్లేష యమక చక్రవర్తియైన రఘునాథాచార్యునకుఁ దనయుఁడును, శ్రీనివాస కృపాతిశయసంవిదిత నయుఁడును, సీతాంబాగర్భ సంభవ సంభావ్యుఁడును, శ్రీమత్కాంచీనగర వాస్తవ్యుఁడు నైన వేంకటార్యయజ్వయొక్క కృతులయందలి విశ్వగుణాదర్శము సంపూర్ణము.

ఇది ఈ యాంధ్రకవికృతమైన తెనుఁగు విశ్వగుణాదర్శ
నిదర్శనము అను పద్యకావ్యమును
సంపూర్ణము.

DBA000005002TEL

PRINTED BY B. VENKATESHWAR & Co, AT THE ANANDA PRESS, MADRAS.